# ఉద్యోగ నైపుణ్యాలతో ఉన్నత విద్య!

- విద్యావిధానంలో త్వరలో కీలక మార్పులు
- అక్టోబర్ చివరి నాటికి టీఈపీ ముసాయిదా
- ఆ తర్వాత సలహాలు, సూచనల స్వీకరణ
- విద్యలో ప్రపంచ అగ్రగామిగా తీర్చిదిద్దేలా..
- ప్రణాళికలు రూపొందిస్తున్న 'కమిటీ' సభ్యులు

**దిశ, తెలంగాణ బ్యూరో:**
భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యారంగంలో కీలక మార్పులు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నది. ముఖ్యంగా వర్ధమాన రంగాలకు అనుగుణంగా యువతను తీర్చిదిద్దడం, స్వయం ఉపాధిని ప్రోత్సహించడంపై దృష్టి సారించింది. ఈ మేరకు ఎడ్యుకేషన్ పాలసీ ముసాయిదా రూపకల్పన కోసం ఇప్పటికే ఏడుగురు సభ్యులతో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ టీఈపీ ముసాయిదాను తయారు చేసే పనిలో నిమగ్నమైంది. జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ)–2020లోని లోపాలను గుర్తించి, వాటిని సవరించేందుకు కమిటీ ప్రయత్నిస్తున్నది. రాష్ట్ర అవసరాలు, సంస్కృతి, సామాజిక, ఆర్థికాంశాలకు అనుగుణంగా రాష్ట్ర విద్యా విధానాన్ని రూపొందించనున్నట్లు తెలుస్తున్నది. ఎన్ఈపీకి వ్యతిరేకంగా కాకుండా, దానిని మరింత మెరుగ్గా అమలు చేసేలా తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. టీఈపీ ముసాయిదా విధానాన్ని కమిటీ అక్టోబర్ చివరి నాటికి రూపొందించి, ఆ తర్వాత ప్రజల అభిప్రాయాలు, సూచనలను సేకరించనుంది. ఆ తర్వాత తుది ఆమోదం కోసం ప్రభుత్వానికి సమర్పించనుంది.




## కొత్త కోర్సులు.. ఉద్యోగావకాశాలు

తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీలో ముఖ్యంగా ఉన్నత విద్యలో నైపుణ్యాలను పెంచేలా, ఉద్యోగావకాశాలు కల్పించే కోర్సుల రూపకల్పనపై దృష్టి పెడుతున్నట్లు తెలిసింది. దీని కోసం నాలుగు ఉప-కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ కమిటీలు పరిశోధన, నైపుణ్యాలు, ఉద్యోగ కల్పన, విద్యా సంబంధిత అంశాలపై పని చేయనున్నాయి.. ప్రత్యేకించి, ఫార్మా, ఇంటలెక్చువల్ ప్రాపర్టీ, పునరుత్పాదక శక్తి, వ్యవసాయం వంటి రంగాల్లో ఉద్యోగ ఆధారిత కోర్సులను ప్రారంభించాలని కమిటీ ప్రణాళికలు రూపొందిస్తున్నది.

## పరిశ్రమలకు తగ్గ నైపుణ్యాలు విద్యార్థులకు అవసరం



2047 నాటికి తెలంగాణను విద్యలో ప్రపంచ అగ్రగామిగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. ఏఐ, సూపర్ కంప్యూటర్లు, సెమీకండక్టర్లు వంటి అధునాతన రంగాలను విద్యావిధానంలో చేర్చాలని భావిస్తున్నాం. ప్రస్తుత విద్యా వ్యవస్థలో పరిశోధన, ఆవిష్కరణలను ప్రోత్సహించడం, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులకు అందించడం అవసరం.

**-ప్రొ. వి. బాలకిష్టారెడ్డి, ఉన్నతవిద్యామండలి చైర్మన్**

## కమిటీ దృష్టి సారించనున్న అంశాలు

తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీలో భాగంగా కమిటీ ప్రధానంగా కొన్ని అంశాలపై దృష్టి సారిస్తున్నది. అభివృద్ధి చెందుతున్న పరిశ్రమలు, వ్యవస్థాపకత కోసం యువతను సిద్ధం చేయడం, విద్యాసంస్థలు, పరిశ్రమల మధ్య బలమైన సహకారంతో పరిశోధన, అభివృద్ధిని ప్రోత్సహించడం వంటివి ఉన్నాయి. అంతేకాకుండా తెలంగాణకు మెరుగైన అంతర్జాతీయ ర్యాంకింగ్‌లు, గుర్తింపు తీసుకురావడం, అన్ని స్థాయిల్లోనూ డ్రాపౌట్‌లను తగ్గించి, విద్యలో అందరినీ భాగస్వామ్యం చేయడం, క్లైమేట్ లిటరసీలో భాగంగా పర్యావరణ పరిజ్ఞానం, పచ్చని విద్యా ప్రాంగణాలను ప్రోత్సహించడం వంటి అంశాలను కమిటీ ప్రధానంగా పరిగణనలోకి తీసుకోనుంది.

Hans India

# TGCHE launches DOST 2025–26 spot admissions

## To fill vacant seats in degree colleges across state




HANS NEWS SERVICE
HYDERABAD

No.of Seats available in College wise

| S.No | College Name | Management Type | Intake | Admitted | Vacan |
|---|---|---|---|---|---|
| 1 | Indira Priyadarshini Govt. Degree College for Women (Autonomous), Nampally-11101 | Government (Autonomous) | 1740 | 1254 | 486 |
| 2 | Government Degree College for Women (Autonomous), Begumpet-11085 | Government (Autonomous) | 1860 | 1593 | 267 |
| 3 | University College of Science, Saifabad,OU-11011 | University College | 790 | 525 | 265 |
| 4 | VEERANARI CHAKALI ILAMMA WOMENS UNIVERSITY, KOTI, HYDERABAD.-11013 | University College | 1850 | 1587 | 263 |
| 5 | Government City College (Autonomous), Hyderabad-11084 | Government (Autonomous) | 1800 | 1539 | 261 |
| 6 | Vivekananda Govt. Degree College(Autonomous), Vidyanagar-11244 | Government (Autonomous) | 1320 | 1084 | 236 |
| 7 | Babu Jagjeevan Ram Govt. Degree College, Narayanaguda-11070 | Government (Autonomous) | 1380 | 1152 | 228 |
| 8 | Government Degree College(Autonomous), Khairatabad-11140 | Government (Autonomous) | 1740 | 1515 | 225 |
| 9 | Nizam College, Autonomous-11009 | University (Autonomous) | 1197 | 992 | 205 |
| 10 | Government Degree College for Women, Hussainialam-11083 | Government | 1200 | 1029 | 171 |
| 11 | Government Degree College, Falaknuma-11911 | Government | 720 | 587 | 133 |
| 12 | University Post Graduate College, Secunderabad OU-11010 | University College | 600 | 482 | 118 |

IN a bid to ensure that no seat in higher education goes unutilized, the Telangana Council of Higher Education (TGCHE) and the Commissioner of Collegiate Education (CCE) have announced a Special Spot Admission round under the Degree Online Services, Telangana (DOST) platform for the academic year 2025–26.

Addressing the media on Thursday, TGCHE Chairman Prof Balakista Reddy, said that the initiative, overseen by the TGCHE and CCE, aims to fill remaining vacancies across government, university, private aided, unaided, and autonomous degree colleges.

Accordingly, spot admissions will be conducted in two phases. The first phase, scheduled for September 15–16, will cover Government Degree Colleges, Private Aided Colleges (Regular Courses), and Private Aided Autonomous Colleges. Institutions are required to upload the data of admitted students on the DOST portal by September 17.

The second phase, termed the "One-Time Special Spot Admission Round," will be held on September 18–19 for all categories of institutions. Priority will be given to local candidates, and any remaining seats will then be offered to non-local candidates. Colleges must upload final admission data by September 20. Detailed information about college-wise, course-wise, and category-wise vacancies is available on the official DOST website: https://dost.cgg.gov.in. Candidates are advised to contact college principals directly for guidance and verification procedures.

సాక్షి

# 'ఫీజు'కు ఎంత కోత పెట్టొచ్చు?

## ముఖ ఆధారిత హాజరు గుర్తింపు వివరాలు పంపండి

- 75 శాతం హాజరుకాని విద్యార్థులకు రీయింబర్స్‌మెంట్‌లో కత్తెరేయాల్సిందే
- ప్రతి విద్యార్థికీ యూనిక్ కోడ్ ఇచ్చేద్దాం.. డిజీ లాకర్ విధానంపై స్పీడ్ పెంచండి
- వర్సిటీల వీసీలతో సమావేశంలో ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ. వీసీ బాలకిష్టారెడ్డి



సాక్షి, హైదరాబాద్: ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను క్రమబద్ధీకరించే ప్రక్రియ మొదలైంది. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల వీసీలతో ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి శుక్రవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా అనేక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా ముఖ ఆధారిత హాజరు విధానం అమలుపై దృష్టిపెట్టారు. ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో సీట్లు పొందుతున్న విద్యార్థులు ఎంత మంది? వారిలో నిత్యం కాలేజీలకు హాజరయ్యే వారు ఎందరు? 75 శాతం లోబడి విద్యార్థుల హాజరున్న కాలేజీలు ఎన్ని? ఎందరు విద్యార్థులు ఈ విభాగం కిందకు వస్తారు? అనే అంశాలపై చర్చించినట్లు తెలిసింది. వర్సిటీల స్థాయిలో ఇప్పటికే ముఖ ఆధారిత హాజరు విధానం అమలు చేస్తున్నారని.. వర్సిటీల అనుబంధ గుర్తింపు పొందిన కాలేజీల్లో మాత్రం ఇది అమలు కావట్లేదని వీసీలు తెలిపారు. దీన్ని కచ్చితంగా అమలు చేసేలా చూడాలని చైర్మన్ సూచించినట్లు తెలిసింది.

### కోతకు లెక్కలేంటి?

కాలేజీకి సరిగా రాని విద్యార్థులకు, రెగ్యులర్‌గా కాలేజీకి వచ్చి చదివే వారికి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఒకే విధంగా ఉండటం ఏమిటనే ప్రశ్న ప్రభుత్వం నుంచి వచ్చింది. ఇలాంటి విద్యార్థులు ఎందరు ఉంటారో చెప్పాలని విద్యాశాఖ అధికారులను ప్రభుత్వం ఇటీవల అడిగింది. ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఏ మేరకు కుదించే వీలుందో పరిశీలించాలని ప్రభుత్వం భావిస్తోందని.. అందుకు అనుగుణంగా సిద్ధం కావాలని వీసీలకు దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే ఏ మేరకు ఫీజు రీయింబర్స్‌మెంట్ భారాన్ని తగ్గించే అవకాశం ఉంది? కాలేజీకి హాజరవ్వని విద్యార్థులు ఎందరు? ఈ దిశగా సమగ్ర సమాచారం సేకరించాలని వీసీలను ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి కోరినట్లు తెలిసింది. ఆ వివరాల ఆధారంగానే ఫీజు రీయింబర్స్‌మెంట్ లెక్కలను తయారు చేయాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలిసింది.

### డిజీ లాకర్ విధానం

పూర్తిగా డిజిటల్ విధానంలోకి యూనివర్సిటీలు వెళ్లాలని బాలకిష్టారెడ్డి వీసీలకు సూచించారు. సర్టిఫికెట్లను ఆన్‌లైన్ విధానంలోనూ అందుబాటులోకి తేవాలని.. దీనివల్ల తప్పుడు ధ్రువీకరణ పత్రాలను నిరోధించవచ్చని పేర్కొన్నారు. డిజీ లాకర్ విధానంతోపాటు ప్రతి విద్యార్థికీ యూనిక్ ఐడీ నంబర్ ఇవ్వాలని ప్రతిపాదించారు. ప్రతి వర్సిటీ నాణ్యతా ప్రమాణాలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని.. జాతీయ, అంతర్జాతీయ ర్యాంకులు పొందేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ దిశగా బోధన ప్రణాళికలో సమూల మార్పులు తేవాలని.. తద్వారా సమీకృత బోధన విధానం అమలుకు కృషి చేయొచ్చన్నారు. ఈ ఏడాది నుంచి పీజీ కోర్సుల్లో క్రీడాకారులకు 0.5 శాతం రిజర్వేషన్ కోటాను అమలు చేయాలని నిర్ణయించారు. సమావేశంలో మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్, వైస్ చైర్మన్లు ప్రొఫెసర్లు పురుషోత్తం, మహ్మద్, వర్సిటీల వీసీలు పాల్గొన్నారు.

సాక్షి

# ప్రైవేటు కాలేజీలు బంద్



ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సాధించుకునే దిశగా ఆందోళన చేపట్టాలని రాష్ట్రంలోని ప్రైవేటు కాలేజీలు నిర్ణయించాయి. ఇందులో భాగంగా ఈ నెల 15 నుంచి కాలేజీల నిరవధిక బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈ మేరకు 'ఫతి' ప్రతినిధులు ఉన్నత విద్యామండలికి లిఖితపూర్వకంగా తెలిపారు.

- వివరాలు 2లో ▶

సాక్షి

# ప్రైవేటు కాలేజీలు బంద్

## రీయింబర్స్‌మెంట్ బకాయిల సాధన కోసం సమ్మెబాట పట్టాలని నిర్ణయం

**15 నుంచి నిరవధికంగా కాలేజీల మూసివేత**

- పిలుపునిచ్చిన వృత్తివిద్యా కాలేజీల యాజమాన్యాల సంఘం
- ఉన్నత విద్యామండలి చైర్మన్‌కు లిఖితపూర్వకంగా వెల్లడి
- ఈ నెల 30లోగా బకాయిలు విడుదల చేయకుంటే ఆందోళన
- 16 నుంచి మేము సైతం.. డిగ్రీ, పీజీ కాలేజీల యాజమాన్య సంఘం



ఉన్నత విద్యామండలి అధికారులకు నోటీస్ అందజేస్తున్న 'ఫతి' ప్రతినిధులు

సాక్షి, హైదరాబాద్: ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సాధించుకునే దిశగా ఆందోళన చేపట్టాలని రాష్ట్రంలోని ప్రైవేటు కాలేజీలు నిర్ణయించాయి. ఇందులో భాగంగా ఈ నెల 15 నుంచి కాలేజీల నిరవధిక బంద్‌కు పిలుపునిచ్చాయి. ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్‌ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఇన్‌స్టిట్యూషన్స్(ఫతి) ప్రతినిధులు శుక్రవారం ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డిని కలిసి సమ్మె చేస్తున్నట్టు లిఖితపూర్వకంగా తెలిపాయి. ఈ నెల 30లోగా ప్రభుత్వం బకాయిలను విడుదల చేయకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించాయి. బంద్‌లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 1,500కుపైగా ఉన్న ప్రైవేట్ ఇంజనీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ, బీఈడీ, ఫార్మసీ, నర్సింగ్ కాలేజీలు మూతపడతాయని.. దీనివల్ల సుమారు 10 లక్షల మంది విద్యార్థులు నష్టపోతారని సంఘం నేతలు పేర్కొన్నారు.

**రూ. 10 వేల కోట్లకు చేరిన బకాయిలు..**

సుమారు రూ. 10 వేల కోట్ల మేర ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించడంలో సర్కారు విఫలమైందంటూ కాలేజీల యాజమాన్యాలు పేర్కొంటున్నాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయిల సాధన కోసం 'ఫతి' పేరిట ఏర్పడి పలుమార్లు ప్రభుత్వాన్ని కలిసి విజ్ఞప్తులు చేశాయి. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీఎస్ రామకృష్ణారావు సహా ప్రభుత్వ పెద్దలందరితోనూ సమావేశమయ్యాయి. అయినా సర్కారు ఒక్క రూపాయి కూడా బకాయిలు విడుదల చేయలేదు. ఈ నేపథ్యంలో ప్రత్యామ్నాయ ప్రణాళికను యాజమాన్యాలు సర్కారు ముందుంచాయి. రూ. లక్ష కోట్ల డిపాజిట్లతో ప్రత్యేకంగా ట్రస్ట్ బ్యాంక్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించాయి. రూ. లక్ష కోట్ల డిపాజిట్ల సొమ్ముతో ప్రభుత్వ వాటా పరిమితమేనని.. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్), కార్పస్ ఫండ్ వంటి ఇతర మార్గాల ద్వారా ఈ నిధులను సేకరించవచ్చని సూచించాయి. ఈ డిపాజిట్లపై వచ్చే 7 శాతం వడ్డీ (సుమారు రూ. 3 వేల కోట్లు)తో ఫీజు రీయింబర్స్ చేయవచ్చని ప్రతిపాదించాయి. అయితే అందుకు కూడా ప్రభుత్వం మొగ్గుచూపకపోవడంతో విసిగిపోయిన కాలేజీల యాజమాన్యాలు.. రాష్ట్రంలోని అన్ని రకాల వృత్తి విద్యా కాలేజీల యాజమాన్యాలు గురువారం రాత్రి సమావేశమయ్యాయి. అర్ధరాత్రి వరకు జరిగిన ఈ సమావేశం అనంతరం ఈనెల 15 నుంచి కాలేజీల నిరవధిక బంద్‌కు 'ఫతి' పిలుపునిచ్చింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయనందుకు ఇంజనీర్స్‌డేను బ్లాక్ డేగా పాటించాలని నిర్ణయించాయి.

**16 నుంచి డిగ్రీ, పీజీ కాలేజీలు కూడా..**

'ఫతి' బాటలోనే తెలంగాణ డిగ్రీ, పీజీ కాలేజీల యాజమాన్య సంఘం(టీపీడీపీఎంఏ) కూడా కాలేజీల బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ నెల 16 నుంచి కాలేజీలను మూసేస్తామని అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సూర్యనారాయణరెడ్డి, యాద రామకృష్ణలు ప్రకటించారు. శుక్రవారం ఉన్నత విద్యామండలి కార్యాలయం ముందు ధర్నా చేపట్టి ప్రభుత్వ తీరును నిరసిస్తూ నినాదాలు చేశారు.

### దసరా జరుపుకోలేని పరిస్థితులున్నాయి

ముఖ్యమంత్రే విద్యాశాఖ మంత్రిగా ఉండటంతో విద్యకు తొలి ప్రాధాన్యత లభిస్తుందనుకున్నాం. కానీ అసలు ప్రాధాన్యతే లేకుండా పోయింది. రూ. 10 వేల కోట్ల బకాయిల విడుదల కోసం 6 నెలలుగా ప్రభుత్వం చుట్టూ తిరుగుతున్నాం. ప్రత్యామ్నాయ ప్రణాళికను సర్కారు ముందుంచాం. దసరా పండుగను సంతోషంగా జరుపుకోలేని పరిస్థితులున్నాయి. జీతాలు ఇవ్వకపోతే సోమవారం నుంచి విధులకు హాజరుకాబోమని సిబ్బంది తేల్చిచెప్పారు. తప్పనిసరి పరిస్థితుల్లో కాలేజీల నిరవధిక బంద్‌కు పిలుపునిచ్చాం. ఈ నెల 30లోగా ప్రభుత్వం బకాయిలు విడుదల చేయాలి.

\- రమేశ్, 'ఫతి' చైర్మన్

### 6 నెలలుగా వేతనాలు ఇవ్వలేకపోతున్నాం

ప్రైవేటు కాలేజీల సిబ్బందికి 6 నెలలుగా వేతనాలు ఇవ్వలేకపోతున్నాం. యజమానులుగా మధ్యాహ్నం పూట కాలేజీకి వెళ్లలేకపోతున్నాం. సాయంత్రం, రాత్రిపూట వెళ్లి సంతకాలు పెట్టి వస్తున్నాం. బకాయిల విడుదల కోసం ఉప ముఖ్యమంత్రి భట్టిని నాలుగుసార్లు కలిశాం. ఇంజనీర్స్‌డేను బ్లాక్‌డేగా పాటించి, బంద్‌ను పాటించబోతున్నాం. ఆగస్టు 31 వరకు మాకు రావాల్సిన పూర్తి బకాయిలను విడుదల చేయాలి.

\- కేవీ రవికుమార్, 'ఫతి' నాయకుడు

ABN
ఆంధ్రజ్యోతి

# సాంకేతికతను అందిపుచ్చుకుంటేనే అద్భుత అవకాశాలు




మాట్లాడుతున్న ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి

## ఏఐలో నిష్ణాతులు కావాలి

**మార్పులను చాలెంజ్‌గా స్వీకరించాలి**

**తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి**

షాద్‌నగర్ అర్బన్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): సాంకేతిక విప్లవాన్ని అందిపుచ్చుకునే విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి రంగాల్లో అపూర్వ అవకాశాలున్నాయని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి తెలిపారు. తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.సీత ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం రెండు రోజుల ఏఐ జాతీయ కాన్ఫరెన్స్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. సాంకేతిక విప్లవంతో ఎన్నో మార్పులు వస్తున్నాయని, ఇందులో భాగంగా ఏఐ అనే టూల్స్ వచ్చిందని గుర్తు చేశారు. అన్ని రంగాలకు అనుసంధానంగా పనిచేస్తున్న ఏఐని ప్రతీ విద్యార్థి నేర్చుకోవాల్సిన అవశ్యకత ఏర్పడిందని గుర్తుచేశారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు సైతం ఏఐ టూల్‌ను నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఏఐపై కాన్ఫరెన్స్‌లు పెట్టే కళాశాలలో ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం చేసి, ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. పాలమూరు యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ జీఎన్.శ్రీనివాస్ మాట్లాడుతూ అన్నిరంగాల్లో దోహదపడుతున్న కృత్రిమ మేధస్సు(ఏఐ)ను ప్రతీ విద్యార్థి నేర్చుకోవాలన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు సైతం విద్యార్థులు నిత్యం వచ్చి, ఏఐ లాంటి సాంకేతిక విజ్ఞానాన్ని పెంచుకునే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలల డిప్యూటీ సెక్రటరీ డాక్టర్ కె. వేణుగోపాల్‌రావు, జిల్లా రీజినల్ డైరెక్టర్ కె. నాగార్జునరావు, షాద్‌నగర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కమల పాల్గొన్నారు.

ABN ఆంధ్రజ్యోతి

# సాంకేతికతను అందిపుచ్చుకుంటేనే అద్భుత అవకాశాలు

## ఏఐలో నిష్ణాతులు కావాలి

**మార్పులను చాలెంజ్‌గా స్వీకరించాలి**

**తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి**




మాట్లాడుతున్న ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి

షాద్‌నగర్ అర్బన్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): సాంకేతిక విప్లవాన్ని అందిపుచ్చుకునే విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి రంగాల్లో అపూర్వ అవకాశాలున్నాయని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి తెలిపారు. తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.సీత ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం రెండు రోజుల ఏఐ జాతీయ కాన్ఫరెన్స్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. సాంకేతిక విప్లవంతో ఎన్నో మార్పులు వస్తున్నాయని, ఇందులో భాగంగా ఏఐ అనే టూల్స్ వచ్చిందని గుర్తు చేశారు. అన్ని రంగాలకు అనుసంధానంగా పనిచేస్తున్న ఏఐని ప్రతీ విద్యార్థి నేర్చుకోవాల్సిన అవశ్యకత ఏర్పడిందని గుర్తుచేశారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు సైతం ఏఐ టూల్‌ను నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఏఐపై కాన్ఫరెన్స్‌లు పెట్టే కళాశాలలో ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం చేసి, ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. పాలమూరు యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ జీఎన్.శ్రీనివాస్ మాట్లాడుతూ అన్నిరంగాల్లో దోహదపడుతున్న కృత్రిమ మేధస్సు(ఏఐ)ను ప్రతీ విద్యార్థి నేర్చుకోవాలన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు సైతం విద్యార్థులు నిత్యం వచ్చి, ఏఐ లాంటి సాంకేతిక విజ్ఞానాన్ని పెంచుకునే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలల డిప్యూటీ సెక్రటరీ డాక్టర్ కె. వేణుగోపాల్‌రావు, జిల్లా రీజినల్ డైరెక్టర్ కె. నాగార్జునరావు, షాద్‌నగర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కమల పాల్గొన్నారు.

ABN
ఆంధ్రజ్యోతి

# సాంకేతికతను అందిపుచ్చుకుంటేే
# అద్భుత అవకాశాలు

## ఏఐలో నిష్ణాతులు కావాలి

**మార్పులను చాలెంజ్‌గా స్వీకరించాలి**

**తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి**




మాట్లాడుతున్న ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి

షాద్‌నగర్ అర్బన్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): సాంకేతిక విప్లవాన్ని అందిపుచ్చుకునే విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి రంగాల్లో అపూర్వ అవకాశాలున్నాయని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి తెలిపారు. తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.సీత ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం రెండు రోజుల ఏఐ జాతీయ కాన్ఫరెన్స్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. సాంకేతిక విప్లవంతో ఎన్నో మార్పులు వస్తున్నాయని, ఇందులో భాగంగా ఏఐ అనే టూల్స్ వచ్చిందని గుర్తు చేశారు. అన్ని రంగాలకు అనుసంధానంగా పనిచేస్తున్న ఏఐని ప్రతీ విద్యార్థి నేర్చుకోవాల్సిన అవశ్యకత ఏర్పడిందని గుర్తుచేశారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు సైతం ఏఐ టూల్‌ను నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఏఐపై కాన్ఫరెన్స్‌లు పెట్టే కళాశాలలో ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం చేసి, ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. పాలమూరు యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ జీఎన్.శ్రీనివాస్ మాట్లాడుతూ అన్నిరంగాల్లో దోహదపడుతున్న కృత్రిమ మేధస్సు(ఏఐ)ను ప్రతీ విద్యార్థి నేర్చుకోవాలన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు సైతం విద్యార్థులు నిత్యం వచ్చి, ఏఐ లాంటి సాంకేతిక విజ్ఞానాన్ని పెంచుకునే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలల డిప్యూటీ సెక్రటరీ డాక్టర్ కె. వేణుగోపాల్‌రావు, జిల్లా రీజినల్ డైరెక్టర్ కె. నాగార్జునరావు, షాద్‌నగర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కమల పాల్గొన్నారు.

సాక్షి

# ఏఐతో గణనీయమైన మార్పులు

## రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి

**షాద్‌నగర్‌రూరల్:** విద్యార్థుల భవిష్యత్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)తో ముడిపడి ఉందని రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర ఉన్నత విద్యామండలి, గిరిజన గురుకుల మహిళా డిగ్రీ, పీజీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో కృత్రిమ మేధపై రెండు రోజుల జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బాలకిష్టారెడ్డి విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. రానున్న రోజుల్లో సమాజంలో ఏఐతో గణనీయమైన మార్పులు వస్తాయని అన్నారు. కృత్రిమ మేధపై విద్యార్థులు ఆసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. గురుకులాల రాష్ట్ర కో ఆర్డినేటర్ డాక్టర్ నాగార్జునరావు మాట్లాడుతూ.. విద్యార్థులు తమ నైపుణ్యాన్ని నిరూపించుకోవడానికి ఇలాంటి సదస్సులు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. పాలమూరు విశ్వవిద్యాలయం వీసీ జీఎన్ శ్రీనివాసన్ మాట్లాడుతూ.. విద్యావిధానంలో కృత్రిమ మేధ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో గిరిజన డిగ్రీ గురుకులాల డిప్యూటీ సెక్రటరీ డాక్టర్ వేణుగోపాల్‌రావు, గిరిజన గురుకుల మహిళా డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నీతాపోలె, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కమల, గిరిజన గురుకుల డిగ్రీ, పీజీ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి

### జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

ప్రైవేట్ పరిశ్రమల సౌజన్యంతో నిర్వహిస్తున్న జాబ్ మేళాను సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు సాధించాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి సూచించారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అరబిందో ఫార్మా కంపెనీ సౌజన్యంతో జాబ్‌మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పాలమూరు విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ జీఎన్ శ్రీనివాసన్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కమల, ఫార్మాకంపెనీ ప్రతినిధి ఆనంద్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

సాక్షి

# ఏఐతో గణనీయమైన మార్పులు

## రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి



మాట్లాడుతున్న ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి

**షాద్‌నగర్‌రూరల్:** విద్యార్థుల భవిష్యత్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)తో ముడిపడి ఉందని రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర ఉన్నత విద్యామండలి, గిరిజన గురుకుల మహిళా డిగ్రీ, పీజీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో కృత్రిమ మేధపై రెండు రోజుల జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బాలకిష్టారెడ్డి విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. రానున్న రోజుల్లో సమాజంలో ఏఐతో గణనీయమైన మార్పులు వస్తాయని అన్నారు. కృత్రిమ మేధపై విద్యార్థులు ఆసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. గురుకులాల రాష్ట్ర కో ఆర్డినేటర్ డాక్టర్ నాగార్జునరావు మాట్లాడుతూ.. విద్యార్థులు తమ నైపుణ్యాన్ని నిరూపించుకోవడానికి ఇలాంటి సదస్సులు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. పాలమూరు విశ్వవిద్యాలయం వీసీ జీఎన్ శ్రీనివాసన్ మాట్లాడుతూ.. విద్యావిధానంలో కృత్రిమ మేధ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో గిరిజన డిగ్రీ గురుకులాల డిప్యూటీ సెక్రటరీ డాక్టర్ వేణుగోపాల్‌రావు, గిరిజన గురుకుల మహిళా డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నీతాపోలె, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కమల, గిరిజన గురుకుల డిగ్రీ, పీజీ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

### జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

ప్రైవేట్ పరిశ్రమల సౌజన్యంతో నిర్వహిస్తున్న జాబ్ మేళాను సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు సాధించాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి సూచించారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అరబిందో ఫార్మా కంపెనీ సౌజన్యంతో జాబ్‌మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పాలమూరు విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ జీఎన్ శ్రీనివాసన్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కమల, ఫార్మాకంపెనీ ప్రతినిధి ఆనంద్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ABN ఆంధ్రజ్యోతి

# 15 నుంచి ఉన్నత విద్యాసంస్థల బంద్!

- ప్రైవేటు ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య నిర్ణయం
- రూ. 8 వేల కోట్ల ఫీజు బకాయిలు చెల్లించాలి
- ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా స్పందించని ప్రభుత్వం
- కాలేజీల నిర్వహణ భారంగా మారింది: సమాఖ్య
- ఉన్నత విద్యామండలి చైర్మన్‌కు, విద్యాశాఖ కార్యదర్శికి నోటీసు అందజేత
- సీఎంతో మాట్లాడతానన్న యోగితా రాణా
- నేడు చర్చలకు రావాలన్న వేం నరేందర్‌రెడ్డి




హైదరాబాద్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): భారీగా పేరుకుపోయిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం చెల్లించకపోవడాన్ని నిరసిస్తూ ఈ నెల 15 నుంచి అన్ని ఉన్నత విద్యాసంస్థలను నిరవధికంగా బంద్ చేస్తామని ప్రైవేటు ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య ప్రకటించింది. మొత్తం రూ.8 వేల కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందని, దీనిపై కొద్ది నెలలుగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నా ఫలితం లేదని పేర్కొంది. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో బంద్ నిర్ణయం తీసుకున్నామని తెలిపింది. ఈ మేరకు సమాఖ్య ప్రతినిధులు శుక్రవారం తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డిని కలిసి బంద్ నోటీసు అందజేశారు. బడ్జెట్‌లో కేటాయించి.. ఇప్పటికే టోకెన్లు జారీ చేసిన రూ.1200 కోట్ల బకాయిలను

# విశ్వపరిశోధనాలయాలు

భారత్‌లో ఆవిష్కరణల వేగం పుంజుకొంది. దానికి తగ్గట్టుగా మేధో సంపత్తి హక్కుల (ఐపీ) కోసం దరఖాస్తులూ వెల్లువెత్తుతున్నాయి. రెండు దశాబ్దాల క్రితం దేశంలో దాఖలైన పేటెంట్లలో భారతీయ సంస్థల వాటా 20% కంటే తక్కువ. 2023కి వచ్చేసరికి ముఖచిత్రం మారిపోయింది. మొత్తం పేటెంట్ ఫైలింగ్స్‌లో ఏకంగా 57 శాతం వాటాతో మన సంస్థలు సత్తా చాటాయి. దరఖాస్తుల్లో దేశీయ యూనివర్సిటీలు ముందంజలో ఉండడం విశేషం.

**- సాక్షి, స్పెషల్ డెస్క్**

విద్యా సంస్థల నుంచి పేటెంట్ దరఖాస్తులు
మొత్తం అప్లికేషన్లలో వీటిదే అగ్రస్థానం
2009తో పోలిస్తే మూడురెట్లు పెరుగుదల




## పెరిగిన వేగం

రెండేళ్లలో దాఖలైన దాదాపు 80% పేటెంట్లు ఇప్పటికీ నమోదు కోసం వేచి ఉన్నాయి. అయితే 2000ల ప్రారంభంలో ఒక్కో పేటెంట్ మంజూరుకు 8-10 సంవత్సరాలు పట్టేంది. 2020లో చాలావరకు 2-3 ఏళ్లలోపే అయిపోయాయి. కొన్ని, దరఖాస్తు చేసిన ఏడాదిలోనే మంజూరయ్యాయి.

**పేటెంట్ దరఖాస్తుల తీరు.. విభాగాల వారిగా పెరిగిన శాతం..**

| విభాగం | 2000 | 2023 |
|---|---|---|
| కంప్యూటర్ సైన్స్ | 1.27 | 26.5 |
| ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ | 8.27 | 16.41 |
| భౌతిక శాస్త్రం | 2 | 4 |
| బయోమెడికల్ | 0.6 | 10 |

సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించే స్థాయి నుండి సృష్టికర్తగా మారడానికి మనదేశం క్రమంగా అడుగులేస్తోంది. కేంద్ర ప్రభుత్వం ఇటీవల రాజ్యసభలో వెల్లడించిన వివరాల ప్రకారం.. 2014-15లో భారతీయుల నుంచి వచ్చిన పేటెంట్ దరఖాస్తులు 12,071 కాగా, 2023-24 నాటికి ఇది 51,574కు పెరగడమే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం. అలాగే, అప్పట్లో పేటెంట్ల మంజూరు కేవలం 684 కాగా, పదేళ్లలో 25,082కు పెరిగింది. పేటెంట్ నియమాలకు సవరణలతో నిర్దిష్ట గ్రూప్స్‌నకు వేగంగా పరీక్షలు, గడువు కాలాన్ని సరళీకృతం చేయడం.. విద్యా సంస్థలు, ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌లకు దరఖాస్తు రుసుములను 80% తగ్గించడం.. ఫైలింగ్, సమాచారం పూర్తిగా డిజిటలైజేషన్ వంటి సంస్కరణలకు దారితీశాయి.

## యూనివర్సిటీల సత్తా

పేటెంట్ దాఖలు, టెక్నాలజీ బదిలీ, మేధోసంపత్తి హక్కుల (ఐపీ) ద్వారా ఆదాయ సముపార్జన వంటి అంశాల్లో అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులకు సహాయం చేయడానికి ప్రత్యేక ఐపీ సెల్స్‌ను, చట్టపరమైన సహాయ విభాగాలను ఏర్పాటు చేయడం ద్వారా విశ్వవిద్యాలయాలు కూడా ముందంజలో ఉన్నాయి. ఉన్నత విద్యా సంస్థలలో మేధోసంపత్తి హక్కులపై అవగాహన కోసం ప్రభుత్వం 2020లో 'కపిల' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అలాగే 2016లో నీతి ఆయోగ్ ప్రారంభించిన అటల్ ఇన్నోవేషన్ మిషన్ విశ్వవిద్యాలయాలు, పరిశోధనా కేంద్రాల్లో సమస్య పరిష్కార నైపుణ్యాలు, వ్యవస్థాపకతను పెంపొందిస్తోంది. 2021 సెప్టెంబరు నుంచి పేటెంట్ దరఖాస్తు రుసుము గణనీయంగా తగ్గడం యూనివర్సిటీల్లో జోష్ నింపింది. ఐఐటీ మద్రాస్ 2022లో 156 పేటెంట్లను అందుకోగా.. ఏడాదిలో ఈ సంఖ్య 300కి చేరింది. ఐఐటీ బాంబే 2023-24లో 421 పేటెంట్లతో దేశంలో అగ్రస్థానంలో ఉంది.

**గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో భారత్ 2020లో 48వ స్థానం నుంచి 2024లో 39వ స్థానానికి ఎగబాకింది.**

**భారత్‌లో పరిశోధన, అభివృద్ధి (ఆర్ అండ్ డీ)కి చేస్తున్న వ్యయం ప్రస్తుతం జీడీపీలో 0.67% మాత్రమే. ఇది యూఎస్‌లో 3.5%, చైనాలో 2.5%.**

**విద్యా సంస్థల పేటెంట్ అప్లికేషన్స్**

| సంవత్సరం | భారత్ | విదేశీ |
|---|---|---|
| 2021-22 | 7,405 | 96 |
| 2022-23 | 19,155 | 275 |
| 2023-24 | 23,306 | 237 |

## వ్యక్తులూ.. విద్యాసంస్థలూ..

2000లో వచ్చిన మొత్తం పేటెంట్ దరఖాస్తుల్లో కంపెనీలవి 43 శాతం కాగా, 2023 నాటికి ఇది 17 శాతానికి తగ్గింది. ఇదే సమయంలో వ్యక్తుల దరఖాస్తులు 10 నుంచి 32 శాతానికి పెరిగాయి. 2010లో 20 శాతంలోపే ఉన్న విద్యాసంస్థల వాటా.. ఇప్పుడు ఏకంగా 43 శాతానికి ఎగబాకింది. 2023-24లో దేశీయ సంస్థలు, వ్యక్తుల వంటి వారు పెట్టుకున్న మొత్తం పేటెంట్ దరఖాస్తులు 51,574 కాగా మంజూరైనవి 25,079. ఇందులో..

| విభాగం | దరఖాస్తులు | మంజూరు |
|---|---|---|
| ఎమ్ఎస్ఎమ్ఈలు | 3,421 | 794 |
| స్టార్టప్ | 2,546 | 747 |
| విద్యాసంస్థలు | 23,306 | 3,288 |
| వ్యక్తులు | 14,431 | 5,644 |

| | |
|---|---|
| 2010 నుంచి 2025 సెప్టెంబరు 11 వరకు ఫైల్ చేసిన పేటెంట్లు 9,32,693 | మొత్తం దరఖాస్తుల్లో మంజూరైనవి 3,20,807 |
| వీటిలో భారతీయులు దరఖాస్తు చేసినవి 3,83,073 | వీటిలో భారతీయులవి 70,088 |

**ఫైలింగ్, మంజూరులో టాప్ రాష్ట్రాలతో పాటు తెలుగు రాష్ట్రాలు**

**ఫైలింగ్**

| రాష్ట్రం | సంఖ్య |
|---|---|
| తమిళనాడు | 68,258 |
| మహారాష్ట్ర | 67,321 |
| కర్ణాటక | 46,300 |
| తెలంగాణ | 21,131 |
| ఆంధ్రప్రదేశ్ | 16,115 |

**మంజూరు**

| రాష్ట్రం | సంఖ్య |
|---|---|
| మహారాష్ట్ర | 17,160 |
| తమిళనాడు | 9,701 |
| ఢిల్లీ | 9,421 |
| తెలంగాణ | 2,042 |
| ఆంధ్రప్రదేశ్ | 1,567 |

ఆధారం: కంట్రోలర్ జనరల్ ఆఫ్ పేటెంట్స్, డిజైన్స్, ట్రేడ్‌మార్క్స్ కార్యాలయం

నమస్తే తెలంగాణ

# ఉద్యోగ నైపుణ్యతను పెంపొందించుకోవాలి



కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్ బాలకిష్టారెడ్డి, పాలమూరు విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ శ్రీనివాస్

షాద్‌నగర్‌టౌన్, సెప్టెంబర్ 12: చదువుతోనే ఉద్యోగ అవకాశాలు వస్తాయని, ఉద్యోగాలకు కావాల్సిన నైపుణ్యతను విద్యార్థులు పెంపొందించుకోవాలని తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్ బాలకిష్టారెడ్డి, పాలమూరు విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ శ్రీనివాస్ అన్నారు. షాద్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అరబిందో ఫార్మా కంపెనీ సౌజన్యంతో శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, పట్టుదలతో చదువుకుంటే మంచి ఉద్యోగాలను సాధించవచ్చన్నారు. ఉద్యోగ నైపుణ్యతను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ జాబ్ మేళాలో 35మంది అభ్యర్థులకు గాను 17మందిని ఎంపిక చేసినట్లు కంపెనీ ప్రతినిధి ఆనంద్ తెలిపారు. కౌన్సిల్ చైర్మన్ బాలకిష్టారెడ్డి, పాలమూరు విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ శ్రీనివాస్‌ను కళాశాల ప్రిన్సిపాల్ కమల శాలువాతో సన్మానించారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలను నాటి నీళ్లు పోశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, రసాయన శాస్త్ర అధ్యాపకురాలు విజయజ్యోతి, హరిత హారం కో-ఆర్డినేటర్ శాంతి, ఐ.క్యూ.ఏ.సీ కో-ఆర్డినేటర్ దేవయ్య, అధ్యాపకులు జయ, సత్యనారాయణ, నదీరా బేగం, అనురాధ, కృష్ణవేణి, యాదగిరి, అరుణ, చామంతి, సుష్మిత, నాగలింగం, సందీప్, మురళీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రైవేటు కాలేజీలు బంద్

## రీయింబర్స్‌మెంట్ బకాయిల సాధన కోసం సమ్మెబాట పట్టాలని నిర్ణయం

**15 నుంచి నిరవధికంగా కాలేజీల మూసివేత**

- పిలుపునిచ్చిన వృత్తివిద్యా కాలేజీల యాజమాన్యాల సంఘం
- ఉన్నత విద్యామండలి చైర్మన్‌కు లిఖితపూర్వకంగా వెల్లడి
- ఈ నెల 30లోగా బకాయిలు విడుదల చేయకుంటే ఆందోళన
- 16 నుంచి మేము సైతం.. డిగ్రీ, పీజీ కాలేజీల యాజమాన్య సంఘం




ఉన్నత విద్యామండలి అధికారులకు నోటీస్ అందజేస్తున్న 'ఫతి' ప్రతినిధులు

సాక్షి, హైదరాబాద్: ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సాధించుకునే దిశగా ఆందోళన చేపట్టాలని రాష్ట్రంలోని ప్రైవేటు కాలేజీలు నిర్ణయించాయి. ఇందులో భాగంగా ఈ నెల 15 నుంచి కాలేజీల నిరవధిక బంద్‌కు పిలుపునిచ్చాయి. ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్‌ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఇన్‌స్టిట్యూషన్స్(ఫతి) ప్రతినిధులు శుక్రవారం ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డిని కలిసి సమ్మె చేస్తున్నట్టు లిఖితపూర్వకంగా తెలిపాయి. ఈ నెల 30లోగా ప్రభుత్వం బకాయిలను విడుదల చేయకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించాయి. బంద్‌లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 1,500కుపైగా ఉన్న ప్రైవేట్ ఇంజనీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ, బీఈడీ, ఫార్మసీ, నర్సింగ్ కాలేజీలు మూతపడతాయని.. దీనివల్ల సుమారు 10 లక్షల మంది విద్యార్థులు నష్టపోతారని సంఘం నేతలు పేర్కొన్నారు.

**రూ. 10 వేల కోట్లకు చేరిన బకాయిలు..**

సుమారు రూ. 10 వేల కోట్ల మేర ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించడంలో సర్కారు విఫలమైందంటూ కాలేజీల యాజమాన్యాలు పేర్కొంటున్నాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయిల సాధన కోసం 'ఫతి'పేరిట ఏర్పడి పలుమార్లు ప్రభుత్వాన్ని కలిసి విజ్ఞప్తులు చేశాయి. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీఎస్ రామకృష్ణారావు సహా ప్రభుత్వ పెద్దలందరితోనూ సమావేశమయ్యాయి. అయినా సర్కారు ఒక్క రూపాయి కూడా బకాయిలు విడుదల చేయలేదు. ఈ నేపథ్యంలో ప్రత్యామ్నాయ ప్రణాళికను యాజమాన్యాలు సర్కారు ముందుంచాయి. రూ. లక్ష కోట్ల డిపాజిట్లతో ప్రత్యేకంగా ట్రస్ట్ బ్యాంక్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించాయి. రూ. లక్ష కోట్ల డిపాజిట్ల సొమ్ముతో ప్రభుత్వ వాటా పరిమితమేనని.. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్), కార్పస్ ఫండ్ వంటి ఇతర మార్గాల ద్వారా ఈ నిధులను సేకరించవచ్చని సూచించాయి. ఈ డిపాజిట్లపై వచ్చే 7 శాతం వడ్డీ (సుమారు రూ. 3 వేల కోట్లు)తో ఫీజు రీయింబర్స్‌చేయవచ్చని ప్రతిపాదించాయి. అయితే అందుకు కూడా ప్రభుత్వం మొగ్గుచూపకపోవడంతో విసిగిపోయిన కాలేజీల యాజమాన్యాలు.. రాష్ట్రంలోని అన్ని రకాల వృత్తి విద్యా కాలేజీల యాజమాన్యాలు గురువారం రాత్రి సమావేశమయ్యాయి. అర్ధరాత్రి వరకు జరిగిన ఈ సమావేశం అనంతరం ఈనెల 15 నుంచి కాలేజీల నిరవధిక బంద్‌కు 'ఫతి'పిలుపునిచ్చింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయనందుకు ఇంజనీర్స్‌డేను బ్లాక్ డేగా పాటించాలని నిర్ణయించాయి.

**16 నుంచి డిగ్రీ, పీజీ కాలేజీలు కూడా..**

'ఫతి'బాటలోనే తెలంగాణ డిగ్రీ, పీజీ కాలేజీల యాజమాన్య సంఘం(టీపీడీపీఎంఏ) కూడా కాలేజీల బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ నెల 16 నుంచి కాలేజీలను మూసేస్తామని అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సూర్యనారాయణరెడ్డి, యాద రామకృష్ణలు ప్రకటించారు. శుక్రవారం ఉన్నత విద్యామండలి కార్యాలయం ముందు ధర్నా చేపట్టి ప్రభుత్వ తీరును నిరసిస్తూ నినాదాలు చేశారు.

### దసరా జరుపుకోలేని పరిస్థితులున్నాయి

ముఖ్యమంత్రే విద్యాశాఖ మంత్రిగా ఉండటంతో విద్యకు తొలి ప్రాధాన్యత లభిస్తుందనుకున్నాం. కానీ అసలు ప్రాధాన్యతే లేకుండా పోయింది. రూ. 10 వేల కోట్ల బకాయిల విడుదల కోసం 6 నెలలుగా ప్రభుత్వం చుట్టూ తిరుగుతున్నాం. ప్రత్యామ్నాయ ప్రణాళికను సర్కారు ముందుంచాం. దసరా పండుగను సంతోషంగా జరుపుకోలేని పరిస్థితులున్నాయి. జీతాలు ఇవ్వకపోతే సోమవారం నుంచి విధులకు హాజరుకాబోమని సిబ్బంది తేల్చిచెప్పారు. తప్పనిసరి పరిస్థితుల్లో కాలేజీల నిరవధిక బంద్‌కు పిలుపునిచ్చాం. ఈ నెల 30లోగా ప్రభుత్వం బకాయిలు విడుదల చేయాలి.

- రమేశ్, 'ఫతి'చైర్మన్

### 6 నెలలుగా వేతనాలు ఇవ్వలేకపోతున్నాం

ప్రైవేటు కాలేజీల సిబ్బందికి 6 నెలలుగా వేతనాలు ఇవ్వలేకపోతున్నాం. యజమానులుగా మధ్యాహ్నం పూట కాలేజీకి వెళ్లలేకపోతున్నాం. సాయంత్రం, రాత్రిపూట వెళ్లి సంతకాలు పెట్టి వస్తున్నాం. బకాయిల విడుదల కోసం ఉప ముఖ్యమంత్రి భట్టిని నాలుగుసార్లు కలిశాం. ఇంజనీర్స్‌డేను బ్లాక్‌డేగా పాటించి, బంద్‌ను పాటించబోతున్నాం. ఆగస్టు 31 వరకు మాకు రావాల్సిన పూర్తి బకాయిలను విడుదల చేయాలి.

- కేవీ రవికుమార్, 'ఫతి'నాయకుడు

# 'ఫీజు'కు ఎంత కోత పెట్టొచ్చు?

## ముఖ ఆధారిత హాజరు గుర్తింపు వివరాలు పంపండి

- 75 శాతం హాజరుకాని విద్యార్థులకు రీయింబర్స్‌మెంట్‌లో కత్తెరేయాల్సిందే
- ప్రతి విద్యార్థికీ యూనిక్ కోడ్ ఇచ్చేద్దాం.. డిజీ లాకర్ విధానంపై స్పీడ్ పెంచండి
- వర్సిటీల వీసీలతో సమావేశంలో ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ. వీసీ బాలకిష్టారెడ్డి



సాక్షి, హైదరాబాద్: ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను క్రమబద్ధీకరించే ప్రక్రియ మొదలైంది. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల వీసీలతో ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి శుక్రవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా అనేక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా ముఖ ఆధారిత హాజరు విధానం అమలుపై దృష్టిపెట్టారు. ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో సీట్లు పొందుతున్న విద్యార్థులు ఎంత మంది? వారిలో నిత్యం కాలేజీలకు హాజరయ్యే వారు ఎందరు? 75 శాతం లోబడి విద్యార్థుల హాజరున్న కాలేజీలు ఎన్ని? ఎందరు విద్యార్థులు ఈ విభాగం కిందకు వస్తారు? అనే అంశాలపై చర్చించినట్లు తెలిసింది. వర్సిటీల స్థాయిలో ఇప్పటికే ముఖ ఆధారిత హాజరు విధానం అమలు చేస్తున్నారని.. వర్సిటీల అనుబంధ గుర్తింపు పొందిన కాలేజీల్లో మాత్రం ఇది అమలు కావట్లేదని వీసీలు తెలిపారు. దీన్ని కచ్చితంగా అమలు చేసేలా చూడాలని చైర్మన్ సూచించినట్లు తెలిసింది.

**కోతకు లెక్కలేంటి?**

కాలేజీకి సరిగా రాని విద్యార్థులకు, రెగ్యులర్‌గా కాలేజీకి వచ్చి చదివే వారికి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఒకే విధంగా ఉండటం ఏమిటనే ప్రశ్న ప్రభుత్వం నుంచి వచ్చింది. ఇలాంటి విద్యార్థులు ఎందరు ఉంటారో చెప్పాలని విద్యాశాఖ అధికారులను ప్రభుత్వం ఇటీవల అడిగింది. ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఏ మేరకు కుదించే వీలుందో పరిశీలించాలని ప్రభుత్వం భావిస్తోందని.. అందుకు అనుగుణంగా సిద్ధం కావాలని వీసీలకు దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది.

ఇందులో భాగంగానే ఏ మేరకు ఫీజు రీయింబర్స్‌మెంట్ భారాన్ని తగ్గించే అవకాశం ఉంది? కాలేజీకి హాజరవ్వని విద్యార్థులు ఎందరు? ఈ దిశగా సమగ్ర సమాచారం సేకరించాలని వీసీలను ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి కోరినట్లు తెలిసింది. ఆ వివరాల ఆధారంగానే ఫీజు రీయింబర్స్‌మెంట్ లెక్కలను తయారు చేయాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలిసింది.

**డిజీ లాకర్ విధానం**

పూర్తిగా డిజిటల్ విధానంలోకి యూనివర్సిటీలు వెళ్లాలని బాలకిష్టారెడ్డి వీసీలకు సూచించారు. సర్టిఫికెట్లను ఆన్‌లైన్ విధానంలోనూ అందుబాటులోకి తేవాలని.. దీనివల్ల తప్పుడు ధ్రువీకరణ పత్రాలను నిరోధించవచ్చని పేర్కొన్నారు. డిజీ లాకర్ విధానంతోపాటు ప్రతి విద్యార్థికీ యూనిక్ ఐడీ నంబర్ ఇవ్వాలని ప్రతిపాదించారు. ప్రతి వర్సిటీ నాణ్యతా ప్రమాణాలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని.. జాతీయ, అంతర్జాతీయ ర్యాంకులు పొందేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ దిశగా బోధన ప్రణాళికలో సమూల మార్పులు తేవాలని.. తద్వారా సమీకృత బోధన విధానం అమలుకు కృషి చేయొచ్చన్నారు. ఈ ఏడాది నుంచి పీజీ కోర్సుల్లో క్రీడాకారులకు 0.5 శాతం రిజర్వేషన్ కోటాను అమలు చేయాలని నిర్ణయించారు. సమావేశంలో మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్, వైస్ చైర్మన్లు ప్రొఫెసర్లు పురుషోత్తం, మహ్మద్, వర్సిటీల వీసీలు పాల్గొన్నారు.

సహాయ ఆచార్యుల నియామక

# జీఓలో సవరణ తప్పదు!

**● వీసీల ఏకాభిప్రాయం**

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాల పరిధిలో సహాయ ఆచార్యుల నియామకానికి విధివిధానాలను రూపొందించి ప్రభుత్వం జారీ చేసిన జీఓ 21లో కొన్ని సవరణలు చేయక తప్పదని ఉపకులపతులు స్పష్టంచేశారు. యూజీసీ మార్గదర్శకాల ప్రకారం పీహెచ్‌డీకి 30 శాతం వెయిటేజీ ఇవ్వాలని, అందుకు భిన్నంగా జీఓ 21లో 10 శాతమే అని పేర్కొన్నారని, ఆ ప్రకారం నియామకాలు చేపడితే న్యాయపరమైన సమస్యలు తలెత్తి ప్రక్రియ మొత్తం ఆగిపోతుందని వీసీలు తేల్చిచెప్పారు. రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థల్లో విద్యార్థులకు, సిబ్బందికి ముఖ గుర్తింపు హాజరు(ఎఫ్‌ఆర్‌ఎస్) అమలు చేయాలని ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ క్రమంలో ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి అన్ని వర్సిటీల ఉపకులపతులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. వివిధ అంశాలపై వారి అభిప్రాయాలను స్వీకరించారు. ఈ సందర్భంగా యూజీసీ నిబంధనలకు భిన్నంగా జీఓ 21లో ఉన్న వాటిని సవరించాలని వీసీలు ఏకాభిప్రాయం వ్యక్తంచేశారు. ఇదే విషయాన్ని త్వరలో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లనున్నారు. సమావేశంలో మండలి ఉపాధ్యక్షులు పురుషోత్తం, మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, ఉప కులపతులు టి.కిషన్‌కుమార్‌రెడ్డి, అల్తాఫ్ హుస్సేన్, యాదగిరిరావు, ఉమేశ్‌కుమార్, జీఎన్ శ్రీనివాస్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

**సమావేశంలో చర్చించిన అంశాలు.. నిర్ణయాలు ఇవీ..**

◆ అన్ని వర్సిటీల్లో ఎఫ్‌ఆర్‌ఎస్ అమలు చేయాలి.

◆ సీపీగెట్ ద్వారా పీజీ ప్రవేశాల్లో క్రీడా కోటా అమలు.

◆ ఉన్నత విద్యామండలి మార్గదర్శకత్వంలో రూపొందించిన డిగ్రీ సిలబస్‌ను అన్ని వర్సిటీలు అమలు చేయాలి. ఆంగ్లం, ఇతర భాషా సబ్జెక్టులను డిగ్రీ పూర్తయ్యే వరకు ఆరు సెమిస్టర్లలో అమలు చేయాలని ఒకరిద్దరు వీసీలు కోరినా... మిగిలిన వారు నాలుగు సెమిస్టర్లలో మాత్రమే అమలు చేయాలన్నారు. పేద విద్యార్థుల కోసం రూపొందించిన రీడింగ్ మెటీరియల్, ఆడియో పాఠాలను వీసీలు పరిశీలించారు. వాటిని విద్యార్థులకు ఉచితంగా అందజేస్తారు.

◆ ప్రతి విశ్వవిద్యాలయంలో డిజీ లాకర్, అకడమిక్ బ్యాంకు క్రెడిట్స్(ఏబీసీ), అపార్ ఐడీ తదితర వాటి పురోగతిపై ఛైర్మన్ ఆరా తీశారు.



## పార్ట్‌టైం పీహెచ్‌డీ పరీక్షలు ప్రారంభం

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూలో పార్ట్‌టైం పీహెచ్‌డీ ప్రవేశ పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. వివిధ బ్రాంచుల్లో ప్రవేశాల కోసం మొత్తం 995మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్న విషయం తెలిసిందే. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగిన మొదటి సెషన్‌లో 128కిగాను 88మంది, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 4.30వరకు జరిగిన రెండో సెషన్‌లో 37మందికి 22మంది పరీక్ష రాశారు. పరీక్షలు 14 వరకు కొనసాగుతాయి.

# జేఎన్‌టీయూలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి



కేపీహెచ్‌బీకాలనీ: జేఎన్‌టీయూలోని డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం జేఎన్‌టీయూలోని డ్రైనేజీ సమస్యను పరిశీలించారు. సాయినగర్, 6వ ఫేజ్ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సమస్యను పరిష్కరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ఈఈ చంద్రశేఖర్, సీఈ శ్రీనివాస్, ఏఈ వెంకటేశ్వర్లు, జీహెచ్ఎంసీ ఏఈ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# Pvt colleges announce indefinite closure

**Hyderabad:** Private colleges across Telangana have announced an indefinite closure from Monday, coinciding with Engineer's Day, which they said will be observed as a 'Black Day.'

The decision, announced on Friday by the Federation of Association of Telangana Higher Institutions, was taken in protest against the state govt's failure to release ₹1,200 crore in fee reimbursement dues, despite budgetary allocation and repeated representations. Meanwhile, V Balakista Reddy, chairman of the Telangana Higher Education Council (TGCHE), said, "We have received the set of complaints submitted by various higher educational institutions in the state. We will review them, convene a meeting with the federation and take a decision accordingly." TNN



# పీజీ అడ్మిషన్లలో స్పోర్ట్స్ కోటా

- యూజీసీ గైడ్‌లైన్స్‌కు తగ్గట్టుగా జీవో 21కి మార్పులు
- వీసీల సమావేశంలో టీజీసీహెచ్ఈ చైర్మన్ బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్, వెలుగు:**

ఈ విద్యాసంవత్సరం నుంచి పీజీ కోర్సుల అడ్మిషన్లలో స్పోర్ట్స్ కోటాను అమలు చేయనున్నట్టు టీజీసీహెచ్ఈ చైర్మన్ బాలకిష్టారెడ్డి తెలిపారు. వర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ల భర్తీకి సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన జీవో 21కి యూజీసీ గైడ్‌లైన్స్ కు తగ్గట్టుగా మార్పులు చేయనున్నట్టు చెప్పారు. శుక్రవారం టీజీసీహెచ్ఈ ఆఫీసులో వీసీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అన్ని వర్సిటీల పరిధిలో సుమారు 80- 90 శాం బయోమెట్రిక్/ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ విధానం అమలు అవుతోందని, త్వరలో అన్ని కాలేజీల్లోనూ దీన్ని అమలు చేయాలని డిసైడ్ అయ్యారు. దశలవారీగా ప్రైవేటు కాలేజీల్లోనూ ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో వివిధ సబ్జెక్టులకు ఎక్స్‌పర్ట్స్‌తో తయారు చేయించిన సిలబస్‌ను అన్ని వర్సిటీల్లో అమలు చేయాలని తీర్మానం చేశారు. ఇంగ్లిష్ లాంగ్వేజీలో కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచేందుకు తయారు చేసిన ఇంగ్లిష్ సబ్జెక్టులనూ అన్ని వర్సిటీలు అమలు చేయాలని నిర్ణయించారు. టీచర్లకు హ్యాండ్ బుక్, విద్యార్థులకు వర్క్ బుక్ ఇవ్వనున్నట్టు కౌన్సిల్ అధికారులు తెలిపారు. ఏఐసీటీఈ, బార్ కౌన్సిల్, ఫార్మసీ కౌన్సిల్ ఇలా అన్ని సంస్థలూ అటెండెన్స్ 75 శాతం ఉండాలని నిర్ణయించాయని.. దాన్ని అన్ని సంస్థలూ అమలు చేయాలని అధికారులు సూచించారు. సమావేశంలో కౌన్సిల్ వైస్ చైర్మన్లు పురుషోత్తం, మహమూద్, సెక్రటరీ శ్రీరామ్ వెంకటేశం, ఇతర వీసీలు పాల్గొన్నారు.

# Mental health safeguards must in colleges: UGC

Nirupa Vatyam
@timesofindia.com

**Hyderabad:** Following the Supreme Court's judgment in a case pertaining to the death of a NEET aspirant by suicide from Andhra Pradesh, the University Grants Commission (UGC) has directed educational institutions to hire a qualified counsellor or psychologist and not segregate students based on their academic performance.

To ensure the mental well-being of students, it also asked colleges, coaching institutes, and other higher educational institutions (HEIs) not to set unrealistic academic targets. For coaching hubs like Hyderabad, where students migrate in large numbers, authorities were asked to implement heightened mental health protections and preventive measures.



**SOME OF SC GUIDELINES**

- Uniform mental health policy in all educational institutions
- One counsellor, psychologist, or social worker in educational institutions with 100 or more students
- Sensitisation programmes for parents & guardians
- Prepare annual report indicating number of wellness interventions, student referrals, training sessions & mental health-related activities
- Prioritise extracurricular activities & personality development initiatives
- Regular, structured career counselling services for students & parents or guardians

"The Supreme Court has issued guidelines for students' mental well-being for appropriate adoption by HEIs, educational bodies, which shall remain in force and be binding until such time as appropriate legislation or regulatory frameworks are enacted by the competent authority," guidelines from UGC read. "All HEIs are requested to take immediate cognizance of the guidelines issued. You are further requested to instruct all affiliated colleges under your jurisdiction to strictly comply with the above-mentioned orders of the Supreme Court."

The guidelines also ask colleges, both govt and private, to reduce academic pressure through structured academic planning, availability of continuous psychological support, and the establishment of institutional mechanisms for monitoring and accountability to safeguard student mental well-being.

It also asked institutes to install tamper-proof ceiling fans or equivalent safety devices and restrict access to rooftops, balconies, and other high-risk areas, to prevent deaths by suicide.

UGC also made it clear that guidelines issued by the SC should be implemented along with, but not instead of, the ongoing work of the National Task Force on Mental Health Concerns of Students.

Faculty at both intermediate and professional colleges said that psychological support is missing from most of the colleges. "No matter how many guidelines or circulars are released, nothing is changing at ground level. Intermediate colleges are worse as coaching institutes put almost a hundred students in a class and the faculty do not even have time to know a student's name or problems he/she is facing," said A Santosh Kumar, President, Telangana Schools Technical Colleges Employees Association.

They pointed out that most measures remain only on paper as some colleges show that they have counsellors, but they are not available on campus and students have no access to them.

Even faculty at govt colleges said that a majority of them do not have any counsellors to guide students.

# 15 నుంచి ప్రైవేట్ ప్రొఫెషనల్ కాలేజీలు బంద్

- 16 నుంచి డిగ్రీ, పీజీ కాలేజీలు కూడా..
- ప్రైవేటు కాలేజీల మేనేజ్మెంట్ల సంఘం నిర్ణయం
- రీయింబర్స్ మెంట్ బకాయిలు రిలీజ్ చేయాలని డిమాండ్

**హైదరాబాద్, వెలుగు:** పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని కోరుతూ ప్రైవేట్ మేనేజ్మెంట్ల అసోసియేషన్లు కాలేజీల బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈ నెల 15 నుంచి ఇంజినీరింగ్, ఫార్మసీతో పాటు ఇతర అన్ని ప్రొఫెషనల్ కాలేజీలను నిరవధికంగా బంద్ చేస్తున్నట్టు ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్స్ ఆఫ్ తెలంగాణ హైయర్ ఇన్‌స్టిట్యూషన్స్ (ఫతీ) ప్రకటించింది. 15న ఇంజినీరింగ్స్ డేను.. బ్లాక్ డేగా పాటించాలని డిసైడ్ అయింది. శుక్రవారం హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్ బాలకిష్టారెడ్డి, సెక్రటరీ




శ్రీరామ్ వెంకటేశ్‌కు ఫతీ చైర్మన్ ఎన్. రమేశ్ బాబు, సెక్రటరీ జనరల్ రవికుమార్, ట్రెజరర్ కే కృష్ణారావు నేతృత్వంలోని బృందం వినతిపత్రం అందించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో రూ.8 వేల కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు ఉన్నాయని, వీటిని రిలీజ్ చేయాలని ఏడాదిన్నరగా ప్రభుత్వానికి పలు దఫాలుగా వినతిపత్రాలు అందించినట్టు చెప్పారు. వీటిలో రూ.1,200 కోట్లకు టోకెన్లు రిలీజ్ చేసినా.. ఇప్పటికీ నిధులు విడుదల చేయలేదన్నారు. కాలేజీలకు భారీగా బకాయిలు పెరగడంతో, ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితులు ఉన్నాయన్నారు. దసరా పండుగ నేపథ్యంలో జీతాల కోసం వేలాది మంది ఉద్యోగులు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే బకాయిలు రిలీజ్ చేయకపోతే కాలేజీలు నడిచే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సీఎస్ రామకృష్ణారావునూ కలిసి వినతిపత్రం అందించారు.

**16 నుంచి డిగ్రీ, పీజీ కాలేజీల బంద్..**

రాష్ట్రంలోని ప్రైవేటు డిగ్రీ, పీజీ కాలేజీలకు రావాల్సిన ఫీజు బకాయిలను రిలీజ్ చేయాలని కోరుతూ ఈ నెల 16 నుంచి డిగ్రీ, పీజీ కాలేజీలను కూడా బంద్ చేస్తున్నట్టు ఆ కాలేజీల మేనేజ్మెంట్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి. సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. శుక్రవారం టీజీసీహెచ్ఈ ముందు మేనేజ్మెంట్ల ప్రతినిధులు నిరసన తెలిపారు. అనంతరం కౌన్సిల్ చైర్మన్ బాలకిష్టారెడ్డికి వినతిపత్రం అందించారు. ఎంప్లాయీస్‌కు జీతాలివ్వలేక, భవనాలకు అద్దెలు కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు.

# TG private colleges to shut indefinitely from Sept 15

## Engineer's Day to be observed as Black Day, in protest against govt's continued delay in releasing fee reimbursement dues

HANS NEWS SERVICES
HYDERABAD

IN an unprecedented move, the Federation of Associations of Telangana Higher Institutions (FATHI) on Friday declared an indefinite closure of private colleges across the State starting September 15, coinciding with Engineer's Day. The federation also announced that the day would be observed as a Black Day, marking a somber protest against the State government's continued delay in releasing fee reimbursement dues.

The executive committee of the FATHI stated that despite repeated representations and submission of viable proposals to ease the financial burden on the government, there has been no response from the authorities. The managements have demanded the immediate



release of Rs 1,200 crore in pending dues for tokens already approved under the fee reimbursement scheme, along with the establishment of a Fee Funding Bank to ensure long-term sustainability.

### Crisis deepens across campuses

The delay has pushed private institutions into a severe financial crisis. Faculty and staff salaries have remained unpaid for months, forcing many educators to abandon duties due to the inability to meet basic daily needs. Academic activities have been disrupted, and with the festive Dasara season approaching, thousands of families dependent on these salaries are left without financial means to celebrate.

"The morale is at an all-time low," said a senior college administrator. "Managements are unable to face their own faculty and staff, who are in deep distress. This is not just an institutional failure—it's a humanitarian one."

The FATHI decision, it said, followed the government's response that was sparking outrage from all the stakeholders. Adding to the frustration, the government recently convened a meeting of Vice-Chancellors to discuss implementing a facial-recognition-based attendance system linked to the fee reimbursement scheme. FATHI criticized the move as a diversionary tactic aimed at reducing reimbursement allocations rather than addressing the core financial crisis.

"This is a technocratic solution to a fiscal emergency," said a FATHI spokesperson. "It only adds to the suffering of students, faculty, and management."

The indefinite strike, set to begin on September 15, celebrated nationally as Engineer's Day in honor of Sri Mokshagundam Visvesvaraya, will now be marked as a Black Day in Telangana's private education sector. FATHI stated that if Visvesvaraya were alive today, he would be deeply saddened by the state of professional education in the region.

The federation expressed regret over the inconvenience caused to students and parents but held the government solely responsible for the crisis. "Education, livelihoods, and the future of lakhs of students cannot be compromised any further," the statement concluded.

The strike is set to continue until the government releases the pending dues and engages meaningfully with institutional stakeholders.

# TG private colleges to shut indefinitely from Sept 15

**Engineer's Day to be observed as Black Day, in protest against govt's continued delay in releasing fee reimbursement dues**

HANS NEWS SERVICES
HYDERABAD



IN an unprecedented move, the Federation of Associations of Telangana Higher Institutions (FATHI) on Friday declared an indefinite closure of private colleges across the State starting September 15, coinciding with Engineer's Day. The federation also announced that the day would be observed as a Black Day, marking a somber protest against the State government's continued delay in releasing fee reimbursement dues.

The executive committee of the FATHI stated that despite repeated representations and submission of viable proposals to ease the financial burden on the government, there has been no response from the authorities. The managements have demanded the immediate release of Rs 1,200 crore in pending dues for tokens already approved under the fee reimbursement scheme, along with the establishment of a Fee Funding Bank to ensure long-term sustainability.

**Crisis deepens across campuses**

The delay has pushed private institutions into a severe financial crisis. Faculty and staff salaries have remained unpaid for months, forcing many educators to abandon duties due to the inability to meet basic daily needs. Academic activities have been disrupted, and with the festive Dasara season approaching, thousands of families dependent on these salaries are left without financial means to celebrate.

"The morale is at an all-time low," said a senior college administrator. "Managements are unable to face their own faculty and staff, who are in deep distress. This is not just an institutional failure—it's a humanitarian one."

The FATHI decision, it said, followed the government's response that was sparking outrage from all the stakeholders. Adding to the frustration, the government recently convened a meeting of Vice-Chancellors to discuss implementing a facial-recognition-based attendance system linked to the fee reimbursement scheme. FATHI criticized the move as a diversionary tactic aimed at reducing reimbursement allocations rather than addressing the core financial crisis.

"This is a technocratic solution to a fiscal emergency," said a FATHI spokesperson. "It only adds to the suffering of students, faculty, and management."

ప్రపంచ దేశాలతో పోటీ పడేలా విద్యార్థులను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. దీనికోసం ప్రతిఏటా 200 మంది టీచర్లను సింగపూర్, సౌత్ కొరియా వంటి దేశాలకు పంపించి.. అక్కడి విద్యా విధానాలను అధ్యయనం చేయిస్తామని ప్రకటించారు. ‘‘మనలో మనం పోటీ పడటం కాదు. పక్క ఊరిని చూసి పోటీ పడడం కాదు. ప్రపంచ దేశాలతో మనం పోటీ పడాలి. సింగపూర్, దక్షిణ కొరియా, జపాన్, జర్మనీ, చైనా వంటి దేశాలు అభివృద్ధి చెందడానికి ప్రధాన కారణం అక్కడి విద్యార్థులు, యువతకు నాణ్యమైన విద్యతో పాటు నైపుణ్యాలు అందించడమే. విదేశాలకు వెళ్లి శిక్షణ పొందిన టీచర్లు.. తాము నేర్చుకున్న జ్ఞానాన్ని, నైపుణ్యాన్ని మన ప్రభుత్వం పాఠశాలల పిల్లలకు అందించాలి. దీంతో తెలంగాణ విద్యా వ్యవస్థలో సరికొత్త మార్పులు వస్తాయి. ప్రపంచంతో పోటీపడే తరాలను మనం తయారు చేయగలం’’ అని పేర్కొన్నారు. ‘‘కేవలం చదువు మాత్రమే కాదు.. నైపుణ్యాభివృద్ధి కూడా అవసరం. ఇందుకోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం. 65 ఐటీఐలను టాటా కంపెనీతో కలిసి అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు (ఏటీసీ)గా అప్‌గ్రేడ్ చేశాం. దేశ ప్రతిష్టను పెంచేలా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకాడమీని ఏర్పాటు చేస్తున్నాం’’ అని తెలిపారు. ‘‘విద్యార్థులు డ్రగ్స్, గంజాయికి అలవాటుపడి తప్పుదారిలో పడకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. వీటిపై ఉక్కుపాదం మోపేందుకు ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేశాం. విద్యార్థుల భవిష్యత్తే తెలంగాణ భవిష్యత్తు. దాన్ని టీచర్ల చేతుల్లో పెడుతున్నాం. అందరం కలిసి తెలంగాణను పునర్నిర్మించుకుందాం’’ అని పిలుపునిచ్చారు. కాగా, శిల్పకళా వేదికలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం పరిశీలించారు. కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు కె.కేశవరావు, వేం నరేందర్ రెడ్డి, టీచర్ ఎమ్మెల్సీలు శ్రీపాల్ రెడ్డి, మల్క కొమరయ్య, ఏవీఎన్ రెడ్డి, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, విద్యాశాఖ సెక్రటరీ యోగితారాణా, టీజీసీహెచ్ఈ చైర్మన్ బాలకిష్టారెడ్డి, తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి తదితరులు పాల్గొన్నారు.

**కేజ్రీవాల్ గెలుపుకు కారణమదే**

ఢిల్లీలో కేజ్రీవాల్ రెండోసారి, మూడోసారి సీఎం కావడానికి ప్రధాన కారణం.. ఆయన అక్కడ విద్యా రంగంలో తీసుకొచ్చిన సమూల మార్పులేనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యా రంగంలో చేసిన అభివృద్ధిని చూసే కేజ్రీవాల్‌ను ప్రజలు మళ్లీ మళ్లీ గెలిపించారని చెప్పారు. ‘‘ఈ విషయంలో నాకూ కొంచెం స్వార్థం ఉంది. మీరు (టీచర్లు) మంచిగా పని చేస్తే నేను కూడా రెండోసారి, మూడోసారి సీఎం అవ్వడానికి చాన్స్ ఉంటుంది. నేను ఫామ్‌హౌస్‌లో నిద్రపోయి మిమ్మల్ని కష్టం చెయ్యిమని చెప్పను. మీతో కలిసి నేనూ పని చేస్తాను’’ అని అన్నారు.

**సర్కార్‌లో పిల్లలు తగ్గడానికి కారణమెవరు?**

రాష్ట్రంలోని 27 వేల సర్కార్ స్కూళ్లలో 24 లక్షల మంది చదువుతుండగా.. 11వేల ప్రైవేటు బడుల్లో 34 లక్షల మంది చదువుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. దీనికి ప్రభుత్వమో లేదా టీచర్లో కారణమని.. ఈ బాధ్యత నుంచి తప్పించుకోలేమని చెప్పారు. ప్రభుత్వం వసతులు కల్పించినా, పిల్లలకు నమ్మకం కలిగించడంలో విఫలమై ఉండొచ్చని.. ఒకవేళ ప్రభుత్వం అన్నీ చేసినా, అమలు చేయడంలో టీచర్ల నుంచి కొంత జాప్యం జరిగి ఉండొచ్చని పేర్కొన్నారు.

### కేజీ టు పీజీ ఏమైంది?

గత ప్రభుత్వం కేజీ టు పీజీ ఉచిత విద్యనందిస్తామని చెప్పి పదేండ్లు కాలం గడిపిందని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. మారుమూల ప్రాంతాల్లోని సింగిల్ టీచర్ స్కూళ్లను మూసేసిందని మండిపడ్డారు. ‘‘గత ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులే ప్రైవేట్ యూనివర్సిటీలు పెట్టుకుని, విద్యను పూర్తిగా వ్యాపారంగా మార్చి, లాభసాటి వనరుగా చేసుకున్నారు. వాళ్ల హయాంలో సర్కారు వర్సిటీ లలో నియామకాలు జరగలేదు. ఇంటర్మీడియెట్ కాలేజీలు మూతపడే పరిస్థితి వచ్చింది. ఉస్మానియా, కాకతీయ వంటి వర్సిటీలు.. వాటి వైభవాన్ని కోల్పోయే పరిస్థితికి వచ్చాయి’’ అని పేర్కొన్నారు.

### 55 రోజుల్లోనే 11 వేల టీచర్ పోస్టులు



తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే డీఎస్సీ వేసి కేవలం 55 రోజుల్లోనే 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేసినట్టు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గత పదేండ్లుగా టీచర్ల బదిలీలు, నియామకాలు సక్రమంగా జరగలేదని అన్నారు. ‘‘సర్కారు బడుల్లో వసతుల కల్పన బాధ్యతను అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలకు అప్పగించినం. ప్రతిఏటా స్కూళ్ల నిర్వహణకు రూ.130 కోట్లు సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా అందిస్తున్నాం. గతంలో ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థుల సంఖ్య తగ్గుతూ వచ్చింది. కానీ, మా ప్రభుత్వం వచ్చాక ప్రైవేటు బడుల నుంచి 3 లక్షల మంది సర్కారు స్కూళ్లలో చేరారు. ఇది టీచర్ల కృషికి నిదర్శనం’’ అని చెప్పారు. తాను సీఎంగా బాధ్యతలు చేపట్టిన వెంటనే డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. ‘‘ధనిక రాష్ట్రమని చెప్పిన గత పాలకులు.. ఈ ఆలోచన ఎందుకు చేయలేదు? పేద పిల్లలకు మంచి భోజనం పెట్టాలని, మెరుగైన వసతులు కల్పించాలని ఎందుకు ఆలోచించలేదు? కొన్ని చోట్ల ఫుడ్ పాయిజన్ అయి పిల్లలు ఆస్పత్రి పాలైన ఘటనలు చూసినప్పుడు నాకు చాలా బాధ కలిగింది. టీచర్లు కూడా పిల్లలతో కలిసి భోజనం చేస్తే ఇలాంటి తప్పులు జరగవు. ఇకపై టీచర్లందరూ పిల్లలతో కలిసి భోజనం చేయండి. అప్పుడు పిల్లలకు ఒక నమ్మకం వస్తుంది. తప్పు జరగకుండా చూసుకునే బాధ్యత మనపైనా ఉంటుంది’’ అని అన్నారు.

# ఈ నెల 15న కామారెడ్డిలో కాంగ్రెస్ సభ

(మొదటి పేజీ తరువాయి)



అధికారంలో ఉండి పాదయాత్ర చేపట్టానని, ప్రజల నుంచి మంచి స్పందన వస్తున్నదని చెప్పారు. సీఎం, మంత్రులు, పార్టీ నాయకులు అందరూ తనకు మద్దతు ఇచ్చారని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లామని చెప్పారు.

**త్వరలో కమిటీలు**

పార్టీ గ్రామ, మండల, జిల్లా కమిటీలను త్వరలో ప్రకటించబోతున్నామని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. వారం, పది రోజుల్లో అన్ని కమిటీలు పూర్తి చేస్తామని ప్రకటించారు. పనిచేసేవారికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందని, కార్యకర్తలు ఆదిశగా పనిచేయాలని సూచించారు. లోకల్ బాడీ కంటే ముందే నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తామని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇతర సంక్షేమ పథకాల్లో చేతివాటం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎమ్మెల్సీగా అజారుద్దీన్ పేరు ప్రకటించడం కేబినెట్ నిర్ణయమని పేర్కొన్నారు.

**కవితను కాంగ్రెస్‌లోకి తీసుకునే ప్రసక్తే లేదు..**

ఫ్లైట్ లో ఎవరైనా ప్రయాణిస్తారని, సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఒకే ఫ్లైట్‌లో పోయారనేది అవాస్తవమని మహేశ్‌గౌడ్ తెలిపారు. ‘‘నేను, కవిత కూడా చాలాసార్లు ఒకే ఫ్లైట్‌లో వెళ్లాం. అయినంత మాత్రాన ములాఖత్ అయినట్టా?’’ అని ప్రశ్నించారు. కవిత కాంగ్రెస్‌లోకి వస్తదని అనుకోవట్లేదని, ఆమెను పార్టీలోకి తీసుకోవాల్సి అవసరం కూడా లేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ చచ్చిన పాము లాంటిందని, ఆ పార్టీలో కుటుంబ తగాదాలు జరుగుతున్నాయని చెప్పారు. హరీశ్‌రావు, సంతోష్‌రావు అవినీతిని కవిత బట్టబయలు చేసిందని పేర్కొన్నారు. కాళేశ్వరంలో కరప్షన్ జరిగింది నిజమేనని కవిత ఒప్పుకున్నదని తెలిపారు. నేరెళ్ల బాధితుల పరామర్శకు ఏఐసీసీ చీఫ్ వెళ్తే రానివ్వలేదని, ఈ ఘటనపై ఆ రోజే కవిత మాట్లాడితే ఆమెకు సెల్యూట్ చేసేవాడినని పేర్కొన్నారు. కాళేశ్వరం అవినీతిపై రాష్ట్ర సర్కారు చర్యలు తీసుకుంటే కక్షపూరితంగా వ్యవహరిస్తుందంటున్నారని, అందుకే సీబీఐకి అప్పగించామని తెలిపారు. ఈ విషయంలో సీబీఐ నిష్పక్షపాతంగా పనిచేస్తుందని అనుకుంటున్నామన్నారు.

### రాజగోపాల్ రెడ్డి విషయాన్ని ఏఐసీసీ పరిశీలిస్తున్నది

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విషయంలో కొంత కన్ఫ్యూజన్ ఉన్నమాట వాస్తవమేనని, ఆయన విషయాన్ని ఏఐసీసీ పరిశీలిస్తున్నదని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. కోమటిరెడ్డి బ్రదర్స్ ముక్కు సూటిగా మాట్లాడుతారన్నారని చెప్పారు. మంత్రి పదవుల విషయంలో జిల్లాను యూనిట్‌గా చూడలేమని, రాష్ట్ర యూనిట్‌గానే పరిగణిస్తామని పేర్కొన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బండి సంజయ్ ఓటర్లను మాయ చేసిండని దుయ్యబట్టారు. తెలంగాణకు ఇవ్వాల్సిన యూరియా వాటా కేంద్రం ఇవ్వకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. దేశవాప్తంగా యూరియా కొరత ఉన్నదని, కేంద్రం యూరియా ఇవ్వకుండా తప్పుడు ప్రచారం చేస్తున్నదని ఆరోపించారు. యూరియా కొరత విషయంలో కేంద్ర ప్రభుత్వానిదే నైతిక బాధ్యత అని పేర్కొన్నారు.

# ప్రపంచంలోనే ఫస్ట్ ట్రిలియనీర్‌గా మస్క్!

## కంపెనీ లక్ష్యాలు నెరవేరితే 900 బిలియన్ డాలర్లకు పెరగనున్న టెస్లా చీఫ్ సంపద



**న్యూఢిల్లీ:** ప్రపంచంలోనే అత్యంత సంపన్నుల జాబితాలో ఉన్న టెస్లా చీఫ్ ఎలాన్ మస్క్ త్వరలో మరో రికార్డు సృష్టించబోతున్నారు. ప్రపంచంలోనే ఫస్ట్ ట్రిలియనీర్ గా అవతరించనున్నారు. ఎలక్ట్రిక్ కార్ల సంస్థ టెస్లా తాtను అనుకున్న లక్ష్యాలను చేరుకుంటే, ప్రోత్సాహక ప్యాకేజీ కింద మస్క్ కు భారీ మొత్తంలో డబ్బు సమకూరుతుంది. దీంతో ఆయన సంపద బాగా పెరిగి ప్రపంచంలోనే ఫస్ట్ ట్రిలియనీర్ గా మస్క్ చరిత్ర సృష్టించే అవకాశం ఉంది. ప్రస్తుతం ఆయన సంపద విలువ దాదాపు 400 బిలియన్ డాలర్లు (రూ.35 లక్షల కోట్లు). వచ్చే రోజుల్లో తమ సంస్థ మార్కెట్ విలువను భారీగా పెంచేందుకు టెస్లా తీవ్రంగా ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పుడు 1.1 ట్రిలియన్ డాలర్లుగా ఉన్న కంపెనీ మార్కెట్ విలువను వచ్చే పదేండ్లలో గణనీయంగా పెంచాలని కంపెనీ ప్రతిపాదించింది. ఈ నేపథ్యంలో రోబోట్యాక్సీ, ఏఐ మార్కెట్ విస్తరణ వంటి లక్ష్యాలను నిర్దేశించుకుంది. ఈ లక్ష్యాలను సాధిస్తే, ప్రతిపాదించిన ప్రోత్సాహక ప్యాకేజీ కింద మస్క్ కు భారీగా షేర్లు సమకూరుతాయి. దాదాపు 900 బిలియన్ డాలర్లు (రూ.79 లక్షల కోట్లు) ఆయనకు సమకూరతాయని అంచనా. దీంతో ప్రపంచంలోనే ఫస్ట్ ట్రిలియనీర్ గా మస్క్ రికార్డు నెలకొల్పే అవకాశం ఉంది.

# ‘రిచ్ మండ్ విల్లా’ లడ్డూకు రూ.2.32 కోట్లు



గండిపేట్, వెలుగు: హైదరాబాద్ బండ్లగూడ జాగీర్‌కార్పొరేషన్ పరిధిలోని రిచ్‌మండ్ విల్లా గ్రేటర్ కమ్యూనిటీలో ఏర్పాటు చేసిన గణేశుడి లడ్డూ రికార్డు ధర పలికిం ది. ఆర్‌వీడీఐవైఏ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు 25 మంది కలిసి రూ.2.32 కోట్లకు ఈ లడ్డూను దక్కించుకున్నారు. ఏటా ఈ లడ్డూను వేలంలో ఈ ట్రస్ట్ సభ్యులే సొంతం చేసుకుంటున్నారు. గతేడాది లంబోదరుడి లడ్డూను వేలంలో రూ.1.80 కోట్లకు పాడారు. కాగా, లడ్డూ వేలం ద్వారా సమకూరిన మొత్తాన్ని సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నట్టు ట్రస్ట్ సభ్యులు తెలిపారు.

# ఓఆర్ఆర్ స్కామ్ దర్యాప్తు ఏమైంది?

- బీజేపీ నేత ప్రేమేందర్ రెడ్డి

**హైదరాబాద్, వెలుగు:** ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) అవినీతిపై విచారణ చేపడతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉందని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కమీషన్ల కోసం ఓఆర్ఆర్‌ను ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టిందని, ఇప్పుడు రేవంత్ ప్రభుత్వం దానిపై విచారణ చేయకుండా ప్రజలను మోసం చేస్తోందన్నారు. శుక్రవారం ఆయన బీజేపీ స్టేట్ ఆఫీసులో మీడియాతో మాట్లాడారు. జాతీయ రహదారులపై టోల్ ఫీజులను తగ్గించి వాహనదారులకు ఏడాదికి దాదాపు రూ.15 వేలు ఆదా అయ్యేలా కేంద్రం నిర్ణయం తీసుకుందని.. కానీ, తెలంగాణలో మాత్రం ఓఆర్ఆర్‌పై అధిక చార్జీలు వసూలు చేస్తున్నారన్నారు. ఓఆర్ఆర్‌పై విచారణను ప్రారంభించాలన్నారు.

# ఆమోదమా.. రాష్ట్రపతికా?

(మొదటి పేజీ తరువాయి)

పంచాయతీరాజ్, మున్సిపల్ చట్ట సవరణ బిల్లులకు గత ఆది, సోమవారాల్లో అసెంబ్లీ, కౌన్సిల్ ఆమోదముద్ర వేసిన సంగతి తెలిసిందే. బీసీ రిజర్వేషన్ల పెంపునకు అడ్డంకిగా మారిన ‘పంచాయతీరాజ్ చట్టం2018’లోని సెక్షన్ 285 (ఏ)కు, మున్సిపల్ చట్టం2019లోని సెక్షన్ 29కు సవరణ చేస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండు బిల్లులను ఉభయసభలు ఏకగ్రీవంగా ఆమోదించాయి. బిల్లుపై చర్చ సందర్భంగా మంత్రులతోపాటు ప్రతిపక్ష నేతలు.. మారిన పరిస్థితుల్లో బీసీ రిజర్వేషన్లను 42శాతానికి పెంచాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధుల సభ అభిప్రాయాన్ని గవర్నర్ సైతం గౌరవించి, బిల్లులకు ఆమోదం తెలుపుతారని ఆశిస్తున్నట్లు సీఎం, మంత్రులు సహా సభ్యులు పేర్కొన్నారు. మరుసటి రోజే బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆల్‌పార్టీ టీమ్ రాజ్‌భవన్‌కు వెళ్లి, గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ టీమ్‌లో బీజేపీ మినహా అన్ని పార్టీల నేతలు బిల్లు ప్రాధాన్యతను గవర్నర్‌కు వివరించారు. ఈ చట్టం వెనుకబడిన వర్గాలకు ఎలా ప్రయోజనం చేకూరుస్తుందో ఆయనకు తెలియజేశారు. ఈ రెండు బిల్లులు ఆమోదం పొందితేనే స్థానిక సంస్థల ఎన్నికలకు మార్గం సుగమం అవుతుందని, అందువల్ల ఆలస్యం చేయకుండా ఆమోదించాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు.

**జీవోపై సర్కారు కసరత్తు**

మరోవైపు గవర్నర్ నిర్ణయంతో సంబంధం లేకుండా జీవో జారీ చేసేందుకు రాష్ట్ర సర్కారు సిద్ధమవుతున్నది. ప్రస్తుతం రాష్ట్రంలో విద్య, ఉద్యోగాల్లో ఎస్సీలకు 15%, ఎస్టీలకు 10%, బీసీలకు 29%, ఈడబ్ల్యూఎస్‌కు 10 శాతం చొప్పున రిజర్వేషన్లు అమల్లో ఉన్నాయి. అంటే.. రాష్ట్రంలో 64 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయి. గతంలో ఎస్టీ రిజర్వేషన్లను 10 శాతం పెంచుతూ అసెంబ్లీలో బిల్లు ఆమోదించగా, గవర్నర్ దానిని రాష్ట్రపతికి పంపారు. అక్కడ ఆమోదం లభించకపోయినా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచుతూ నోటిఫికేషన్ జీవో ఇచ్చింది. ఇపుడు సైతం అలాగే చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు చెప్తున్నారు. కానీ రాజ్యాంగంలోని ఆర్టికల్ 16(4) ప్రకారం జనాభాకు తగ్గట్టుగా ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను పెంచుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉండేలా 105వ రాజ్యాంగ సవరణ ద్వారా 342(ఏ) ఆర్టికల్‌లో మార్పు చేశారు. రిజర్వేషన్లను పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే జీవోకు కేంద్రం ఆమోదం పొందాల్సిన అవసరం లేదు. దీంతో ఎస్టీ రిజర్వేషన్ల పెంపు సాధ్యమైందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇప్పుడు బీసీ రిజర్వేషన్ల విషయంలో అలా జరగకపోవచ్చనే వాదనలున్నాయి.

### లీగల్ ఒపీనియన్ తీసుకున్న గవర్నర్

తన వద్దకు చేరిన ఈ రెండు బిల్లులకు ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా గవర్నర్ న్యాయ నిపుణులను గురు, శుక్రవారాల్లో రాజ్‌భవన్‌కు పిలిపించుకొని మాట్లాడారు. ఈ బిల్లులోని అంశాలు, వాటి అమలులో తలెత్తే న్యాయపరమైన సమస్యల గురించి ఆరా తీశారు. కొన్ని అంశాలపై ఆయన ఓ అంచనాకు రాలేకపోయారనే చర్చ జరుగుతున్నది. దీంతో బిల్లులను ఆమోదిస్తారా? రాష్ట్రపతికి పంపుతారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గవర్నర్ నిర్ణయంపైనే బీసీ రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికల షెడ్యూల్ ఆధారపడి ఉన్నాయి. దీనిపై ఒకటి, రెండు రోజుల్లో ఇంకా చెప్పాలంటే సోమవారం కల్లా క్లారిటీ వస్తుందని రాజ్‌భవన్ వర్గాలు చెప్తున్నాయి. బిహార్ అసెంబ్లీ ఎన్నికల టైంలో కాంగ్రెస్ పాలిత తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలైతే.. దీని ప్రభావం ఆ ఎన్నికల్లో ఉంటుందని కేంద్రం భావిస్తున్నట్లు తెలుస్తున్నది. అందువల్ల కేంద్రం ఆదేశాల మేరకే బిల్లులపై గవర్నర్‌ఎలాంటి నిర్ణయం తీసుకోవడం లేదనే వాదనలూ వినిపిస్తున్నాయి.

# ధరణి దరిద్రాన్ని వదిలిస్తున్నం

(మొదటి పేజీ తరువాయి)



తెలంగాణ చరిత్రలో భూమిని ఆక్రమించుకోవాలనుకున్న వారిని ప్రజలు వీరోచితంగా పోరాడి తరిమికొట్టిన సందర్భాలు ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ‘‘ధరణి ముసుగులో దోపిడీకి పాల్పడాలనుకున్న వారికి కూడా ప్రజాస్వామ్య పద్ధతిలో గుణపాఠం చెప్పారు. అందుకే ప్రజాపాలన వచ్చింది’’ అని అన్నారు.

**ధన, భూదాహంతో ధరణి**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ధన, భూదాహంతో గత పాలకులు ధరణి అనే భూతాన్ని సృష్టించారని రేవంత్ రెడ్డి తెలిపారు. ధరణి ద్వారా కొల్లగొట్టిన భూముల లెక్కలు ప్రజలకు తెలియకూడదనే ఉద్దేశంతోనే వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థలను బలిపశువులుగా చేసి రద్దు చేశారని అన్నారు. ‘‘విశ్వాసం కలిగిన కుక్కనైనా చంపాలంటే పిచ్చిదని ముద్ర వేయాలని పెద్దలు చెప్పినట్టు దోపిడీకి అడ్డుగా ఉన్న మిమ్మల్ని వారు (బీఆర్ఎస్) దోపిడీదారులుగా చిత్రీకరించారు’’ అని పేర్కొన్నారు. ధరణి వల్ల ఇబ్రహీంపట్నంలో తహసీల్దార్ హత్య, మల్‌రెడ్డి రంగన్న నియోజకవర్గంలో జంట హత్యలు, సిరిసిల్లలో ఒక మహిళ తన తాళిబొట్టును తీసి అధికారి కార్యాలయానికి తగిలించడంలాంటి సంఘటనలు జరిగాయని, ఇవన్నీ ధరణి వల్ల వచ్చిన సమస్యలేనని తెలిపారు. తాను పాదయాత్ర చేసినప్పుడు ప్రజలు ధరణి అనే భూతం నుంచి విముక్తి కలిగించాలని కోరారని, అందుకే రాహుల్ గాంధీతో చెప్పించి, సీడబ్ల్యూసీ సమావేశంలో తీర్మానం చేశామన్నారు. ప్రజాపాలనలో ధరణిని బంగాళాఖాతంలో విసిరేస్తామని, దానికి ప్రత్యామ్నాయంగా భూభారతి 2025 చట్టాన్ని తెస్తామని చెప్పామన్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి రెవెన్యూ శాఖ మంత్రిగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని నియమించామని, నిపుణులతో ఒక కమిటీ వేసి నెలల తరబడి చర్చించిన తర్వాత భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు.

**బీఆర్ఎస్‌ను రద్దు చేస్తరా?**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దొంగతనాలు కప్పిపుచ్చుకునేందుకే వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేశారని సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. ‘‘ఇంట్లోకి ఎలుక దూరితే ఎలుకను పట్టుకుంటామా? లేదా ఇల్లు తగలబెట్టుకుంటామా?.. వ్యవస్థలో 5 శాతం అక్రమార్కులు ఉన్నంత మాత్రాన మొత్తం వ్యవస్థను రద్దు చేయడం సరికాదు’’ అని పేర్కొన్నారు. ‘‘ఈ వ్యవస్థను పునరుద్ధరిస్తే మళ్లీ ప్రజలకు ఇబ్బందులు వస్తాయని గత ప్రభుత్వం ప్రచారం చేస్తుంది కదా, దీన్ని ఎలా ఎదుర్కొంటారు?’’ అని తన మంత్రివర్గ సహచరులు అడిగారని చెప్పారు. ‘‘పండిత్ జవహర్ లాల్ నెహ్రూ మొదలుపెట్టిన నాగార్జున సాగర్, శ్రీశైలంలాంటి ప్రాజెక్టులు నేటికీ ఉన్నాయి. మరి గత పాలకులు కట్టిన కాళేశ్వరం కూలేశ్వరం అయింది కదా. కూలిపోయిన కాళేశ్వరాన్ని చూపించి ఆ పార్టీని రద్దు చేస్తారా?’’ అని తాను ప్రశ్నించానని రేవంత్ రెడ్డి తెలిపారు. లక్ష కోట్లు ఖర్చు పెట్టిన కాళేశ్వరం మూడేళ్లలోనే కూలిపోయిందని, మరి వారిపై ఏం చర్యలు తీసుకోవాలని అడిగారు. ఈ ప్రశ్నకు గ్రామ పాలన అధికారులు గ్రామ గ్రామాన సమాధానం చెప్పాలని అన్నారు. ప్రజలకు సేవలు అందించి, వారి నమ్మకాన్ని గెలుచుకోవాలని సూచించారు.

**రాష్ట్ర సాధనకు కృషి చేసినోళ్లను పట్టించుకోలే**

తెలంగాణ ఉద్యమంలో రెవెన్యూ సిబ్బంది, ఉపాధ్యాయులు, ఆర్టీసీ, సింగరేణి, విద్యుత్ శాఖ కార్మికులు క్రియాశీలక పాత్ర పోషించారని సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. ఉద్యమంలో పాల్గొన్న వారందరికీ మాజీ సీఎం కేసీఆర్ గుర్తింపు, గౌరవం కల్పించలేదని అన్నారు. గత పదేండ్లలో దాదాపు 55-60 మంది ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నా.. వారి సమస్యలను పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి కార్మికుల సమస్యలు కూడా పట్టించుకోలేదని మండిపడ్డారు. పైగా రెవెన్యూ సిబ్బందిని ‘ఈ రాష్ట్రాన్ని దోచుకున్న దొంగలు’ అన్నట్టుగా ప్రజల ముందు దోషులుగా నిలబెట్టే ప్రయత్నం చేశారని అన్నారు.

### రైతులకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా మారాలి

గ్రామ పాలనాధికారులు పేద రైతులకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా మారాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. అలాగే, దాదాపు 8-9 లక్షల సాదా బైనామాల అప్లికేషన్లను కూడా అమలు చేయాల్సిన బాధ్యత జీపీవో లపై ఉందని తెలిపారు. సాదా బైనామాలను ఎక్కడ వివాదాలకు తావు లేకుండా అమలు చేస్తారని మంత్రివర్గానికి తాను హామీ ఇచ్చానని చెప్పారు. ఇది కేవలం ఉద్యోగం కాదని, ఆత్మగౌరవానికి సంబంధించిన సమస్య అని, ఇది ఒక భావోద్వేగమని పేర్కొన్నారు.

### తెలంగాణ ప్రజలకు, భూమికి అవినాభావ సంబంధం

తెలంగాణ ప్రజలకు, భూమికి అవినాభావ సంబంధం ఉన్నదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. భూమిని ఆక్రమించుకోవాలని చూసిన వారిని తెలంగాణ ప్రజలు తరిమికొట్టారని చెప్పారు. తెలంగాణలో అన్ని పోరాటాలు భూమి చుట్టూనే తిరిగాయని అన్నారు. కుమ్రం భీమ్, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, రావి నారాయణరెడ్డి తదితరులు భూమి కోసమే పోరాడారని తెలిపారు. భూదాన ఉద్యమంలో పోచంపల్లి గ్రామం ‘భూదాన్ పోచంపల్లి’గా ప్రపంచ చరిత్రలోనే గుర్తింపు సాధించిందని అన్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కృషి వల్ల అగ్రికల్చర్ సీలింగ్ యాక్ట్ ద్వారా వేలాది ఎకరాలను పేదలకు పంపిణీ చేశారని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే 10 లక్షల ఎకరాల పోడు భూముల పట్టాలను పేదలకు పంపిణీ చేసినట్టు తెలిపారు.

V6 NEWS వెలుగు | వెలుగు దినపత్రికపై మీ విలువైన అభిప్రాయాలు, ఫిర్యాదులు మరియు సూచనలు ఏవైనా ఉంటే ఇ-మెయిల్ ద్వారా తెలుపండి | E-Mail: contact@v6velugu.com

వార్త, హైదరాబాద్, మంగళవారం 2, సెప్టెంబరు 2025

# తెలంగాణ విద్యా విధానం రూపకల్పనకు కమిటీ

## ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర సర్కార్

**హైదరాబాద్, ప్రభాతవార్త, సెప్టెంబరు 1:** తెలంగాణ రాష్ట్రంలో విద్యను అభివృద్ధి చేయడం కోసం ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంది. అందులో భాగంగా కొత్తగా తెలంగాణ విద్య విధానం రూపకల్పన చేయడం కోసం కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ సలహాదారు, మాజీ ఎంపి కె కేశవరావు ఛైర్మన్‌గా మరో 6 మందితో కమిటీని ఏర్పాటు చేస్తూ విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా మోమో నంబర్ 4197ను జారీ చేశారు. కమిటీలో సభ్యులుగా మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు, తెలంగాణ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డితో పాటు మరో సభ్యున్ని ఛైర్మన్ నియమించుకోవచ్చు.. కమిటీ మెంబర్ సెక్రటరీగా విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా కొనసాగుతారు. అక్టోబర్ 30 లోపు కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని ఉత్తర్వులో పేర్కొంది. "తెలంగాణ రైజింగ్ -2047" కింద మార్గదర్శక పత్రంగా తెలంగాణ విద్యా విధానం (టిఈపి) రూపకల్పన కోసం ఒక కమిటీ ఏర్పాటు చేసింది. జాతీయ విద్యా విధానం-2020లోని నిబంధనలను అధ్యయనం చేసి, వాటిని తెలంగాణకి అనుగుణంగా మార్చడం. డిజిటల్ పరివర్తన, ఆవిష్కరణ, వ్యవస్థాపకతపై ప్రత్యేక దృష్టి సారించి, అభివృద్ధి చెందుతున్న ఉద్యోగ మార్కెట్లు, నైపుణ్యాలు, ప్రపంచ అవకాశాలతో విద్యా చట్టాలను చేయడానికి ప్రతిపాదనలు రూపొందించడం. విద్యాసంస్థలు, పరిశ్రమల మధ్య పరిశోధన సహకారాన్ని బలోపేతం చేయడానికి చర్యలను సిఫార్సు చేయాలి. పాఠశాల, ఉన్నత, సాంకేతిక, వృత్తి, నైపుణ్య, వృత్తి విద్య అంతటా సంస్కరణలను సూచించాలి. కొద్దిరోజుల క్రితం తమిళనాడు ప్రభుత్వం తమకు కొత్తగా తమిళనాడు రాష్ట్రానికి అనుగుణంగా తమిళనాడు విద్యా విధానం రూపొందించుకుంది.

మన తెలంగాణ
మంగళవారం 2, సెప్టెంబర్ 2025

# ఎడ్యుకేషన్ పాలసీ రూపకల్పనకు కమిటీ

మనతెలంగాణ/హైదరాబాద్ : తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ రూపకల్పనకు ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో ఎంఎల్ఎ కడియం శ్రీహరి, తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, సిఎస్ కె.రామకృష్ణారావు, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి సభ్యులుగా నియమించగా, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా సభ్య కార్యదర్శిగా ఉన్నారు. చైర్‌పర్సన్ మరొక సభ్యుడిని నియమించుకునేందుకు అవకాశం కల్పించారు.

నవతెలంగాణ మంగళవారం 2 సెప్టెంబర్ 2025

# జాతీయ స్థాయిలో ఎన్ఈపీ రాష్ట్రంలో టీఈపీ

## కొత్త విద్యావిధానం రూపకల్పనకు కమిటీ

## చైర్మెన్‌గా కే కేశవరావు

## అక్టోబర్ 30 నాటికి నివేదిక సమర్పించాలి

## ఉత్తర్వులు విడుదల

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

జాతీయ స్థాయిలో నూతన విద్యావిధానం (ఎన్ఈపీ)ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్నది. రాష్ట్రంలో కొత్త విద్యావిధానం తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ (టీఈపీ)ని రూపకల్పన చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసింది. తెలంగాణ రైజింగ్-2047లో భాగంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా సోమవారం ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ కమిటీ చైర్మెన్‌గా ప్రభుత్వ సలహాదారు కె కేశవరావు, సభ్యులుగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి, విద్యాకమిషన్ చైర్మెన్ ఆకునూరి మురళి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు, ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి, చైర్మెన్ సిఫారసు చేసిన మరో సభ్యునితోపాటు సభ్యకార్యదర్శిగా విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా ఉంటారని తెలిపారు. ఈ కమిటీ వివిధ అంశాలను పరిశీలించి అధ్యయనం చేసి అక్టోబర్ 30 నాటికి నివేదికను రూపొందించి ప్రభుత్వానికి సమర్పించాలని కోరారు. జాతీయ నూతన విద్యావిధానం (ఎన్ఈపీ-2020)ని పరిశీలించాలనీ, రాష్ట్రానికి అనుకూలంగా ఉన్న అంశాలను అడాప్ట్ చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న విద్యావిధానం, మార్కెట్ అవసరాలు, ఉద్యోగావకాశాలు, నైపుణ్యం, ప్రపంచవ్యాప్తంగా అవకాశాలు, డిజిటల్ రంగం, ఆవిష్కరణలు, ఎంటర్‌ప్రెన్యూర్ వంటి అంశాలను పరిశీలించాలని సూచించారు. పరిశోధనలు బలోపేతం అయ్యేలా సిఫారసులు చేయాలని కోరారు. పరిశ్రమలు, విద్యాశాఖ మధ్య పరస్పరం సహకారం ఉండేలా చూడాలని సూచించారు. పాఠశాలలు, ఉన్నత, సాంకేతిక, వృత్తివిద్యతోపాటు నైపుణ్యం, వృత్తి నైపుణ్యం వంటి అంశాల్లో సంస్కరణలుండాలని తెలిపారు. నాణ్యమైన విద్యతోపాటు అందరికీ అందుబాటులో ఉండేలా, సమానంగా అందేలా చూడాలని కోరారు.

**తెలంగాణకు విద్యావిధానం లేదు**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం 2014, జూన్ రెండో తేదీన ఆవిర్భవించింది. పదేండ్లపాటు బీఆర్ఎస్ పాలించింది. ఇప్పటి వరకు తెలంగాణకు ప్రత్యేకంగా విద్యావిధానం రూపొందించకపోవడం గమనార్హం. రాష్ట్రంలో 2023, డిసెంబర్ ఏడో తేదీన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యాశాఖను పర్యవేక్షిస్తున్నారు. గతంలో విద్యాకమిషన్‌ను ఏర్పాటు చేశారు. ఇప్పుడు తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ (టీఈపీ)ని రూపొందించేందుకు కమిటీని నియమించారు.

నమస్తే తెలంగాణ హైదరాబాద్, మంగళవారం 2 సెప్టెంబర్ 2025

## కొత్తగా తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ

హైదరాబాద్, సెప్టెంబర్ 1 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రానికి అవసరమైన విద్యావిధానాన్ని రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తమిళ నాడు తరహాలో కొత్తగా తెలంగాణ స్టేట్ ఎడ్యుకేషన్ పాలసీ రూపొందించ నున్నది. ఏడుగురితో కమిటీని ఏర్పా టు చేస్తూ విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా సోమవారం ఉత్తర్వు లు జారీచేశారు. ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కే కేశవరావు ఈ కమిటీకి చైర్మ న్‌గా వ్యవహరించనున్నారు. సభ్యు లుగా ఎమ్మెల్యే డాక్టర్ కడియం శ్రీహరి, విద్యాకమిషన్ చైర్మన్ ఆకు నూరి మురళి, సీఎస్ కే రామకృష్ణా రావు, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వీ బాలకిష్టారెడ్డి, ఒక నిపు ణుడు (చైర్మన్‌కు నిర్ణయాధికారం) సభ్యులుగా ఉండనుండగా, విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా సభ్య కార్యదర్శిగా వ్యవహరించనున్నారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీపై అధ్య యనం చేసి అక్టోబర్ 30లోపు నివేదిక సమర్పించాలని సూచించారు.

ప్రభాత వెలుగు
మంగళవారం | హైదరాబాద్
02.09.2025
www.v6velugu.com

# త్వరలో తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ!

- తమిళనాడు తరహాలో కొత్త విధానం అమలుకు సర్కారు నిర్ణయం
- రూపకల్పన కోసం ప్రభుత్వ సలహాదారు కేశవరావు నేతృత్వంలో కమిటీ
- అక్టోబర్ 30 లోపు నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశం

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్ర ప్రభుత్వం త్వరలో కొత్త విద్యావిధానాన్ని తీసుకురానున్నది. తమిళనాడు తరహాలో నూతన తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ(టీఈపీ)ని అమలు చేసేందుకు సర్కారు రెడీ అయింది. దీని రూపకల్పన కోసం ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణా ఉత్తర్వులు జారీ చేశారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ-2020ని పరిగణనలోకి తీసుకొని, రాష్ట్ర అవసరాలు, ఆశయాలకు అనుగుణంగా విద్యావిధానాన్ని రూపొందించాలని సూచించారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విధానాన్ని కూడా ఈ కమిటీ పరిగణనలోకి తీసుకోనున్నది.

### కమిటీ లక్ష్యాలు ఇవే..

జాతీయ విద్యా విధానం 2020ని అధ్యయనం చేసి, తెలంగాణ పరిస్థితులకు అనుగుణంగా మార్పులు సూచించాలని, మారుతున్న జాబ్ మార్కెట్, కొత్త నైపుణ్యాలకు అనుగుణంగా ఎడ్యుకేషన్ ఫ్రేమ్ వర్క్ రూపొందించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. రీసెర్చ్, పరిశ్రమల మధ్య పరస్పర సహకారాన్ని బలోపేతం చేసేలా సిఫారసు చేయాలన్నారు. స్కూల్, హయ్యర్, టెక్నికల్, ఒకేషనల్ ఎడ్యుకేషన్ సహా అన్ని స్థాయిల్లో విద్యా సంస్కరణలు ప్రతిపాదించాలని, తద్వారా అందరికీ క్వాలిటీ ఎడ్యుకేషన్‌ను అందుబాటులోకి వచ్చేలా చూడాలని సూచించారు. ఈ కమిటీ తన ఫైనల్ రిపోర్టును వచ్చేనెల 30 నాటికి అందించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ నివేదిక ఆధారంగా సర్కారు తెలంగాణ విద్యావిధానంపై కీలక నిర్ణయం తీసుకోనున్నది.



### ఏడుగురితో కమిటీ!

కమిటీ చైర్మన్‌గా కే.కేశవరావు, సభ్యులుగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి, తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఎడ్యుకేషన్ సెక్రటరీ యోగితా రాణా, హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్ బాలకిష్టారెడ్డితో పాటు చైర్మన్ అనుమతితో మరో సభ్యుడిని కమిటీలోకి తీసుకోవచ్చని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కమిటీకి యోగితా రాణా కన్వీనర్ గా ఉంటారు.

# ఆ నాలుగేండ్లు రాష్ట్రంలో చదివి ఉండాల్సిందే

## మెడికల్ కోర్సుల్లో 'స్థానికత'పై తేల్చి చెప్పిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, వెలుగు:** రాష్ట్రంలోని మెడికల్ కాలేజీల్లో ఎంబీబీఎస్/డెంటల్ కోర్సుల్లో ప్రవేశాలకు వరుసగా 9, 10, 11, 12 తరగతులను తెలంగాణలోనే చదివి ఉండాలని, అప్పుడే స్థానికత వర్తిస్తుందని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. అందులో భాగంగా స్థానికత అంశంపై రాష్ట్రప్రభుత్వం తెచ్చిన జీవో 33ని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని ధర్మాసనం సమర్థించింది. అలాగే తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి, డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసింది. మెడికల్ కోర్సు అడ్మిషన్లలో స్థానికతకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవో 33పై హైకోర్టు తీర్పును సవాల్ చేస్తు రాష్ట్ర ప్రభుత్వం, కాళోజీ నారాయణరావు వర్సిటీ సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్‌పీ) వేశాయి. ఈ పిటిషన్లపై గత నెల 5న సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ కె వినోద్ చంద్రన్ తో కూడిన ద్విసభ్య ధర్మాసనం ముందు సుమారు రెండు గంటలు సుదీర్ఘ వాదనలు జరిగాయి. అనంతరం ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. సోమవారం ఈ పిటిషన్లపై 32 పేజీలతో కూడిన తీర్పును సీజేఐ ధర్మాసనం వెలువరించింది. హైకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును రద్దు చేస్తూ, 2017లో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఎంబీబీఎస్, బీడీఎస్ అడ్మిషన్ నిబంధనలను సమర్థించింది. అలాగే 2024లో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సవరణను సమర్థించింది. అయితే..గతేడాది స్థానికత అంశంపై సుప్రీంకోర్టును ఆశ్రయించి సీట్లు పొందిన విద్యార్థులకు ఈ తీర్పు వర్తించదని స్పష్టం చేసింది.



### ఇవీ ప్రత్యేక సడలింపులు

- రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు.. వారి ఉద్యోగ రీత్యా ఇతర ప్రాంతంలో పనిచేయాల్సి వస్తే.. వారి పిల్లలు ఆ ప్రాంతంలో 9,10,11,12 తరగతులు చదివి ఉంటే వారికి మినహాయింపు ఇస్తారు.
- ఐఏఎస్, ఐఎఫ్ఎస్, ఐపీఎస్ వంటి ఆల్ ఇండియా సర్వీసెస్‌లో తెలంగాణ కేడర్‌కి చెందిన అధికారులు - తెలంగాణ వెలుపల విధులు నిర్వర్తించిన కాలానికి తగ్గట్టుగా మినహాయింపు ఉంటుంది.
- రక్షణ దళాలు, సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్‌లో పనిచేసే తెలంగాణా సిబ్బంది.. స్వస్థలంగా తెలంగాణను డిక్లేర్ చేసి ఉంటే, ఆ కాలానికి తగ్గట్టుగా వారి పిల్లలకు మినహాయింపు ఉంటుంది.
- తెలంగాణ ప్రభుత్వ ఆధీనంలోని కార్పొరేషన్లు/ఏజెన్సీల్లో పనిచేసే వారు బదిలీలతో రాష్ట్రం బయట విధులు నిర్వర్తిస్తే.. ఆ కాలంలో వారి పిల్లలు అక్కడ చదువుకొని ఉంటే మినహాయింపు లభిస్తుంది.

### రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారమే రాష్ట్ర ప్రభుత్వ రూల్స్

రాజ్యాంగంలోని ఆర్టికల్ 371డి ప్రకారం జారీ చేయబడిన 1974 నాటి రాష్ట్రపతి ఉత్తర్వులకు అనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవో 33 నిబంధనలు ఉన్నాయని కోర్టు పేర్కొంది. అలాగే ఆల్ ఇండియా కోటాలో 15 శాతం సీట్లు కేటాయించడాన్ని కూడా స్వాగతించింది. అలాగే ప్రభుత్వం రూల్ 3 కింద చేసిన సవరణలను కూడా పరిగణలోకి తీసుకున్నట్లు పేర్కొంది. తద్వారా కొన్ని సందర్భాల్లో ప్రత్యేక సడలింపులు ఇస్తున్నట్లు స్పష్టం చేసింది.

### ఇదీ కేసు నేపథ్యం

మెడికల్ కోర్సు అడ్మిషన్లలో స్థానికతకు సంబంధించి నీట్ ఎగ్జామ్‌కు ముందు నాలుగేండ్లు స్థానికంగా చదవాలని నిబంధన చేర్చుతూ తెలంగాణ ప్రభుత్వం జీవో 33ని తీసుకొచ్చింది. ఈ జీవోను వ్యతిరేకిస్తూ హైదరాబాద్ కు చెందిన కల్లూరి అభిరామ్ తో పాటు మరో 160 మంది రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం.. విద్యార్థులకు ఫేవర్‌గా తీర్పునిచ్చింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ సెప్టెంబర్ 11న తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసింది.

ఆంధ్రజ్యోతి హైదరాబాద్ • మంగళవారం 2 సెప్టెంబరు 2025 www.andhrajyothy.com

# తెలంగాణలో కొత్త విద్యా విధానం

- **కేంద్ర విధానానికి అనుగుణంగా రూపొందించేందుకు కమిటీ**
- **కేశవరావు నేతృత్వంలో ఏడుగురు సభ్యులతో ఏర్పాటు**



హైదరాబాద్, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ విద్యావిధానం (ఎన్ఈపీ)-2020కి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు ఈ విధానంపై తటస్థంగా ఉంటూ వచ్చిన ప్రభుత్వం, తాజాగా రాష్ట్రానికి ఒక కొత్త విద్యా విధానాన్ని రూపొందించాలని ఆదేశించింది. ఈ కొత్త విధానం రూపొందించడానికి ఏడుగురు సభ్యులతో ఉన్నత స్థాయి కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి ప్రభుత్వ సలహాదారు కేశవరావు చైర్మన్‌గా వ్యవహరిస్తారు. కమిటీ సభ్యులుగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి, తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ అధ్యక్షుడు ఆకునూరి మురళి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు ఆచార్య బాలకిష్టారెడ్డి ఉన్నారు. విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా సభ్య కార్యదర్శిగా వ్యవహరిస్తారు. కమిటీ చైర్మన్‌కు మరో సభ్యుడిని నియమించుకునే అవకాశం ఉంది. ఈ కమిటీ అక్టోబరు 30లోపు తమ నివేదికను సమర్పించాలని ప్రభుత్వం కోరింది. కొత్త విద్యావిధానం 'తెలంగాణ రైజింగ్-2027' లక్ష్యంగా ఉండాలని సూచించింది. ఈ విధానంలో డిజిటల్ బోధన, నైపుణ్యాభివృద్ధి, ఆవిష్కరణలు, పరిశోధనలు, అంతర్జాతీయ అవకాశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొంది. అలాగే, విద్యాసంస్థలు, పారిశ్రామిక రంగం మధ్య సంబంధాలు బలోపేతం చేసేందుకు తగిన సూచనలు ఇవ్వాలని కోరింది. పాఠశాలలు, కళాశాలలు, వృత్తివిద్య, సాంకేతిక విద్యలో అవసరమైన సంస్కరణలను కూడా ఈ కమిటీ ప్రభుత్వానికి సూచించనుంది. విద్యావ్యవస్థను కాషాయీకరణ చేయాలన్న లక్ష్యంతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్ఈపీ-2020 తీసుకొచ్చిందని విమర్శలు వస్తున్నాయి. కేంద్రం ఏకపక్షంగా దీనిని రూపొందించిందని, రాష్ట్రాలతో ఎలాంటి సంప్రదింపులు జరపలేదని అనేక రాష్ట్రాలు మండిపడుతున్నాయి. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 9 రాష్ట్రాలు మాత్రమే ఎన్ఈపీని పూర్తిగా అమలుచేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించాయి. కర్ణాటక, కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాలు ఈ విధానాన్ని పూర్తిగా వ్యతిరేకించాయి. తెలంగాణ మాత్రం ఇప్పటివరకు తన నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటించకుండా తటస్థంగా ఉంది. అయితే, కర్ణాటక, తమిళనాడుల మాదిరిగానే తెలంగాణ కూడా సొంత రాష్ట్ర విద్యా విధానాన్ని ప్రకటించేందుకు సిద్ధమవుతోంది. ఎన్ఈపీలోని వివాదాస్పద అంశాల జోలికి వెళ్లకుండా, రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా కొన్ని ఉపయోగకర అంశాలు తీసుకుని ప్రత్యేక విద్యా విధానాన్ని రూపొందించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ కొత్త విధానం 2026-27 వచ్చే విద్యా సంవత్సరం అమలులోకి రానుంది.

THE TIMES OF INDIA, HYDERABAD
TUESDAY, SEPTEMBER 2, 2025

# Govt forms panel to draft T Edu Policy

**Hyderabad:** The govt has constituted a committee to formulate the Telangana Education Policy (TEP). The policy will be a guiding document under 'Telangana Rising 2047', aligned with the National Education Policy (NEP) 2020 and tailored to the state's specific educational needs.

The committee will be headed by Keshava Rao, adviser to the govt. Its members include MLA Kadiyam Srihari; Akunuri Murali, chairman, Telangana education commission; K Ramakrishna Rao, chief secretary; Yogita Rana, secretary (education); and V Balakista Reddy, chairman, higher education council.

The mandate of the committee includes studying provisions of NEP and adapt them to Telangana's context, align education frameworks with emerging job markets, skills, and global opportunities with special focus on digital transformation, innovation and entrepreneurship, Measures to strengthen research and collaboration between industry and academia, suggest reforms across school, higher, technical, vocational skilling and professional education. The committee will have to submit its report by Oct 30. TNN

**FUTURE | BRIGHT** **Telangana Rising 2047 to get guiding document**

# TG drafts education policy

DC CORRESPONDENT
HYDERABAD, SEPT. 1

The Telangana government has formed a committee to draft the Telangana Education Policy (TEP), which will serve as a guiding document under the state's "Telangana Rising 2047" vision. The policy will be framed in line with the National Education Policy 2020 but adapted to the state's specific needs and aspirations.

According to an order issued on August 29, Dr Keshava Rao, adviser to the government, will chair the committee. Its members include MLA Kadiyam Srihari, TGEC chairman Akunuri Murali, Chief Secretary K. Ramakrishna Rao, education secretary Dr Yogita Rana and TGHEC chairman Prof. Bala Kista Reddy. Dr Rana will also act as member-convener.

The chairperson may induct additional members if required. The committee has been tasked with studying the NEP 2020 and tailoring it to Telangana's context.

Its terms include aligning education with emerging job markets and global opportunities, with emphasis on digital transformation, innovation, and entrepreneurship.

## TEP'S TERMS OF REFERENCE




**ALIGN EDUCATION** with emerging job markets, skills, and global opportunities, focusing on digital transformation, innovation and entrepreneurship.

**SUGGEST REFORMS** across school, higher, technical, vocational, skilling and professional education, ensuring accessibility, equity and quality.

# State to study NEP, frame own policy

EXPRESS NEWS SERVICE
@ Hyderabad

THE state government constituted a seven-member committee for the formulation of Telangana Education Policy (TEP), on the lines of the National Education Policy (NEP) 2020 introduced by the Centre.

The policy will serve as a guiding document under 'Telangana Rising 2047'.

The seven-member committee includes Keshava Rao, advisor to the government, as the chairperson, while MLA Kadiyam Srihari, TGEC chairman Akunuri Murali, chief secretary K Ramakrishna Rao, education secretary Yogita Rana, TGCHE chairman Balakista Reddy and any person as decided by the chairperson as members.

The committee will be primarily responsible for studying the provisions of the National Education Policy and adapt them to the state's context; align educational frameworks with emerging job markets, skills and global opportunities with special focus on digital transformation, innovation, and entrepreneurship; recommend measures to strengthen research and collaboration between academia and industry.

In addition, the committee will also suggest reforms across schools, higher, technical, vocational, skilling and professional education, ensuring accessibility, equity and quality of education.

The committee will submit its report by October 30.

## వరుసగా నాలుగేళ్లు తెలంగాణలో చదివిన వారికే

# స్థానికత



- వైద్య విద్యపై జారీ చేసిన జీవో 33ని సమర్థించిన సుప్రీం కోర్టు
- ఇతర రాష్ట్రాలకు బదిలీలపై వెళ్లే ప్రభుత్వ ఉద్యోగులు, ఏఐఎస్ అధికారుల పిల్లలకు మినహాయింపు
- హైకోర్టు తీర్పు కొట్టివేత

ఈనాడు, దిల్లీ: ఇంటర్ వరకు వరుసగా నాలుగేళ్లు తెలంగాణలో చదివిన వారికే వైద్య విద్య కోర్సుల ప్రవేశాల్లో స్థానిక కోటా(85%)ను వర్తింపజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 33ని సుప్రీంకోర్టు సమర్థించింది. తెలంగాణలో శాశ్వత నివాసమున్న వారు ఈ కోటా కింద ప్రవేశం పొందడానికి వరుసగా నాలుగేళ్లు రాష్ట్రంలో చదివి ఉండాల్సిన అవసరం లేదన్న హైకోర్టు తీర్పును కొట్టేసింది. ...మిగతా 3లో



# వరుసగా నాలుగేళ్లు తెలంగాణలో చదివిన వారికే స్థానికత

(మొదటి పేజీ తరువాయి)

అయితే ఉద్యోగరీత్యా బదిలీలపై బయటి రాష్ట్రాలకు వెళ్లే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వరంగ సంస్థలు, అఖిల భారత సర్వీసు(ఏఐఎస్)ల అధికారులు, కేంద్ర సాయుధ బలగాల ఉద్యోగుల పిల్లలకు ఈ నిబంధన నుంచి మినహాయింపు ఇచ్చింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ కె.వినోద్‌చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం సోమవారం 32 పేజీల తీర్పు వెలువరించింది.

### ఇదీ నేపథ్యం

తెలంగాణ వైద్య, దంత వైద్య కాలేజీల ప్రవేశాల నిబంధనలు-2017లోని రూల్ 3(ఏ)ని సవరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 2024 జులై 19న జారీచేసిన జీవో 33ని సవాల్ చేస్తూ విద్యార్థులు హైకోర్టును ఆశ్రయించారు. స్థానిక కోటా కింద ప్రవేశాలు కోరే విద్యార్థులు అర్హత పరీక్ష రాయడానికి ముందు వరుసగా నాలుగేళ్లు తప్పనిసరిగా రాష్ట్రంలో చదవడమో, లేదంటే నివాసం ఉండటంతోపాటు, అర్హత పరీక్షను కూడా తప్పనిసరిగా తెలంగాణ నుంచే ఉత్తీర్ణత సాధించి ఉండాలన్న నిబంధనను వారు వ్యతిరేకించారు. తెలంగాణలో పుట్టి పెరిగిన తమను కేవలం వరుసగా నాలుగేళ్లు చదవలేదన్న కారణంతో స్థానికులుగా గుర్తించకుంటే తమకు అన్యాయం జరుగుతుందని హైకోర్టుకు విన్నవించారు. వారి వాదనలను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు అప్పటి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ శ్రీనివాసరావుల నేతృత్వంలోని ధర్మాసనం 2017 రూల్స్‌లోని రూల్(3ఏ), 3(ఐఐఐ)లు తెలంగాణ శాశ్వతనివాసులకు వర్తించవని, 'శాశ్వత నివాసుల' మార్గదర్శకాలను ఖరారు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీన్ని సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

"హైకోర్టు చెప్పినట్లు స్థానికత అంశాన్ని విస్తరిస్తే అది ఆర్టికల్ 371డీ ఉద్దేశాన్ని దెబ్బతీస్తుంది. వైద్య కోర్సుల్లో తెలంగాణవాసులకు మాత్రమే ప్రాధాన్యం ఇవ్వాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశం. అందువల్ల ఈ కోటా కింద ప్రవేశాలు పొందాలనుకున్నవారు రాష్ట్రంలో నివాసం ఉండి, ఇక్కడే విద్యను కొనసాగించాలి. స్థానికంగా చదువుకొని, ఇక్కడే అర్హత పరీక్షలు రాసిన వారు స్థానిక పరిస్థితులతో మమేకమవుతారు. అర్హత పరీక్షలో పాసై, ప్రవేశాలు పొందాక స్థానికులకు సేవ చేయడానికి ఇష్టపడతారు. దీనివల్ల వైద్యుల కొరత తీరుతుంది. మెరుగైన విద్య కోసం బయటి రాష్ట్రాలకో, విదేశాలకో వెళ్లి చదువుకోలేని పేద పిల్లలకు ఈ స్థానికత నిబంధనతో ప్రయోజనం కలుగుతుంది" అని పేర్కొంది. ఈ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 33ని సమర్థించింది. "స్థానికతను నిర్వచిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులు పద్ధతి ప్రకారం స్పష్టంగా ఉన్నాయి. స్థానికతకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నిర్వచనం స్పష్టంగా, రాష్ట్రపతి ఉత్తర్వులకు అనుగుణంగా ఉన్నప్పుడు అందులో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదు. ఇదే సమయంలో 15% సీట్లను ఆల్ ఇండియా కోటాకు కేటాయించడంపైనా మాకు భిన్నాభిప్రాయం లేదు. ఉద్యోగరీత్యా బయటి రాష్ట్రాలకు బదిలీ అయ్యే వారి పిల్లలకు వరుసగా నాలుగేళ్లు రాష్ట్రంలో చదివి ఉండాలన్న నిబంధన నుంచి మినహాయింపునిస్తూ రూల్-3కి సవరణలు ప్రతిపాదించినట్లు అడ్వొకేట్ జనరల్ చెప్పారు. అందువల్ల విధి నిర్వహణ దృష్ట్యా తప్పనిసరి పరిస్థితుల్లో బయటిరాష్ట్రాలకు వెళ్లే ప్రభుత్వ/అఖిలభారత సేవలు/కార్పొరేషన్లు, పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్/మిలిటరీ, పారామిలిటరీల్లో పనిచేసే వారి పిల్లల సమస్యకు ఇది పరిష్కారం చూపుతుంది" అని కోర్టు తన తీర్పులో పేర్కొంది.

### నిరుడు మినహాయింపు పొందినవారికి రక్షణ

ఇదివరకటి సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం అప్పట్లో కోర్టును ఆశ్రయించిన విద్యార్థులకు మాత్రమే జీవో 33లోని నిబంధనలతో సంబంధం లేకుండా వారి అర్హతను బట్టి వైద్యకోర్సుల్లో ప్రవేశాలు కల్పించడానికి అనుమతిచ్చింది. ఆ ఉత్తర్వుల ప్రకారం ప్రవేశాలు పొందినవారికి ఇప్పుడు కోర్టు రక్షణ కల్పించింది. ఆ ప్రవేశాల్లో ఎలాంటి మార్పులు చేయకూడదని స్పష్టం చేసింది.

## ఎంబీబీఎస్, బీడీఎస్ కౌన్సెలింగ్‌కు తొలగిన అడ్డంకులు

ఈనాడు, హైదరాబాద్: వైద్య విద్యలో స్థానికతపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో ప్రవేశాలకు రాష్ట్ర కోటా కింద కౌన్సెలింగ్ ప్రక్రియకు అడ్డంకులు తొలగిపోయాయి. ఇక కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం కౌన్సెలింగ్ ప్రక్రియను చేపట్టనుంది. కేంద్ర సర్వీసులు, ప్రభుత్వరంగ సంస్థల్లో పనిచేసే వారి పిల్లలకు స్థానికత ప్రయోజనం కల్పించేందుకు సుప్రీంకోర్టు అనుమతివ్వడంతో జీవో 33కు సవరణలు చేస్తూ కొత్త జీవోను రాష్ట్ర ప్రభుత్వం తీసుకురానుంది. తర్వాత ఆయా ఉద్యోగుల పిల్లలకు కూడా ప్రవేశాల్లో అవకాశం కల్పిస్తూ వర్సిటీ కౌన్సెలింగ్ చేపడుతుంది. ఈ మేరకు ఒకట్రెండు రోజుల్లో మెరిట్ జాబితాను వెబ్‌సైట్‌లో పెట్టి అభ్యంతరాలు తెలియజేసేందుకు అవకాశం ఇస్తుంది. మొత్తంగా ఈ నెల 10 నాటికి మొదటి విడత కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఇప్పటికే అఖిల భారత కోటా తొలి విడత కౌన్సెలింగ్ మొదలైంది. ఈ నెల 4 నుంచి 9వరకు రెండో విడత జరుగుతుంది. మన రాష్ట్రంలో 61 ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో 8,340 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఒక ప్రభుత్వ, 11 ప్రైవేటు డెంటల్ కళాశాలల్లో 1,140 సీట్లు ఉన్నాయి.

సాక్షి
బుధవారం, 3
సెప్టెంబర్, 2025

# ఫీజు పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి



ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డికి వినతి పత్రాన్ని అందజేస్తున్న విద్యార్థి సంఘాల నేతలు

నాంపల్లి: రాష్ట్రంలోని సాంకేతిక, వృత్తి విద్యా కళాశాలల్లో బ్లాక్ పీరియడ్(2025–28) ఫీజు పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరుతూ ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు మంగళవారం రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్, ఫీజుల పెంపు నిర్ణయ పునర్ విచారణ కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. తరగతులు ప్రారంభమైనందున పెంచిన ఫీజులు అమలు చేసినట్లయితే విద్యార్థుల తల్లిదండ్రుల మీద భారం పడుతుందని కావున ఫీజు పెంపు నిర్ణయాన్ని ప్రభుత్వం పునరాలోచన చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దూదిమెట్ల బాలరాజుయాదవ్, సాంబశివగౌడ్, హరీష్ గౌడ్, కేతూరి వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, నీరడి సూర్యం, కరుణాకర్‌రెడ్డి, కొప్పుల రాజు, శ్రీకాంత్ గౌడ్, కాటం శివ, చరణ్ కుమార్, జూలూరి మహేష్ పాల్గొన్నారు.

హైదరాబాద్ ● బుధవారం 3 సెప్టెంబరు 2025 ఆంధ్రజ్యోతి

# వర్సిటీల్లో ఆచార్యుల నియామకాలు జరిగేనా?

విద్యార్థులు, యువత ఆకాంక్షలకు అనుగుణంగా పాలన చేస్తామని అధికారంలోకి వచ్చిన ప్రస్తుత అధికార పార్టీ అధ్యాపకుల నియామకంపై ఇదిగో, అదిగో అనుడే తప్ప రెండేళ్లు గడిచినా స్పష్టమైన ప్రకటన చేయలేకపోయింది. ఉద్యోగ నియామకాలకు సంబంధించిన యూజీసీ నిబంధనలను కాదని కొత్త నిబంధనల పేరుతో కాలయాపన చేస్తూ వస్తోంది. నిబంధనలు ఏవైనా... అధ్యాపకుల నియామకాలు జరగకపోతే ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు వెంటిలేటర్ పైకి వెళ్లే ప్రమాదం కనిపిస్తోంది. రాష్ట్రంలోని యూనివర్సిటీలలో 2,828 పోస్టులు ఉండగా, వాటిలో 1,869 అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఓయూలో–845, కేయూలో–298, జేఎన్టీయూలో–232, ఆర్జీయూకెటీ–128, మహాత్మాగాంధీ–35, పాలమూరు–73, తెలంగాణ–73, శాతవాహన–45, బీఆర్ అంబేద్కర్–48, జేఎన్టీయూ ఫైన్ ఆర్ట్స్–31, పొట్టి శ్రీరాములు యూనివర్సిటీలో–61 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అంటే 78 శాతం అధ్యాపకులు లేకుండానే విశ్వవిద్యాలయాలు నడుస్తున్నాయి. సత్వరమే నిర్దిష్టమైన క్యాలెండర్‌ను ప్రకటించి ఆచార్యుల నియామకాలు చేపట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. 200, 100 ఖాళీలంటూ తప్పుడు లెక్కలతో కాకుండా, వాస్తవంగా ఖాళీగా ఉన్న ప్రతి ఉద్యోగాన్ని భర్తీ చేయాలి. అప్పుడే ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయాలు తమ పూర్వ వైభవాన్ని సంతరించుకుంటాయి. మిగతా విశ్వవిద్యాలయాలు తమ అస్తిత్వాన్ని నిలుపుకుంటాయి.

విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకుల నియామకాలతో పాటు కనీస మౌలిక వసతుల కల్పనపైనా ప్రభుత్వం దృష్టి సారించాలి. ఎప్పుడో 50 ఏళ్ల క్రితం నిర్మించిన వసతి గృహాలు, భోజనశాలల స్థానంలో కొత్తవి నిర్మించాల్సిన అవసరం ఉంది. ఆధునిక సాంకేతికత ప్రపంచాన్నే శాసిస్తున్న ప్రస్తుత ప్రపంచంలో పరిశోధనలకు గాను అవసరమైన లాబోరేటరీలు కల్పించాల్సిన అవసరం ఉంది. ఉస్మానియా విశ్వవిద్యాలయ సమగ్రాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఉస్మానియా విశ్వవిద్యాలయానికి కనీసం వెయ్యి కోట్ల నిధులను కేటాయించాలి. అప్పుడే తెలంగాణ సమాజం, విద్యార్థి లోకం ప్రభుత్వ చిత్తశుద్ధిని ప్రశంసిస్తుంది.

– జీవన్
ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు

## గ్రామీణ ఇంజనీరింగ్ కాలేజీల వెనుకబాటు!

- కృత్రిమ మేధపై అవగాహన కరువు
- దేశ వ్యాప్తంగా వెయ్యి గుర్తింపు
- అప్‌గ్రేడ్‌కు సిద్ధమైన ఏఐసీటీఈ
- జాబితాలో ఏపీ, తెలంగాణ సంస్థలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2: దేశంలోని పలు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని గ్రామీణ ఇంజనీరింగ్ కాలేజీలు పనితీరులో వెనుకబడ్డాయని ఏఐసీటీఈ తెలిపింది. మొత్తం 1000 కాలేజీల పనితీరు ఏమాత్రం బాగోలేదని పేర్కొంది. కృత్రిమ మేధపై అవగాహన కల్పించడంలో ఈ కాలేజీలు వెనుకబడ్డాయని, ఏఐ, డేటా సైన్స్, క్లౌడ్ కంప్యూటింగ్ రంగాల్లో పరిచయమే లేదని పేర్కొంది. మరో 500 కాలేజీలు ఉపాధి కల్పించే విషయంలో మరింత వెనుకబడినట్టు తెలిపింది. ఫలితంగా 5 లక్షల మంది విద్యార్థులపై ప్రభావం పడుతోందని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఆయా కాలేజీల పనితీరు మెరుగుపడేలా చర్యలు తీసుకోనున్నట్టు పేర్కొంది. 2028 నాటికి ఉపాధి, ఉద్యోగాల కల్పనలో ఆయా కాలేజీలపాత్ర మెరుగు పడేలా చేయనున్నట్టు ఏఐసీటీఈ వివరించింది. దీనికి అమెరికాకు చెందిన మేకర్ భవన్ ఫౌండేషన్ సహాయం తీసుకోనున్నట్టు పేర్కొంది.

### ఏపీలో 41, తెలంగాణలో 36

వెనుకబడిన గ్రామీణ ఇంజనీరింగ్ కళాశాలల జాబితాలో ఏపీ నుంచి 41, తెలంగాణ నుంచి 36 ఉన్నాయని ఏఐసీటీఈ తెలిపింది. అదేవిధంగా తమిళనాడులో అత్యధికంగా 128, కేరళలో 60, హరియాణాలో 43, పంజాబ్‌లో 33, యూపీలో 31, మహారాష్ట్రలో 29, గుజరాత్‌లో 25, కర్ణాటకలో 17, ఒడిశాలో 16, ఉత్తరాఖండ్, బెంగాల్‌లో 11 చొప్పున ఉన్నాయి.

## నేటితో ముగియనున్న టీఏఎఫ్ఆర్సీ వ్యక్తిగత విచారణలు

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కొత్త మార్గదర్శకాల మేరకు.. ఫీజుల పెంపుపై ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల యాజమాన్యాల వ్యక్తిగత విచారణల ప్రక్రియ కొనసాగుతోంది. గతనెల 25న ప్రారంభమైన ఈ ప్రక్రియ బుధవారంతో ముగియనుంది. మంగళవారం వరకు 141 కాలేజీల యాజమాన్యాలు వివరణ ఇచ్చాయి. రాష్ట్రంలో మొత్తం 160 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు ఉండగా.. బుధవారం మిగతా 19 కాలేజీలు హాజరు కానున్నాయి. అనంతరం టీఏఎఫ్ఆర్సీ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనుంది.

ఆంధ్రజ్యోతి

# అటానమస్తే..!

## జేఎన్‌టీయూలో 70శాతం ఇంజనీరింగ్ కాలేజీలకు అటానమస్ హోదా

### యూజీసీ అనుమతులు ఇస్తుండడంతో అదేబాటలో మరికొన్ని కాలేజీలు



హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 2 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ గుర్తింపు కలిగిన ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలన్నీ అటానమస్ హోదా కోసం పోటీ పడుతున్నాయి. దరఖాస్తు చేసిందే తడవుగా ప్రైవేటు విద్యాసంస్థలకు అటానమస్ హోదా ఇచ్చేలా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) రెడ్‌కార్పెట్‌తో స్వాగతం పలుకుతుండడమే ఇందుకు ప్రధాన కారణం. 2008లో జేఎన్‌టీయూహెచ్ ఏర్పడిన తర్వాత అప్పటికి పదేళ్ల ముందు ప్రారంభించిన ఏడెనిమిది ప్రైవేటు కాలేజీలకు 2010లో అటానమస్ హోదా కల్పించారు. కాగా, గత పదిహేనేళ్లలో ఈ హోదా కలిగిన కాలేజీల సంఖ్య 91కి చేరడం విశేషం. జాతీయ విద్యావిధానం అమల్లోకి వచ్చిన (2020)నాటికి ఈ హోదా కలిగిన కాలేజీలు 30మాత్రమే ఉండగా, గత ఐదేళ్లలోనే 60కి పైగా ఇంజనీరింగ్ కాలేజీలు(200 శాతం) అటానమస్ హోదాను దక్కించుకున్నాయి.

వర్సిటీ పరిధిలో ఉన్న మొత్తం 137 ఇంజనీరింగ్ కాలేజీల్లో 91 కాలేజీలకు అటానమస్ హోదా ఉండగా, 46 కళాశాలలు అఫిలియేటెడ్‌గా ఉన్నాయి. వీటిలోనూ మరో 16కాలేజీలు కూడా అటానమస్ హోదా కోసం దరఖాస్తు చేసుకోగా, రాష్ట్ర ప్రభుత్వం నుంచి క్లియరెన్స్ కోసం పెండింగ్‌లో ఉన్నట్లు కళాశాలల యాజమాన్య ప్రతినిధులు చెబుతున్నారు.



### హోదా కోసం తాపత్రయం

కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) అన్ని విద్యాసంస్థలకు అటానమస్ స్టేటస్ ఇచ్చేందుకు వెసులుబాటు కల్పించింది. జాతీయ విద్యా విధానం-2020ని పూర్తిస్థాయిలో అమలు చేయాలంటే దేశంలోని విద్యాసంస్థలన్నీ 2035 నాటికి అటానమస్‌గా మారాలనే కేంద్ర ప్రభుత్వ ఆలోచన మేరకు యూజీసీ చర్యలు చేపట్టినట్లు అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలోని

మిగతా 6వ పేజీలో..

**అటానమస్ హోదా వస్తే..**

స్వయం ప్రతిపత్తి కలిగిన కాలేజీలు సొంతంగా సిలబస్‌ను రూపొందించుకోవచ్చు. పరీక్షల నిర్వహణ, మూల్యాంకనం చేసుకోవచ్చు. ఇండస్ట్రీతో అనుసంధానమై, విద్యార్థుల్లో నైపుణ్యాల అభివృద్ధికి సొంతంగా నిర్ణయాలు తీసుకోవచ్చు. భవిష్యత్తులో ఏ ప్రభుత్వ యూనివర్సిటీలతో పనిలేకుండా ఐఐటీలు, ఎన్ఐటీల మాదిరిగా.. ప్రైవేటు కాలేజీలు సైతం సొంతంగానే డిగ్రీలను జారీచేసే వెసులు బాటును కేంద్రం కల్పించే అవకాశం ఉంది.

### అటాన'మస్తే'..!

(5వ పేజీ తరువాయి)

విద్యార్థులు, తల్లిదండ్రులకు కూడా అటానమస్ కాలేజీల పట్ల ఆకర్షణ పెరగడంతో అర్హత(పదేళ్లు) కలిగిన కాలేజీలన్నీ ఆ హోదా కోసం దరఖాస్తు చేసుకుంటున్నాయి. హోదా పెరిగితే ఆదాయం కోల్పోతామనే భావనతో, కాలేజీలకు నిరభ్యంతర పత్రం ఇవ్వడంలో జేఎన్‌టీయూ ఆచితూచి వ్యవహరిస్తోంది. అయితే, రెండు నెలలకు ముందే ఎన్ఓసీ కోసం దరఖాస్తులు సమర్పించిన కాలేజీలకు యూజీసీ నేరుగా అటానమస్ హోదా ఇచ్చేస్తుడడంతో జేఎన్‌టీయూ నిలువరించలేని పరిస్థితి ఏర్పడింది.

THE NEW INDIAN EXPRESS
TELANGANA
02 HYDERABAD THURSDAY 04.09.2025

# Colleges ask TAFRC to fix fee based on recurring costs

**MEGHNA NATH** @Hyderabad

SEVERAL parameters regarding fee fixation such as including scrutiny of colleges' fee structures, rankings, quality of education, and internal quality assurance systems in private professional colleges were discussed during the eight-day personal hearing organised by the Telangana Admission and Fee Regulation Committee (TAFRC). At the meeting, the managements of private unaided professional colleges urged the committee to fix the tuition fee structure based on recurring and non-recurring expenditure.

The hearings, which began on August 25, were concluded on Wednesday. Around 160 private unaided professional colleges from across the state met the committee to discuss several issues. Many sought approval for fee increases, while others pressed for release of pending fee reimbursement dues, stating that colleges are facing hardships. They also requested that fee fixation consider recurring expenditure such as ongoing, periodic costs such as tuition, housing, and meal plans as well as non-recurring expenditure, which includes one-time or infrequent expenses like application fees, lab equipment purchases, or a one-time hostel security deposit.



For fixing fees in private unaided professional colleges, a 10-member expert committee was constituted under the chairmanship of TGCHE chairman Prof V Balakista Reddy. The committee was tasked with revising parameters for fee fixation after the state fee regulatory body observed that the current proposals for the 2025–28 block period deviated from legal guidelines. It was asked to submit a detailed report within six weeks. In line with government directions, TAFRC introduced new parameters, including scrutiny of colleges' fee structures, institutional rankings, quality of education, and more.

Speaking to *TNIE*, Prof Balakista Reddy said, "To bring more clarity and also to take notarised affidavits from private college officials, an eight-day personal hearing was organised. In my committee, we have suggested several parameters. Fee fixation should not be based only on income-expenditure assessments but also consider best academic practices, rankings, good placements, innovation, and more. During the hearings, we reviewed the current procedures being followed, and a common plea from managements was for the release of pending fee reimbursement dues, which have become a challenge for them. Once clarity is achieved, a detailed report will be submitted to the state government, which may take a few months."

Dr Ramesh Babu, chairman of the Federation of Association of Telangana Higher Institutions (FATHI), added that, the association urged TAFRC not to fix fees on a single agenda but to base them on both recurring and non-recurring expenditures of the colleges.

ఈనాడు శుక్రవారం సెప్టెంబరు 5, 2025

# ఓయూ, జేఎన్‌టీయూహెచ్ ర్యాంకుల మెరుగు

- ట్రిపుల్‌ఐటీ దూసుకొస్తోంది...
- పడిపోతున్న హెచ్‌సీయూ, ఎన్ఐటీ వరంగల్ ర్యాంకింగ్
- ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకుల్లో రాష్ట్రంలోని విద్యాసంస్థల పరిస్థితి ఇదీ

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ఈసారి కొన్ని విద్యాసంస్థల జాతీయ ర్యాంకింగ్ కొంత మెరుగుపడగా... మరికొన్నింటి స్థానం పడిపోయింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం స్థానం గత ఏడాదితో పోల్చుకుంటే ఓవరాల్, యూనివర్సిటీ విభాగంలో పెరగడం కొంత ఊరట. రాష్ట్ర ప్రభుత్వ విశ్వవిద్యాలయాల విభాగంలో మాత్రం గత ఏడాది ఆరో స్థానంలో నిలవగా... ఈసారి ఏడో స్థానానికి పడిపోయింది. విశ్వవిద్యాలయాల విభాగంలో జేఎన్‌టీయూహెచ్ తొలిసారిగా 100లోపు స్థానం సంపాదించింది. ఇంజినీరింగ్ విద్యాసంస్థల విభాగంలో మాత్రం గత ఏడాదితో పోల్చుకుంటే మరో ఆరు ర్యాంకులు పడిపోవడం గమనార్హం. అదే సమయంలో కేంద్ర డీమ్డ్ వర్సిటీగా ఉన్న హైదరాబాద్ ట్రిపుల్‌ఐటీ తన ర్యాంకును గణనీయంగా మెరుగుపరుచుకుంది. ఐఐటీ హైదరాబాద్ సైతం కొన్ని అంశాల్లో పైకి...మరికొన్ని అంశాల్లో కిందికి పడిపోయింది. హెచ్‌సీయూ స్థానం మాత్రం ఓవరాల్, విశ్వవిద్యాలయాల విభాగంలో దిగజారింది.

ఫార్మసీ విద్యకు పేరుగాంచిన హైదరాబాద్ నైపర్ ఈసారి రెండో స్థానం నుంచి ఐదో స్థానానికి పడిపోయింది. జయశంకర్ వర్సిటీ 37 నుంచి 24వ స్థానానికి చేరుకుంది. కేంద్ర విద్యాశాఖ గురువారం నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్-2025 ర్యాంకులను విడుదల చేసింది.

**ఓవరాల్ విభాగంలో టాప్-100లోని రాష్ట్ర విద్యాసంస్థలివే**

| సంస్థ | 2022 | 2023 | 2024 | 2025 |
|---|---|---|---|---|
| ఐఐటీ హైదరాబాద్ | 14 | 14 | 12 | 12 |
| హైదరాబాద్ యూనివర్సిటీ | 20 | 20 | 25 | 26 |
| ఎన్ఐటీ, వరంగల్ | 45 | 53 | 53 | 63 |
| ఉస్మానియా యూనివర్సిటీ | 46 | 64 | 70 | 53 |
| ట్రిపుల్‌ఐటీ, గచ్చిబౌలి | - | - | - | 89 |
| **టాప్-100 విశ్వవిద్యాలయాల్లో....** | | | | |
| హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం | 10 | 10 | 17 | 18 |
| ఉస్మానియా యూనివర్సిటీ | 22 | 36 | 43 | 30 |
| ట్రిపుల్‌ఐటీ, గచ్చిబౌలి | - | 84 | 74 | 55 |
| జేఎన్‌టీయూహెచ్ | - | - | - | 81 |
| **టాప్-100 ఇంజినీరింగ్ విద్యాసంస్థల విభాగంలో...** | | | | |
| ఐఐటీ హైదరాబాద్ | 9 | 8 | 8 | 7 |
| ఎన్ఐటీ, వరంగల్ | 21 | 21 | 21 | 28 |
| ట్రిపుల్‌ఐటీ, హైదరాబాద్ | 62 | 55 | 47 | 38 |
| హెచ్‌సీయూ | - | 71 | 70 | 74 |
| జేఎన్‌టీయూ, హైదరాబాద్ | 76 | 83 | 88 | 94 |
| ఎస్ఆర్ యూనివర్సిటీ, వరంగల్ | 91 | 98 | 98 | 91 |

## వరుసగా ఏడోసారి టాప్‌లో మద్రాస్ ఐఐటీ

అత్యుత్తమ పనితీరుతో ఐఐటీ మద్రాస్ అగ్రస్థానంలో నిలిచింది. ఈ విద్యాసంస్థ వరుసగా ప్రథమ స్థానాన్ని దక్కించుకోవడం ఇది ఏడోసారి. ఓవరాల్ కేటగిరీలో ఐఐఎస్‌సీ బెంగళూరు ద్వితీయ స్థానంలో, ఐఐటీ బాంబే తృతీయ, ఐఐటీ దిల్లీ నాలుగో స్థానంలో నిలిచాయి.

✦ ఇదే విభాగంలో 101-150లో మహీంద్ర యూనివర్సిటీ, అనురాగ్ వర్సిటీ, ఉర్దూ వర్సిటీ, ఓయూ ఇంజినీరింగ్ కళాశాలలు చోటు దక్కించుకున్నాయి. ఇక 151-200 పరిధిలో సీబీఐటీ, వీఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి, సీవీఆర్, వర్ధమాన్, గోకరాజు, ఏరోనాటికల్, విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నిలిచాయి. 201-300 పరిధిలో నారాయణమ్మ, కిట్స్(వరంగల్), విద్యాజ్యోతి, సీఎంఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస్, మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల, మల్లారెడ్డి మహిళా ఇంజినీరింగ్ కాలేజ్, ఎంఎల్ఆర్ ఇన్‌స్టిట్యూట్ టెక్నాలజీలకు స్థానం దక్కింది.

(మరిన్ని వివరాలు www.eenadu.net లో..)

శుక్రవారం । 5 । సెప్టెంబర్ । 2025
హైదరాబాద్ । www.sakshi.com

# ఓయూ 53.. జేఎన్టీయూ 94..

- ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకుల్లో రాష్ట్ర సంస్థలకు మిశ్రమ ఫలితాలు
- ఓవరాల్ ర్యాంకుల్లో ఉస్మానియాకు 53వ ర్యాంకు
- గత ఏడాదితో పోల్చితే ఏకంగా 17 ర్యాంకుల పైకి
- ఇంజనీరింగ్ విద్యలో జేఎన్టీయూహెచ్‌కు 94వ స్థానం
- 25 నుంచి 26కు తగ్గిన యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్
- మెరుగుపడిన ఐఐటీ హైదరాబాద్ స్థానం

సాక్షి, హైదరాబాద్

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) ర్యాంకుల్లో ఉస్మానియా యూనివర్సిటీ సత్తా చాటింది. ఓవరాల్ కేటగిరీలో 2024లో 70వ స్థానంలో ఉన్న ఓయూ.. 2025లో ఏకంగా 17 ర్యాంకులు ఎగబాకి 53వ స్థానానికి చేరింది. రాష్ట్రంలో సాంకేతిక విద్యలో కీలకంగా ఉన్న జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేఎన్‌టీయూహెచ్) ఇంజనీరింగ్ విద్య విభాగంలో 88 ర్యాంకు నుంచి 94వ స్థానానికి పడిపోయింది. 2025 సంవత్సరానికి సంబంధించిన ర్యాంకులను ఎన్ఐఆర్ఎఫ్ విడుదల చేసింది. బోధన, శిక్షణ, మౌలిక వసతులు, పరిశోధన, వృత్తి నైపుణ్యం మెళకువలు, ఉపాధి అవకాశాలు, ఆర్థిక పరమైన అంశాలతోపాటు ఇతర కొలమానాలను పరిగణనలోకి తీసుకుని ఈ ర్యాంకులు కేటాయిస్తారు. హైదరాబాద్ ట్రిపుల్ ఐటీ కూడా ర్యాంకుల్లో సత్తా చాటింది. 2018-19 నుంచి 2023-24 సంవత్సరాల మధ్య ఆయా సంస్థల

మిగతా 12వ పేజీలో ▶



# ఓయూ 53.. జేఎన్టీయూ 94..

▶ మొదటి పేజీ తరువాయి

పరిధిలో ప్రమాణాలను పరిగణనలోకి తీసుకుని ర్యాంకులు ఇచ్చింది.

**ఉపాధి, పరిశోధనలతో ఓయూ ర్యాంకు మెరుగు**

ఓవరాల్ ర్యాంకు (జాతీయ సంస్థలన్నీ కలిపి)ల్లో ఉస్మానియా యూనివర్సిటీ ఈ ఏడాది 53వ స్థానం సంపాదించింది. 2024లో 70వ ర్యాంకులో ఉంది. ఓయూలో 55 మంది గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తే వారిలో 35 మంది రూ.6.5 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగాలు పొందారు. గత ఏడాదితో పోలిస్తే వేతనం పెరిగింది. 1,069 మంది పీజీ విద్యార్థులు రూ.8 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగాలు పొందారు. గత ఏడాది ఈ సంఖ్య 756 మాత్రమే. స్పాన్సర్డ్ రిసెర్చ్ కార్యక్రమాలు స్వల్పంగా పెరిగాయి. అయితే రెగ్యులర్ ఫ్యాకల్టీ తక్కువగా ఉండటం యూనివర్సిటీని ఇప్పటికీ వేధిస్తోంది. ఆశించిన మేర ర్యాంకు రాకపోవటానికి ఇదే కారణమని అధికారులు అంటున్నారు. ఓవరాల్ ర్యాంకుల్లో యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ గత ఏడాది 25వ స్థానంలో ఉండగా, ఈ ఏడాది 26వ స్థానానికి పడిపోయింది. యూనివర్సిటీల కేటగిరీ ర్యాంకుల్లో కూడా 17 నుంచి 18కి తగ్గింది.

**తగ్గిన జేఎన్టీయూహెచ్**

రాష్ట్రంలో సాంకేతిక విద్యకు గుండెకాయలా ఉన్న జేఎన్టీయూహెచ్ ర్యాంకు ఈసారి పడిపోయింది. అయితే వివిధ విభాగాల్లో పాయింట్లు మాత్రం తమ వర్సిటీకి తగ్గలేదని అధికారులు తెలిపారు. 2024లో జేఎన్టీయూహెచ్‌కు ఇంజనీరింగ్ విభాగంలో 88వ ర్యాంకు రాగా, ఈసారి 94కు పడిపోయింది. విద్యార్థుల సంఖ్య పెరిగినప్పటికీ ఉత్తీర్ణత, ఉపాధి అవకాశాలు, పరిశోధనల్లో వర్సిటీ వెనుకబడటంతో ర్యాంకు తగ్గింది. ఈ విభాగంలో ఎన్ఐటీ వరంగల్ కూడా 21వ స్థానం నుంచి 28వ స్థానానికి పడిపోయింది. మరోవైపు ఐఐటీ హైదరాబాద్ 8వ స్థానం నుంచి 7వ స్థానానికి చేరింది.

**వివిధ విభాగాల్లో ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకులు..**

| ఓవరాల్ ర్యాంకులు<br>విద్యా సంస్థ | ర్యాంకులు<br>2024 | <br>2025 |
|---|---|---|
| ఐఐటీ హైదరాబాద్ | 12 | 12 |
| యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ | 25 | 26 |
| ఉస్మానియా యూనివర్సిటీ | 70 | 53 |
| ఎన్ఐటీ వరంగల్ | 63 | 63 |
| **యూనివర్సిటీ విభాగంలో..** | | |
| యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ | 17 | 18 |
| ఉస్మానియా యూనివర్సిటీ | 43 | 30 |
| ట్రిపుల్ ఐటీ హైదరాబాద్ | 74 | 55 |
| **ఇంజనీరింగ్ విద్యలో...** | | |
| ఐఐటీ హైదరాబాద్ | 8 | 7 |
| ఎన్ఐటీ వరంగల్ | 21 | 28 |
| ట్రిపుల్ ఐటీ హైదరాబాద్ | 47 | 38 |
| యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ | 47 | 74 |
| జేఎన్టీయూహెచ్ | 88 | 94 |
| ఎస్ఆర్ యూనివర్సిటీ | 98 | 91 |

**ఫ్యాకల్టీ లేకపోవడమే కారణం**

జేఎన్టీయూహెచ్ ర్యాంకు తగ్గినా పాయింట్లు మాత్రం పెరిగాయి. రెగ్యులర్ ఫ్యాకల్టీని పెంచాల్సిన అవసరం ఉందని ఈ ర్యాంకులు స్పష్టం చేస్తున్నాయి. పరిశోధనలు, వృత్తిపరమైన పురోగతికి అవసరమైన ఆర్థిక తోడ్పాటు కూడా అవసరం. ఈ అంశాన్ని ప్రభుత్వానికి నివేదిస్తాం. వచ్చేసారి మంచి ర్యాంకు పొందేందుకు కృషి చేస్తాం.

– ప్రొఫెసర్ టి. కిషన్‌కుమార్ రెడ్డి,
వైస్ చాన్స్‌లర్, జేఎన్టీయూహెచ్.

**సంతృప్తిగా ఉంది**

ఓవరాల్ ర్యాంకుల్లో ఉస్మానియా యూనివర్సిటీకి మంచి ర్యాంకు రావడం సంతోషంగా ఉంది. పరిశోధన, బోధన సంస్కరణలపై పెడుతున్న శ్రద్ధ కారణంగానే ఈ ర్యాంకు సొంతం చేసుకుంది. యూనివర్సిటీలోని అందరి సమష్టి కృషి ఇది. భవిష్యత్‌లో మరింత ఉన్నతికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తాం.

– ప్రొఫెసర్ ఎం కుమార్, వైస్ చాన్స్‌లర్,
ఉస్మానియా యూనివర్సిటీ.

ఆంధ్రజ్యోతి
హైదరాబాద్ • శుక్రవారం 5 సెప్టెంబరు 2025

# హైదరాబాద్ ఐఐటీకి 7వ స్థానం!

## అత్యుత్తమ ఇంజనీరింగ్ విద్యాసంస్థల కేటగిరీలో సత్తా.. 'ఓవరాల్'లో 12వ ర్యాంకు

- రాష్ట్ర ప్రభుత్వ వర్సిటీల విభాగంలో ఓయూకు ఏడో స్థానం
- వర్సిటీల కేటగిరీలో హెచ్‌సీయూకు 18వ ప్లేస్.. జేఎన్‌టీయూహెచ్‌కు 81వ స్థానం
- 'వైద్యం'లో ఉస్మానియాకు 48వ ర్యాంకు
- ఎన్ఐఆర్ఎఫ్-2025 ర్యాంకింగ్స్ వెల్లడి

న్యూఢిల్లీ/హైదరాబాద్ సిటీ/రాజేంద్రనగర్, సెప్టెంబరు 4 (ఆంధ్రజ్యోతి): దేశంలోని అత్యుత్తమ ఇంజనీరింగ్ విద్యాసంస్థల జాబితాలో హైదరాబాద్ ఐఐటీ 7వ స్థానంలో నిలిచి సత్తా చాటింది. అలాగే ఓవరాల్ కేటగిరీలోనూ 12వ ర్యాంకు సాధించింది. అత్యుత్తమ ఇంజనీరింగ్ విద్యాసంస్థల జాబితాలో వరుసగా పదోసారి.. ఓవరాల్ కేటగిరీలో వరుసగా ఏడోసారి ఐఐటీ మద్రాస్ అగ్రస్థానాన్ని దక్కించుకుంది. జాతీయ సంస్థాగత ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) ఆధారంగా రూపొందించిన వివిధ రంగాల్లోని అత్యున్నత విద్యాసంస్థలతో కూడిన నివేదికను 'ఇండియా ర్యాంకింగ్స్ 2025' పేరిట కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్ గురువారం విడుదల చేశారు. ఓవరాల్ కేటగిరీలో దేశంలోని టాప్ 100 విద్యాసంస్థల్లో 24 రాష్ట్ర ప్రభుత్వ విశ్వ విద్యాలయాలు, 22 ప్రైవేటు డీమ్డ్ విశ్వవిద్యాలయాలు, 19 ఐఐటీలు, ఐఐఎస్సీలు, 9 ప్రైవేటు విశ్వవిద్యాలయాలు, 8 నిట్ సంస్థలు, 5 వైద్య సంస్థలున్నాయి. అత్యుత్తమ ఇంజనీరింగ్ విద్యాసంస్థల జాబితాలో తెలుగు రాష్ట్రాలకు చెందిన నిట్ వరంగల్ 28, కేఎల్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ 35, ఐఐఐటీ హైదరాబాద్ 38, ఐఐటీ తిరుపతి 57వ స్థానంలో నిలిచింది. ఓవరాల్ కేటగిరీలో తెలుగు రాష్ట్రాల నుంచి హెచ్‌సీయూ 26, ఆంధ్రా యూనివర్సిటీ 41, కేఎల్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ 46, ఉస్మానియా యూనివర్సిటీ 53, నిట్ వరంగల్ 63, ఐఐఐటీ హైదరాబాద్ 89వ స్థానాల్లో నిలిచాయి.

### రాష్ట్ర ప్రభుత్వ వర్సిటీల విభాగంలో..

రాష్ట్ర ప్రభుత్వ విశ్వవిద్యాలయాల విభాగంలో జాదవ్‌పూర్ యూనివర్సిటీ (కోల్‌కతా) మొదటి స్థానంలో నిలవగా, ఆంధ్రా విశ్వవిద్యాలయం(విశాఖపట్నం) 4, ఉస్మానియా విశ్వవిద్యాలయం (హైదరాబాద్) 7వ స్థానంలో ఉంది. విశ్వవిద్యాలయాల విభాగంలో ఐఐఎస్సీ బెంగళూరు తొలి స్థానంలో నిలవగా.. తెలుగు రాష్ట్రాలకు చెందిన హెచ్‌సీయూ 18, ఆంధ్రా యూనివర్సిటీ 23, కేఎల్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ 26, ఉస్మానియా యూనివర్సిటీ 30, జేఎన్‌టీయూ (హైదరాబాద్) 81వ స్థానంలో నిలిచాయి. ఇక న్యాయ విద్య విభాగంలో నల్సార్ యూనివర్సిటీ 3, ఫార్మసీలో నైపర్ (హైదరాబాద్) 5, వ్యవసాయ విద్యలో జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం 24, వైద్య విద్యలో ఉస్మానియా మెడికల్ కాలేజ్ 48వ ర్యాంకు సాధించింది. మేనేజ్‌మెంట్ విద్యలో ఐఐఎం అహ్మదాబాద్, వైద్య విద్యలో ఎయిమ్స్ ఢిల్లీ, న్యాయవిద్యలో బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ అగ్రస్థానంలో నిలిచాయి.

శుక్రవారం | హైదరాబాద్
05.09.2025
www.v6velugu.com
ప్రభాత వెలుగు

# ఓయూ ర్యాంకు పైపైకి

## దిగజారుతున్న జేఎన్‌టీయూ స్థానం

## ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకులు రిలీజ్ చేసిన కేంద్రం

హైదరాబాద్, వెలుగు: దేశంలోని విద్యాసంస్థలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) ర్యాంకుల్లో తెలంగాణ విద్యా సంస్థలు సత్తా చాటాయి. గత మూడేండ్ల నుంచి ఓయూ ర్యాంకు దిగజారగా.. ఈ ఏడాది మాత్రం వివిధ కేటగిరీల్లో మంచి ర్యాంకులు సాధించింది. ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా రాష్ట్రంలోని వివిధ జాతీయ విద్యాసంస్థలు టాప్‌లోనే నిలిచాయి. గురువారం ఎన్ఐఆర్ఎఫ్-2025 ర్యాంకులను కేంద్ర విద్యాశాఖ ప్రకటించింది. దేశంలోని విద్యాసంస్థల్లో టీచింగ్ లర్నింగ్ అండ్ రీసోర్సెస్, రీసెర్చ్ అండ్ ప్రొఫెషనల్ ప్రాక్టీస్, గ్రాడ్యుయేషన్ ఔట్ కమ్స్, అవుట్ రీచ్ అండ్ ఇన్ క్లూజివిటీ, పీర్ పర్స్‌పెక్షన్ తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని 17 కేటగిరీల్లో ర్యాంకులు కేటాయించింది. ఓవరాల్ కేటగిరీ, యూనివర్సిటీలు, కాలేజీలు, రీసెర్చ్ ఇనిస్టిట్యూషన్స్, ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్, ఫార్మసీ, మెడికల్, డెంటల్, లా, ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్, అగ్రికల్చర్ అండ్ అలియేడ్ సెక్టార్స్, ఇన్నోవేషన్, స్టేట్ పబ్లిక్ యూనివర్సిటీస్, ఓపెన్ వర్సిటీస్, స్కిల్ యూనివర్సిటీస్ తదితర కేటగిరీలతో పాటు కొత్తగా సస్టెనేబుల్ డెవలప్ మెంట్ గోల్స్ కేటగిరీని కొత్తగా ప్రకటించింది. ఈ కేటగిరీల్లో పలు విద్యాసంస్థలకు ర్యాంకులు అలాట్ చేసింది. ఓవరాల్ కేటగిరీలో ఐఐటీ గతంలో మాదిరిగానే 12వ స్థానాన్ని నిలబెట్టుకోగా, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ గతంలో పోలిస్తే ఒక ర్యాంకు పెరిగి 26కు, ఓయూ 17 స్థానాలు ఎగబాకి 53వ ర్యాంకు, వరంగల్ నిట్ 10 స్థానాలు దిగజారి 63వ స్థానానికి పడిపోయింది. ఫస్ట్ టైమ్ ఐఐఐహెచ్ 89వ ర్యాంకు పొంది.. టాప్ 100లో చోటు సంపాదించుకున్నది.

- ఓవరాల్ కేటగిరీలో ఓయూకు 53, వర్సిటీ విభాగంలో 30వ ర్యాంకు
- ఇంజనీరింగ్ కేటగిరీలో 6 స్థానాలు దిగజారి జేఎన్టీయూకు 94వ ర్యాంకు
- ఓవరాల్ కేటగిరీలో రాష్ట్రం నుంచి 6 విద్యా సంస్థలకు చోటు
- నేషనల్ లెవెల్‌లో ఐఐటీ మద్రాస్ టాప్



**ఓవరాల్ కేటగిరీలో నిరుడు ఓయూకు 70వ ర్యాంకు**

ఇంజనీరింగ్ కేటగిరీలో 6 విద్యాసంస్థలు చోటు సాధించాయి. ఐఐటీహెచ్ 7, నిట్ 28, ఐఐఐటీహెచ్ 38, హెచ్‌సీయూ 74, ఎస్ఆర్ వర్సిటీ 91, జేఎన్టీయూహెచ్ 94వ ర్యాంకులు సాధించాయి. యూనివర్సిటీ కేటగిరీలో టాప్ 100లో హెచ్‌సీయూ 18, ఓయూ 30, ఐఐఐటీ 55, జేఎన్టీయూ 81వ ర్యాంకును సాధించాయి. చాలా ఏండ్ల తర్వాత ఓయూ.. మెరుగైన ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకు సాధించింది. ఓవరల్ కేటగిరీలో గతేడాది 70వ స్థానంలో ఉండగా, ఈసారి 53వ ర్యాంకును సొంతం చేసుకున్నది. మరోపక్క యూనివర్సిటీ కేటగిరీలో గతేడాది 43వ స్థానం ఉండగా.. ఈ ఏడాది 30వ ర్యాంకు లభించింది. స్టేట్ పబ్లిక్ యూనివర్సిటీస్ కేటగిరీలో నిరుడు 6వ స్థానంలో ఉండగా.. ఈ సారి 7వ ర్యాంకు సాధించింది. అయితే, ఇంజనీరింగ్ కేటగిరీలో జేఎన్టీయూ ర్యాంకు పడిపోయింది. గతేడాది 88వ స్థానంలో ఉంటే.. ఈ ఏడాది 94కు పడిపోయింది.

**ఫార్మసీ కేటగిరీలో క్రమంగా దిగజారుతున్న నైపర్**

మెడికల్ కేటగిరీలో ఓయూ మెడికల్ కాలేజీకి గతేడాది ఉన్న 48వ ర్యాంకుతోనే సరిపెట్టుకున్నది. ఫార్మసీ కేటగిరీలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ హైదరాబాద్ (నైపర్) వరుసగా రెండో ఏడాది కూడా ర్యాంకు దిగజారింది. మూడేండ్ల కింద టాప్‌లో ఉండగా, నిరుడు 2వ స్థానంలో ఈసారి ఐదో స్థానానికి పడిపోయింది. ఇదే కేటగిరీలో అనురాగ్ వర్సిటీ 72వ స్థానంలో నిలిచింది. లా కేటగిరీలో నల్సార్ లా వర్సిటీ నిరుడు మాదిరిగానే ఈసారి కూడా మూడో ర్యాంకు సాధించింది. అగ్రికల్చర్ కేటగిరీలో ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ వర్సిటీ 24వ ర్యాంకు, మేనేజ్‌మెంట్ కేటగిరీలో ఇఫ్కాయి విద్యాసంస్థలు 46, ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ టెక్నాలజీలో 72, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్ 95, ఇన్నోవేషన్ కేటగిరీలో ఐఐటీహెచ్ 6వ ర్యాంకులో నిలిచాయి.

**అత్యుత్తమ విద్యాసంస్థగా ఐఐటీ మద్రాస్**

దేశంలోనే అత్యుత్తమ విద్యాసంస్థగా ఐఐటీ మద్రాస్ నిలిచింది. ఓవరాల్ కేటగిరీలో అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నది. వరుసగా పదోసారి ఇంజనీరింగ్ విభాగంలోనూ నంబర్ వన్‌గా నిలిచి రికార్డు సృష్టించింది. నిరుడు రెండో స్థానంలో ఉన్న ఇన్నొవేషన్స్ కేటగిరీలో ఈసారి నంబర్ వన్ ర్యాంక్ సాధించింది. తాజాగా ప్రవేశపెట్టిన సస్టెనేబుల్ డెవలప్ మెంట్ గోల్స్ కేటగిరీలోనూ అగ్ర స్థానాన్ని దక్కించుకున్నది. యూనివర్సిటీల విభాగంలో బెంగళూరు ఐఐటీ టాప్‌లో ఉంది. ఢిల్లీలోని జవహరల్ లాల్ నెహ్రూ వర్సిటీ 2వ స్థానంలో ఉంది. మణిపాల్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్

నమస్తే తెలంగాణ హైదరాబాద్, శుక్రవారం 5 సెప్టెంబర్ 2025

# ఓయూకు 53వ ర్యాంకు

- ఓవరాల్ ర్యాంకింగ్స్‌లో ఐఐటీ-మద్రాస్‌కు టాప్ ర్యాంక్
- ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకులు విడుదల చేసిన కేంద్రం

న్యూఢిల్లీ/ హైదరాబాద్, సెప్టెంబర్ 4 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని విద్యాసంస్థలు 2025 నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) ర్యాంకింగ్‌లలో మిశ్రమ ప్రదర్శన కనబరిచాయి. ఉస్మానియా యూనివర్సిటీ గణనీయమైన పురోగతి సాధించగా, నిట్-వరంగల్, హైదరాబాద్ యూనివర్సిటీ మాత్రం ఓవరాల్ క్యాటగిరీ ర్యాంకింగ్‌లో వెనుకబడ్డాయి. ఈ ర్యాంకింగ్‌లను కేంద్ర ప్రభుత్వం గురువారం విడుదల చేసింది.ఉస్మానియా యూనివర్సిటీ 2024లో 70వ ర్యాంక్ నుంచి 2025లో 53వ ర్యాంక్‌కు ఎగబాకింది. యూనివర్సిటీ విభాగంలో ఓయూ 2024లో 43వ స్థానం నుంచి 30వ స్థానానికి మెరుగైంది. రాష్ట్ర పబ్లిక్ వర్సిటీల విభాగంలో దాని ర్యాంక్ 2024లో 6వ స్థానం నుంచి 2025లో 7వ స్థానానికి పడిపోయింది. నిట్ వరంగల్ ర్యాంక్ 2024లో 53వ స్థానం నుంచి 63వ స్థానానికి పడిపోగా, హెచ్‌సీయూ ఓవరాల్ విభాగంలో ఒక స్థానం కోల్పోయి 26వ ర్యాంక్‌కు చేరింది. ఐఐటీ - హైదరాబాద్ 12వ ర్యాంక్ నిలబెట్టుకున్నది.

**ఐఐటీ మద్రాస్ టాప్**

ఓవరాల్ ర్యాంకింగ్స్‌లో ఐఐటీ-మద్రాస్ వరుసగా ఏడోసారి మొదటి స్థానంలో నిలిచింది. తర్వాత ఐఐఎస్సీ, ఐఐటీ బాంబే రెండు, మూడు స్థానాలను దక్కించుకున్నాయి. ఈ ఏడాది ట్రిపుల్‌ఐటీ -హైదరాబాద్ ఓవరాల్ ర్యాంకింగ్ విభాగంలో 74వ స్థానం సాధించగా, యూనివర్సిటీ విభాగంలో 89వ స్థానం పొందింది. హైదరాబాద్‌లోని నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా మూడవ ఉత్తమ యూనివర్సిటీగా నిలిచింది. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ సంబంధిత రంగాల సంస్థలలో గత సంవత్సరం 37వ స్థానం నుంచి ఈ ఏడాది 24వ స్థానానికి మెరుగైంది. దేశంలోని అత్యుత్తమ వైద్య విద్యా సంస్థలలో ఎయిమ్స్, ఢిల్లీ మొదటి ర్యాంకును సాధించింది. ఇన్నోవేషన్ క్యాటగిరీలో మొదటి ర్యాంకు ఐఐటీ, మద్రాసుకు లభించగా ఐఐటీ, హైదరాబాద్ 6వ స్థానంలో నిలిచింది.టాప్ 10 మేనేజ్‌మెంట్ కాలేజీలలో మొదటి ర్యాంకు ఐఐఎం అహ్మదాబాద్ దక్కించుకుంది. ఫార్మసీలో హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ 5వ ర్యాంకులో నిలిచింది.

**విజ్ఞాన్ వర్సిటీకి 70వ ర్యాంక్**

విజ్ఞాన్ వర్సిటీ ఓవరాల్ ర్యాంకింగ్స్‌లో 70వ ర్యాంక్, ఇంజనీరింగ్ విభాగంలో 80వ ర్యాంకు సొంతం చేసుకున్నది. వర్సిటీ వీసీ ప్రొ.పీ.నాగభూషణ్ మాట్లాడుతూ ఈ ర్యాంకుల ద్వారా విద్యార్థులకు ఎంఎన్‌సీలలో ఉద్యోగ అవకాశాలు దొరుకుతాయన్నారు. అత్యుత్తమ ర్యాంకులకు ఫ్యాకల్టీ, విద్యార్థుల సహకారమే కారణమన్నారు.

నవతెలంగాణ శుక్రవారం 5 సెప్టెంబర్ 2025

# ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకుల్లో వరుసగా
# ఏడోసారి అగ్రస్థానంలో ఐఐటీ మద్రాస్




న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా అన్ని విభాగాల్లో అత్యుత్తమ విద్యాసంస్థగా ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ- మద్రాస్ (ఐఐటీ మద్రాస్) మరోసారి తన స్థానాన్ని పదిలపరుచుకుంది. వరుసగా ఏడోసారి అగ్రస్థానంలో నిలవడం విశేషం. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్‌సీ) బెంగళూరు, ఐఐటీ ముంబయి ఈ కేటగిరీలో వరుసగా రెండు, మూడోస్థానాల్లో నిలిచాయి. గతేడాది ఇవి వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలవడం గమనార్హం.

నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) -2025 రూపొందించిన పదవ ఎడిషన్‌ను కేంద్ర విద్యాశాఖ మంత్రి గురువారం విడుదల చేశారు. ఎన్ఐఆర్ఎఫ్ పదవ ఎడిషన్‌లో 17 విభాగాలకు అవార్డులు ప్రకటించామని కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పేర్కొన్నారు. మరిన్ని సంస్థలు ఈ జాబితాలో చేరాయని అన్నారు. ఇది మన ఉన్నత విద్యారంగం సాధించిన స్థిరమైన వృద్ధిని చూపుతోందని అన్నారు.

బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా దేశంలోనే అత్యుత్తమ లా కాలేజీగా, ఢిల్లీలోని ఎయిమ్స్ ఉత్తమ వైద్య, దంత కళాశాలగా ర్యాంక్ సాధించాయి. ఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ వ్యవసాయానికి ఉత్తమ విద్యాసంస్థగా ఎంపికైంది. అలాగే పరిశోధనలో బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఉత్తమంగా నిలిచింది.

ఇన్నోవేషన్ ర్యాంకింగ్ విభాగంలో ఐఐటీ -మద్రాస్ మొదటి స్థానంలో నిలవడమే కాక ఉత్తమ ఇంజనీరింగ్ సంస్థ హెూదాను కూడా పొందింది. రెండో స్థానంలో ఐఐటీ -ఢిల్లీ నిలిచింది.

ఉత్తమ రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీగా కోల్‌కతాలోని జాదవ్‌పూర్ యూనివర్సిటీ, చెన్నైలోని అన్నా యూనివర్సిటీలు నిలిచాయి. ఉత్తమ ఓపెన్ యూనివర్సిటీగా ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ-ఢిల్లీ, స్కిల్స్‌లో ఉత్తమ యూనివర్సిటీగా సింబయాసిస్ స్కిల్స్ అండ్ ప్రొఫెషనల్ యూనివర్సిటీగగా నిలిచింది.

ఉత్తమ యూనివర్సిటీగా ఐఐఎస్‌సీ బెంగళూరు అత్యుత్తమ ర్యాంక్ పొందగా, జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యూ), న్యూఢిల్లీ మణిపాల్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి.

మేనేజ్‌మెంట్ విభాగంలో ఉత్తమ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) అహ్మదాబాద్ అత్యుత్తమ ర్యాంకును సాధించగా, ఐఐఎం బెంగళూరు, ఐఐఎం కోజికోడ్‌లు తరువాతి స్థానాల్లో నిలిచాయి.

ఫార్మసీ విభాగంలో ఉత్తమ సంస్థగా జామియా హమ్‌దార్ద్ ,న్యూఢిల్లీ మొదటి ర్యాంకులో నిలవగా, బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్- పిలానీ, చండీగఢ్‌లోని పంజాబ్ యూనివర్శిటీ రెండు,మూడు స్థానాల్లో నిలిచాయి.

ఉత్తమ కళాశాల విభాగంలో మొదటి మూడు స్థానాలను వరుసగా ఢిల్లీ హిందూ కళాశాల, మిరండా హౌస్ , హన్స్‌రాజ్ కాలేజీలు గెలుచుకున్నాయి.

ఆర్కిటెక్చర్ , ప్లానింగ్‌లో ఐఐటీ రూర్కీ అగ్రస్థానంలో నిలిచింది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, కోజికోడ్ , ఐఐటీ ఖరగ్‌పూర్‌లు రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. కొత్త విభాగం స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలలోనూ ఐఐటీ మద్రాస్ మొదటి స్థానంలో నిలవడం గమనార్హం.

మన తెలంగాణ
శుక్రవారం 5, సెప్టెంబర్ 2025

# 17 మెట్లెక్కిన ఓయూ

- జాతీయస్థాయిలో 53వ స్థానంలో నిలిచిన యూనివర్శిటీ • ప్రతిష్ఠాత్మక ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకుల్లో సత్తా చాటిన ఉస్మానియా విశ్వవిద్యాలయం • నల్సార్ వర్శిటీకి మూడో స్థానం • వరుసగా ఏడోసారి టాప్‌లో మద్రాస్ ఐఐటి

మన తెలంగాణ/హైదరాబాద్ : దేశంలోని ఉన్నత విద్యా సంస్థల ప్రమాణాలు, పనితీరుకు గీటురాయిగా కేంద్ర విద్యాశాఖ ఏటా ఇచ్చే నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్(ఎన్ఐఆర్ఐ) జాబితా–2025లో రాష్ట్రం నుంచి ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉత్తమ ర్యాంకులు కైవసం చేసుకుంది. గతంతో పోల్చితే ర్యాంకుల్లో గణనీయమైన పురోగతి కనబరుస్తూ జాతీయస్థాయిలో 53వ స్థానంలో నిలిచింది. 2024లో 73వ స్థానం నుంచి ఏడాదిలోనే 17 స్థానాలు ఎగబాకింది. కొంతకాలంగా పరిశోధనలపై వర్సిటీ వ్యూహాత్మకంగా పెడుతున్న శ్రద్ధ, ప్రయత్నాలకు ప్రతి ఫలంగా ఈ గౌరవాన్ని అందుకుంది. విశ్వవిద్యాలయాల విభాగంలో 2024లో ఉన్న 43వ స్థానం నుంచి 13స్థానాలు మెరుగుపరుచుకుని 30వ ర్యాంకు సాధించింది. రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోని విశ్వవిద్యాలయాల విభాగంలో దేశంలో ఒయు 7వ స్థానంలో నిలిచిందని అధికార వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా స్పందించిన ఒయు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం మాట్లాడుతూ, మెరుగైన ఒయు ర్యాంకులు సమిష్టి కృషికి దక్కిన గౌరవంగా అభివర్ణించారు. ద ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్‌మద్రాస్ ఈ ఏడాది కూడా పలు ర్యాంకులు సంపాదించి అగ్రస్థానంలో నిలిచింది. ఓవరాల్ కేటగిరిలో వరుసగా ఏడోసారి టాప్ ర్యాంక్ దక్కగా, ఇంజినీరింగ్ విభాగంలో వరుసగా 10 వ ఏడాది తొలిస్థానం సంపాదించుకున్నట్లు విద్యాసంస్థ ప్రతినిధులు తెలిపారు.

## ఓవరాల్ కేటగిరిలోటాప్ విద్యాసంస్థలు

ఐఐటీ మద్రాస్, ఐఐటి బాంబే, ఐఐటి ఢిల్లీ, ఐఐటీ కాన్పూర్, ఐఐటీ ఖరగ్‌పూర్, ఐఐటీ రూర్కీ, ఎఐఐ ఆఫ్ మెడికల్‌సైన్సెస్ ఢిల్లీ, జెఎన్‌టియు న్యూఢిల్లీ, బనారస్‌హిందూ విశ్వవిద్యాలయం వారణాసి, ఇక టాప్ విశ్వవిద్యాలయాల్లో ఐఐఎస్ బెంగళూరు, జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం, మణిపాల్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్, జామియా మిలియా ఇస్లామియా, ఢిల్లీ విశ్వవిద్యాలయం, న్యూఢిల్లీ, బనారస్ హిందూ విశ్వవిద్యాలయం తదితర సంస్థలకు చోటు దక్కింది. నేషనల్ లా యూనివర్శిటీ ఢిల్లీ, నల్సార్‌యూనివర్శిటీ ఆఫ్ లా హైదరాబాద్ వరుసగా మొదటి, రెండు, మూడు స్థానాలను దక్కించుకున్నాయి. టాప్ కళాశాల్లో హిందూ కళాశాల ఢిల్లీ తొలి స్థానం దక్కించుకుంది.

శనివారం । 6 । సెప్టెంబర్ । 2025
హైదరాబాద్ । www.sakshi.com

# విద్యా రంగాన్ని సంస్కరిద్దాం

- ప్రైవేటుకు మించి ప్రభుత్వ స్కూళ్లు రాణించాలి
- ప్రక్షాళన కోసమే విద్యాశాఖను నేను తీసుకున్నా
- తెలంగాణకు ప్రత్యేక విద్యా విధానం కోసం కమిటీ వేశాం
- టీచర్లు బాగా పనిచేస్తే నేను మళ్లీ సీఎం అవుతా
- విద్యార్థులు డ్రగ్స్ జోలికి వెళ్లొద్దు
- గురుపూజోత్సవ సభలో సీఎం రేవంత్‌రెడ్డి



ఎగ్జిబిషన్‌లో విద్యార్థుల స్టాల్‌ను పరిశీలిస్తూ.. ముచ్చటిస్తున్న సీఎం

సాక్షి, హైదరాబాద్: విద్యారంగాన్ని సంస్కరించాల్సిన అవసరం ఉందని, దీని కోసం ప్రతి ఒక్కరూ కలిసి నడవాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రానికి సరికొత్త విద్యా విధానం రూపొందించేందుకే ప్రత్యేక అధ్యయన కమిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రైవేటు, కార్పొరేట్ రంగానికి మించిన నాణ్యతతో ప్రభుత్వ పాఠశాలలు విద్యను అందించాలని కోరారు. హైదరాబాద్ మాదాపూర్‌లోని శిల్పకళా వేదికలో శుక్రవారం గురుపూజోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి కీలకోపన్యాసం చేశారు. గత పదేళ్లలో విద్యాశాఖ నిర్వీర్యమైందని, చారిత్రక ప్రాధాన్యత గల ఉస్మానియా యూనివర్సిటీ మూతపడే దశకు చేరిందన్నారు. విద్యా శాఖను సమూలంగా మార్చాల్సిన అవసరం ఉందని తెలిపారు. విద్యా విధానంలో సంస్కరణలు తెచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. విద్యాశాఖను స్వయంగా పర్యవేక్షించాలన్న ఉద్దేశంతోనే దానిని తన వద్ద ఉంచుకున్నానని సీఎం తెలిపారు. దీనిపై కొంతమంది చేస్తున్న విమర్శలు అర్థం లేనివని కొట్టిపారేశారు. పదేళ్లుగా ఈ శాఖ అస్తవ్యస్తమైందని విమర్శించారు. ప్రొఫెసర్లను నియమించకుండా యూనివర్సిటీలను నీరుగార్చారని ఆరోపించారు. తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే టీచర్ల బదిలీలు, 55 రోజుల్లోనే 11 వేల మంది టీచర్ల నియామకాలు చేపట్టామని చెప్పారు.

## టీచర్లు బాగా పనిచేస్తే మేము మళ్లీ గెలుస్తాం

తెలంగాణ ఉద్యమాన్ని పల్లెలకు తీసుకెళ్లిన ఘనత టీచర్లదేనని సీఎం అన్నారు. 'ఢిల్లీలో కేజ్రీవాల్ రెండోసారి ముఖ్యమంత్రి కావడానికి విద్యాభివృద్ధే కారణం. నాలోనూ ఆ స్వార్థం ఉంది. టీచర్లు బాగా పనిచేస్తేనే నేను రెండోసారి సీఎం అవుతాను. ఉపాధ్యాయ సంఘాలు ఎప్పుడొచ్చినా సమస్యలు విని పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నా. ప్రైవేట్ కంటే ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎక్కువ విద్యావంతులు, సామాజిక బాధ్యత తెలిసినవారు. టీచర్లకు జీతాలిచ్చి చేతులు దులుపుకుంటే సరిపోదు. మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉంది. పాఠశాలల నిర్వహణకు ఏటా రూ.130 కోట్లు మంజూరు చేస్తున్నాం'అని తెలిపారు.

## విద్యార్థులతో కలిసి భోజనం చేయండి

పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం కొన్నిసార్లు విషపూరితం కావటం దురదృష్టకరమని సీఎం అన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన సమయంలో పిల్లలతో కలసి ఉపాధ్యాయులు భోజనం చేయాలని కోరారు. అప్పుడే తప్పులు జరగకుండా ఉంటాయని అభిప్రాయపడ్డారు. అప్పుడప్పుడు తాను కూడా విద్యార్థులతో కలిసి భోజనం చేస్తానని తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల చేరికలు పెరిగాయని చెప్పారు. ప్రైవేటు, కార్పొరేట్ కన్నా మంచి విద్యను అందిస్తామని టీచర్లు ప్రతిన బూనాలని పిలుపునిచ్చారు.

## బలమైన పునాది అవసరం

విద్యకు బలమైన పునాది అవసరమని సీఎం అన్నారు. 'విద్యార్థులు నైపుణ్యం పెంచుకోవడం కీలకం. దీని దృష్టిలో ఉంచుకునే వరల్డ్ బెస్ట్ మోడల్‌గా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్‌ను నిర్మిస్తున్నాం. నిరుద్యోగ యువతకు నైపుణ్యాన్ని అందించేందుకు స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం. 65 ఐటీఐలను టాటా కంపెనీతో కలిసి జాయింట్ వెంచర్‌గా ఏటీసీలుగా అప్‌గ్రేడ్ చేశాం. దేశ ప్రతిష్టను పెంచేలా తెలంగాణలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకాడమీని ఏర్పాటు చేస్తున్నాం'అని వివరించారు. డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపేందుకు ఈగల్ ఫోర్స్ తెస్తున్నామని ప్రకటించారు. విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా గురుపూజోత్సవ విశిష్టతను, గురువులకు ఉన్న ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు, ఎమ్మెల్సీలు పింగిళి శ్రీపాల్‌రెడ్డి, ఏవీఎన్ రెడ్డి, ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి, ఇంటర్ బోర్డ్ కార్యదర్శి కృష్ణ ఆదిత్య, సాంకేతిక విద్య కార్యదర్శి దేవసేన తదితరులు పాల్గొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులకు ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అవార్డులు అందించారు. అంతకుముందు విద్యార్థులు ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు.



ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలతో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కేకే తదితరులు

# పేద పిల్లల జీవితాలు మార్చేలా తెలంగాణ విద్యావిధా

## రుపూజోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి

ాడు, హైదరాబాద్: రాష్ట్రంలో గత పాలకులు
వ్యాపారంగా మార్చుకొని.. ఆధిపత్యం చెలా
డానికి యత్నించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
ంచారు. వాళ్ల సన్నిహితులతో ప్రైవేట్ విశ్వవిద్యా
ు పెట్టించారన్నారు. తమ ప్రజాప్రభుత్వం
పేదపిల్లల జీవితాలను మార్చేలా తెలంగాణ
ధానాన్ని రూపొందిస్తోందని పేర్కొన్నారు. హైద
శిల్పాకళావేదికలో శుక్రవారం నిర్వహించిన
ాజోత్సవంలో సీఎం ముఖ్య అతిథిగా పాల్గొ
రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపి
ారిని శాలువాతో సన్మానించి ప్రశంసాపత్రాలను
ారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.
ప్పటివరకు పనిచేసిన ముఖ్యమంత్రులు
, ఆర్థిక, నీటిపారుదల శాఖలను తమవద్ద
నేవారు. ప్రజాప్రభుత్వంలో నేను సీఎంగా
ఖను పెట్టుకుని స్వయంగా పర్యవేక్షిస్తున్నా.
ంది వివాదాస్పదమైన ఆ శాఖ వద్దని సూచిం
కొందరు విద్యాశాఖను ఎవరికైనా ఇవ్వాలంటూ
స్తున్నారు. నా వద్ద విద్యాశాఖ ఉంటే.. ఆ శాఖ
డుతుందనో... పేదపిల్లలు బాగుపడతారనో
ావిస్తున్నారనుకుంటా. గత పాలకులు పదేళ్ల
ంగాన్ని నిర్లక్ష్యం చేశారు. కేజీ టూ పీజీ
కాలయాపన చేశారు. మరి అది జరిగిందా?
టీచర్ల బదిలీలు, పదోన్నతులు జరపలేదు.
నుంచి ఉపాధ్యాయ నియామకాలు లేవు.
లాభసాటి వ్యాపారంగా మార్చుకోవాలనుకు
తమ వారితో ప్రైవేట్ వర్సిటీలు పెట్టించారు.
లను నియమించకుండా.. వారి ఉద్యోగ విర
యసు పెంచకుండా విశ్వవిద్యాలయాలను
చేశారు. ఓయూను మూతపడే పరిస్థితికి
కాకతీయ వర్సిటీ వైభవాన్ని కోల్పోయేలా
ఇప్పుడు నేను విద్యాశాఖ మంత్రిగా మీ
ు ఎప్పుడొచ్చినా సమస్యలు విని పరిష్కరిం
ప్రయత్నిస్తున్నా. తెలంగాణ విద్యా కమిష
ర్పాటుచేశాం. అది పేద పిల్లల జీవితాలను
ఉంటుంది.

### నేను ఫామ్‌హౌస్‌లో పడుకొని.. మిమ్మల్ని పనిచేయమనడం లేదు

దిల్లీలో కేజ్రీవాల్ మూడుసార్లు గెలవడానికి కారణం విద్యారంగాన్ని అభివృద్ధి చేయడమే. మీరు కూడా కష్టపడి ప్రభుత్వానికి మంచిపేరు తేవాలి. అందులో నా స్వార్థం కూడా ఉంది. మీరు బాగా పనిచేస్తే నేను రెండు.. మూడోసారి సీఎం అవుతాను. అలాగని నేను ఫామ్‌హౌస్‌లో పడుకొని.. మిమ్మల్నే కష్టపడమని చెప్పడం లేదు. నన్ను ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తా. టీచర్లకు జీతాలిచ్చి చేతులు దులుపుకొంటే సరిపోదు.. మౌలిక వసతులు కల్పించాలి. అందుకే అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల పేరుతో స్వయం సహాయక సంఘాలకు నిర్వహణ బాధ్యత అప్పగించాం. ఏటా 200 మంది టీచర్లను సింగపూర్, జపాన్, వియత్నాంలాంటి దేశాలకు పంపి అక్కడి విద్యావిధానాలను అధ్యయనం చేయించి ఇక్కడ అమలు చేస్తాం. గతంలో ఎప్పుడైనా గురుపూజోత్సవానికి సీఎం హాజరయ్యారా? విద్యాశాఖ నావద్ద ఉంది కాబట్టే మూడు గంటలు మీతో గడపగలుగుతున్నా.

### ఉపాధ్యాయులూ మధ్యాహ్న భోజనం చేయాలి

గత పాలకులు పిల్లలకు నాణ్యమైన భోజనం కూడా పెట్టాలనుకోలేదు. మా ప్రభుత్వం వచ్చాక డైట్, కాస్మెటిక్ ఛార్జీలు పెంచాం. అయినా అప్పుడప్పుడు ఫుడ్ పాయిజన్ అని, ఆసుపత్రుల పాలయ్యే ఘటనలు వింటుంటే బాధగా ఉంది. అందుకే టీచర్లు కూడా పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం తినాలి. నేనూ అప్పుడప్పుడు పాఠశాలలకు వచ్చి భోజనం చేస్తా. రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 24 లక్షల మంది విద్యార్థులుంటే.. 11 వేల ప్రైవేట్ పాఠశాలల్లో 34 లక్షల మంది ఉన్నారు. ప్రైవేట్‌లో చెప్పే చదువు మనం ప్రభుత్వ బడుల్లో అందించలేమా? గతంలో ప్రభుత్వ బడుల్లోనే విద్యాధిక టీచర్లున్నారని నేను అంటే ప్రైవేట్ పాఠశాలలను అవమానించారని విమర్శించారు. నేను విమర్శ చేయలేదు. పోల్చి చెప్పా. గతంలో ఏటా ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్య తగ్గేది. ఈసారి ప్రైవేట్ నుంచి 3 లక్షల మంది పిల్లలు సర్కారు బడుల్లో చేరారు. అందుకు టీచర్ల కృషే కారణం.. వారికి నా అభినందనలు. ప్రపంచ దేశాలతో పోటీపడేలా మన విద్యార్థులను తీర్చిదిద్దుదాం. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలపై ఆసక్తి ఉన్నవారిని గుర్తించి ప్రోత్సహించండి. అలాంటివారికి క్రీడా వర్సిటీలో సీట్లిస్తాం. పిల్లలు గంజాయి, డ్రగ్స్ లాంటి వ్యసనాలకు అలవాటు పడకుండా చర్యలు చేపట్టాం. డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపేందుకు ఈగల్ ఫోర్స్‌ను ఏర్పాటు చేశాం' అని సీఎం వివరించారు. గత ఏడాదిన్నర కాలంగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల ఉపాధ్యాయులు సంతోషంగా ఉన్నారని విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా చెప్పారు. ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంతో పాటు టీచర్ల కృషి వల్ల పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగిందన్నారు.

### విద్యార్థులతో సీఎం ముచ్చట్లు

తొలుత ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, వర్సిటీలు, వివిధ ప్రభుత్వ విభాగాలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం రేవంత్‌రెడ్డి సందర్శించారు. స్టాళ్లలోని విద్యార్థులతో పాటు ఆచార్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. వివిధ
ప్రాజెక్టులు చేపట్టిన విద్యార్థు
సందర్భంగా కొందరు విద్యా
ఆయనకు బహూకరించారు
తరం ఉత్తమ ఉపాధ్యాయ
ముఖ్యమంత్రి భోజనం చేశా
విద్యకు సంబంధించి ఇంకా
పలువురు టీచర్ల అభిప్రాయా
రించారు. కార్యక్రమంలో రెవె
శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ సలహ
గాంధీ, ఎమ్మెల్సీలు పింగిలి
మల్క కొమరయ్య, దయాన
ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టార
ఛైర్మన్ ఆకునూరి మురళి, స
శ్రీదేవసేన, ఇంటర్‌బోర్డు కార్య
విద్యాశాఖ సంచాలకుడు నవీ
కులపతులు పాల్గొన్నారు.

## మీలాగే అవుతా సర్

**● సీఎం అడిగిన ప్రశ్నకు 4వ తరగతి విద్యార్థి జవాబు**

గురుపూజోత్సవం సందర్భంగా శిల్పా కళావేదికలో విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించిన సీఎం రేవంత్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు విద్యార్థి జవాబు అక్కడ నవ్వులు పూయించింది. హైదరాబాద్ రాజ్‌భవన్ పాఠశాల విద్యార్థులు కృత్రిమమేధ సహకారంతో కంప్యూటర్‌పై ఎలా పాఠాలు నేర్చుకుంటున్నామో వివరించేందుకు స్టాల్ ఏర్పాటు చేశారు. సీఎం ఆయా వివరాలను ఓ 4వ తరగతి విద్యార్థిని అడిగి తెలుసుకున్నారు. చివరలో పెద్దయిన తర్వాత నువ్వు ఏం అవ్వాలనుకుంటున్నావని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ఆ విద్యార్థి మీలాగే అవుతా సర్ అని సమాధానమిచ్చాడు. దాంతో సీఎం సహా పక్కనే ఉన్న ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు నవీన్ నికోలస్ తదితరులు ఒక్కసారిగా పెద్దగా నవ్వారు. సీఎం ఆ విద్యార్థి భుజం



విద్యార్థితో మాట్లాడుతున్న
చిత్రంలో విద్యాశాఖ కార

తట్టి ముందుకు కదిలారు.

◆ తరగతులకు తగిన విద్యా
జాతీయ సాధన సర్వే(న్యాస్
స్థానాల్లో నిలిచిన జనగామ
స్థానంలో నిలిచేందుకు కృషి చే
కారులను సీఎం రేవంత్‌రెడ్డి
కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్,
కుమార్, సిద్దిపేట కలెక్టర్ హై
రెడ్డిలకు ముఖ్యమంత్రి ప్రశంస

ఈనాడు ఆదివారం సెప్టెంబరు 7, 2025

# వెయ్యి గ్రామీణ ఇంజినీరింగ్ కళాశాలల్లో 'ప్రాక్టీస్'

**● 2028 నాటికి సగటు ఉపాధి రేటు రెట్టింపు లక్ష్యం**

ఈనాడు, హైదరాబాద్: దేశవ్యాప్తంగా విద్యా ప్రమాణాల్లో కనీస పనితీరు కనబరచని వెయ్యి గ్రామీణ ఇంజినీరింగ్ కళాశాలల్లో నాణ్యత పెంచి.. ఉపాధి రేటును పెంచాలని అఖిల భారత సాంకేతిక విద్యామండలి(ఏఐసీటీఈ) నిర్ణయించింది. అందుకు వివిధ సంస్థల సహకారంతో ప్రాజెక్టు ఫర్ అడ్వాన్సింగ్ క్రిటికల్ థింకింగ్ ఇండస్ట్రీ కనెక్ట్ అండ్ ఎంప్లాయిబిలిటీ(ప్రాక్టీస్) పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేయనుంది. దీని ద్వారా ఆ కళాశాలల్లో చదివే 5 లక్షల మంది విద్యార్థులు, 10 వేల మంది అధ్యాపకులకు ప్రయోజనం కలగనుందని అంచనా వేసింది. 2028 నాటికి ఆ కళాశాలల్లోని విద్యార్థుల్లో 85% మందికి ఉద్యోగ, ఉపాధి లభించాలని లక్ష్యంగా పెట్టుకుంది. తొలి విడత కింద దేశంలోని 500 కళాశాలలను ఎంపిక చేయగా.. అందులో ఏపీ నుంచి 41, తెలంగాణ నుంచి 36 ఉన్నాయి.

### 10 వేల మంది అధ్యాపకులకు శిక్షణ

ఏఐ, డేటాసైన్స్, క్లౌడ్ కంప్యూటింగ్ తదితర రంగాల్లో ఉద్యోగావకాశాలు అధికంగా ఉన్నా.. తగిన నైపుణ్యాలు గ్రామీణ విద్యార్థుల్లో ఉండటం లేదు. కళాశాలలకూ పరిశ్రమలతో సంబంధాలు లేకపోవడంతో విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ అవకాశాలు తక్కువగా ఉంటున్నాయి. ఈ అంతరాన్ని తగ్గించడమే ప్రాక్టీస్ ప్రధాన లక్ష్యం. అందుకు వెయ్యి కళాశాలల నుంచి 10 వేల మందికి పైగా అధ్యాపకులకు ఇంటర్ డిసిప్లినరీ, ప్రాక్టీస్ బేస్డ్ బోధనా పద్ధతులపై శిక్షణ ఇస్తారు. బోధనా విధానంలో మార్పులు చేయడం, ప్రాజెక్టు ఆధారిత చదువు అందేలా చూడటం, ఆవిష్కరణలు లాంటి వాటిని పెంచుతారు. అందుకు సెంటర్ ఫర్ రీసెర్చ్ ఇన్ స్కీమ్స్ అండ్ పాలసీస్(క్రిస్ప్), ఐఐటీ మద్రాస్ నుంచి లీప్, అమెరికా ఆధారిత సంస్థ మేకర్ భవన్ ఫౌండేషన్ సహకరిస్తున్నాయి.

# రేపు సీపీగెట్ ఫలితాలు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని తొమ్మిది విశ్వవిద్యాలయాల్లో ఎంఏ, ఎంకాం, ఎంఎస్సీ తదితర కోర్సుల్లో ప్రవేశానికి గత నెలలో నిర్వహించిన ఉమ్మడి పీజీ ప్రవేశ పరీక్షలు(సీపీగెట్) ఫలితాలను సోమవారం విడుదల చేయనున్నారు. మొత్తం 45,477 మంది అభ్యర్థులు పరీక్షలు రాశారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఛైర్మన్ బాల కిష్టారెడ్డి ఫలితాలను విడుదల చేస్తారు.

వార్త, హైదరాబాద్, సోమవారం 8, సెప్టెంబరు 2025

# నేడు సిపిగెట్ ఫలితాలు

## మధ్యాహ్నం ఉన్నత విద్యామండలి కార్యాలయంలో విడుదల

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 9 యూనివర్సిటీల్లో పిజి కోర్సులైన ఎంఏ, ఎంకాం, ఎంఎస్‌సి కోర్సుల్లో ప్రవేశానికి గత నెలలో నిర్వహించిన కామన్ పిజి ఎంట్రన్స్ టెస్ట్(సిపిగెట్) ఫలితాలను నేడు (సోమవారం) విడుదల చేయనున్నారు. మధ్యాహ్నం 3.30 గంటలకు మాసబ్‌ట్యాంక్‌లోని తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి ఫలితాలను విడుదల చేయనున్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, పాలమూరు, మహాత్మా గాంధీ, శాతవాహన, వీరనారి చాకలి ఐలమ్మ మహిళ వర్సిటీ, జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ, డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయాల క్యాంపస్, కాన్స్టిట్యూయెంట్, అనుబంధ కళాశాలల సిపి కోర్సులైన ఎంఏ, ఎంఎస్సీ, ఎంకామ్, ఎంఎల్ఐబి, ఎంఈడి, ఎంపిఈడి, కోర్సులు, 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్‌లలో ప్రవేశాల కోసం కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రన్స్ టెస్ట్ (సిపిగెట్)-2025ను ఉస్మానియా యూనివర్సిటీ కంప్యూటర్ బేస్డ్ పరీక్ష(సిబిడి) పద్ధతిలో ఆగస్టు 4 నుండి 11 వరకు పరీక్షలను నిర్వహించింది. ప్రవేశ పరీక్షలు కళలు, సైన్స్, సోషల్ సైన్స్, వాణిజ్యం, విద్య మొదలైన వివిధ విభాగాలలో నిర్వహించారు. 40 విభిన్న సబ్జెక్టులు, 4 ఐదు సంవత్స రాల ఇంటిగ్రేటెడ ప్రోగ్రామ్ లున్నాయి. 44 సబ్జెక్టులకు. మొత్తం 62,806 మంది అభ్యర్థులు నమోదు చేసుకున్నారు. వారిలో 54,695 మంది అభ్యర్థులు ప్రవేశ పరీక్షకు హాజరయ్యారు. వారి ఫలితాలను నేడు ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో విడుదల చేయనున్నారు.

THE HINDU
Telangana
Monday, September 8, 2025
HYDERABAD

INBRIEF

# CPGET 2025 results to be announced today

Results of the TG- Common Post Graduate Entrance Tests 2025, for admissions to various Master's programmes and four five-year integrated courses in State universities, will be released by the Telangana Council of Higher Education on Monday at 3.30 p.m. The computer-based entrance tests for 44 subjects were conducted from August 4 till August 11. According to data, a total of 54,695 candidates appeared in the tests.

MONDAY 8 SEPTEMBER 2025 | THE HANS INDIA | HYDERABAD

# TG CPGET-2025 results to be out today

HANS NEWS SERVICE
HYDERABAD

THE Telangana Common Post Graduate Entrance Tests (TG CPGET) 2025, a key gateway for admissions into postgraduate and integrated programs across nine state universities, concluded successfully last month, with results scheduled for release at 3:30 p.m on Monday.

Conducted by Osmania University's Directorate of Admissions, the entrance tests spanned eight days from August 4 to 11, utilizing the Computer-Based Test (CBT) format. A total of 62,806 candidates registered for the examination, with 54,695 appearing across 44 subjects, including 40 postgraduate disciplines and four integrated five-year programs. The tests covered faculties of Arts, Science, Social Sciences, Commerce, and Education, among others.

According to a TGCHE communiqué, the results will be formally released at the Telangana Council of Higher Education (TGCHE). The announcement will be made by Prof. V. Balakista Reddy, Chairman of TGCHE, and Prof. Kumar Molugaram, Vice-Chancellor of Osmania University and Chairman of TG CPGET-2025. The event will also be attended by Vice-Chancellors from participating universities, including Kakatiya, Telangana, Palamuru, Mahatma Gandhi, Satavahana, Veeranari Chakali Ilamma Women's, Jawaharlal Nehru Technological, and Dr. Manmohan Singh Earth Sciences Universities. Senior officials such as Prof. E. Purushotham and Prof. S. K. Mahamood, Vice-Chairmen of TGCHE, along with Prof. G. Naresh Reddy, Registrar of Osmania University, and Prof. Sriram Venkatesh, Secretary of TGCHE, will also be present.

It said that the TG CPGET serves as a centralized admission mechanism for postgraduate education in Telangana, ensuring transparency and equal opportunity for students across the state. With the successful completion of the 2025 cycle, attention now turns to the counseling and seat allocation process, which is expected to begin shortly after the results are declared.

ఈనాడు సోమవారం సెప్టెంబరు 8, 2025

# 15 నుంచి ఐసెట్ చివరి విడత కౌన్సెలింగ్

ఈనాడు, హైదరాబాద్: ఐసెట్ కౌన్సెలింగ్ చివరి విడత ఈ నెల 15 నుంచి జరగనున్నట్లు ఐసెట్ కన్వీనర్ శ్రీదేవసేన ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు తమకు కేటాయించిన కళాశాలల్లో 22, 23వ తేదీల్లో రిపోర్ట్ చేయాలని పేర్కొన్నారు. ఎంబీఏ, ఎంసీఏ స్పాట్ ప్రవేశాల మార్గదర్శకాలను 23వ తేదీన ఐసెట్ అధికారిక సైట్‌లో పొందుపరుస్తారు.

నమస్తే తెలంగాణ | హైదరాబాద్, సోమవారం 8 సెప్టెంబర్ 2025

# నేడు సీపీగెట్ రిజల్ట్స్

హైదరాబాద్, సెప్టెంబర్ 7 (నమస్తే తెలంగాణ): తెలంగాణలోని తొమ్మిది యూనివర్సిటీల్లో ఎమ్మెస్సీ, ఎంకాం, ఎంఏ తదితర కోర్సుల్లో ప్రవేశానికి గత నెల 4,5 తేదీల్లో నిర్వహించిన ఉమ్మడి ప్రవేశ పరీక్షల ఫలితాలను సోమవారం విడుదల చేయనున్నారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి అధికారులు ఆదివారం ప్రకటన విడుదల చేశారు. 12 సబ్జెక్టులకు సంబంధించిన పరీక్షలకు 10,841మంది దరఖాస్తు చేసుకున్నారు. 9,218 మంది(88.03%) హాజరయ్యారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో చైర్మన్ బాలక్రిష్ణారెడ్డి ఫలితాలు విడుదల చేయనున్నారని పేర్కొన్నారు. ర్యాంకు కార్డులను అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

మన తెలంగాణ
మంగళవారం 9, సెప్టెంబర్ 2025




# 'సిపిగెట్'లో అమ్మాయిల హవా

- 32,743 మంది ఉత్తీర్ణత
- అబ్బాయిలు 18,573 మంది

మనతెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రంలో అన్ని యూనివర్సిటీలు, వాటి అనుబంధ కళాశాలల్లో పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన పిజి ఉమ్మడి ప్రవేశ పరీక్ష(సిపిగెట్ 2025)లో 93.83 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఈ పరీక్షకు మొత్తం 63,076 మంది దరఖాస్తు చేసుకోగా, 54,692 మంది హాజరయ్యారు. అందులో 51,317 (93.83 శాతం) మంది అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన వారిలో 18,573 మంది అబ్బాయిలు ఉంటే, 32,743 మంది అమ్మాయిలు ఉన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కుమార్ మొలుగరం, సిపిగెట్ కన్వీనర్ ఐ.పాండురంగారెడ్డితో కలిసి సోమవారం రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ వి.బాలకిష్టారెడ్డి సిపిగెట్ 2025 ఫలితాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్మన్లు ఎస్‌కె మహమూద్, ఇటికాల పురుషోత్తం, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్. ఇతర అధికారులు పాల్గొన్నారు.

## 10 నుంచి సిపిగెట్ కౌన్సెలింగ్

రాష్ట్రంలో పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను సిపిగెట్ కన్వీనర్ పాండురంగారెడ్డి ప్రకటించారు. సిపిగెట్‌లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఆన్‌లైన్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం ఈ నెల 10 నుంచి 15 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ నెల 18 నుంచి 20 వరకు వెబ్ ఆప్షన్ల నమోదుకు అవకాశం కల్పించి, ఈ నెల 24వ తేదీన మొదటి విడత సీట్లు కేటాయించనున్నట్లు వెల్లడించారు. సీట్లు పొందిన విద్యార్థులు ఈనెల 27వ తేదీ వరకు ఆయా కళాశాలల్లో రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుందని అన్నారు. సెప్టెంబర్ 29 నుంచి రెండో విడత కౌన్సెలింగ్ ప్రారంభమవుతుందని తెలిపారు.

### అత్యధికంగా దరఖాస్తు చేసుకున్న కోర్సులు, ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల వివరాలు

| కోర్సు | దరఖాస్తులు | ఉత్తీర్ణులైన విద్యార్థులు |
|---|---|---|
| ఎం.ఎ(ఇంగ్లీష్) | 4097 | 3502 |
| ఎం.ఎ(తెలుగు) | 3935 | 3179 |
| ఎం.ఎ(పొలిటికల్ సైన్స్) | 3494 | 3092 |
| ఎం.కాం | 4754 | 4358 |
| ఎంఎస్‌సి(కెమిస్ట్రీ) | 4280 | 3291 |
| ఎంఎస్‌సి(మ్యాథమెటిక్స్) | 2492 | 2070 |
| ఎంఎస్‌సి(జువాలజీ) | 3828 | 3074 |

మంగళవారం | హైదరాబాద్
09.09.2025
www.v6velugu.com

ప్రభాత
వెలుగు

# సీపీగెట్ ఫలితాల్లో 51,317 మంది క్వాలిఫై

- ఫలితాలు రిలీజ్ చేసిన టీజీసీహెచ్ఈ చైర్మన్
- ఈ నెల10 నుంచి అడ్మిషన్ కౌన్సెలింగ్




**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని పలు యూనివర్సిటీల పరిధిలో పీజీ, పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన టీజీ సీపీగెట్ -2025 ఫలితాలు రిలీజ్ అయ్యాయి. దీంట్లో 93.83శాతం మంది క్వాలిఫై అయ్యారు. సోమవారం హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ లో టీజీసీహెచ్ఈ చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, ఓయూ వీసీ కుమార్ ఫలితాలను రిలీజ్ చేశారు. గత నెల 4 నుంచి 11 వరకు జరిగిన సీపీగెట్ 44 సబ్జెక్టుల పరీక్షలకు 62,806 మంది దరఖాస్తు చేసుకోగా, 54,692 మంది హాజరయ్యారు. వీరిలో 51,317 మంది క్వాలిఫై అయ్యారు. అర్హత సాధించిన వారిలో 18,573 మంది అబ్బాయిలు, 32,743 మంది అమ్మాయిలు ఉన్నారు. సీపీగెట్ ద్వారా ఓయూ, కేయూ, పాలమూరు, తెలంగాణ, మహాత్మాగాంధీ, శాతవాహన, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా, జేఎన్టీయూ, డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ తదితర వర్సిటీల్లోని పీజీ కోర్సుల్లో అడ్మిషన్లు కల్పించనున్నారు. ఫలితాలు, ర్యాంకు కార్డులను www.osmania.ac.in, https://cpget.tgche.ac.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. ఈ నెల 10 నుంచి అడ్మిషన్ కౌన్సెలింగ్ ఉంటుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ వైస్ చైర్మన్లు పురుషోత్తం, మహమూద్, సెక్రటరీ శ్రీరామ్ వెంకటేశ్, మహిళా వర్సిటీ వీసీ సూర్య ధనుంజయ, సీపీగెట్ కన్వీనర్ పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**సగం కోర్సులకు పోటీ లేదు..**

పీజీలో 51 పీజీ కోర్సులకు సీపీగెట్ నిర్వహించగా, దీంట్లో ఏడు కోర్సులకు టెస్టు కూడా పెట్టలేదు. మిగిలిన వాటిలో సగం కోర్సులకు క్వాలిఫై అయిన వారి కంటే సీట్లే ఎక్కువగా ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 253 పీజీ కాలేజీల్లో 41,709 సీట్లున్నాయి. ఎంకామ్‌లో 6,562 సీట్లుంటే 3,858 మంది, ఎంఎస్సీ కెమిస్ట్రీలో 3,607 సీట్లకు 3,291 మంది, ఎంఎస్సీ కంప్యూటర్ సైన్స్‌లో 2,950 సీట్లకు 1,936 మంది, ఎంఎస్సీ మ్యాథ్స్‌లో 3,648 సీట్లకు 2,070 మంది, ఎంఎస్సీ ఫిజిక్స్ లో 1,767 సీట్లకు 1,122 మంది, ఎంఎస్‌డబ్ల్యూలో 1,280 సీట్లకు 818 మంది క్వాలిఫై అయ్యారు. పోటీ లేకపోవడంతో ఎంఏ కన్నడ, అరబిక్, మరాఠీ, పర్షియన్, థియేటర్ ఆర్ట్స్, ఎంఎస్సీ ఎలక్ట్రానిక్స్, సెరికల్చర్ తదితర వాటికి పరీక్షలు పెట్టలేదు.

మంగళవారం । 9 । సెప్టెంబర్ । 2025
హైదరాబాద్ । www.sakshi.com

## 15 నుంచి ఎంబీబీఎస్, బీడీఎస్

# స్టేట్ కోటా కౌన్సెలింగ్

- 33 జీవోకు సవరణలు చేస్తూ జీవో నంబర్ 150 విడుదల చేసిన ప్రభుత్వం
- నాలుగు కేటగిరీల్లోని కేంద్ర, రాష్ట్ర సర్వీసుల్లోని వారి పిల్లలకు అవకాశం
- నేటి నుంచి 11వ తేదీవరకు ఆయా కేటగిరీల్లోని ఉద్యోగుల పిల్లలకు వర్సిటీలో రిజిస్ట్రేషన్ అవకాశం
- మెడికల్ కౌన్సెలింగ్‌కు తొలగిన అడ్డంకులు...త్వరలో సీట్ల కేటాయింపు



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో ఎంబీబీఎస్, బీడీఎస్ అడ్మిషన్లకు సంబంధించి గత కొన్ని నెలలుగా కొనసాగిన అనిశ్చితికి తెర పడింది. ఆల్ ఇండియా కోటా అడ్మిషన్ల ప్రక్రియ ఆగస్టు రెండోవారం నుంచే ప్రారంభం కాగా, తెలంగాణ స్థానికత అంశంపై సుప్రీం కోర్టులో ఉన్న కేసు కారణంగా రాష్ట్రంలో స్టేట్ కోటా కౌన్సెలింగ్ మొదలు కాలేదు. అయితే స్థానిక అభ్యర్థుల నిర్వచనంపై సుప్రీంకోర్టు ఈ నెల 1న ఇచ్చిన తీర్పు ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన 33 జీవోకు సవరణలతో జీవో(నంబరు:15)ను సోమవారం విడుదల చేసింది. ఈ ప్రభుత్వ ఉత్తర్వులతో స్టేట్ కోటా అడ్మిషన్లకు అడ్డంకులు తొలగి, కౌన్సెలింగ్‌కు మార్గం సుగమమైంది. ఈ మేరకు వరంగల్‌లోని కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం 9 నుంచి 12వ తరగతి వరకు వరుసగా తెలంగాణలో చదవలేకపోయిన నాలుగు కేటగిరీల ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు సంబంధించి మంగళవారం నుంచి రిజిస్ట్రేషన్లు ప్రారంభించనుంది. సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా ఎంబీబీఎస్ స్థానిక కోటా అడ్మిషన్లకు అర్హులైన వారు ఈ నెల 11వ తేదీ వరకు యూనివర్సిటీకి వచ్చి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. అనంతరం ర్యాంకర్ల జాబితాను విడుదల చేసి, ఈ నెల 15వ తేదీ నుంచి అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో స్టేట్ కోటా కౌన్సెలింగ్ ప్రారంభించాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని వర్సిటీ వీసీ డాక్టర్ నందకుమార్‌రెడ్డి 'సాక్షి'తో మాట్లాడుతూ ధ్రువీకరించారు.

**సుప్రీంకోర్టు తీర్పుతో ఊరట**

రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు పూర్తయిన అనంతరం ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలల్లోని సీట్లతోపాటు ప్రైవేటు కళాశాలల్లోని కన్వీనర్ కోటా సీట్లను స్థానికులతోనే భర్తీ చేసే విధంగా గత సంవత్సరం జీవో 33ను తీసుకొచ్చింది. ఈ జీవో ప్రకారం 9,10 తరగతులతో పాటు ఇంటర్ (11,12) వరుసగా నాలుగేళ్లు ఇక్కడ చదివితేనే స్థానికులుగా పరిగణించబడతారు. వారికే స్టేట్ కోటా కింద ప్రభుత్వ కళాశాలల్లోని 85 శాతం సీట్లు, ప్రైవేట్ కళాశాలల్లోని కన్వీనర్ కోటాలోని 50 శాతం సీట్లు కేటాయిస్తారు. అయితే ఈ జీవోపై 2024లో కొందరు హైకోర్టును ఆశ్రయించారు. కోర్టును ఆశ్రయించిన వారికి స్థానిక కోటా కింద సీట్లు కేటాయించాలని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. హైకోర్టు తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో ఈనెల 1న తీర్పు చెబుతూ, రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థించింది. అదే సమయంలో తెలంగాణ స్థానికత గల నాలుగు కేటగిరీల్లోని ప్రభుత్వ ఉద్యోగుల సంతానానికి సంబంధించి ప్రత్యేక మినహాయింపు ఇచ్చింది.

**కొత్త జీవో ప్రకారం...**

- 4 కేటగిరీల్లోని ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు కనీసం నాలుగు సంవత్సరాలు తెలంగాణలోని విద్యా సంస్థల్లో చదివి ఉండాలి. ఒకవేళ చదవకపోయినా నాలుగు సంవత్సరాలు తెలంగాణలో నివసించి, రాష్ట్రంలోనే క్వాలిఫైయింగ్ పరీక్ష రాసి ఉండాలి.
- కొత్త సవరణలు ఈ విద్యాసంవత్సరం నుంచే అమలులోకి వస్తాయి. స్థానిక అభ్యర్థి అర్హత నిరూపణకు తల్లిదండ్రుల ఉద్యోగ ధ్రువీకరణ పత్రాలు సమర్పించడం తప్పనిసరి.

**వీరి పిల్లలకే ఈ అవకాశం**

- తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు : ఇతర రాష్ట్రాలలో విధులు నిర్వర్తించిన కాలంలో.
- ఆల్ ఇండియా సర్వీసెస్ (ఐఏఎస్/ ఐపీఎస్/ ఐఎఫ్ఎస్ మొదలైన) తెలంగాణ కేడర్ అధికారుల పిల్లలు.
- తెలంగాణను స్వస్థలంగా ప్రకటించిన రక్షణ దళాలు, సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ సిబ్బంది పిల్లలు.
- తెలంగాణ ప్రభుత్వ అధీనంలోని కార్పొరేషన్లు, ఏజెన్సీలు, సంస్థల్లో పని చేసే ఉద్యోగుల పిల్లలు

# టీజీ సీపీగెట్‌లో 93 శాతం మందికి అర్హత

**ఫలితాలను విడుదల చేసిన ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి.. రేపట్నుంచి సీట్ల భర్తీకి వెబ్ కౌన్సెలింగ్**



ఫలితాలు విడుదల చేస్తున్న బాలకిష్టారెడ్డి. చిత్రంలో వీసీలు కుమార్, పురుషోత్తం, ప్రతాప్‌రెడ్డి, పాండురంగారెడ్డి, మహమూద్

సాక్షి హైదరాబాద్: రాష్ట్రంలోని పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన టీజీ సీపీగెట్–25 ఫలితాలను ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వుడిత్యాల బాలకిష్టారెడ్డి సోమవారం విడుదల చేశారు. ఫలితాల్లో యువతులు సత్తా చాటారు. 35 వేల మందికిపైగా యువతులు పరీక్షలకు హాజరైతే వారిలో 32 వేల మంది అర్హత సాధించారు. యువకుల్లో 19 వేల మంది పరీక్ష రాయగా వారిలో 18 వేల మంది అర్హులుగా తేలారు. మొత్తంగా 51,316 మంది అర్హత సాధించారు. సీపీగెట్ వెబ్ కౌన్సెలింగ్ ఈ నెల 10 నుంచి ప్రారంభం కానుంది. మొత్తం మూడు విడతల్లో సీట్లను భర్తీ చేయనున్నారు. ఈ నెల 10 నుంచి 15 వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, 18న సర్టిఫికెట్ వెరిఫికేషన్, 18 నుంచి 20 వరకు వెబ్ ఆప్షన్లు, 20న వెబ్ ఆప్షన్ల ఎడిటింగ్, 24న తొలి విడత సీట్ల కేటాయింపు ఉండనుంది. సీట్లు పొందిన వారు ఈ నెల 27లోగా కాలేజీల్లో రిపోర్ట్ చేయాలి. 29 నుంచి రెండో విడత కౌన్సెలింగ్ మొదలవుతుంది

**సీట్లు ఎక్కువ.. అర్హులు తక్కువ:** పీజీ కోర్సుల్లో చేరే వారి సంఖ్య ఏటా తగ్గుతోంది. దీంతో సీపీగెట్‌కు దరఖాస్తులు పడిపోతున్నాయి. అత్యధిక డిమాండ్ ఉండే ఎంకాంలో 6,562 సీట్లుంటే 3,858 మందే అర్హత సాధించారు. ఎమ్మెస్సీ కెమిస్ట్రీలో 3,607 సీట్లకు 3,291 మంది క్వాలిఫై అవగా ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్‌లో 2,950 సీట్లకు 1,936 మంది, ఎమ్మెస్సీ గణితంలో 3,648 సీట్లకు 2,070 మంది, ఎమ్మెస్సీ ఫిజిక్స్‌లో 1,767 సీట్లకు 1,122 మందే క్వాలిఫై అయ్యారు. అర్హులంతా కోర్సుల్లో చేరడమూ అనుమానంగానే ఉంటోంది. దీంతో ఈ కోర్సుల్లో భారీగా సీట్లు ఖాళీగా ఉండనున్నాయి. సీట్ల సంఖ్య ఎక్కువగా ఉండి, దరఖాస్తులు తక్కువగా వచ్చిన ఎంఏ అరబిక్, కన్నడ, మరాఠీ, పర్షియన్, థియేటర్ ఆర్ట్స్, ఎలక్ట్రానిక్స్, సెరికల్చర్ కోర్సులకు పరీక్ష నిర్వహించకపోవడం గమనార్హం. పరీక్ష లేకుండా ఈ కోర్సుల్లో వచ్చిన వారికి వచ్చినట్లు సీట్లు కేటాయించనున్నారు.

ఈనాడు మంగళవారం సెప్టెంబరు 9, 2025

# సీపీగెట్‌లో 51,317 మంది పాస్

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని 9 విశ్వవిద్యాలయాల్లో ఎంఏ, ఎంకాం, ఎంఎస్సీ తదితర కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించిన ఉమ్మడి పీజీ ప్రవేశ పరీక్ష(సీపీగెట్)లో 93.83 శాతం మంది అర్హత సాధించారు. మొత్తం 44 సబ్జెక్టుల కోసం 54,692 మంది గత నెలలో పరీక్ష రాశారు. వారిలో 51,317 మంది ఉత్తీర్ణులయ్యారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి, ఓయూ వీసీ ఎం.కుమార్, కన్వీనర్ ఐ.పాండురంగారెడ్డి తదితరులు సోమవారం ఫలితాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ.. కన్వీనర్ కోటా కింద సీట్లు పొందేందుకు ఈ నెల 10 నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. మొత్తం 253 కళాశాలల్లో 41,709 సీట్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. కార్యక్రమంలో విద్యామండలి ఉపాధ్యక్షులు ఇటిక్యాల పురుషోత్తం, ఎస్కే.మహమూద్, కార్యదర్శి ఆచార్య శ్రీరాం వెంకటేశ్, కాకతీయ వర్సిటీ ఉపకులపతి ప్రతాప్‌రెడ్డి, మహిళా వర్సిటీ వీసీ సూర్య ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సెలింగ్ షెడ్యూల్ ఇదీ...

- రిజిస్ట్రేషన్లు: ఈ నెల 10-15 వరకు
- వెబ్ ఆప్షన్లు: 18 నుంచి 20 వరకు
- సీట్ల కేటాయింపు: 24వ తేదీ
- కళాశాలల్లో రిపోర్ట్: 27వ తేదీలోపు
- రెండో విడత రిజిస్ట్రేషన్: 29 నుంచి

నమస్తే తెలంగాణ హైదరాబాద్, మంగళవారం 9 సెప్టెంబర్ 2025

# సీపీగెట్‌లో మహిళల హవా

**ఈసారి మొత్తంగా 93.83% పాస్ • 10 నుంచి సీట్ల భర్తీకి వెబ్ కౌన్సెలింగ్**

హైదరాబాద్, సెప్టెంబర్ 8 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన సీపీగెట్-25 ఫలితాలు విడుదలయ్యాయి. మాసాబ్ ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వుడిత్యాల బాలకిష్టారెడ్డి ఫలితాలు విడుదల చేశారు. ఈ ఫలితాల్లో మహిళలు సత్తా చాటారు. 35వేలకు పైగా మహిళలు పరీక్షలకు హాజరైతే 32వేల మంది క్వాలిఫై అయ్యారు. పురుషులు 19వేల మంది హాజరైతే 18వేల మంది అర్హత సాధించారు. ఈసారి మొత్తంగా 93.83% మంది పాస్ అయ్యారు. వెబ్ కౌన్సెలింగ్ ఈ నెల 10 నుంచి ప్రారంభంకానున్నది. మొత్తం మూడు విడతల్లో సీట్లు భర్తీచేస్తారు. 10 నుంచి 15 వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, 18న సర్టిఫికెట్ వెరిఫికేషన్, 18-20 వరకు వెబ్ ఆప్షన్లు, 20న వెబ్ ఆప్షన్ల ఎడిటింగ్, 24న మొదటి విడత సీట్లు కేటాయిస్తారు. సీట్లు పొందిన వారు 27లోగా కాలేజీల్లో రిపోర్ట్‌చేయాలి. 29 నుంచి రెండో విడత కౌన్సెలింగ్ ప్రారంభమవుతుంది. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి వైస్‌చైర్మన్లు పురుషోత్తం, మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, వీసీలు ఎం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### సీట్లు ఎక్కువ.. క్వాలిఫై అయ్యింది తక్కువ

పీజీ కోర్సుల్లో చేరే వారి సంఖ్య ఏటా తగ్గుతున్నది. దీంతో సీపీగెట్‌కు దరఖాస్తులు పడిపోతున్నాయి. పలు కీలక కోర్సుల్లో ఉన్న సీట్ల కంటే క్వాలిఫై అయిన వారి సంఖ్య తక్కువగా ఉండటం గమనార్హం. అత్యధిక డిమాండ్ ఉండే ఎంకాంలో 6,562 సీట్లుంటే, 3,858 మంది మాత్రమే క్వాలిఫై అయ్యారు. ఎమ్మెస్సీ కెమిస్ట్రీలో 3,607 సీట్లకు 3,291 మంది మాత్రమే క్వాలిఫై అయ్యారు. ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్‌లో 2,950 సీట్లకు 1,936, ఎమ్మెస్సీ గణితంలో 3,648 సీట్లకు 2,070, ఎమ్మెస్సీ ఫిజిక్స్‌లో 1,767 సీట్లకు 1,122 మంది చొప్పున మాత్రమే క్వాలిఫై అయ్యారు. క్వాలిఫై అయిన వారు అంతా చేరుతారా? అంటే అనుమానమే. సీట్ల సంఖ్య ఎక్కువగా ఉండి దరఖాస్తులు తక్కువగా వచ్చిన ఏడు కోర్సులకు పరీక్షలు నిర్వహించలేదు. ఎంఏ అరబిక్, కన్నడ, మరాఠీ, పర్షియన్, థియేటర్ ఆర్ట్స్, ఎలక్ట్రానిక్స్, సెరికల్చర్ కోర్సులకు పరీక్ష లేకుండా వచ్చిన వారికి వచ్చినట్టు సీట్లు కేటాయించనున్నారు.

**క్వాలిఫై అయిన వారి వివరాలు..**

| | పురుషులు | మహిళలు | మొత్తం |
|---|---|---|---|
| దరఖాస్తు దారులు | 22,564 | 40,241 | 62,805 |
| పరీక్షరాసిన వారు | 19,596 | 35,094 | 54,691 |
| క్వాలిఫై అయిన వారు | 18,573 | 32,743 | 51,316 |

TIMES CITY
THE TIMES OF INDIA, HYDERABAD | TUESDAY, SEPTEMBER 9, 2025

# T Edu Policy Will Factor In State's Needs, Build On NEP

*Focus To Be On Job-Ready Courses & Emerging Tech, Say Drafting Committee Members*

Nirupa.Vatyam@timesofindia.com

**Hyderabad:** The objective of the Telangana Education Policy (TEP) is to include critical aspects that are missing from the 2020 National Education Policy (NEP), said members of the TEP drafting committee. The members noted that Telangana has been opposed to the implementation of the NEP right from the policy's inception.

Stating that the NEP was conceptualised before focus shifted to emerging tech, the committee members said that the TEP would be all-encompassing, covering defence, aerospace, pharma and IT sectors. The policy will aim to capitalise on Telangana's hi-tech ecosystem and make education futuristic. To make this possible, the committee has decided to form four sub-committees to study curriculum and pedagogy, skills and employability, research and collaboration, and best practices.



## IMPLEMENTATION OF RTE

V Balakista Reddy, chairman, Telangana Council of Higher Education, who is a member of the committee formed to draft TEP, pointed out that TEP would build on NEP 2020 but will be tailored to Telangana's socio-economic, cultural, and developmental needs. The committee plans to start job-ready courses to tap into opportunities in fields like maritime, global pharma, intellectual property, renewable energy, and agriculture.

TEP would also address implementation of RTE, which has been long pending in the state.

By October-end, members aim to hold stakeholder consultations, draft the policy, seek public feedback, and submit it for final approval.



## EXPECTED OUTCOMES

- Future-ready workforce for emerging industries and entrepreneurship
- Research hubs with strong academia–industry collaborations
- Better global rankings and recognition for Telangana institutions
- Higher GER (Gross Enrolment Ratio), lower dropouts, inclusive participation across all levels
- Climate literacy, green campuses

"Telangana aims to be a global leader in education by 2047. TEP is a step in that direction. We want to integrate tech into education and have courses on AI, supercomputers and semiconductors — V Balakista Reddy | MEMBER OF TEP DRAFTING COMMITTEE

## TIMES CITIZEN MY SPACE



**As the state prepares to roll out the Telangana Education Policy, what reforms do you think should be introduced to improve quality of education?**
Apart from reducing fees, research facilities, and infrastructure, what other issues must be addressed to make education more accessible and aligned with industry requirements?
**Send in your views and suggestions to us at:**
**toi.timesconnect@gmail.com.**
Last date for entries: **Sept 9**



# Over 93% candidates qualify in TG CPGET-2025

HANS NEWS SERVICE
HYDERABAD

THE Telangana State Common Post Graduate Entrance Tests (TG CPGET-2025) results were officially released on Monday by Telangana Council of Higher Education (TGCHE, Chairman, Prof V. Balakista Reddy, Osmania University, Vice-Chancellor, Prof Kumar Molugaram, VCs of the TGHE, and senior officials, and Prof. I. Panduranga Reddy, Convener of TG CPGET-2025.

The entrance examination, conducted between August 4 and August 11, 2025, spanned 27 online test centers across Telangana. Held in three daily sessions—morning, afternoon, and evening—the tests covered 44 subjects for admissions into various PG, PG Diploma, and five-year integrated courses offered by Osmania University, Kakatiya University, Telangana University, Palamuru University, Mahatma Gandhi University, Satavahana University, Veeranari Chakali Ilamma Women's University, Jawaharlal Nehru Technological University, and Dr. Manmohan Singh Earth Sciences University.

Out of 62,806 registered candidates, 54,692 appeared for the exams. Of these, an impressive 51,317 candidates qualified, translating to a pass percentage of 93.83%. The qualified cohort includes 32,743 female candidates, 18,573 male candidates, and one candidate identifying as other. Entrance tests for subjects such as M.A. in Arabic, Kannada, Marathi, Persian, Theatre Arts, and M.Sc. in Electronics and Sericulture were not conducted due to insufficient applications relative to intake capacity.

The preliminary answer keys were published online, and objections were invited from candidates. These were thoroughly reviewed by subject experts to ensure transparency and accuracy in the evaluation process.

In a move to streamline the admission process, the Telangana State Council of Higher Education has announced that certificate verification will be conducted online.

Candidates will not be required to attend physical counseling centers. Instead, they must download their rank cards from the official websites—www.osmania.ac.in, https://cpget.tgche.ac.in, and www.ouadmissions.com—and upload them along with the required documents for verification.

The admission process will proceed through web-based counseling, with schedules for online registration and certificate verification also available on the aforementioned portals. Candidates are advised to carefully follow the instructions provided to ensure smooth participation in the next phase of admissions.

వార్త, హైదరాబాద్ బుధవారం 10 , సెప్టెంబరు 2025

# తెలంగాణ రాష్ట్రంలో నూతన విద్యా విధానం రాబోతున్నది

## టిజిసిహెచ్ఇ ఛైర్మన్ బాలకృష్ణారెడ్డి

**సరూర్‌నగర్, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా నూతన విద్యా విధానం రాబోతున్నదని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి (టిజిసిహెచ్ఇ) ఛైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకృష్ణారెడ్డి వెల్లడించారు. ప్రముఖ ఇంజనీరింగ్ కాలేజీల్లో ఒకటైన హైదరాబాద్ నగర శివార్లలోని బాలాపూర్ మండలం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని నాదర్‌గుల్‌లోనున్న ఎంవిఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే -2025 వేడుకలు ఘనంగా జరిగాయి. మాతృశ్రీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ పివిఆర్ కశ్యప్ ఆధ్వర్యంలో కాలేజీ క్యాంపస్‌లో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు 2021-2025 విద్యా సంవత్సరాలకు సంబంధించి బ్యాచిలర్ ఆఫ్ ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేసుకున్న ఎంవిఎస్ఆర్ విద్యార్థులకు కాలేజీ తరపున సర్టిఫికెట్లను ప్రదానం చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికసిత భారత్ పేరిట ప్రధాని దేశాన్ని, రైజింగ్ తెలంగాణ పేరిట సిఎం రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. అయితే తెలంగాణ రాష్ట్రంలో నూతన ఎడ్యుకేషన్ పాలసీకి కసరత్తులు జరుగుతున్నాయని ఇందు కోసం సంబంధిత కమిటీ సమావేశాలు కూడా జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే ఆప్‌డేట్ కావాలి నేటి పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే ఎప్పటికప్పుడు అప్‌డేట్ కావాల్సి ఉంటుందని ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రపంచంలో ఇండియాను యువత దేశం అంటారనీ అయితే విద్యార్థులు/యువత చక్కని క్రమశిక్షణతో ఈ పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవడానికి కృషి చేస్తుండాలని ఆయన సూచించారు. ప్రపంచ దేశాలతో పోటీ పడే




బ్యాచలర్ ఆఫ్ ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేసుకున్న ఎంవిఎస్ఆర్ విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రదానం చేస్తున్న రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి: చిత్రంలో ఎంవిఎస్ఆర్ కాలేజీ ఛైర్మన్ పివిఆర్ కశ్యప్ తదితరులు ఉన్నారు.

స్థాయికి ఎదగాలని ఆయన అన్నారు. ప్రముఖ ఇంజనీరింగ్ కాలేజీ అయిన ఎంవిఎస్ఆర్ తమ కంటూ ఓ ప్రత్యేక విద్యా విధానంతో విద్యా రంగంలో ముందుకు పోతుండడం హర్షణీయమన్నారు. ఈ కాలేజీలో నాణ్యమైన విద్య, ప్లేస్‌మెంట్స్ బాగున్నాయని ఆయన కితాబిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత, డిఆర్‌డిఓ మాజీ చీఫ్ కంట్రోలర్, ఆకాష్ క్షిపణి సృష్టికర్త డాక్టర్ ప్రహ్లాద రామారావు, ఉస్మానియా విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ కె.శశికాంత్‌లు మాట్లాడుతూ విద్యార్థులకు దిశానిర్దేశనం చేశారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ ఎడ్యుకేషన్ సొసైటీ నిర్వహణ కమిటీ కార్యదర్శి డాక్టర్ కెపి శ్రీనివాస్, కోశాధికారి జూపూడి సుధాకర్, సంయుక్త కార్యదర్శి సూర్య ప్రభాకర్, పలువురు సభ్యులు, కాలేజీ ప్రిన్సిపాల్, హెచ్‌ఓడిలు, అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

గురువారం । 11 । సెప్టెంబర్ । 2025
హైదరాబాద్ । www.sakshi.com

# కాలేజీకి వస్తేనే ఫీజు?

## రీయింబర్స్‌మెంట్‌కు 75% హాజరు తప్పనిసరి చేసే యోచన

- పథకానికి ఫేషియల్ రికగ్నిషన్ హాజరుతో లింకు
- ప్రధాన సబ్జెక్టుల్లో కనీసం 60 శాతం మార్కులు తప్పనిసరి
- అలాగే కనీసం సగం సబ్జెక్టులు పాస్ కావాలనే నిబంధన పెట్టే యోచన
- ఎక్కడ తేడా వచ్చినా ఫీజు రీయింబర్స్‌మెంట్ రానట్టే
- అధ్యాపకులకూ ఫేషియల్ రికగ్నిషన్ హాజరు!
- రేపు వైస్ చాన్స్‌లర్లతో మండలి చైర్మన్ సమావేశంలో చర్చ
- పథకానికి కత్తెర వేసేందుకు రంగం సిద్ధం




సాక్షి, హైదరాబాద్

ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఎత్తివేసే ప్రసక్తే లేదని చెబుతున్న ప్రభుత్వం .. చడీచప్పుడు లేకుండా ఆ పథకంలో కోతలు వేసే దిశగా అడుగులేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంపై గత నెల 21వ తేదీన 'సాక్షి'కథనం ప్రచురించగా, ప్రభుత్వం స్పందించి 'అబ్బే అలాంటిదేమీ లేదు.. నిరాధార వార్త'అంటూ కొట్టిపారేసింది. కానీ వచ్చే శుక్రవారం అన్ని విశ్వవిద్యాలయాల వైస్ చాన్స్‌లర్లతో తెలంగాణ ఉన్నత విద్యా మండలి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసింది. విద్యార్థులు, ఉపాధ్యాయుల ఫేషియల్ రికగ్నిషన్ గుర్తింపు హాజరును ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు ఎలా లింక్ చేయాలి, ఎలా తప్పనిసరి చేయాలి? అనే అంశాన్ని భేటీ ఎజెండాలో ప్రధానంగా చేర్చారు. కొత్తగా కాలేజీలకు డిజీ లాకర్‌ను తీసుకొస్తున్నారు. ఇందులో ఫ్యాకల్టీ, విద్యార్థుల హాజరు శాతం నమోదు అవుతుంది. విద్యార్థుల హాజరు కనీసం 75 శాతం లేకపోతే ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకూడదని ప్రభుత్వం భావిస్తోంది. దీనిపై ఇటీవల అధికారుల సమావేశంలో ముఖ్యమంత్రి సూచనలు మిగతా 3వ పేజీలో ▶

రాష్ట్రంలో ఏటా 12.50 లక్షల మంది ఫీజు రీయింబర్స్‌మెంట్ పొందుతున్నారు. ఇందులో 5 లక్షల మంది కొత్తవాళ్లు ఉంటారు. అన్ని కోర్సులకు కలిపి ఏటా రూ.2,350 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్‌గా ప్రభుత్వం చెల్లించాల్సి వస్తోంది. ఎస్సీ, ఎస్టీలకు ఎంత ర్యాంకు వచ్చినా పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఉంటుంది. బీసీలకు మాత్రం 10 వేల లోపు ర్యాంకు వస్తేనే ఇంజనీరింగ్‌లో మొత్తం ఫీజు చెల్లిస్తారు. ఆపై ర్యాంకులకు రూ.35 వేలు మాత్రమే ఇస్తారు. మొదటి ఏడాదిలో 50 శాతం సబ్జెక్టులు ఉత్తీర్ణులు అవ్వని విద్యార్థులు దాదాపు 50 శాతం మంది ఉంటున్నారు. ఉన్నత విద్యలో కొత్తగా ప్రవేశించడం, భయం వల్ల వారికి తక్కువ మార్కులు వస్తున్నాయి. కాలేజీల్లో ఫ్యాకల్టీ లేకపోవడం, కాలేజీకి వచ్చినా తరగతులు జరగకపోవడంతో విద్యార్థులు ఆన్‌లైన్ బాట పడుతున్నారు. ఈ నేపథ్యంలో హాజరును కొలమానంగా తీసుకుంటే చాలామంది విద్యార్థులకు అసౌకర్యం తప్పదని అధికారులే చెబుతున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో కోత వల్ల పెద్ద ఎత్తున వ్యతిరేకత వచ్చే అవకాశం ఉందని ఉన్నతాధికారులు అంటున్నారు.

### భారీగానే కోత

# కాలేజీకి వస్తేనే ఫీజు?

▶ మొదటి పేజీ తరువాయి

చేసినట్టు తెలిసింది. దీనికి అనుగుణంగానే వీసీల సమావేశంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ కోతపై వ్యూహ రచన చేయబోతున్నట్టు సమాచారం.

**ముందు హాజరు.. తర్వాత మార్కులు**

ప్రస్తుతానికి ముఖ గుర్తింపు హాజరు విధానం ద్వారా ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఫిల్టర్ చేయాలని భావిస్తున్నారు. ఈ దశలో విద్యార్థుల నుంచి అభ్యంతరాలు రాకపోతే తర్వాత దశలకు వెళ్లే అవకాశం ఉందని అధికార వర్గాలు అంటున్నాయి. ఇంజనీరింగ్, డిగ్రీ మొదలుకొని అన్ని సాంకేతిక, సాధారణ కోర్సుల్లో ఒక సంవత్సరంలో 50% సబ్జెక్టులు పాసవ్వడంతో పాటు, 75% హాజరు ఉండాలన్న కొత్త నిబంధన తీసుకురావాలన్నది ముఖ్యమంత్రి సూచనగా చెబుతున్నారు. సాంకేతిక విద్యలో కోర్సులోని ప్రధాన సబ్జెక్టులో విద్యార్థి కనీసం 60% మార్కులు తెచ్చుకుంటేనే రీయింబర్స్‌మెంట్ అమలు చేయాలనే ప్రతిపాదన కూడా ఉన్నట్టు తెలిసింది. ఉదాహరణకు సీఎస్ఈ ఎమర్జింగ్ కోర్సు తీసుకున్న విద్యార్థి డేటాసైన్స్ సబ్జెక్టులో 60% మార్కులు తెచ్చుకుని తీరాలి. అదే విధంగా బీకాంలో కామర్స్ సబ్జెక్టులో మంచి మార్కులు రావాల్సి ఉంటుంది.

**అధికారుల అంతర్మథనం**

దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తీసుకొచ్చిన ఈ పథకం ద్వారా అనేక మంది పేదలు ఉన్నత చదువులకు వెళ్లారు. తర్వాత ప్రభుత్వాలు ఈ పథకంలో మార్పులు తెచ్చేందుకు సాహసించలేదు. ఈ నేపథ్యంలో పథకంలో కోతకు అడుగులు వేయాల్సి రావడంపై అధికారులు మదనపడుతున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ప్రస్తుతం దాదాపు రూ.8వేల కోట్ల వరకు పేరుకు పోయా యి. వీటిని రాబట్టుకునేందుకు కాలేజీలు ఆందోళనలకు సిద్ధమవుతున్నాయి.

## ఖాళీగా ఉన్న డిగ్రీ సీట్లను భర్తీ చేయాలి



వేం నరేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న లక్ష్మీనారాయణ తదితరులు

గన్‌ఫౌండ్రీ: రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాల్లో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయాలని, దోస్త్ ద్వారా విద్యార్థులకు ప్రత్యేక అవకాశం కల్పించాలని బీసీ కులాల సమన్వయ వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండు లక్ష్మినారాయణ కోరారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం.నరేందర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మిగిలిపోయిన సీట్లను భర్తీ చేస్తే విద్యార్థులు విద్యా సంవత్సరాన్ని కోల్పోయే ప్రమాదం నుంచి బయట పడతారని అన్నారు. సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని నరేందర్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ హైదరాబాద్, గురువారం 11 సెప్టెంబర్ 2025

# వర్సిటీల్లోనూ ఎఫ్ఆర్ఎస్ హాజరు

హైదరాబాద్, సెప్టెంబర్ 10 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలోని అన్ని వర్సిటీల్లో ఫేషియల్ రికగ్నిషన్ హాజరును అమలుచేయాలని అధికారులు నిర్ణయించారు. విద్యార్థుల హాజరును మెరుగుపరిచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించనున్న వర్సిటీల వీసీల సమావేశం అనంతరం ఆదేశాలివ్వనున్నారు. 75% హాజరు ఉంటేనే పరీక్షలకు అనుమతిస్తారు. రీయింబర్స్‌మెంట్ వర్తింపజేస్తారు. ఈ విధానాన్ని ఇప్పటికే సర్కారు బడులు, ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో అమలుచేస్తుండగా, తాజాగా వర్సిటీల్లో అమలు చేయాలని నిర్ణయించారు.

# పీజీ వైద్యవిద్యకూ 'స్థానికత' చిక్కు

- తెలంగాణలో ఎంబీబీఎస్ చదివినవారే అర్హులని గతేడాది జీవో జారీ
- ఇతర రాష్ట్రాల్లో చదివినవారి అవకాశాలకు గండి
- ఏపీలో ఈ తరహా విద్యార్థులకు 15% రిజర్వేషన్

ఈనాడు, హైదరాబాద్: వరంగల్‌కు చెందిన రఘు పాఠశాల విద్య నుంచి ఇంటర్ వరకు తెలంగాణలోనే చదివారు. అఖిల భారత కోటాలో కర్ణాటకలో ఎంబీబీఎస్ చేశారు. గతేడాది నీట్ పీజీలో మంచి ర్యాంకే సాధించారు. అయితే తెలంగాణలో ఎంబీబీఎస్ చదివినవారే పీజీలో ప్రవేశాలకు అర్హులనే నిబంధన కారణంగా.. సొంత రాష్ట్రంలో పీజీ సీటు పొందలేని పరిస్థితి ఎదురైంది. సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో.. న్యాయస్థానం ఆదేశాల మేరకు రాష్ట్రంలో పీజీ వైద్యవిద్యలో చేరగలిగారు. ఆయన లాంటివారికి ఎదురైన ఇబ్బంది గతేడాదితోనే సమసిపోలేదు. ఈ ఏడాదీ పునరావృతం కానుంది.

## జీవో ఏం చెబుతోందంటే...

ఎంబీబీఎస్ వైద్యవిద్యలో ఇప్పటికే 'స్థానికత' ఇబ్బందులు ఎదురుకాగా... పీజీ వైద్యవిద్య ప్రవేశాల్లోనూ 'లోకల్' రిజర్వేషన్ల చిక్కుముడి ఇంకా వీడలేదు. వైద్యారోగ్యశాఖ 28.10.2024న విడుదల చేసిన జీవోలో.. 'తెలంగాణలో పీజీ వైద్యవిద్యలో ప్రవేశాలు పొందే విద్యార్థులు.. అంతకుముందు వరుసగా నాలుగేళ్లు రాష్ట్రంలోని వైద్య కళాశాలల్లో చదివి ఉండాలి' అని నిబంధన విధించింది. అంటే.. తెలంగాణలో ఎంబీబీఎస్ చదివినవారే పీజీ వైద్యవిద్యలో ప్రవేశాలకు అర్హులన్నమాట. తెలంగాణ విద్యార్థులకు అన్యాయం జరగకూడదనే ఉద్దేశంతోనే ఈ నిబంధన తీసుకొచ్చినట్లు ప్రభుత్వం చెబుతోంది.



'స్థానికత' అంశంపై సుప్రీంకోర్టులో వేర్వేరు కేసులు విచారణలో ఉన్నాయి. 'స్థానిక నివాసం' ఆధారంగా పీజీ వైద్యవిద్య ప్రవేశాల్లో రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని సుప్రీంకోర్టు ఈ ఏడాది జనవరి 29న ఇచ్చిన తీర్పులో స్పష్టం చేసింది. అయితే రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్, పీడబ్ల్యూడీ తదితర కేటగిరీల రిజర్వేషన్లు మాత్రం ఆయా రాష్ట్ర విధానాల ప్రకారం కొనసాగుతాయని పేర్కొంది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం 'స్థానికత'ను 'స్థానిక నివాసం'తో ముడిపెట్టకుండా.. 'రాష్ట్రంలోని విద్యాసంస్థల్లో ప్రవేశాలకు ముందు వరుసగా నాలుగేళ్లు చదివి ఉండాలి' అని ఉత్తర్వుల్లో పేర్కొంది. తద్వారా 'ఇక్కడ నివాసం ఉన్నవారి' కంటే.. 'ఇక్కడ చదువుకున్నవారికి' ప్రవేశాల్లో ప్రాధాన్యం కల్పించారు. అఖిల భారత, మేనేజ్‌మెంట్ కోటాల్లో దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఎంబీబీఎస్ చదువుతున్న తెలంగాణ విద్యార్థుల సంఖ్య అధికంగా ఉంటోంది. వీరు నీట్ పీజీలో మంచి ర్యాంకు సాధించినా తెలంగాణలో పీజీ సీటుకు అర్హత కోల్పోతున్నారు. మరోవైపు... అఖిల భారత, మేనేజ్‌మెంట్ కోటాల్లో తెలంగాణలోని ప్రభుత్వ, ప్రైవేటు వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్ చదువుతున్న ఇతర రాష్ట్రాల విద్యార్థులు ఇక్కడ పీజీలో స్థానిక కోటాకు అర్హులవుతున్నారు.

## ఏపీలో అన్‌రిజర్వ్‌డ్ కోటా...

దేశవ్యాప్తంగా ఉన్న మొత్తం పీజీ వైద్యవిద్య సీట్లు 73,111. ఇందులో తెలంగాణలో 2,200కు పైగా, ఏపీలో 2,500కు పైగా ఉన్నాయి. ప్రభుత్వ వైద్య కళాశాలల్లోని మొత్తం సీట్లలో 50 శాతం ఆల్ ఇండియా కోటాకు ఇవ్వాల్సి ఉంటుంది. మిగిలిన 50 శాతం సీట్లను తెలంగాణలో ఎంబీబీఎస్ పూర్తి చేసిన విద్యార్థులతో భర్తీ చేస్తున్నారు. ఏపీలో ఆల్ ఇండియా కోటాకు పోను మిగిలిన 50 శాతం సీట్లలో.. 85 శాతం స్థానిక కోటాలో, మరో 15 శాతం అన్‌రిజర్వ్‌డు కోటాలో భర్తీ చేస్తున్నారు. అంటే తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో ఎంబీబీఎస్ చదివిన ఏపీ స్థానికత కలిగిన విద్యార్థులకు 15 శాతం అన్‌రిజర్వ్‌డ్ కోటాలో పీజీ వైద్య సీట్లు లభిస్తాయి. అయితే వీరు 6 నుంచి 12వ తరగతి వరకు ఏడేళ్లలో నాలుగేళ్లు ఏపీలో చదివి ఉండాలి. తెలంగాణలో ప్రస్తుతం ఈ నిబంధన లేదు. ఈ ఏడాది నీట్ పీజీ ఫలితాలు ఇప్పటికే వెల్లడయ్యాయి. నెల రోజుల్లో ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం కానుంది. ప్రవేశాల నోటిఫికేషన్ విడుదలకు ముందే.. తెలంగాణ విద్యార్థులకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

నమస్తే తెలంగాణ హైదరాబాద్, శుక్రవారం 12 సెప్టెంబర్ 2025

# దోస్త్ స్పాట్ అడ్మిషన్స్ షెడ్యూల్

- 15, 16 తేదీల్లో ప్రవేశ ప్రక్రియ

హైదరాబాద్, సెప్టెంబర్ 11 (నమస్తే తెలంగాణ): 2025-26 విద్యా సంవత్సరానికిగాను రాష్ట్రంలోని డిగ్రీ కాలేజీల్లో ప్రవేశానికి దోస్త్ స్పాట్ అడ్మిషన్స్ షెడ్యూల్‌ను గురువారం ఉన్నత విద్యామండలి విడుదల చేసింది. శుక్రవారం దోస్త్ వెబ్‌సైట్‌లో కాలేజీల్లోని ఖాళీ సీట్ల వివరాలను అందుబాటులో ఉంచుతామని అధికారులు తెలిపారు. ప్రవేశ ప్రక్రియను ఈనెల 15,16 తేదీల్లో చేపడతామని పేర్కొన్నారు.

**ఫస్ట్‌టైం స్పాట్ అడ్మిషన్స్..**

రాష్ట్రవ్యాప్తంగా మేనేజ్‌మెంట్, ప్రభుత్వ, రెసిడెన్షియల్ కలిపి మొత్తం 967 కాలేజీలు ఉన్నాయి. ఇందులో 4,38,387 సీట్లు ఉండగా, ఇందులో 1,96,451 మంది విద్యార్థులు అడ్మిషన్లు తీసుకున్నారు. 2,41,936 సీట్లు ఖాళీలు ఉన్నాయి. ఇందులో టాప్‌టెన్ కాలేజీల్లోనూ సీట్లు భర్తీకాలేదు. ఈ నేపథ్యంలో దోస్త్ స్పాట్ అడ్మిషన్‌కు నోటిఫికేషన్ విడుదల చేశారు. అయితే, స్పాట్ అడ్మిషన్స్ ద్వారా సీట్లు పొందిన అభ్యర్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అవకాశం ఉండదని అధికారులు తెలిపారు.

వార్త, హైదరాబాద్, శుక్రవారం 12, సెప్టెంబరు 2025

# డిగ్రీలో ఖాళీ సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, సెప్టెంబరు 11:** రాష్ట్రంలో డిగ్రీ కాలేజీల్లో మిగిలిన ఖాళీ సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు నిర్వహించాలని నిర్ణయించినట్లు ఉన్నత విద్యామండలి చైర్మన్ వి.బాలకిష్టారెడ్డి వెల్లడించారు. ఈ నెల 12వ తేదీన ప్రభుత్వ, ప్రైవేట్, అటామనస్ డిగ్రీ కాలేజీలు ఖాళీ సీట్ల వివరాలు నోటీసులు బోర్డులో పొందుపరచడంతో పాటు దోస్త్ వెబ్‌సైట్‌లో పెట్టాలని తెలిపారు. ఈనెల 15,16 తేదీలలో ఆయా కాలేజీలు స్పాట్ అడ్మిషన్లు చేపట్టాలని పేర్కొన్నారు. అదేవిధంగా లోకల్ విద్యార్థులతో ఇతర రాష్ట్రాలకు చెందిన నాన్ లోకల్ విద్యార్థుల కోసం ఈ నెల 18,19 తేదీలలో కాలేజీలు స్పాట్ అడ్మిషన్లు చేపట్టాలని తెలిపారు. అయితే ఈ తేదీలలో ముందుగా లోకల్ విద్యార్థులకు ప్రాధాన్యత ఇస్తామని, ఆ తర్వాతనే ఖాళీ సీట్లను నాన్ లోకల్ విద్యార్థులకు కేటాయించనున్నట్లు స్పష్టత ఇచ్చారు. కాలేజీలు ఈ నెల 20వ తేదీన స్పాట్ అడ్మిషన్ ద్వారా చేపట్టిన ప్రవేశాల వివరాలు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయలని చెప్పారు. ఈమేరకు గురువారం ఉన్నత విద్యామండలి చైర్మన్ వి.బాలకిష్టారెడ్డి డిగ్రీ స్పాట్ అడ్మిషన్ షెడ్యూల్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ ఇటికాల పురుషోత్తం, కార్యదర్శి శ్రీరాం వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ, స్పాట్ అడ్మిషన్ ద్వారా ప్రవేశాలు పొందాలనుకునే విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకెళ్లాలని తెలిపారు. ఉన్నత విద్యామండలి తీసుకున్న ఈ నిర్ణయంతో టాప్ డిగ్రీ కాలేజీలో సీట్లు మిగిలి ఉంటే విద్యార్థులు చేరేందుకు అవకాశం లభించింది.

మన తెలంగాణ
శుక్రవారం 12, సెప్టెంబర్ 2025

# డిగ్రీలో ఖాళీ సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు

- 15,16 తేదీలలో కాలేజీల్లో ప్రవేశాలు
- నాన్ లోకల్ విద్యార్థుల కోసం

## 18,19 తేదీలలో స్పాట్ ద్వారా ప్రవేశాలు




**మనతెలంగాణ/హైదరాబాద్:** రాష్ట్రంలో డిగ్రీ కాలేజీ ల్లో మిగిలిన ఖాళీ సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు నిర్వహించాలని నిర్ణయించినట్లు ఉన్నత విద్యామండలి చైర్మన్ వి. బాలకిష్టారెడ్డి వెల్లడించారు. ఈ నెల 12వ తేదీన ప్రభుత్వ, ప్రైవేట్, అటామనస్ డిగ్రీ కాలేజీలు ఖాళీ సీట్ల వివరాలు నోటీసులు బోర్డులో పొందుపరచడంతో పాటు https://dost.cgg.gov.in వెబ్‌సైట్‌లో పెట్టాలని తెలిపారు. ఈనెల 15,16 తేదీలలో ఆయా కాలేజీలు స్పాట్ అడ్మిషన్లు చేపట్టాలని పేర్కొన్నారు. అదేవిధంగా లోకల్ విద్యార్థులతో ఇతర రాష్ట్రాలకు చెందిన నాన్ లోకల్ విద్యార్థుల కోసం ఈ నెల 18,19 తేదీలలో కాలేజీలు స్పాట్ అడ్మిషన్లు చేపట్టాలని తెలిపారు. అయితే ఈ తేదీలలో ముందుగా లోకల్ విద్యార్థులకు ప్రాధాన్యత ఇస్తామని, ఆ తర్వాతనే ఖాళీ సీట్లను నాన్ లోకల్ విద్యార్థులకు కేటాయించనున్నట్లు స్పష్టత ఇచ్చారు. కాలేజీలు ఈ నెల 20వ తేదీన స్పాట్ అడ్మిషన్ ద్వారా చేపట్టిన ప్రవేశాల వివరాలు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయలని చెప్పారు. ఈమేరకు గురువారం ఉన్నత విద్యామండలి చైర్మన్ వి.బాలకిష్టారెడ్డి డిగ్రీ స్పాట్ అడ్మిషన్ షెడ్యూల్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్ ఇటికాల పురుషోత్తం, కార్యదర్శి శ్రీరాం వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ, స్పాట్ అడ్మిషన్ ద్వారా ప్రవేశాలు పొందాలనుకునే విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకెళ్లాలని తెలిపారు. ఉన్నత విద్యామండలి తీసుకు న్న ఈ నిర్ణయంతో టాప్ డిగ్రీ కాలేజీలో సీట్లు మిగిలి ఉంటే విద్యార్థులు చేరేందుకు అవకాశం లభించింది. ప్రస్తుతం ఇందిరా ప్రియదర్శిని మహిళా కాలేజీలో 486 సీట్లు, బేగంపేట మహిళా డిగ్రీ కాలేజీలో 2867 సీట్లు, సైఫాబాద్ సైన్స్ కాలేజీలో 265 సీట్లు, చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో 263 సీట్లు, సిటీ కాలేజీలో 261 సీట్లు , వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో 236 సీట్లు, బాబు జగ్జీవన్‌రామ్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో 228 సీట్లు, ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో 225 సీట్లు, నిజాం కాలేజీలో 205 సీట్లు, హుస్సేనిఆలంలోని ప్రభు త్వ మహిళా డిగ్రీ కాలేజీలో 171 సీట్లు, ఫలక్‌నూమా ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో133 , సికింద్రాబాద్ పిజి కాలేజీలో 118 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వీటితో పాటు మిగతా ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కా లేజీల్లో స్పాట్ అడ్మిషన్ ద్వారా ప్రవేశాలు చేపడుతు న్నట్లు పేర్కొన్నారు.

నవతెలంగాణ
శుక్రవారం 12 సెప్టెంబర్ 2025

# టాప్ డిగ్రీ కాలేజీల్లో సీట్లున్నాయ్...

- **15, 16 తేదీల్లో ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో స్పాట్ అడ్మిషన్లు**
- **18,19 తేదీల్లో ప్రభుత్వ, ప్రయివేటు కళాశాలల్లో స్పాట్ ప్రవేశాలు : ఉన్నత విద్యామండలి చైర్మెన్ బాలకిష్టారెడ్డి**

## నిజాంలో 205 సీట్లు, మహిళా వర్సిటీలో 263 సీట్లు మిగిలాయ్




**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

రాష్ట్రంలోని ప్రముఖ డిగ్రీ కాలేజీల్లో సీట్లు హాట్ కేకుల్లా నిండుతాయి. వాటిలో సీటు దొరకాలంటే అంత సులువు కాదు. ఎక్కువ మార్కులు రావడంతోపాటు డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) మొదటి లేదా రెండో విడత కౌన్సెలింగ్‌లోనే పాల్గొనాలి. అప్పుడే సీట్లు వస్తాయి. త్వరగా వాటిలో మొత్తం సీట్లు నిండుతాయి. కానీ మూడు విడతల కౌన్సెలింగ్‌తోపాటు ప్రత్యేక విడత కౌన్సెలింగ్ జరిగినా ఆయా కాలేజీల్లో సీట్లు మిగలడం గమనార్హం. రాష్ట్రంలోనే ప్రఖ్యాతి గాంచిన నిజాం కాలేజీలో 1,197 సీట్లుంటే ఇప్పటి వరకు 992 మంది ప్రవేశాలు పొందారు. ఇంకా 205 సీట్లున్నాయి. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం కోఠిలో 1,850 సీట్లుండగా, ఇప్పటి వరకు 1,587 మంది చేరారు. ఇంకా 263 సీట్లు ఖాళీగా ఉన్నాయి. బేగంపేట మహిళా డిగ్రీ కాలేజీలో 1,860 సీట్లకుగాను 1,593 మంది ప్రవేశాలు పొందారు. ఇంకా 267 సీట్లున్నాయి. ఇందిరా ప్రియదర్శిని మహిళా డిగ్రీ కాలేజీలో 486 సీట్లు, సైఫాబాద్ యూనివర్సిటీ సైన్స్ కాలేజీలో 265 సీట్లు, ప్రభుత్వ సిటీ కాలేజీలో 261 సీట్లు, వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో 236 సీట్లు, బీజేఆర్ కాలేజీలో 228 సీట్లు, ఖైరతాబాద్ డిగ్రీ కాలేజీలో 225 సీట్లు, హుస్సేనీఆలం ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో 171 సీట్లు, ఫలక్‌నుమా ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో 133 సీట్లు, సికింద్రాబాద్ పీజీ కాలేజీలో 118 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ప్రముఖ డిగ్రీ కాలేజీల్లోనూ సీట్లు ఖాళీగా ఉండడంతో వాటిలో చేరేందుకు విద్యార్థులకు స్పాట్ అడ్మిషన్ల ద్వారా అవకాశమున్నది.

### డిగ్రీలో మిగిలిన సీట్లు 2.41 లక్షలు

రాష్ట్రంలో డిగ్రీ కోర్సుల్లో చేరేందుకు ఎక్కువ మంది విద్యార్థులు ఆసక్తిని కనబరచడం లేదు. 2025-26 విద్యాసంవత్సరంలో రాష్ట్రంలో 967 డిగ్రీ కాలేజీలున్నాయి. వాటిలో 4,38,387 సీట్లున్నాయి. ఇప్పటి వరకు కేవలం 1,96,451 (44.81 శాతం) సీట్లు మాత్రమే భర్తీ అయ్యాయి. డిగ్రీ కాలేజీల్లో ఇంకా 2,41,936 (55.19 శాతం) సీట్లు మిగిలాయి. డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) పరిధిలో 830 కాలేజీలున్నాయి. వాటిలో 3,77,907 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇప్పటి వరకు 1,69,012 సీట్లు భర్తీ అయ్యాయి. ఇంకా 2,08,895 సీట్లు మిగిలే ఉన్నాయి. 79 గురుకుల డిగ్రీ కాలేజీల్లో 23,614 సీట్లుంటే 11,257 మంది చేరారు. ఇంకా 12,357 సీట్లు ఖాళీగా ఉన్నాయి. దోస్త్ పరిధిలో లేనివి 58 కాలేజీల్లో 36,866 సీట్లుండగా, 16,182 సీట్లు భర్తీ అయ్యాయి. ఇంకా 20,684 సీట్లు మిగిలి ఉన్నాయి.

## నేటినుంచి డిగ్రీ స్పాట్ అడ్మిషన్లు : బాలకిష్టారెడ్డి




బీఏ, బీఎస్సీ, బీకాం, బీకాం ఒకేషనల్, బీకాం ఆనర్స్, బీఎస్‌డబ్ల్యూ, బీబీఏ, బీసీఏ, బీబీఎం, బీసీఏ కోర్సుల్లో 2025-26 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) స్పాట్ అడ్మిషన్లకు సంబంధించిన షెడ్యూల్‌ను ఉన్నత విద్యామండలి చైర్మెన్, దోస్త్ కన్వీనర్ వి బాలకిష్టారెడ్డి, వైస్ చైర్మెన్ ఇటిక్యాల పురుషోత్తం, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్ విడుదల చేశారు. గురువారం హైదరాబాద్‌లోని మాసబ్‌ట్యాంక్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత విద్యాసంవత్సరంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లోనూ స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియను నిర్వహిస్తున్నామని చెప్పారు. శుక్రవారం కాలేజీల వారీగా ఖాళీ సీట్ల వివరాలను ప్రకటిస్తాయని వివరించారు. ఈనెల 15,16 తేదీల్లో ప్రభుత్వ డిగ్రీ కాలేజీలతోపాటు ఎయిడెడ్ డిగ్రీ కాలేజీల్లో (రెగ్యులర్ కోర్సులు మాత్రమే) స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ ఉంటుందని అన్నారు. వాటిలో స్థానికులకే ప్రవేశాలు కల్పించాలని చెప్పారు. ఈనెల 17న ఆయా కాలేజీలు స్పాట్ అడ్మిషన్ల వివరాలను అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఈనెల 18,19 తేదీల్లో ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేటు డిగ్రీ కాలేజీల్లో స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియను చేపడతామని వివరించారు. స్థానికులతోపాటు స్థానికేతరుల (ఇతర రాష్ట్రాల విద్యార్థులు) కు ప్రవేశాలు కల్పిస్తామని అన్నారు. ఈనెల 20న అప్‌లోడ్ చేయాలని కోరారు. స్పాట్ అడ్మిషన్లలో చేరిన విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌నకు అనర్హులని స్పష్టం చేశారు. విద్యార్థులు ఒరిజినల్ ధ్రువపత్రాలను తెచ్చుకోవాలని సూచించారు. సీటు కావాలనే కాలేజీలకు విద్యార్థులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. ఇతర వివరాల కోసం https://dost.cgg.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

ఈనాడు శుక్రవారం సెప్టెంబరు 12, 2025

# డిగ్రీలో సీట్లున్నాయ్.. చేరండి

- 15 నుంచి రెండు విడతల్లో దోస్త్ స్పాట్ ప్రవేశాలు
- రెండో విడతలో స్థానికేతర విద్యార్థులూ చేరొచ్చు
- ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి వెల్లడి

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలు పొందాలనుకున్న వారి కోసం చివరి అవకాశంగా దోస్త్ ద్వారా స్పాట్ ప్రవేశాలకు అనుమతి ఇస్తున్నట్లు రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, దోస్త్ కన్వీనర్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి తెలిపారు. విద్యామండలి కార్యాలయంలో గురువారం సాయంత్రం ఆయన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఇంజినీరింగ్ తదితర ప్రవేశాలు పూర్తయినందున అనేక మంది విన్నపాల మేరకు రెండు విడతల్లో స్పాట్ ప్రవేశాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. "శుక్రవారం కళాశాలల వారీగా ఖాళీ సీట్లను దోస్త్ వెబ్‌సైట్లో పొందుపరుస్తాం. ఈ నెల 15, 16 తేదీల్లో తొలి విడతలో కేవలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలు ఉంటాయి. వాటికి జీవో 15 ప్రకారం రాష్ట్ర విద్యార్థులే(స్థానిక) అర్హులు. రెండో విడతలో ఈ నెల 18, 19 తేదీల్లో ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలకు కలిపి స్పాట్ ప్రవేశాలు నిర్వహిస్తాం. అందులో స్థానిక, స్థానికేతర విద్యార్థులూ చేరవచ్చు. సీట్ల భర్తీలో తొలి ప్రాధాన్యం స్థానిక కోటా విద్యార్థులకు ఇస్తాం. స్పాట్ ద్వారా చేరే వారికి ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తించదు. ఇప్పటివరకు రాష్ట్రంలో దోస్త్, నాన్ దోస్త్ కళాశాలల్లో 1.96 లక్షల మంది డిగ్రీ కోర్సుల్లో చేరారు. ఇంకా 2.42 లక్షల సీట్లు ఖాళీగా ఉన్నాయి. గురుకుల డిగ్రీ కళాశాలల్లో 11,257 సీట్లు భర్తీకాగా...12,357 సీట్లు మిగిలిపోయాయి. కాకపోతే అవి దోస్త్ పరిధిలోకి రావు. ప్రభుత్వ టాప్ కళాశాలల్లో కూడా వందల సీట్లు ఖాళీగా ఉన్నాయి. తొలుత చేరినా ఇంజినీరింగ్ ఇతర కోర్సుల్లో చేరటం వల్ల ఖాళీలున్నాయి. వాటిల్లో చేరేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి" అని బాలకిష్టారెడ్డి విద్యార్థులకు సూచించారు. సమావేశంలో విద్యామండలి ఉపాధ్యక్షుడు పురుషోత్తం, కార్యదర్శి శ్రీరాం వెంకటేష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ టాప్ కళాశాలల్లో ఖాళీలు ఇలా...

ఇందిరా ప్రియదర్శిని-నాంపల్లి(486 సీట్లు), బేగంపేట మహిళా కళాశాల(267), మహిళా విశ్వవిద్యాలయం(265), సిటీ కళాశాల(261), వివేకానంద ప్రభుత్వ కళాశాల, విద్యానగర్(236), బాబూ జగ్జీవన్‌రామ్ కళాశాల-నారాయణగూడ(228), నిజాం కళాశాల(205), ప్రభుత్వ మహిళా కళాశాల- హుస్సేనీ అలమ్(171), ఫలక్‌నుమా డిగ్రీ కళాశాల(133), సికింద్రాబాద్ ఓయూ పీజీ కళాశాల(118).

ఆంధ్రజ్యోతి
హైదరాబాద్ • శుక్రవారం 12 సెప్టెంబరు 2025

# 967 డిగ్రీ కళాశాలల్లో 2.41 లక్షల సీట్లు

## నేటి నుంచి 'దోస్త్' స్పాట్ అడ్మిషన్లు

హైదరాబాద్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలకు ఉద్దేశించిన దోస్త్ స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. సంబంధిత వివరాలను ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి గురువారం వెల్లడించారు. రాష్ట్రంలో ఉన్న మొత్తం 967 డిగ్రీ కళాశాలల్లో 2,41,936 సీట్లు ఉన్నాయన్నారు. శుక్రవారం నుంచి ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, యునివర్సిటీ కళాశాలలు, గురుకులాల్లో కోర్సుల వారీగా ఖాళీగా ఉన్న సీట్ల వివరాలను ఆయా కళాశాలల నోటీసు బోర్డులపై ప్రకటిస్తామని తెలిపారు. ఈ నెల 15, 16 తేదీల్లో ప్రవేశాల ప్రక్రియ ఉంటుందన్నారు. ఇంటర్ అర్హత కలిగిన విద్యార్థులు నేరుగా కళాశాల ప్రిన్సిపాళ్లను కలిసి ధ్రువీకరణ పత్రాలు చూపించి ప్రవేశాలు పొందవచ్చన్నారు. ప్రవేశాల్లో స్థానిక విద్యార్థులకు తొలి ప్రాధాన్యం ఇస్తామని, వారు లేని పక్షంలోనే స్థానికేతరులకు అవకాశం కల్పిస్తామని తెలిపారు.

ప్రభాత
వెలుగు
శుక్రవారం | హైదరాబాద్
12.09.2025
www.v6velugu.com

# సర్కారు డిగ్రీ కాలేజీల్లో సీట్లున్నాయ్..చేరండి

- నేటి నుంచి దోస్త్ స్పాట్ అడ్మిషన్లు
- తొలిసారి అవకాశం ఇచ్చిన ప్రభుత్వం

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని సర్కారు డిగ్రీ కాలేజీల్లో మిగిలిపోయిన సీట్ల భర్తీ కోసం తొలిసారిగా దోస్త్ స్పాట్ అడ్మిషన్లకు అవకాశం ఇచ్చింది. శుక్రవారం నుంచి ప్రారంభంకానున్న దోస్త్ స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియకు సంబంధించిన షెడ్యూల్‌ను హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ (టీజీసీహెచ్ఈ) చైర్మన్ బాలకిష్టారెడ్డి రిలీజ్ చేశారు. గురువారం ఆయన కౌన్సిల్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం, సెక్రటరీ శ్రీరామ్ వెంకటేశ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. సర్కారుతో పాటు ప్రైవేటు కాలేజీలు, గురుకులాల్లోనూ స్పాట్ అడ్మిషన్లకు అవకాశం ఇస్తున్నట్టు వెల్లడించారు. స్పాట్ అడ్మిషన్స్ రెండు విడతల్లో నిర్వహిస్తున్నారు. ఈ నెల 15,16 తేదీలో అన్ని కాలేజీల్లో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనుండగా, 17న దోస్త్ పోర్టల్‌లో అడ్మిషన్ల వివరాలను అప్‌లోడ్ చేయనున్నారు. అయినా సీట్లు మిగిలితే..రెండో విడతలో స్పెషల్ స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియను నిర్వహించనున్నారు. ఈ నెల 18,19 తేదీల్లో ఈ ప్రక్రియ పూర్తి చేస్తారు. ఈ ఫేజ్‌లో లోకల్ వాళ్లు లేకపోతే నాన్ లోకల్ స్టూడెంట్లకు అవకాశం ఇస్తారు. 20న అడ్మిషన్ల వివరాలను పోర్టల్‌లో అప్‌లోడ్ చేయనున్నారు. ఈ కేటగిరీలో చేరిన వారికి ఫీజు రీయింబర్స్ మెంట్ వర్తించదని అధికారులు వెల్లడించారు.




**ఏఏ కాలేజీలో ఎన్ని ఖాళీ సీట్లు!**

| కాలేజీ | సీట్లు |
|---|---|
| కోఠి ఉమెన్స్ యూనివర్సిటీ | 263 |
| బేగంపేట ఉమెన్స్ కాలేజీ | 267 |
| నిజాం కాలేజీ | 205 |
| వర్సిటీ సైన్స్ కాలేజీ, సైఫాబాద్ | 265 |
| సిటీ కాలేజీ | 261 |
| ఇందిరాప్రియదర్శిని ఉమెన్స్ కాలేజీ | 486 |
| వివేకానంద డిగ్రీ కాలేజీ,విద్యానగర్ | 236 |
| డిగ్రీ కాలేజీ, ఖైరతాబాద్ | 225 |

కాగా, 830 డిగ్రీ కాలేజీల్లో 2,08,895 సీట్లు, 79 గురుకులాల్లో 12,357 సీట్లు ఖాళీగా ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు.

# డిగ్రీ, పీజీ కాలేజీల్లో త్వరలో ఫేషియల్ అటెండెన్స్

- సీఎం ఆదేశాల అమలుకు టీజీసీహెచ్ఈ చర్యలు

**హైదరాబాద్, వెలుగు:** రాష్ట్రంలోని సర్కారు, ప్రైవేటు డిగ్రీ, పీజీ, ఇతర ప్రొఫెషనల్ కాలేజీల్లో ఇక దుమ్మా చదువులకు చెక్ పడనున్నది. అన్ని విద్యాసంస్థల్లో త్వరలోనే ఫేషియల్ అటెండెన్స్ విధానం అమలు కానున్నది. ఇటీవల విద్యాశాఖ అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి జరిపిన సమీక్షలో అందరికీ ఫేషియల్ రికగ్నైజేషన్ సిస్టమ్ (ఎఫ్ఆర్ఎస్) అమలు చేయాలని ఆదేశించిన నేపథ్యంలో, దీని అమలుకు హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చర్యలు ప్రారంభించింది. దీనికి అనుగుణంగా శుక్రవారం కౌన్సిల్ ఆఫీసులో అన్ని యూనివర్సిటీల వీసీలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో ప్రధాన ఎజెండాగా ఎఫ్ఆర్ఎస్ విధానం ఎలా అమలు చేయాలనే దానిపై చర్చించనున్నారు. ఇప్పటికే సర్కారు స్కూళ్లు, కాలేజీల్లో విద్యార్థులతో పాటు టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ విధానం అమలు చేస్తున్నారు. రాష్ట్రంలో సుమారు 11 లక్షల మంది విద్యార్థులు హయ్యర్ ఎడ్యుకేషన్ కోర్సుల్లో ఉన్నారు. వారందరికీ దీన్ని అమలు చేయాలని సర్కారు భావిస్తున్నది.

శుక్రవారం । 12 । సెప్టెంబర్ । 2025
హైదరాబాద్ । www.sakshi.com

# 15, 16 తేదీల్లో డిగ్రీ స్పాట్ అడ్మిషన్లు

సాక్షి, హైదరాబాద్: డిగ్రీలో తొలిసారిగా స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి తెలిపారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ.. 12వ తేదీన ప్రతీ కళాశాలలో మిగిలిపోయిన సీట్ల వివరాలను అందుబాటులో ఉంచుతారన్నారు. ఈనెల 15, 16 తేదీల్లో ప్రభుత్వ కళాశాలల్లో స్పాట్ అడ్మిషన్లు ఉంటాయని తెలిపారు. 17వ తేదీన ప్రైవేటు కళాశాలల్లో స్పాట్ అడ్మిషన్లు ఉంటాయని వివరించారు. అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని కోరారు. స్పాట్ అడ్మిషన్ల ద్వారా సీటు పొందిన విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు అవకాశం ఉండదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో డిగ్రీ కోర్సుల్లో 438387 సీట్లు అందుబాటులో ఉంటే, దోస్త్ ద్వారా భర్తీ అయిన సీట్లు 196451 మాత్రమేనని వెల్లడించారు.

FRIDAY 12 SEPTEMBER 2025 | THE HANS INDIA | HYDERABAD

# TGCHE launches DOST 2025–26 spot admissions

## To fill vacant seats in degree colleges across state




HANS NEWS SERVICE
HYDERABAD

IN a bid to ensure that no seat in higher education goes unutilized, the Telangana Council of Higher Education (TGCHE) and the Commissioner of Collegiate Education (CCE) have announced a Special Spot Admission round under the Degree Online Services, Telangana (DOST) platform for the academic year 2025–26.

Addressing the media on Thursday, TGCHE Chairman Prof Balakista Reddy, said that the initiative, overseen by the TGCHE and CCE, aims to fill remaining vacancies across government, university, private aided, unaided, and autonomous degree colleges.

Accordingly, spot admissions will be conducted in two phases. The first phase, scheduled for September 15–16, will cover Government Degree Colleges, Private Aided Colleges (Regular Courses), and Private Aided Autonomous Colleges. Institutions are required to upload the data of admitted students on the DOST portal by September 17.

No.of Seats available in College wise

| S.No | College Name | Management Type | Intake | Admitted | Vacn |
|---|---|---|---|---|---|
| 1 | Indira Priyadarshini Govt Degree College for Women (Autonomous), Nampally-[illegible] | Government Autonomous | 1740 | 1254 | 486 |
| 2 | Government Degree College for Women (Autonomous), Begumpet-[illegible] | Government (Autonomous) | 1860 | [illegible] | 267 |
| 3 | University College of Science, Saifabad, OU-[illegible] | University College | 790 | 525 | 265 |
| 4 | VEERANARI CHAKALI ILAMMA WOMENS UNIVERSITY KOTI HYDERABAD-[illegible] | University College | [illegible] | [illegible] | 263 |
| 5 | Government City College (Autonomous), Hyderabad-[illegible] | Government Autonomous | [illegible] | 1535 | [illegible] |
| 6 | Vivekananda Govt Degree College (Autonomous), Vidyanagar-[illegible] | Government (Autonomous) | 1320 | 1084 | 236 |
| 7 | Babu Jagjivan Ram Govt Degree College, Narayanaguda-[illegible] | Government Autonomous | 1380 | 1152 | 228 |
| 8 | Government Degree College (Autonomous), Khairatabad-[illegible] | Government (Autonomous) | 1740 | [illegible] | [illegible] |
| 9 | Nizam College, Autonomous-[illegible] | University (Autonomous) | 1197 | 992 | 205 |
| 10 | Government Degree College for Women, [illegible] | Government | 1200 | 1029 | 171 |
| 11 | Government Degree College, [illegible] | Government | 720 | [illegible] | 133 |
| 12 | University Post Graduate College, Secunderabad (OU)-[illegible] | University College | 600 | 482 | 118 |

The second phase, termed the "One-Time Special Spot Admission Round," will be held on September 18–19 for all categories of institutions. Priority will be given to local candidates, and any remaining seats will then be offered to non-local candidates. Colleges must upload final admission data by September 20. Detailed information about college-wise, course-wise, and category-wise vacancies is available on the official DOST website: https://dost.cgg.gov.in. Candidates are advised to contact college principals directly for guidance and verification procedures.

THE NEW INDIAN EXPRESS
TELANGANA
HYDERABAD
FRIDAY 12.09.2025

# Spot admissions to assist students who were left out: TGCHE

FROM PAGE 1

The data from the Ministry of Education showed that in 2023-24, the state recorded a dropout rate of 8% from Classes 9 to 12, with boys (9.6%) dropping out at a higher rate compared to girls (6.3%). Officials also note that limited job opportunities in conventional streams and a lack of awareness about the Degree Online Services Telangana (DOST), introduced three years ago, are major concerns, particularly in rural areas.

"The spot admission drive is a one-time special measure for 2025-26. The state government should also increase publicity about DOST in rural areas to ensure better awareness," said B Suryanarayana, president of TPDPMA.

According to TGCHE officials, out of 4,38,387 total seats, only 1,96,451 have been filled (97,590 boys and 98,861 girls), leaving 2,41,936 vacant. The facility will be extended to government, private, and university colleges. However, scholarships will not be applicable for spot admissions. Local candidates will be given preference, and non-local students will be considered only if vacancies remain.

Students can contact the DOST Helpdesk at 040-23120416 or visit the nearest Help Line Centre. Details of vacancies will be displayed on college notice boards and on the official website on September 12.

Spot admissions in government degree colleges and private aided colleges (regular classes) will be held on September 15 – 16. Data of admitted students must be uploaded on the DOST online portal by September 17.

A second and final special spot admission round for all categories of institutions will be held on September 18–19, with results uploaded on September 20.

Explaining the rationale, TGCHE chairman and DOST convenor V Balakista Reddy said: "Spot admissions are being conducted to assist students who were left out for various reasons but still wish to pursue a degree. The government wants to support deserving students to fill the vacant seats."

On the concern of syllabus delays, he added, "Our education system is student-centric. Teachers will conduct special classes, and colleges will be instructed to arrange online classes, group work to help students."

**VACANCY IN SELECT COLLEGES**

- Indira Priyadarshini Govt Degree College for Women (Autonomous): **486** vacant, **1,254** admitted
- Govt Degree College for Women (Autonomous): **267** vacant, **1,593** admitted
- University College of Science, Saifabad: **265** vacant, **525** admitted
- Govt City College (Autonomous): **261** vacant, **1,539** admitted
- Nizam College: **205** vacant, **992** admitted
- University Post Graduate College: **118** vacant, **482** admitted

**NOTE:** STUDENTS ALREADY ADMITTED IN EARLIER PHASES OF DOST 2025 ARE NOT ELIGIBLE TO PARTICIPATE IN SPOT ADMISSIONS.

Telangana Today
Friday
September 12, 2025
HYDERABAD

# Telangana varsities launch facial attendance

## To be linked to fee reimbursement, exams

CITY BUREAU
Hyderabad

Days of enrolling in the universities, including Osmania University, for 'food and bed' will soon come to an end. The State Universities are gearing up to roll out the facial recognition-based attendance system, doing away with age-old practice of records attendance in the registers, from this academic year.

For the last several decades, students have been taking admissions into the university campus colleges for a subsidised accommodation facility, along with mess for a three-time meal while preparing for competitive exams often skipping regular classes.

The campus colleges have been tolerating this practice since long due to student politics and have been liberal in giving attendance to students.

For instance, the OU's Arts College programmes such as Psychology, Journalism, Telugu, Sociology, Linguistics, and Philosophy are termed as food and bed courses among the university academic circles as students just enrol and prepare for competitive exams. But, the new attendance system will soon change the scenario.

After rolling out the new system, attendance will be linked to the tuition fee reimbursement scheme besides examination. As per the rules, students must have a minimum of 75 percent attendance to be eligible for fee reimbursement and to take the examination.

Students failing to meet the attendance criterion will not receive tuition fee reimbursement and they will not be allowed to sit for the exams, ultimately detaining them and they lose hostel admission as well.

Along with students in the university campus, constituent and affiliated colleges, the new initiative will be implemented for teaching and non-teaching staff.

The School and Intermediate Education departments have already rolled out the facial recognition system for attendance for all schools and junior colleges under their jurisdiction.

To take forward the initiative, the Telangana Council of Higher Education has convened a meeting with Vice Chancellors of 13 universities on Friday. Also on the meeting's agenda is best practices for integration with existing student/staff databases, APAAR, ABC and Digital Locker.

వార్త, హైదరాబాద్, శనివారం 13, సెప్టెంబరు 2025

# 75% హాజరు తప్పనిసరి

## విద్యార్థులకు ముఖ గుర్తింపు అమలు

## సిపిగెట్‌లో స్పోర్ట్స్ కోటా

## విసిల సమావేశంలో నిర్ణయం

**హైదరాబాద్, ప్రభాతవార్త, సెప్టెంబరు 12:** తెలంగాణలోని డిగ్రీ, పిజితోపాటు ఇంజనీరింగ్, ఇతర వృత్తి విద్య కోర్సుల్లో ఇకపై 75 శాతం హాజరు తప్పనిసరిగా అమలు చేయనున్నారు. ఇందుకోసం ప్రతి కాలేజీలోనూ ఫేషియల్ రికగ్నేషన్ సిస్టమ్(ఎఫ్ఆర్ఎస్)ను అమలు చేయనున్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని చాలా డిగ్రీ కాలేజీలతోపాటు ఇంజనీరింగ్ కాలేజీల్లోనూ ఈ విధానం అమలు జరుగుతున్నప్పటికీ ఈ ఏడాది 2025-26 విద్యా సంవత్సరం నుంచి తప్పనిసరి చేయాలని శుక్రవారం జరిగిన యూనివర్సిటీ వీసీల సమావేశంలో నిర్ణయించారు. తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశంలో ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్‌తోపాటు 12 యూనివర్సిటీల విసిలు పాల్గొన్నారు. సమావేశంలో ప్రధా >>2

# హాజరు తప్పనిసరి

>> నంగా 75 శాతం హాజరుపైనే చర్చ జరిగింది. అయితే ఇప్పటికే చాలా యూనివర్సిటీల్లో అమలు చేస్తున్నట్టు విసిలు చెప్పారు. అయితే ఈ ఏడాదినుంచి తప్పనిసరి చేయాలని శుక్రవారం జరిగిన మీటింగ్‌లో నిర్ణయించారు. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా గతంలో విద్యశాఖ సమీక్ష సందర్భంగా ఉన్నతాధికారులతో ఇదే విషయాన్ని ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో గతంలోనే ఈ నిర్ణయం తీసుకున్నప్పటికీ అమలులో కొంత ఇబ్బందులు వస్తున్నందున ఈ ఏడాది నుంచి తప్పనిసరిగా 75 శాతం హాజరును అమలు చేయాలని నిర్ణయించారు. అలాగే ఇప్పటికే వివిధ యూనివర్సిటీల్లోని పిజి కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన కామన్ పిజిఎంట్రన్స్ టెస్ట్(సిపిగెట్)-2025లో ఈ ఏడాది నుంచి స్పోర్ట్స్ కోటాను అమలు చేయాలని కూడా విసిల సమావేశంలో నిర్ణయించారు. ఇందుకు సంబంధించిన ప్రభుత్వం జారీ చేసిన జీవో మేరకు యూనివర్సిటీల్లో స్పోర్ట్స్ కోటాను అమలు చేయాలని నిర్ణయించారు. దాంతోపాటు బిఏ, బిఎస్సి, బికామ్ కోర్సుల్లో కమ్యూనికేటీవ్ ఇంగ్లీష్‌ను ప్రారంభించాలని నిర్ణయించారు. ఇప్పటికే కొనసాగుతున్న ఇంగ్లీష్ కొంత కఠినంగా ఉన్నందున దానిని కాస్త కమ్యూనికేటీవ్ ఇంగ్లీష్‌ను అమలు చేయాలని నిర్ణయించారు. ఇందుకు వీసీలు కూడా అంగీకరించారు. యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకం కోసం ప్రభుత్వం జారీ చేసిన జీవోలో కొన్ని సవరణలు చేయాలనే అభిప్రాయం వ్యక్తమయినట్టు తెలిసింది. ఇదే అంశంపై కొంతమంది కొన్ని అభ్యంతరాలను వ్యక్తం చేయడంతోపాటు కొన్ని విజ్ఞప్తులు కూడా వచ్చాయని వాటిని కూడా పరిశీలిస్తున్నట్టు తెలిసింది.

ఆంధ్రప్రభ శనివారం 13- 9-2025

# 15 నుంచి కాలేజీలు మూసేస్తాం

**బోధనా ఫీజుల బకాయిలపై గళమెత్తిన ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య**

**ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టా రెడ్డికి బంద్ నోటీసు**

**హైదరాబాద్, ఆంధ్రప్రభ బ్యూరో:** ప్రభుత్వం బకాయిపడ్డ రూ.12వేల కోట్ల బోధనా ఫీజులను చెల్లించనందుకు నిరసనగా ఈ నెల 15 తేదీ నుంచి రాష్ట్రంలోని వృత్తి విద్యా కళాశాలలన్నింటినీ నిరవధికంగా మూసివేస్తున్నట్టు (బంద్) తెలంగాణ ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య (ఫెడరేషన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఇనిస్ట్యూషన్స్) ప్రకటించింది. ఈ మేరకు సమాఖ్య ఛైర్మన్ డాక్టర్ నిమ్మటూరి రమేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి కేఎస్. రవికుమార్, కోశాధికారి కే. కృష్ణారావు, కార్యదర్శి 2వ పేజీలో...

15 నుంచి కాలేజీలు మూసేస్తాం



(మొదటిపేజీ తరువాయి)

కే. సునీల్ కుమార్ శుక్రవారం ఉన్నతవిద్యా మండలి ఛైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డిని కలిసి బంద్ నోటీసును అందజేశారు. రాష్ట్రంలోని ప్రయివేటు, అన్ ఎయిడెడ్ విద్యా సంస్థలకు ప్రభుత్వం రూ.12వేల కోట్ల రూపాయల బోధనా ఫీజుల బకాయిలను చెల్లించాల్సి ఉందని, ప్రభుత్వాన్ని పదే పదే వేడుకుంటున్నా పట్టించుకోవడం లేదని, ఫీజులను చెల్లించకపోవడంతో కళాశాలలను నిర్వహించడం కష్టసాధ్యంగా మారిందని, ఈ పరిస్థితుల్లో విద్యా సంస్థలను నిర్వహించలేని పరిస్థితిలో ఉన్నామని, అందుకే నిరవధిక బంద్‌కు పిలుపునిచ్చామని వారు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు. బోధనా ఫీజుల బకాయిలను చెల్లిస్తామని ఆర్థికశాఖను నిర్వహిస్తున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తమకు హామీ ఇచ్చారని , దీంతో గతంలోనే తాము కళాశాలలను మూసివేయాలన్న నిర్ణయాన్ని వాయిదా వేసుకున్నామని పేర్కొన్నారు. ఉపముఖ్యమంత్రి హామీ ఇచ్చి రెండు నెలలు గడుస్తున్నా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదని, విధిలేని పరిస్థితుల్లోనే తాము కళాశాలల మూసివేతకు పిలుపునిచ్చామని వారు తెలిపారు. బోధనా ఫీజుల చెల్లింపునకు సంబంధించి ఇప్పటికే మంజూరు చేసిన టోకెన్ల మొత్తాన్ని కళాశాలల ప్రిన్సిపాళ్ల బ్యాంకు ఖాతాల్లోకి జమ చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఆ వాగ్దానాన్ని విస్మరించిందని వారు ఆరోపించారు. గత నాలుగేళ్లుగా ప్రభుత్వం నుంచి రావాల్సిన బోధనా ఫీజులు చెల్లించకపోవడంతో కళాశాలల్లో పనిచేస్తున్న అధ్యాపకులు, బోధనేతర సిబ్బందికి జీతాలు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నామని, నిరుద్యోగులు ఉపాధి కోసం పెట్టుకున్న డిగ్రీ, జూనియర్ కళాశాలలకు కూడా బోధనా ఫీజులు చెల్లంచకపోపడంతో మూసివేత దశకు వచ్చాయని వారు తెలిపారు. కళాశాలల్లో పనిచేస్తున్న అధ్యాపకులు, బోధనేతర సిబ్బందికి జీతాలు చెల్లించేందుకు ఇప్పటికే కళాశాలల నిర్వాహకులు, యాజమాన్యాలు మూడు రూపాయల వడ్డీతో అప్పులు తెచ్చి చెల్లించారని, అప్పులు తడిసిమోపెడు అయ్యాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే వందకుపైగా డిగ్రీ, జూనియర్ కళాశాలలు మూతపడ్డాయని, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి బకాయిపడ్డ బోధనా ఫీజులను వెంటనే చెల్లించాలని, లేనిపక్షంలో వచ్చే విద్యాసంవత్సరానికి మరో 200కు పైగా కళాశాలలు మూతపడతాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన బోధనా ఫీజులు పెండింగ్‌లో పడడంతో విద్యా ప్రమాణాలు అడుగంటిపోతున్నాయని, పరిశోధనా, అభివృద్ధిరంగాలపై యాజమాన్యాలు దృష్టి సారించలేకపోతున్నాయని వారు తెలిపారు. తెలంగాణలో అతిపెద్ద పండగ అయిన దసరాకు కూడా కళాశాలల్లో పనిచేస్తున్న అధ్యాపకులు, సిబ్బంది అర్ధాకలితో బతకాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు చెప్పారు. ఒకవైపు పెండింగ్‌లో పెట్టిన ఫీజుల బకాయిలు చెల్లించకుండా మరోవైపు కళాశాలల్లో విద్యార్థుల హాజరుకు సంబంధించి ముఖ హాజరును ప్రవేశపెట్టాలని చూడడం దారుణమని వారు అన్నారు. తమ ఆందోళనలో భాగంగా ఈ నెల 15న నిర్వహించే ఇంజనీర్స్ డేలో కూడా భాగస్వామ్యం కల్పించుకోవడం లేదని చెప్పారు.

### సంఘీభావం తెలిపిన టీఎస్‌టీసీఈఏ...

బోధనా ఫీజుల బకాయిలను చెల్లించడంలో విఫలం చెందిన ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య ఈ నెల 15 నుంచి జరపతలపెట్టిన కళాశాలల బంద్‌కు తాము పూర్తి సంఘీభావం తెలుపుతున్నామని టీఎస్‌టీసీఈఏ రాష్ట్ర అధ్యక్షుడు అయినేని సంతోష్ కుమార్ తెలిపారు. ఇంజనీర్స్‌డేను బ్లాక్ డేగా ప్రకటించడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని, ప్రభుత్వం విడుదల చేసే బోధనా ఫీజులకు బ్లాక్‌డేకు ఎటువంటి సంబంధం లేదని తెలిపారు.

### కలిసి ప్రభుత్వంపై పోరాడుదాం...

బోధనా ఫీజులు చెల్లించకుండా విద్యార్థులు, వారి తల్లిదండ్రులను, కళాశాల యాజమాన్యానలు రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందులు పెడుతోందని రెడ్‌కో మాజీ ఛైర్మన్ వై. సతీష్‌రెడ్డి ఆరోపించారు. ఫలితంగా యాజమాన్యాలు విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతున్నాయని చెప్పారు. బోధనా ఫీజులు చెల్లించాలని ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించాలని, యాజమాన్యాలతో కలిసి పోరాటానికి బీఆర్ఎస్ సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో రూ.13వేల కోట్ల రూపాయల బోధనా ఫీజులను ప్రభుత్వం చెల్లించకుండా ఉందని , 13లక్షల మంది విద్యార్థులు చదువులు పూర్తయినా బోధనా ఫీజులు చెల్లించకపోవడంతో విద్యార్థులకు సర్టిఫికెట్లు అందక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 మాసాల్లో రెండున్నర లక్షల కోట్లు అప్పు తెచ్చిందని, కానీ కళాశాలలకు చెల్లించాల్సిన రూ.13వేలకోట్ల ఫీజు బకాయిలను చెల్లించడం లేదని దుయ్యబట్టారు. పిల్లల చదువుల కోసం రూ.9వేలకోట్లు లేవు కాని లక్షన్నరకోట్లతో మూసీ ప్రక్షాళన చేస్తానంటే నమ్మేది ఎవరని ఆయన అన్నారు.

ఆంధ్రప్రభ
హైదరాబాద్
శనివారం 13-9-2025

# ఉన్నత విద్యలో ఈ ఏడాది నుంచే స్పోర్ట్స్ కోటా

## త్వరలో విద్యార్థులకు 250 పేజీలతో ఉచిత హ్యాండ్‌బుక్



**హైదరాబాద్, ఆంధ్రప్రభబ్యూరో:** పీజీ విద్యలో కూడా క్రీడాకారుల కోటాను ప్రవేశపెడుతున్నట్లు ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి తెలిపారు. రాష్ట్రంలో ఉన్నత విద్యను గ్లోబల్ నీడ్స్ యూనివర్సల్ సప్లై అన్నట్టుగా తీర్చిదిద్దనున్నట్టు ఆంధ్రప్రభకు తెలిపారు. ప్రపంచంతో పోటీ పడేలా విద్యార్థులను తయారు చేసేందుకు విద్యా వ్యవస్థపై ఫోకస్ చేసినట్టు వెల్లడించారు. యూజీ తరహాలో సిలబస్‌ను తయారు చేస్తున్నట్టు తెలిపారు. ఈ మేరకు ఇంగ్లిష్‌ను రివైజ్ చేస్తూ కొత్త మార్పులు తీసుకువస్తున్నట్టు చెప్పారు. శుక్రవారం ఆయన 12 యూనివర్సిటీలకు చెందిన వీసీలతో సమావేశమై అనేక అంశాలపై చర్చించారు. ప్రధానంగా మూడు బృందాలతో కమ్యూనికేషన్, రైటింగ్ రీడింగ్‌లలో విద్యార్థుల కు ఉపకరించేలా 250 పేజీలతో హ్యాండ్ బుక్‌ను రూపొందించినట్టు పేర్కొన్న ఉన్నత విద్యామండలి ఛైర్మన్.. రాష్ట్రంలోని ప్రతీ విద్యార్థికి ఉచితంగా అందజేయనున్నట్టు తెలిపారు. అదనంగా వీడియో, ఆడియో విధానంలో కూడా వివరాలను విద్యార్థులకు అందుబాటులో ఉంచనున్నట్టు, ప్రతీ విద్యార్థికి వాట్సాప్‌లో పీడీఎఫ్ మోడ్‌లో దీన్ని ఉచితంగా పంపిణీ చేయనున్నట్టు పేర్కొన్నారు. 75శాతం అటెండెన్స్ ఉంటేనే పరీక్షలకు అనుమతిస్తామన్న విషయాన్ని విద్యార్థులకు తెలియజేసేలా అవగాహన కల్పించాలని వీసీలకు వెల్లడించారు. తరగతులకు విద్యార్థులు హాజరయ్యేలా ఇప్పటి నుంచే వారిని సన్నాహం చేయాలని, డిటైన్డ్ చేసే విధానం సరికాదని వీసీలకు సూచించారు. అనేక సమస్యలపై చర్చించిన ఆయన.. విద్యార్థులకు ఫ్రెండ్లీ విధానాల అమలుకు శ్రీకారం చుడుతున్నామని అందుకే పోస్ట్‌గ్రాడ్యుయేషన్‌లో ఈ ఏడాది నుంచే 0.5శాతం క్రీడా కోటాను అమలు చేస్తున్నట్టు వెల్లడించారు.

THE NEW INDIAN EXPRESS
TELANGANA
HYDERABAD
SATURDAY 13.09.2025

# Facial recognition system for varsity students on cards

EXPRESS NEWS SERVICE
@Hyderabad

TO improve academic performance and reduce student dropouts in government universities, the Telangana Council of Higher Education (TGCHE) has planned to implement a facial recognition system for marking attendance of staff and students. The council has also prioritised curriculum revision, particularly the English language syllabus for all undergraduate courses in the current academic year.

These decisions were taken on Friday during a meeting chaired by Prof V Balakista Reddy, Chairman, TGCHE, with Vice-Chancellors of 13 universities, during which best practices and database integration were also discussed.

A key takeaway was the English curriculum revision. The council has prepared a standardised digital resource comprising a 200-page PDF reading material, audio recordings of lessons and language elements, and a model question paper. The focus is on practical skills in listening, speaking, reading, writing, grammar, and vocabulary, with less content but strong clarity and application. Inputs were taken from English department experts across universities to ensure a comprehensive upgrade.

Prof Balakista Reddy stated that nearly 80 per cent of universities have already adopted facial recognition initiatives. "Our focus was on strengthening attendance systems and revising the outdated undergraduate curriculum, untouched for the past decade. Special emphasis was placed on English, and the prepared reading material and handbook will soon be uploaded in the public domain. This initiative is expected to benefit nearly two lakh students," he said.

శనివారం | హైదరాబాద్
13.09.2025
www.v6velugu.com

ప్రభాత
వెలుగు

# 15 నుంచి ప్రైవేట్ ప్రొఫెషనల్ కాలేజీలు బంద్

- 16 నుంచి డిగ్రీ, పీజీ కాలేజీలు కూడా..
- ప్రైవేటు కాలేజీల మేనేజ్మెంట్ల సంఘం నిర్ణయం
- రీయింబర్స్ మెంట్ బకాయిలు రిలీజ్ చేయాలని డిమాండ్



**హైదరాబాద్, వెలుగు:** పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని కోరుతూ ప్రైవేట్ మేనేజ్మెంట్ల అసోసియేషన్లు కాలేజీల బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈ నెల 15 నుంచి ఇంజినీరింగ్, ఫార్మసీతో పాటు ఇతర అన్ని ప్రొఫెషనల్ కాలేజీలను నిరవధికంగా బంద్ చేస్తున్నట్టు ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్స్ ఆఫ్ తెలంగాణ హైయర్ ఇన్‌స్టిట్యూషన్స్ (ఫతీ) ప్రకటించింది. 15న ఇంజినీరింగ్స్ డేను.. బ్లాక్ డేగా పాటించాలని డిసైడ్ అయింది. శుక్రవారం హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్ బాలకిష్టారెడ్డి, సెక్రటరీ శ్రీరామ్ వెంకటేశ్‌కు ఫతీ చైర్మన్ ఎన్. రమేశ్ బాబు, సెక్రటరీ జనరల్ రవికుమార్, ట్రెజరర్ కే కృష్ణారావు నేతృత్వంలోని బృందం వినతిపత్రం అందించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో రూ.8 వేల కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు ఉన్నాయని, వీటిని రిలీజ్ చేయాలని ఏడాదిన్నరగా ప్రభుత్వానికి పలు దఫాలుగా వినతిపత్రాలు అందించినట్టు చెప్పారు. వీటిలో రూ.1,200 కోట్లకు టోకెన్లు రిలీజ్ చేసినా.. ఇప్పటికీ నిధులు విడుదల చేయలేదన్నారు. కాలేజీలకు భారీగా బకాయిలు పెరగడంతో, ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితులు ఉన్నాయన్నారు. దసరా పండుగ నేపథ్యంలో జీతాల కోసం వేలాది మంది ఉద్యోగులు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే బకాయిలు రిలీజ్ చేయకపోతే కాలేజీలు నడిచే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సీఎస్ రామకృష్ణారావునూ కలిసి వినతిపత్రం అందించారు.

**16 నుంచి డిగ్రీ, పీజీ కాలేజీల బంద్..**

రాష్ట్రంలోని ప్రైవేటు డిగ్రీ, పీజీ కాలేజీలకు రావాల్సిన ఫీజు బకాయిలను రిలీజ్ చేయాలని కోరుతూ ఈ నెల 16 నుంచి డిగ్రీ, పీజీ కాలేజీలను కూడా బంద్ చేస్తున్నట్టు ఆ కాలేజీల మేనేజ్మెంట్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బి. సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. శుక్రవారం టీజీసీహెచ్ఈ ముందు మేనేజ్మెంట్ల ప్రతినిధులు నిరసన తెలిపారు. అనంతరం కౌన్సిల్ చైర్మన్ బాలకిష్టారెడ్డికి వినతిపత్రం అందించారు. ఎంప్లాయీస్‌కు జీతాలివ్వలేక, భవనాలకు అద్దెలు కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు.



# పీజీ అడ్మిషన్లలో స్పోర్ట్స్ కోటా

- యూజీసీ గైడ్‌లైన్స్‌కు తగ్గట్టుగా జీవో 21కి మార్పులు
- వీసీల సమావేశంలో టీజీసీహెచ్ఈ చైర్మన్ బాలకిష్టారెడ్డి

**హైదరాబాద్, వెలుగు:** ఈ విద్యాసంవత్సరం నుంచి పీజీ కోర్సుల అడ్మిషన్లలో స్పోర్ట్స్ కోటాను అమలు చేయనున్నట్టు టీజీసీహెచ్ఈ చైర్మన్ బాలకిష్టారెడ్డి తెలిపారు. వర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ల భర్తీకి సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన జీవో 21కి యూజీసీ గైడ్‌లైన్స్ కు తగ్గట్టుగా మార్పులు చేయనున్నట్టు చెప్పారు. శుక్రవారం టీజీసీహెచ్ఈ ఆఫీసులో వీసీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అన్ని వర్సిటీల పరిధిలో సుమారు 80-90 శాం బయోమెట్రిక్/ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ విధానం అమలు అవుతోందని, త్వరలో అన్ని కాలేజీల్లోనూ దీన్ని అమలు చేయాలని డిసైడ్ అయ్యారు. దశలవారీగా ప్రైవేటు కాలేజీల్లోనూ ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో వివిధ సబ్జెక్టులకు ఎక్స్ పర్ట్స్‌తో తయారు చేయించిన సిలబస్‌ను అన్ని వర్సిటీల్లో అమలు చేయాలని తీర్మానం చేశారు. ఇంగ్లిష్ లాంగ్వేజీలో కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచేందుకు తయారు చేసిన ఇంగ్లిష్ సబ్జెక్టులనూ అన్ని వర్సిటీలు అమలు చేయాలని నిర్ణయించారు. టీచర్లకు హ్యాండ్ బుక్, విద్యార్థులకు వర్క్ బుక్ ఇవ్వనున్నట్టు కౌన్సిల్ అధికారులు తెలిపారు. ఏఐసీటీఈ, బార్ కౌన్సిల్, ఫార్మసీ కౌన్సిల్ ఇలా అన్ని సంస్థలూ అటెండెన్స్ 75 శాతం ఉండాలని నిర్ణయించాయని.. దాన్ని అన్ని సంస్థలూ అమలు చేయాలని అధికారులు సూచించారు. సమావేశంలో కౌన్సిల్ వైస్ చైర్మన్లు పురుషోత్తం, మహమూద్, సెక్రటరీ శ్రీరామ్ వెంకటేశం, ఇతర వీసీలు పాల్గొన్నారు.

హైదరాబాద్ ● శనివారం 13 సెప్టెంబరు 2025 ఆంధ్రజ్యోతి

# 15 నుంచి ఉన్నత విద్యాసంస్థల బంద్!

- ప్రైవేటు ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య నిర్ణయం
- రూ.8 వేల కోట్ల ఫీజు బకాయిలు చెల్లించాలి
- ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా స్పందించని ప్రభుత్వం
- కాలేజీల నిర్వహణ భారంగా మారింది: సమాఖ్య
- ఉన్నత విద్యామండలి చైర్మన్‌కు, విద్యాశాఖ కార్యదర్శికి నోటీసు అందజేత
- సీఎంతో మాట్లాడతానన్న యోగితా రాణా
- నేడు చర్చలకు రావాలన్న వేం నరేందర్‌రెడ్డి



హైదరాబాద్, సెప్టెంబరు 12 (ఆంధ్రజ్యోతి): భారీగా పేరుకుపోయిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం చెల్లించకపోవడాన్ని నిరసిస్తూ ఈ నెల 15 నుంచి అన్ని ఉన్నత విద్యాసంస్థలను నిరవధికంగా బంద్ చేస్తామని ప్రైవేటు ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య ప్రకటించింది. మొత్తం రూ.8 వేల కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందని, దీనిపై కొద్ది నెలలుగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నా ఫలితం లేదని పేర్కొంది. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో బంద్ నిర్ణయం తీసుకున్నామని తెలిపింది. ఈ మేరకు సమాఖ్య ప్రతినిధులు శుక్రవారం తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డిని కలిసి బంద్ నోటీసు అందజేశారు. బడ్జెట్‌లో కేటాయించి.. ఇప్పటికే టోకెన్లు జారీ చేసిన రూ.1200 కోట్ల బకాయిలను

మిగతా 12వ పేజీలో...

# 15 నుంచి ఉన్నత విద్యాసంస్థల బంద్!

(మొదటిపేజీ తరువాయి)

కూడా ప్రభుత్వం విడుదల చేయలేదని వారు గుర్తు చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో సర్కారుపై భారం పడకుండా తాము ట్రస్టు బ్యాంకు లాంటి ఇతర ప్రత్యామ్నాయాలను చూపించినా.. ప్రభుత్వం నుంచి స్పందన లేదని పేర్కొన్నారు. బకాయిలు భారీగా పేరుకుపోవడంతో కాలేజీల నిర్వహణ భారంగా మారిందని, సిబ్బంది జీతభత్యాలకు కూడా యాజమాన్యాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఈ నెల 15న నిర్వహిస్తున్న 'ఇంజనీర్స్ డే' రోజు నుంచి తమ సమ్మె ప్రారంభమవుతుందని ప్రకటించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఈ నిర్ణయం తీసుకున్నామని సమాఖ్య అధ్యక్షుడు రమేశ్‌బాబు, సెక్రటరీ జనరల్ కెఎస్ రవికుమార్, కె.సునీల్‌కుమార్, కె.కృష్ణారావు తెలిపారు.

### సరైన సమయం కాదు.. సీఎంతో మాట్లాడతా

ఉన్నత విద్యాసంస్థల బంద్‌కు సంబంధించి యాజమాన్య సంఘాల ప్రతినిధులు శుక్రవారం విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణాను కూడా కలిసి నోటీసు అందజేశారు. ఇప్పటివరకు చాలా వేచి చూశామని, ఈ నెల 15 నుంచి పూర్తిస్థాయిలో బంద్ పాటిస్తామని చెప్పారు. దీంతో.. సమ్మెకు ఇది సరైన సమయం కాదని యోగితా రాణా అన్నారు. విడతల వారీగా అన్ని సమస్యలను పరిష్కరిస్తామని, విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. మరోవైపు ఈ విషయంపై చర్చలకు రావాల్సిందిగా ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి కళాశాలల యాజమాన్య సంఘాల ప్రతినిధులను ఆహ్వానించారు. శనివారం ఉదయం 10 గంటలకు వారితో నరేందర్‌రెడ్డి చర్చలు జరపనున్నారు.

### బకాయిల కోసం మూడేళ్లుగా నిరీక్షణ

ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల కోసం ఇంజనీరింగ్, ఫార్మా, పాలిటెక్నిక్ తదితర వృత్తి విద్యా కళాశాలలు మూడేళ్ల నుంచి ఎదురుచూస్తున్నాయి. గతంలో ఒకసారి ఈ బకాయిలలో కొంత తగ్గించి, ఒకేసారి సెటిల్‌మెంట్ చేస్తామనే ప్రస్తావన వచ్చింది. ఆ తరువాత కూడా దీనిపై కొన్నిసార్లు చర్చలు జరిగాయి. అయినా బకాయిలు మాత్రం విడుదల కాలేదు. మరోవైపు కొన్ని ఇంజనీరింగ్ కళాశాలలు సర్టిఫికెట్లు ఇచ్చే సమయంలో ఫీజు బకాయిలు చెల్లించాల్సిందేనని షరతులు విధిస్తున్నాయి. ప్రభుత్వం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వచ్చిన తరువాత మీ డబ్బులు మీకు తిరిగి ఇచ్చేస్తామని విద్యార్థులతో అంటున్నాయి. ఇటీవలి కాలంలో ఇదే విషయంపై నల్లగొండలోని ఓ ఫార్మా కళాశాలకు చెందిన విద్యార్థులు తమ సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని మానవ హక్కుల సంఘాన్ని కూడా ఆశ్రయించారు. దానికి స్పందించిన మానవ హక్కుల సంఘం ఈ చర్య విద్యార్థుల హక్కులను కాలరాయడమేనని హెచ్చరించింది. ఇదిలా ఉండగా.. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఇవ్వకపోవడం వల్ల అధ్యాపకులకు జీతాలు కూడా ఇవ్వలేకపోతున్నామని, కళాశాల నిర్వహణ భారంగా మారిందని సదరు కళాశాలలు పేర్కొంటున్నాయి. కాగా, జీతాలు ఇవ్వకపోవడంతో కొందరు అధ్యాపకులు బోధనను అంతగా సీరియస్‌గా తీసుకోవడం లేదనే వాదన వినిపిస్తోంది. దాంతో బోధనలో నాణ్యత తగ్గుతోందని, తర్వాతి కాలంలో విద్యార్థులు ఉద్యోగాలు సంపాదించుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. బకాయిలన్నీ ఒకేసారి కాకపోయినా.. దశల వారీగా విడుదల చేసినా కళాశాల నిర్వహణకు కొంత వెసులుబాటుగా ఉంటుందని యాజమాన్యాలు అంటున్నాయి.

ఈనాడు శనివారం సెప్టెంబరు 13, 2025

# 15 నుంచి వృత్తివిద్యా కళాశాలల బంద్

## విద్యామండలి ఛైర్మన్‌కు విద్యాసంస్థల సమాఖ్య నోటీసు

ఈనాడు, హైదరాబాద్: ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుంటే ఈ నెల 15 నుంచి రాష్ట్రంలోని ఇంజినీరింగ్, ఫార్మసీ, మేనేజ్‌మెంట్, బీఈడీ తదితర అన్ని ప్రైవేట్ వృత్తి విద్యా కళాశాలలను నిరవధికంగా బంద్ చేయనున్నట్లు తెలంగాణ ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డికి శుక్రవారం సమాఖ్య ప్రతినిధులు నోటీసు అందజేశారు. రూ.10 వేల కోట్ల బోధనా రుసుముల బకాయిలు ఉన్నాయని, వాటిలో ఆర్థికశాఖ విడుదల చేసిన రూ.1,200 కోట్లను అయినా వెంటనే విడుదల చేయాలని కోరారు. బకాయిలు విడుదల చేసే వరకు నిరవధిక బంద్ కొనసాగుతుందని తెలిపారు. ఛైర్మన్‌ను కలిసిన వారిలో సమాఖ్య ఛైర్మన్ కేఎస్.రమేశ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ రవికుమార్, ప్రతినిధులు ఉన్నారు. మరోవైపు ఈ నెల 16 నుంచి డిగ్రీ, పీజీ కళాశాలలను కూడా బంద్ చేయనున్నట్లు ప్రైవేట్ కళాశాలల సంఘం నేతలు ఒక ప్రకటనలో తెలిపారు.

మన తెలంగాణ
శనివారం 13, సెప్టెంబర్ 2025



# పిజి కోర్సుల్లో స్పోర్ట్స్ కోటా

- 0.5శాతం రిజర్వేషన్‌ను కచ్చితంగా అమలు జరపాలని వీసీల సమావేశంలో నిర్ణయం
- ఇంగ్లీష్ నైపుణ్యం పెంపొందించే కొత్త సిలబస్ ప్రవేశపెట్టాలని తీర్మానం
- అన్ని వర్శిటీల్లో ఇక ముఖ గుర్తింపు హాజరు తప్పనిసరి

మన తెలంగాణ/హైదరాబాద్: రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలలో ముఖ గుర్తింపు హాజరు (ఫేషియల్ రికగ్నైజేషన్ సిస్టమ్.. ఎఫ్ఆర్ఎస్) తప్పనిసరి చేయాలని వైస్ ఛాన్స్‌లర్ల సమావేశంలో నిర్ణయించారు.ఇప్పటికే చాలా వర్సిటీలలో 60శాతానికిపైగా ఎఫ్ఆర్ఎస్ హాజరు విధానం అమలు చేస్తున్నట్లు, త్వరలోనే పూర్తి స్థాయిలో ముఖ గుర్తింపు హాజరు అమలుకు చర్యలు తీసుకుంటామని వైస్ ఛాన్స్‌లర్లు తెలిపారు. ఉన్నత విద్యామండలి చైర్మన్ వి.బాలకిష్టారెడ్డి అధ్యక్షతన శుక్రవారం యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో యూనివర్సిటీలు, తరువాయి 12లో

## స్పోర్ట్స్ కోటా

(మొదటిపేజీ తరువాయి)



వాటి అనుబంధ కాలేజీల్లో ముఖ గుర్తింపు హాజరు అమలు, సిలబస్‌లో మార్పులు, స్పోర్ట్స్ కోటా తదితర అంశాలను కూలంకుశంగా చర్చించారు.స్కూళ్ల నుంచి యూనివర్సిటీల వరకు రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థల బోధనలో నాణ్యతా ప్రమాణాలు పెంచాలని, అందుకు అనుగుణంగా బోధనా సిబ్బందితో పాటు విద్యార్థులకు ముఖ గుర్తింపు హాజరు (ఎఫ్ఆర్ఎస్) విధానాన్ని తప్పనిసరి చేయాలని ఇటీవల సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. సిఎం ఆదేశాల అమలుపై విసిల సమావేశంలో చర్చించారు. కొన్ని యూనివర్సిటీలు ఇప్పటికే తరగతుల వారీగా విద్యార్థులు, అధ్యాపకుల హాజరును బయోమెట్రిక్, ఫేషియల్ రికగ్నైజేషన్, ఇతర పద్ధతుల ద్వారా తీసుకుంటున్నట్లు ఆయా వర్సిటీ విసిలు వెల్లడించారు. వర్సిటీలలో ముఖ గుర్తింపు హాజరును వేతనాలకు అనుసంధానం చేసే అంశాలను పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎఫ్ఆర్ఎస్ హాజరు విధానంలో వర్సిటీలలో సత్ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. యూనివర్సిటీలలో పూర్తి స్థాయిలో ఎఫ్ఆర్ఎస్ హాజరు విధానం అమలులోకి వచ్చిన తర్వాత ఆయా వర్సిటీల అనుబంధ కాలేజీల్లో సైతం ఎఫ్ఆర్ఎస్ విధానం తప్పనిసరి చేయాలని నిర్ణయించారు. రాష్ట్రంలోని యూనివర్సిటీలో పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో ఈ విద్యాసంవత్సరం నుంచి తప్పనిసరిగా 0.5 శాతం స్పోర్ట్స్ రిజర్వేషన్ అమలు చేయాలని వైస్ చాన్స్‌లర్ల సమావేశం నిర్ణయం తీసుకున్నారు. క్రీడలను ప్రోత్సహించాలని, విద్యార్థుల్లో దాగివున్న క్రీడా నైపుణ్యాలు వెలికితీయాలని సిఎం రేవంత్ రెడ్డి పలు సందర్భాలలో చెప్పిన విషయం తెలిసిందే. క్రికెటర్ సిరాజ్, నిక్కత్ జరీనాను ఉదహరిస్తూ విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించాల్సిన అవసరాన్ని సిఎం నొక్కి చెప్పారు. ఈ నేపథ్యంలో ఉన్నత విద్యలో తప్పనిసరిగా క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈసారి పిజి కోర్సుల్లో స్పోర్ట్స్ కోటా అమలు చేయాలని విసిల సమావేశంలో నిర్ణయించారు.

### విద్యార్థుల్లో ఇంగ్లీష్ నైపుణ్యం పెంపొందించేలా కొత్త సిలబస్

విద్యార్థుల్లో ఇంగ్లీష్ నైపుణ్యం పెంపొందించేలా ఉన్నత విద్యామండలి రూపొందించిన కొత్త సిలబస్‌ను అమలు చేయాలని వైస్ ఛాన్స్‌లర్ల సమావేశంలో నిర్ణయించారు. ప్రస్తుత కాలంలో విద్యార్థులు డిగ్రీ పట్టాలు పొందుతున్నా..వారికి ఇంగ్లీష్ ప్రావీణ్యం, కమ్యూనికేషన్ స్కిల్స్ లేకపోవడంతో అవకాశాలు అందిపుచ్చుకోవడంలో వెనుకబడిపోతున్నారు. ఈ నేపథ్యంలో డిగ్రీ కోర్సుల్లో ఇంగ్లీష్ సబ్జెక్టులో మార్పులకు ఉన్నత విద్యామండలి శ్రీకారం చుట్టింది. మూస పద్ధతికి స్వస్తి చెప్పి, ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా సాంకేతికను జోడించి విద్యార్థులు ఇంగ్లీష్‌లో నైపుణ్యం పొందేలా సిలబస్‌లో మార్పులు తీసుకువచ్చారు. డిగ్రీ ఇంగ్లీష్ సిలబస్‌పై ఉన్నత విద్యామండలి నియమించిన కమిటీ కసరత్తు చేసి నూతన సిలబస్‌ను రూపొందించింది. మారుతున్న కాలానికి అనుగుణంగా ఇంగ్లీష్ లాంగ్వేజ్‌లో విద్యార్థులు నైపుణ్యాలు పెందే విధంగా డిగ్రీలో సిలబస్‌ను రూపొందించారు. ఆచరణాత్మక విద్యకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా సిలబస్‌లో మార్పు చేర్పులు చేస్తూ ప్రపంచంతో పోటీ పడేలా విద్యార్థులను తీర్చిదిద్దే విధంగా సిలబస్‌ను రూపొందించారు.

వైస్ ఛాన్స్‌లర్ల సమావేశంలో డిగ్రీ నూతన ఇంగ్లీష్ సిలబస్‌కు సంబంధించిన మెటీరియల్‌ను విసిలకు అందజేశారు. అయితే, ఇప్పటికే తరగతులు ప్రారంభమైన నేపథ్యంలో ప్రస్తుత విద్యాసంవత్సరంలో కొంత సిలబస్ తగ్గించి అయినా అమలు చేసే అంశంపై చర్చించారు.ఇంగ్లీష్ పాఠాలకు సంబంధించి ఆడియో పాఠాలు అందుబాటులో ఉన్న నేపథ్యంలో విద్యార్థులు సెలవు రోజుల్లో కూడా నేర్చుకునేలా వారిని ఆడియో పాఠాలు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించారు.విద్యార్థులకు ఆడియో పాఠాలతో పాటు లెర్నింగ్ మెటీరియల్‌ను పిడిఎఫ్‌లో విద్యార్థులను అందజేయనున్నారు. ఇంగ్లీష్‌తో పాటు ఇతర సబ్జెక్టుల్లో సైతం కొత్త సిలబస్‌ను అమలుపై వైస్ ఛాన్స్‌లర్ల సమావేశంలో చర్చించారు.

నవతెలంగాణ

శనివారం 13 సెప్టెంబర్ 2025

# వర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకులకు 'వెయిటేజీ'

## త్వరలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ

- యూజీసీ నిబంధనలకు అనుగుణంగా 21 జీవో సవరణ
- విద్యార్థులకు 75 శాతం హాజరు తప్పనిసరి
- తొలుత విశ్వవిద్యాలయాల్లో ఎఫ్ఆర్ఎస్ అమలు
- తర్వాత అనుబంధ కాలేజీల్లో వర్తింపజేస్తాం : వీసీల సమావేశంలో ఉన్నత విద్యామండలి చైర్మెన్ బాలకిష్టారెడ్డి




నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో విశ్వవిద్యాలయాల్లోని అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేస్తామని ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి చెప్పారు. వర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులకు వెయిటేజీ కల్పించాలని నిర్ణయించామని అన్నారు. రాష్ట్రంలోని 12 ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు సంబంధించి 2,817 పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసింది. అందులో 757 (26.87 శాతం) మంది ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్న విషయం తెలిసిందే. శుక్రవారం హైదరాబాద్ మాసబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో విశ్వవిద్యాలయాల ఉపకులపతుల (వీసీ)తో సమావేశాన్ని నిర్వహించారు. పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం మీడియాతో బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ ప్రక్రియ ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ నాలుగో తేదీన విడుదల చేసిన 21 జీవోపై కొన్ని అభ్యంతరాలు వచ్చాయని చెప్పారు. యూజీసీకి విరుద్ధంగా ఉందంటూ వినతిపత్రాలను అందజేశారని అన్నారు. కోర్టులో కేసు వేస్తే ఆ జీవో నిలవబోదని స్పష్టం చేశారు. యూజీసీ నిబంధనలకు అనుగునంగా జీవో 21ని సవరణలు చేస్తామన్నారు. ఫేషియల్ రికగ్నిషన్ హాజరు (ఎఫ్ఆర్ఎస్) విధానం తొలుత విశ్వవిద్యాలయాల్లో అమలు చేస్తామని చెప్పారు. ఇప్పటికే 80 నుంచి 90 శాతం ఎఫ్ఆర్ఎస్ లేదా బయోమెట్రిక్ వర్సిటీల్లో అమలవుతున్నదని వివరించారు. తర్వాత వర్సిటీల అనుబంధ గుర్తింపు పొందిన కాలేజీల్లో ఎఫ్ఆర్ఎస్‌ను అమలు చేస్తామని అన్నారు. విద్యార్థులకు 75 శాతం హాజరు తప్పనిసరిగా ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. అప్పుడే ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు అర్హులవుతారని చెప్పారు. ఇదే అంశాన్ని ప్రభుత్వం, కోర్టులు కూడా స్పష్టం చేశాయని గుర్తు చేశారు. విద్యార్థులకు సంబంధించి అపార్, డీజీలాకర్‌పై సమీక్షించామని అన్నారు. విద్యారంగ సంస్కరణల గురించి చర్చించామన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా డిగ్రీ సిలబస్‌ను రూపకల్పన చేశామని చెప్పారు. ఇంగ్లీష్ భాషలో విప్లవాత్మకమైన మార్పులు రాబోతున్నాయని వివరించారు.

### పీజీ ప్రవేశాల్లో స్పోర్ట్స్ కోటా

పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి 0.5 శాతం స్పోర్ట్స్ కోటాను అమలు చేయాలని నిర్ణయించామని బాలకిష్టారెడ్డి చెప్పారు. క్రీడలకు, క్రీడాకారులకు ప్రాధాన్యత ఇవ్వాలంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారని అన్నారు. తెలంగాణ విద్యా విధానం (టీఈపీ) గురించి వీసీలకు వివరించానని చెప్పారు. తొలిసారిగా ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో ఈనెల 15 నుంచి స్పాట్ అడ్మిషన్లకు అవకాశం కల్పించామని అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. అయితే స్పాట్‌లో ప్రవేశాలు పొందిన వారికి ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తించబోదని స్పష్టం చేశారు. వివిధ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ప్రవేశ పరీక్షలు (సెట్స్) విజయవంతమయ్యాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి వైస్ చైర్మెన్లు ఇటిక్యాల పురుషోత్తం, ఎస్‌కే మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, వీసీలు టి యాదగిరిరావు, ఖాజా అల్తాఫ్ హుస్సేన్, జిఎన్ శ్రీనివాస్, ఉమేష్ కుమార్, సూర్య ధనుంజయ్, టి కిషన్ కుమార్ రెడ్డి, టి గంగాధర్, ఎ గోవర్ధన్, వి నిత్యానందరావు, ఘంటా చక్రపాణి, ఓయూ రిజిస్ట్రార్ నరేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి 11,930 మెట్రిక్ టన్నుల యూరియా

## రెండ్రోజుల క్రితం 23వేల మెట్రిక్ టన్నులు :వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్రానికి కేంద్రం నుంచి శుక్రవారం 11,930



ఇక్రిశాట్ ప్రతినిధులతో మంత్రి భేటీ

# యూరియా కష్టాలను చూపిస్తే రిపోర్టర్‌పై కేసులా?

- ప్రభుత్వానికి మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్న

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఖమ్మం జిల్లాలో రైతులు యూరియా కోసం పడుతున్న కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేందుకు ప్రయత్నించిన టీవీ రిపోర్టర్‌పై పోలీసులు అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గమని మాజీ మంత్రి తన్నీరు హరీశ్

Telangana Today
Sunday
September 14, 2025
HYDERABAD

# Varsities to enforce 75% attendance

## Facial recognition system in place: TGCHE

CITY BUREAU
HYDERABAD

The Telangana Council of Higher Education (TGCHE), along with the State Universities, has decided to strictly enforce 75 per cent minimum mandatory attendance for students in all higher educational institutions.

This has been decided in a meeting convened by the TGCHE with Vice Chancellors here on Friday.

Speaking to 'Telangana Today', TGCHE Chairman Prof V Balakista Reddy said the 75 per cent minimum mandatory attendance was not new, but it would be strictly enforced from this academic year. This was being done to improve the academic standards in the higher educational institutions.

" This decision has been taken in view of the High Court orders and taking the UGC and AICTE guidelines into account. Students will be informed about this rule at the beginning of the academic year and from time to time. We want to improve the quality of higher education," he said.

Further, all universities agreed to implement the facial recognition-based attendance system, which will be linked to the fee reimbursement scheme and examinations as well. Students recording less than the mandatory attendance will not be eligible for fee reimbursement from the State government and they will not be allowed to sit for the exams. The officials also decided to sports quota to the tune of 0.5 per cent in PG admissions via the CPGET.

"So far, there is no sports quota in the PG admissions. We have decided to implement it from this academic year and all universities have agreed as well," said a senior official.

It has also been decided to introduce a communicative English course for undergraduate programmes - BA, BCom and BSc from this academic year. The course has been designed with an aim of developing communication and writing skills. Accordingly, necessary audio and video material has been developed. The course will be offered for four semesters starting from the first year, first semester. It will not be offered in the final year of the coursework.

Also, the meeting discussed changes to be brought as per the UGC rules in the GO-21 for taking up assistant professors' recruitment in the universities. While the government order mandates 10 marks weightage for candidates holding a PhD degree, the UGC guidelines pitch for 30 marks. The Vice Chancellors and other officials wanted an amendment to the GO taking the UGC guidelines into account.

ఆదివారం । 14 । సెప్టెంబర్ । 2025
హైదరాబాద్ । www.sakshi.com

# పీజీయే బెటర్!

ట్రెండ్ మారుస్తున్న బీటెక్ విద్యార్థులు

యూఎస్‌లో ఇటీవలి పరిణామాల ఫలితం

పీజీ కోర్సులకు పెరుగుతున్న దరఖాస్తులు

నౌకరీ డాట్ కామ్ సర్వేలో వెల్లడి

సాక్షి, హైదరాబాద్: విద్యార్థుల్లో ఇటీవలి కాలంలో ఇంజనీరింగ్ తర్వాత ఏం చేయాలనే ఆలోచన ఎక్కువైంది. కొందరైతే కన్సల్టెన్సీలను ఆశ్రయిస్తున్నారు. వివిధ రకాల ఆన్‌లైన్ ప్లాట్ ఫాంల్లోనూ వివరాలను రాబడుతున్నారు. రెండేళ్ళ క్రితం వరకైతే కొంత స్పష్టత ఉండేది. ఏదో ఒక సాఫ్ట్‌వేర్ ఉద్యోగంలో చేరిపోవడం లేదా ఎమ్మెస్ కోసం అమెరికా లాంటి దేశాలకు వెళ్లిపోవడం చేసేవారు. క్యాంపస్ నియామకాలపై పెద్ద ఎత్తున ఆశలు పెట్టుకునే వాళ్ళు. రాకపోతే ఏదైనా కొన్ని కోర్సులు నేర్చుకుని ఆఫ్ క్యాంపస్‌లో ఉద్యోగాలు సంపాదించాలనే బలమైన అభిప్రాయంతో ఉండే వాళ్ళు. అయితే ఇటీవలి పరిణామాల నేపథ్యంలో ముఖ్యంగా, అమెరికాలో ట్రంప్ ఆంక్షల నేపథ్యంతో విద్యార్థుల ఆలోచన విధానంలో భారీ మార్పు వచ్చినట్టు నౌకరీ డాట్ కామ్ ఇటీవలి సర్వేలో వెల్లడైంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వచ్చిన తర్వాత ఇంజనీరింగ్ నేపథ్యంతో ఉద్యోగాలు వేగంగా దొరికే అవకాశం కన్పించడం లేదనే అభిప్రాయంతో పీజీ విద్య వైపు మొగ్గు చూపేవారి సంఖ్య క్రమంగా పెరుగుతున్నట్టు తేల్చింది.

## పెరుగుతున్న పోటీ

పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులకు ఈ ఏడాది నిర్వహించిన ఉమ్మడి ప్రవేశ పరీక్షలో దరఖాస్తుల సంఖ్య గతంతో పోల్చుకుంటే పెరిగింది. 2021లో 23,187 మంది దరఖాస్తు చేస్తే, ఈ ఏడాది ఈ సంఖ్య 25,334కు చేరింది. ఎంటెక్, ఎం ఫార్మసీ వంటి కోర్సుల్లో చేరేందుకు విద్యార్థులు ఇష్టపడుతున్నారు. ఎక్కువమంది బీటెక్ విద్యార్థులు ప్రధానంగా ఎంబీఏని ఎంచుకుంటున్నారు. సాఫ్ట్‌వేర్ కంపెనీలతో పాటు బహుళజాతి సంస్థల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా వ్యాపార నేపథ్యమున్న ఉద్యోగాలు లభిస్తాయనే విశ్వాసంతో ఉన్నారు.

## అమెరికా కన్నా ఇదే బెటర్

ఏఐ రాకతో సాఫ్ట్‌వేర్ రంగం ప్రస్తుతం పూర్తిగా మారిపోయింది. ఫలితంగా యూఎస్ వెళ్ళినా పార్ట్‌టైం ఉద్యోగాలు చేయడం కుదిరే పనికాదని విద్యార్థులు భావిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి అమెరికా వెళ్ళే విద్యార్థుల్లో స్కిల్ ఉద్యోగాలు పొందుతున్న వారు 8 శాతం కూడా ఉండటం లేదని తేలింది. పార్ట్‌టైం ఉద్యోగాలు చేసే వెసులుబాటు లేకపోవడంతో అక్కడికెళ్లి అప్పుల పాలయ్యేకన్నా ఇండియాలో మంచి కాలేజీలో పీజీ చేయాలనే ఆలోచనతో విద్యార్థులున్నట్టు తెలుస్తోంది.

**పీజీ ప్రవేశ పరీక్షకు పెరిగిన దరఖాస్తులు**

| సంవత్సరం | దరఖాస్తులు |
|---|---|
| 2021 | 23,187 |
| 2022 | 14,921 |
| 2023 | 16,563 |
| 2024 | 22,712 |
| 2025 | 25,334 |



## రంగంలోకి కన్సల్టెన్సీలు

విద్యార్థుల ట్రెండ్ మారడంతో కన్సల్టెన్సీలు రంగంలోకి దిగుతున్నాయి. ఇంజనీరింగ్ పూర్తయిన వారిని అమెరికా పంపేందుకు వలవేసే కంపెనీలు ఇప్పుడు భారత్‌లో పలు పీజీ కోర్సుల్లో చేర్చేందుకు పోటీ పడుతున్నాయి. ముంబై, చెన్నై, ఢిల్లీ ప్రాంతాల్లోని ఎంబీఏ, ఎంటెక్, ఇతర అడ్మినిస్ట్రేషన్ కోర్సులు నిర్వహించే సంస్థలు సీట్లు పెంచుకున్నాయి. వీటి భర్తీ కోసం ఏజెంట్లను, కన్సల్టెన్సీలను రంగంలోకి దించుతున్నాయి. బీటెక్ పూర్తి చేసిన విద్యార్థులను ఏరికోరి టార్గెట్ చేస్తున్నాయి. పీజీ కోర్సుల్లో సరికొత్త అంతర్జాతీయ టెక్నాలజీని మార్పుగా చూపించి విద్యార్థులను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నాయి. పీజీలో విద్యార్థుల చేరికలను ఆహ్వానించదగ్గ పరిణామమే అయినప్పటికీ, కన్సల్టెన్సీల మోసాలకు బలికావద్దని విద్యారంగ నిపుణులు సూచిస్తున్నారు.

ఆదివారం । 14 । సెప్టెంబర్ । 2025
హైదరాబాద్ । www.sakshi.com

# చదువుకొనాల్సిందే!



ప్రభుత్వ పాఠశాలలకంటే ప్రైవేటులో ప్రియం | ప్రాంతం ఏదైనా ఫీజుల్లో ఎన్నో రెట్ల తేడా | ఖరీదైన వ్యవహారంగా కిండర్‌గార్టెన్ విద్య

**స్కూల్ ఫీజు అనగానే సగటు జీవి బెంబేలెత్తిపోతున్నాడు. ప్రభుత్వ పాఠశాలలు అయితే పెద్దగా భారం అనిపం చదు. సమస్యల్లా ప్రైవేటు స్కూళ్లతోనే. ఎందుకంటే అక్కడ చదువు'కొనాల్సిందే'. ఇది జగమెరిగిన సత్యం. దేశవ్యాప్తంగా ప్రభుత్వ బడులతో పోలిస్తే ప్రైవేటు పాఠశాలల్లో ఒక్కో విద్యార్థికి ఏటా అవుతున్న సగటు ఖర్చుల్లో తేడా ఎన్నో రెట్లు ఉంటోంది. పట్టణాలే కాదు గ్రామీణ ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి.**

దేశంలో కిండర్‌గార్టెన్ (కేజీ) విద్య.. అంటే నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ చదువుకు ఏటా అయ్యే ఖర్చు ప్రైవేటు పాఠశాలల్లో అధికంగా ఉంది. ప్రీ-ప్రైమరీ స్థాయిలో ప్రభుత్వ బడులతో పోలిస్తే ప్రైవేటు స్కూళ్లలో ఒక్కో విద్యార్థికి ఏటా అయ్యే వ్యయం.. గ్రామీణ ప్రాంతాల్లో 21.8 రెట్లు, పట్టణ ప్రాంతాల్లో 16.1 రెట్లు అధికంగా ఉంది. 9, 10వ తరగతులు (సెకండరీ), 11, 12 తరగతుల (హయ్యర్ సెకండరీ) విషయంలో ఈ వ్యత్యాసం తక్కువగా ఉంది. కేంద్ర గణాంక శాఖ 2025 ఏప్రిల్-జూన్ మధ్య చేపట్టిన సర్వే ఆధారంగా రూపొందించిన 'కాంప్రహెన్సివ్ మాడ్యులర్ సర్వే: ఎడ్యుకేషన్ 2025' నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. వ్యయం అంటే.. స్కూల్లో అడ్మిషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు, పరీక్ష ఫీజు, డెవలప్‌మెంట్ ఫీజు, ఇతరత్రా కార్యక్రమాలకోసం చేసే ఖర్చు; రవాణా, పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, స్టేషనరీ.. ఇలా విద్యార్థి చదువు కోసం చేసిన మొత్తం ఖర్చు.

సాక్షి, స్పెషల్ డెస్క్

ఒక్కో విద్యార్థికి ఏటా సగటు విద్యా వ్యయం (రూపాయల్లో)




**ప్రీప్రైమరీలో..**

అధికవ్యయం అవుతున్న టాప్ 5 రాష్ట్రాలు

| | |
|---|---|
| దేశ సగటు | 9,807 |
| ఢిల్లీ | 24,730 |
| పంజాబ్ | 22,777 |
| తమిళనాడు | 18,245 |
| కేరళ | 17,677 |
| హరియాణా | 15,272 |
| తెలుగు రాష్ట్రాల్లో ఇలా.. | |
| ఆంధ్రప్రదేశ్ | 12,086 |
| తెలంగాణ | 13,767 |

**ప్రైమరీలో (1-5)**

| | |
|---|---|
| దేశ సగటు | 10,662 |
| హరియాణా | 23,429 |
| పంజాబ్ | 23,185 |
| తెలంగాణ | 20,703 |
| తమిళనాడు | 19,987 |
| ఢిల్లీ | 18,077 |
| ఆంధ్రప్రదేశ్ | 14,850 |

**మిడిల్ క్లాసెస్ (6-9)**

| | |
|---|---|
| దేశ సగటు | 12,422 |
| హరియాణా | 29,983 |
| పంజాబ్ | 23,544 |
| తమిళనాడు | 20,627 |
| ఆంధ్రప్రదేశ్ | 19,782 |
| తెలంగాణ | 17,933 |

అంకెలు రూపాయల్లో..

**సెకండరీ**

| | |
|---|---|
| దేశ సగటు | 14,781 |
| ఢిల్లీ | 26,307 |
| హరియాణా | 24,723 |
| ఆంధ్రప్రదేశ్ | 24,685 |
| పంజాబ్ | 23,502 |
| తమిళనాడు | 23,143 |
| తెలంగాణ | 21,179 |

**హయ్యర్ సెకండరీ**

| | |
|---|---|
| దేశ సగటు | 20,133 |
| హరియాణా | 37,099 |
| తెలంగాణ | 30,326 |
| కర్ణాటక | 28,565 |
| తమిళనాడు | 27,839 |
| గుజరాత్ | 25,414 |
| ఆంధ్రప్రదేశ్ | 24,775 |

**అన్ని స్థాయిల్లో..**

| | |
|---|---|
| దేశ సగటు | 12,616 |
| హరియాణా | 25,720 |
| పంజాబ్ | 22,692 |
| తమిళనాడు | 21,526 |
| తెలంగాణ | 20,590 |
| కర్ణాటక | 18,756 |
| ఆంధ్రప్రదేశ్ | 18,479 |

నమస్తే తెలంగాణ

హైదరాబాద్, సోమవారం 15 సెప్టెంబర్ 2025

## నేటి నుంచి ఐసెట్ తుది విడత కౌన్సెలింగ్

హైదరాబాద్, సెప్టెంబర్ 14 (నమస్తే తెలంగాణ) : ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో సీట్ల భర్తీకి ఐసెట్ తుది విడత కౌన్సెలింగ్ సోమవారం నుంచి ప్రారంభంకానున్నది. 16న సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహిస్తారు. 16 నుంచి17 వరకు వెబ్ ఆప్షన్లు ఎంచుకోవచ్చు. 20న సీట్లు కేటాయిస్తారు. వివరాల కోసం https://tgicet.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని అడ్మిషన్స్ కమిటీ కన్వీనర్ శ్రీదేవసేన సూచించారు.

## బీఈడీలో మరో 7,441 సీట్లు భర్తీ

హైదరాబాద్, సెప్టెంబర్ 14 (నమస్తే తెలంగాణ) : రెండేండ్ల బీఈడీ కోర్సులో సీట్ల భర్తీకి నిర్వహించిన టీజీ ఎడ్‌సెట్ రెండో విడత కౌన్సెలింగ్‌లో మరో 7,441 సీట్లు భర్తీ అయ్యాయి. రెండో విడతలో 12,076 మంది వెబ్ ఆప్షన్లు ఎంచుకోగా, 7,441 మంది సీట్లు దక్కించుకున్నట్టు ప్రవేశాల కమిటీ కన్వీనర్ పాండు రంగారెడ్డి తెలిపారు. 18లోపు కాలేజీల్లో రిపోర్ట్‌చేయాలని సూచించారు.

THE NEW INDIAN EXPRESS | TELANGANA
HYDERABAD
MONDAY 15.09.2025

## TGCHE RELEASES PHASE-II SEAT ALLOTMENT FOR B.ED COURSE

Hyderabad: The Telangana State Council of Higher Education (TGCHE) on Sunday released phase-II seat allotment for the B.Ed course. Around 7,441 students have been allotted seats in the second phase under the convenor quota. According to officials, the total number of seats available under this quota for B.Ed course is 10,005 and number of candidates who exercised web options were 12,076, of which 7,441 were allotted seats in the second phase of counselling. The students should pay tuition fee (if applicable) online through credit card/debit card/net banking. After paying tuition fee, students should download the payment receipt and joining report, and report to the allotted college with original certificates for physical verification between September 15 and 18, 2025. After successful verification of original certificates, the allotment order will be issued at the college.

మంగళవారం । 16 । సెప్టెంబర్ । 2025
హైదరాబాద్ । www.sakshi.com

కాలేజీల యాజమాన్యాలతో సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం భట్టి. చిత్రంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్ బాబు, సీఎస్ రామకృష్ణారావు



# ‘ఫీజు’ చర్చలు సఫలం

## ఫీజు బకాయిల్లో రూ.600 కోట్లు వీలైనంత త్వరగా విడుదల చేస్తామన్న ప్రభుత్వం

### మిగతా బకాయిలు భవిష్యత్తులో ఇస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడి

- అంగీకరించిన కాలేజీల యాజమాన్యాలు..
- సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటన
- గత ప్రభుత్వం బకాయిలు చెల్లించలేదన్న సర్కారు
- రీయింబర్స్‌మెంట్ హేతుబద్ధీకరణకు కమిటీ

సాక్షి, హైదరాబాద్: ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలనే డిమాండ్‌తో సమ్మెకు దిగిన ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలతో ప్రభుత్వం జరిపిన చర్చలు ఎట్టకేలకు ఫలప్రదమయ్యాయి. ఇప్పటికే టోకెన్లు విడుదల చేసిన మొత్తంలో రూ.600 కోట్లు వీలైనంత త్వరగా విడుదల చేసేందుకు ప్రభుత్వం అంగీకరించింది. మిగిలిన బకాయిలను భవిష్యత్తులో చెల్లిస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. కాగా సమ్మె విరమిస్తున్నట్టు ప్రైవేటు కాలేజీల యాజమాన్యాల ప్రతినిధులు తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని ప్రైవేటు కాలేజీలు దాదాపు ఏడాదిగా ఆందోళన చేస్తున్నాయి. గత ఏడాది పరీక్షలు కూడా బహిష్కరిస్తామని హెచ్చరించాయి. అయితే అప్పట్లో అధికారులు నచ్చజెప్పారు. కానీ బకాయిలు విడుదల కాకపోవడంతో తాజాగా సోమవారం నుంచి అన్ని కాలేజీలను బంద్ చేస్తున్నట్టు యాజమాన్యాలు నోటీసు ఇచ్చాయి. దీంతో ప్రభుత్వం వారిని చర్చలకు ఆహ్వానించింది. ఆదివారం మొదలైన చర్చలు సోమవారం రాత్రి వరకు కొనసాగాయి. తర్జనభర్జనలు, వాదోపవాదాల తర్వాత ఎట్టకేలకు చర్చలు ఫలప్రదంగా ముగిశాయి. అనంతరం మంత్రులు, యాజమాన్య సంఘాల ప్రతినిధులతో కలిసి భట్టి విక్రమార్క విలేకరులతో మాట్లాడారు.

**ఇది మాకెంతో ప్రాధాన్యతాంశం: డిప్యూటీ సీఎం**

ఫీజు రీయింబర్స్‌మెంట్ కాంగ్రెస్ ప్రభుత్వానికి అత్యధిక ప్రాధాన్యత

మిగతా 3వ పేజీలో ▶

## డిగ్రీ, పీజీ కాలేజీల అసంతృప్తి!

చర్చలపై ఇంజనీరింగ్ కాలేజీలు సంతృప్తి వ్యక్తం చేస్తే పీజీ, డిగ్రీ కాలేజీల యాజమాన్య ప్రతినిధులు మాత్రం అసంతృప్తితో ఉన్నట్టు సమాచారం. మీడియా సమావేశానికి కూడా వారు దూరంగా ఉన్నారు. తమ బకాయిల విషయంలో ప్రభుత్వం ఎలాంటి హామీ ఇవ్వలేదని, కాలేజీలు నడపాలా? సమ్మెకు వెళ్లాలా? అనే దానిపై మంగళవారం నిర్ణయం తీసుకుంటామని ఆయా కాలేజీల ప్రతినిధులు తెలిపారు. చర్చల్లో ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డితో పాటు విద్యాశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ‘ఫీజు’ చర్చలు సఫలం

▶ మొదటి పేజీ తరువాయి

కలిగిన అంశమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. పేద వర్గాల విద్యకు చేయూతనిచ్చే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చిందని, దీన్ని తాము కొనసాగిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం ఈ పథకాన్ని ఛిన్నాభిన్నం చేసిందని, బకాయిలు చెల్లించలేదని విమర్శించారు. వారు వారసత్వంగా ఇచ్చిన బకాయిలు తమకు భారంగా మారాయన్నారు. అయితే విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కాలేజీల యాజమాన్యాలతో సంప్రదింపులు జరిపామని, చర్చలు సానుకూలంగా ముగిసాయని తెలిపారు. ప్రభుత్వానికి సహకరించి సమ్మె విరమించిన ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలకు డిప్యూటీ సీఎం కృతజ్ఞతలు తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను హేతుబద్ధీకరించాలని ప్రభుత్వం భావిస్తోందని, దీన్ని పరిశీలించేందుకు ప్రత్యేకంగా ఓ కమిటీని వేస్తున్నట్టు ప్రకటించారు. ఇప్పటికే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించామని, త్వరలోనే ఆదేశాలు వెలువడతాయని వెల్లడించారు. హేతుబద్ధీకరణలో యాజమాన్యాలు, మేధావుల ఆలోచనలను పరిగణనలోకి తీసుకుంటామని చెప్పారు.

**BLATANT VIOLATION OF NORMS**

# GOVT TO CRACK WHIP ON PROFESSIONAL COLLEGES

## 90% of engineering colleges violated norms for mgmt quota seats: Officials

HANS NEWS SERVICE
HYDERABAD

WITH the managements of private colleges deciding to intensify their stir over the delay in clearing the institutions' fee reimbursement dues, the state government is readying to crack the whip against engineering, pharmacy and other professional colleges that have reportedly flouted the prescribed norms relating to management of the institutions and provision of quality education to students. The outcome of the annual Vigilance Commission report on the quality of education provided by all professional institutions would be taken into consideration to proceed against erring institutions. Top sources said that the CMO (Chief Minister's Office) has instructed the State Higher Education Department to collect the data pertaining to the institutions from the Vigilance Commission and serve notices to the managements which had been exposed for lapses in the management of the institutions as per the All India Council for Technical Education (AICTE) norms.

Continued on Page 7



Deputy CM Bhatti Vikramarka, Minister Sridhar Babu, Chief Secy Ramakrishna Rao and TGCHE chairman Balakishta Reddy at a meeting with the managements of private educational institutions in Hyderabad on Monday

# Pvt colleges call off strike as govt agrees to clear RTF dues

**Rs 600-cr dues will be released immediately: Bhatti**

HANS NEWS SERVICE
HYDERABAD

THE managements of private higher education colleges in Telangana called off their indefinite strike on Monday after the talks between the Federation of Associations of Telangana Higher Education Institutions (FATHI) and the state government ended on fruitful note. The colleges will reopen on Tuesday.

Briefing the media after a four-hour long meeting between the government and the association representatives, Deputy Chief Minister Mallu Bhatti Vikramarka announced that Rs 600 crore dues will be released immediately before Dasara festival and the remaining Rs 600 crore will be cleared in installments every month.

"It was the Congress government which first brought the fee reimbursement scheme. For us, the future of students is paramount. We decided to release Rs 600 crore immediately towards fee reimbursement. The remaining amount will be cleared soon," the Minister said.

Continued on Page 7

# Govt to crack whip on professional colleges

*Continued from P1*

Officials said that about 90 per cent of the engineering colleges were found to have violated the norms, mainly in respect of the allotment of the B category seats under the management quota. It was found that the top private engineering colleges in Hyderabad were auctioning the seats under the management quota at hefty prices. Some private medical colleges were caught red-handed for fleecing the students in the allotment of the seats under management quota.

Poor maintenance of labs, hiring unqualified or under-qualified teaching staff and collecting additional fees from the students under convenor quota were among the offences committed by many institutions. In line with the Vigilance Commission report, officials said that action will be taken against institutions providing education without basic infrastructure in the classrooms. Sources said that the government will proceed against the errant institutions soon after the details of the Vigilance Commission report are analyzed by the higher education wing authorities.

హైదరాబాద్ • మంగళవారం 16 సెప్టెంబరు 2025 ఆంధ్రజ్యోతి

# ఉన్నత విద్యా సంస్థలకు 600 కోట్లు!

(మొదటిపేజీ తరువాయి)

సీఎస్ రామకృష్ణారావు, ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఇతర ఉన్నతాధికారులు సమాఖ్య ప్రతినిధులతో మళ్లీ చర్చలు జరిపారు. సాయంత్రం భట్టి, శ్రీధర్‌బాబు, ఉత్తమ్ చర్చల్లో పాల్గొన్నారు. సీఎం పేర్కొన్నట్లుగా రూ.600 కోట్లు తక్షణమే విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు భట్టి ప్రకటించడంతో సమ్మె విరమిస్తామని యాజమాన్యాలు తెలిపాయి. అనంతరం మంత్రులు, సంఘాల ప్రతినిధులు మీడియా సమావేశంలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం భట్టి, చిత్రంలో మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్, సమాఖ్య ప్రతినిధులు

## విద్యార్థుల భవిష్యత్తే ముఖ్యం: భట్టి

ఫీజు రీయింబర్స్‌మెంట్ తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమైన అంశమని డిప్యూటీ సీఎం భట్టి చెప్పారు. బీఆర్ఎస్ సర్కారు గత పదేళ్లలో ఈ వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసిందని ఆరోపించారు. రూ.వేల కోట్ల బకాయిల భారాన్ని తమకు వారసత్వంగా ఇచ్చిందని విమర్శించారు. వారు విచ్ఛిన్నం చేసిన వ్యవస్థలను బాగుచేసుకుంటూ ముందుకు వెళ్తున్నామని చెప్పారు. కళాశాలల యాజమాన్యాలకు ఇప్పటికే అందించిన టోకెన్లకు సంబంధించి రూ.600 కోట్లు వెంటనే విడుదల చేయాలని, మిగతా బకాయిలు కూడా ప్రతినెలా చెల్లించేలా చూడాలని సీఎం నిర్ణయించినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఫీజు రీయింబర్స్‌మెంట్ హేతుబద్ధీకరణపై సలహాల కోసం ఓ కమిటీ వేయాలని సీఎస్‌కు ఆదేశాలు ఇచ్చినట్లు భట్టి చెప్పారు. మూడు రోజుల్లో అధికారులతో కమిటీని ప్రకటిస్తామన్నారు. ఇందులో సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో పాటు యాజమాన్యాల నుంచి కూడా కొందరిని సభ్యులుగా తీసుకుంటామని చెప్పారు. రీయింబర్స్‌మెంట్ సమస్య మళ్లీ ఉత్పన్నం కాకుండా, యాజమాన్యాలకు ఇబ్బంది లేకుండా కమిటీ సలహాలు ఇస్తుందని అన్నారు.

## ప్రైవేటు కాలేజీల ఆందోళనలకు సంపూర్ణ మద్దతు: రాంచందర్‌రావు

**» మాటలకు, చేతలకు పొంతన లేదు: ఈటల**

హైదరాబాద్, సెప్టెంబరు 15 (ఆంధ్రజ్యోతి): ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, విద్యా వ్యవస్థను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ మొత్తాన్ని విడుదల చేయాలని కోరుతూ ప్రైవేట్ కాలేజీలు చేస్తున్న ఆందోళనకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నుంచి ఒక్క పైసా కూడా రీయింబర్స్‌మెంటు బకాయిలు ఇవ్వలేదని, బకాయిలు భారీగా పెరిగిపోవడంతో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితులు ఏర్పడ్డాయని, కాలేజీలను తాత్కాలికంగా మూసివేయాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. కాగా, ప్రభుత్వ మాటలకు, చేతలకు పొంతన లేదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. హుజూరాబాద్‌లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రెండేళ్ల ఫీజులు బకాయి పెడితే.. ఈ సర్కారు ఇప్పటి వరకూ పైసా ఇవ్వలేదని మండిపడ్డారు.

## మా కష్టాలు అర్థం చేసుకున్నారు

మా కష్టాలు అర్థం చేసుకున్నారు. పాత ప్రభుత్వం పాపాలు నెత్తినపడ్డా కూడా.. ప్రభుత్వం మాపై దయ చూపింది. రూ.600 కోట్లు విడుదల చేస్తామన్నందుకు ధన్యవాదాలు. ప్రభుత్వ నిర్ణయంతో ప్రైవేటు కాలేజీల అధ్యాపకులు, సిబ్బంది కూడా దసరా పండగను సంతోషంగా జరుపుకొంటారు. సమ్మె విరమిస్తున్నాం. ప్రభుత్వానికి సహకరిస్తాం.

- రమేశ్‌బాబు, ప్రైవేటు కాలేజీల యాజమాన్యాల సమాఖ్య చైర్మన్

మంగళవారం | హైదరాబాద్
16.09.2025
www.v6velugu.com
ప్రభాత వెలుగు

సోమవారం ప్రజాభవన్‌లో ప్రైవేటు కాలేజీల మేనేజ్‌మెంట్లతో చర్చలు జరుపుతున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు



# ఫీజు బకాయిల రిలీజ్‌కు ఓకే

## వెంటనే రూ. 600 కోట్లు విడుదల చేసేందుకు ఒప్పుకున్న సర్కారు

## ప్రైవేట్ కాలేజీల మేనేజ్‌మెంట్లతో చర్చలు సఫలం

**బంద్ విరమిస్తున్నట్టు ఫతీ ప్రకటన.. నేటి నుంచి యథాతథంగా కాలేజీలు**

**మిగిలిన బకాయిలు ప్రతి నెలా కొంత విడుదల చేస్తం: డిప్యూటీ సీఎం భట్టి**

**ఫీజు రీయింబర్స్‌మెంట్ రేషనలైజేషన్‌పై కమిటీ వేస్తామని వెల్లడి**

హైదరాబాద్, వెలుగు: రాష్ట్రంలోని ప్రైవేట్ కాలేజీలకు వెంటనే రూ. 600 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేసేందుకు రాష్ట్ర సర్కారు ఒప్పుకున్నది. ప్రభుత్వంతో ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ప్రైవేట్ కాలేజీల మేనేజ్‌మెంట్లు జరిపిన చర్చలు సఫలమయ్యాయి. దీంతో రాష్ట్రంలో ప్రైవేట్ ప్రొఫెషనల్ కాలేజీల మేనేజ్‌మెంట్లు బంద్‌ను విరమించుకున్నట్టు ప్రకటించాయి. మంగళవారం నుంచి క్లాసులు యథాతథంగా కొనసాగనున్నాయి. సోమవారం ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు తదితరులు.. ప్రైవేటు కాలేజీల మేనేజ్‌మెంట్లతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్స్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఇన్‌స్టిట్యూషన్స్ (ఫతీ) ప్రతినిధులు మాట్లాడుతూ.. గత నాలుగేండ్లుగా రావాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను రిలీజ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. టోకెన్లు ఇచ్చిన డబ్బులు కూడా ఏండ్ల తరబడి పెండింగ్‌లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన సర్కారు.. త్వరతగతిన రూ.600 కోట్లను రిలీజ్ చేస్తామని హామీ ఇచ్చింది.

**స్టూడెంట్ల భవిష్యత్తుకు ప్రాధాన్యం : భట్టి**

విద్యార్థుల భవిష్యత్తుకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. పేద, మధ్యతరగతి విద్యార్థులపై ఆర్థిక భారం పడకుండా గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కీమ్‌ను తీసుకొచ్చిందని గుర్తు చేశారు.

మిగతా 4లో

## ఫీజు బకాయిల రిలీజ్‌కు ఓకే

(మూడో పేజీ తరువాయి)

"పదేండ్లు పాలించిన బీఆర్ఎస్ సర్కారు ఫీజు రీయింబర్స్‌మెంట్ వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసింది. కొన్నేండ్లుగా బకాయిలు చెల్లించకుండా ఆ భారాన్ని మాకు అప్పగించింది. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని టోకెన్లు ఇచ్చిన వాటిలో రూ.600 కోట్లు త్వరితగతిన విడుదల చేస్తాం" అని భట్టి పేర్కొన్నారు. మిగిలిన నిధులు కూడా ప్రతినెలా ఎంతో కొంత ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు. ఫీజు బకాయిలపై రెండు రోజులపాటు ప్రైవేటు కాలేజీల మేనేజ్‌మెంట్లతో చర్చలు జరిపామని తెలిపారు. సర్కారు ప్రతిపాదనలకు అంగీకరించి బంద్‌ను విరమించిన మేనేజ్‌మెంట్లకు భట్టి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను అందించేందుకు కృషి చేస్తుందని చెప్పారు. భవిష్యత్తులో ఫీజు రీయింబర్స్‌మెంట్ రేషనలైజేషన్‌పై మేనేజ్‌మెంట్లు పలు సూచనలు చేశారని, వారి విజ్ఞప్తి మేరకు అధికారులు, మేనేజ్‌మెంట్ల ప్రతినిధులతో రెండు, మూడు రోజుల్లో కమిటీ వేయనున్నట్లు వెల్లడించారు.

**ప్రభుత్వ ప్రకటనను స్వాగతిస్తున్నం: ఫతీ చైర్మన్ రమేశ్ బాబు**

మేనేజ్‌మెంట్ల బాధలను అర్థం చేసుకొని ప్రభుత్వం బకాయిల రిలీజ్ చేస్తామని ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని ఫతీ చైర్మన్ రమేశ్‌బాబు తెలిపారు. ప్రభుత్వం రూ.600 కోట్లు రిలీజ్ చేస్తామని చెప్పడం శుభసూచకమని, సర్కారు హామీతో బంద్‌ను విరమిస్తున్నట్టు ప్రకటించారు. ఈ చర్చల్లో సీఎస్ రామకృష్ణారావు, ఫైనాన్స్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్ బాలకిష్టారెడ్డి, కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఫతీ ప్రతినిధులు రవికుమార్, కృష్ణారావు, సునీల్ కుమార్, పరమేశ్వర్ రెడ్డి, నాగయ్య, అల్లాపూర్ శ్రీనివాస్, రాందాస్, సూర్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు



కళాశాలల ప్రతినిధులతో చర్చలు జరుపుతున్న భట్టి, ఉత్తమ్, శ్రీధర్‌బాబు

# కళాశాలల బంద్ విరమణ

## సర్కారుతో చర్చలు సఫలం

- వారంలో రూ.600 కోట్లు... దీపావళిలోపు మరో రూ.600 కోట్లు చెల్లించేందుకు ప్రభుత్వ అంగీకారం
- ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య ప్రతినిధుల వెల్లడి

ఈనాడు, హైదరాబాద్: ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలన్న డిమాండ్‌తో రాష్ట్రంలో సోమవారం నుంచి చేపట్టిన వృత్తివిద్యా కళాశాలల బంద్‌ను యాజమాన్యాలు విరమించుకున్నాయి. ప్రభుత్వంతో రెండో రోజు సోమవారం జరిగిన చర్చలు సఫలం కావడంతో మంగళవారం నుంచి కళాశాలలు యథాతథంగా నడవనున్నాయి. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు, అధికారులతో ఉన్నత విద్యాసంస్థల ...మిగతా 5లో



# కళాశాలల బంద్ విరమణ

(మొదటి పేజీ తరువాయి)

సమాఖ్య ప్రతినిధులు ఆదివారం అర్ధరాత్రి వరకు చర్చలు జరిపారు. సోమవారం సాయంత్రం 6.30 నుంచి 9.30 గంటల వరకు మరోసారి చర్చించారు. సోమవారం నాటి చర్చల్లో భట్టి, శ్రీధర్‌బాబులతో పాటు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, సమాఖ్య నేతలు రమేశ్, రవికుమార్, కృష్ణారావు, సునీల్‌కుమార్, అల్జాపూర్ శ్రీనివాస్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు. కొద్ది నెలల క్రితమే ఆర్థికశాఖ నుంచి పెండింగ్ బిల్లులకు సంబంధించి రూ.1,200 కోట్లకు టోకెన్లు ఇచ్చారు. వాటిలో రూ.600 కోట్లను వారంలో, మరో రూ.600 కోట్లను దీపావళిలోపు ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించిందని ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య ప్రతినిధులు తెలిపారు. చర్చలు సఫలమయ్యాయని, బంద్ విరమణకు సమాఖ్య అంగీకరించిందని ప్రభుత్వం సోమవారం రాత్రి ప్రకటించింది.

### రీయింబర్స్‌మెంట్‌ను ఛిన్నాభిన్నం చేశారు: భట్టి

గత భారాస ప్రభుత్వం దశాబ్ద కాలంపాటు ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను సక్రమంగా చెల్లించకుండా ఆ వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసిందని, బకాయిల భారాన్ని తమకు వారసత్వంగా మిగిల్చిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విమర్శించారు. చర్చలు ముగిసిన అనంతరం శ్రీధర్‌బాబు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి ఆయన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. గత ప్రభుత్వం మిగిల్చిన సమస్యలను ఒక్కోటి పరిష్కరించుకుంటూ వస్తున్నామన్నారు. అందులో భాగంగానే ప్రైవేటు కళాశాలల్లో చదువుకుంటున్న విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని... ఆర్థికంగా భారమైనా టోకెన్లకు సంబంధించి రూ.600 కోట్లను విడుదల చేయాలని నిర్ణయించామని తెలిపారు. మిగిలిన పెండింగ్ బిల్లులను ప్రతినెలా ఎంతో కొంత ఇవ్వాలని సర్కారు నిర్ణయించిందని, అందుకు రెండు రోజులపాటు చర్చలు జరిపామని పేర్కొన్నారు. బంద్ విరమణకు అంగీకరించిన సమాఖ్య ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. భవిష్యత్తులో బోధనా రుసుముల(ఫీజు) చెల్లింపులకు సంబంధించి కమిటీ ఏర్పాటు చేయాలని సమాఖ్య సూచించిందని, అందుకు ప్రభుత్వం అంగీకరించిందని భట్టి తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో హేతుబద్ధత కోసం కమిటీ వేయాలని సీఎస్‌కు ఆదేశాలు జారీ చేశామని, రెండు, మూడు రోజుల్లో ఉన్నతాధికారులు, కళాశాలల ప్రతినిధులతో కమిటీ వేస్తామని తెలిపారు.

### కష్టాలను అర్థం చేసుకున్న ప్రభుత్వం: రమేశ్, సమాఖ్య ఛైర్మన్

ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య ఛైర్మన్ ఎన్.రమేశ్ మాట్లాడుతూ పాత ప్రభుత్వం తన పాపాలను ఈ ప్రభుత్వంపై వేసినా, తమ కష్టాలను అర్థం చేసుకొని దసరాకు ముందు రూ.600 కోట్లు ఇచ్చేందుకు సర్కారు అంగీకరించినందుకు కృతజ్ఞతలను తెలుపుతున్నామన్నారు. మంగళవారం నుంచి కళాశాలల బంద్ విరమించుకుంటున్నామని తెలిపారు.

### ఉదయం సీఎంతో మంత్రుల చర్చలు

సోమవారం ఉదయం సీఎం రేవంత్‌రెడ్డితో భట్టి, శ్రీధర్‌బాబు సమావేశమై చర్చించారు. ఆదివారం రాత్రి సమాఖ్య ప్రతినిధులతో జరిగిన చర్చల వివరాలను ఆయనకు వివరించారు. రూ.1,200 కోట్లకు టోకెన్లు ఇచ్చినందున ఆ మొత్తాన్ని విడుదల చేయాలని కళాశాలలు పట్టుబడుతున్నాయని వారు తెలిపినట్లు సమాచారం. అందుకు సీఎం అంగీకరించడంతో సాయంత్రం సమాఖ్య ప్రతినిధులతో చర్చలు జరిపినట్లు తెలిసింది.

# కోర్సులు.. ొత్త దేశాలు

## సంప్రదాయ దేశాలకు పోటీగా కొత్త దేశాలు ఎంచుకుంటున్న భారతీయ విద్యార్థులు

ం ఎవరికి ఉండదు?
ఎన్నదీ కోట్లాదిమంది
నడా, యూకే, ఆస్ట్రేలి
టీలకు వెళ్లడం అనేది
మారుతోంది. సంప్ర
ారతీయ విద్యార్థులు
కుంటున్నారు.
ధ్య ఆసియాలోని కిర్గి
డియా, సప్లై చైన్ మేనే
సాంస్కృతిక అధ్యయ
లో అంటున్నారు మన
న పోటీ, అమెరికాలో
ధానాలు; ఆస్ట్రేలియా,
పెరుగుతున్న వ్యతిరే
కావడం; పలు ఇతర
గుతుండడం.. వీటన్నిం
ల కోసం కొత్త దేశాల

### సరికొత్త గమ్యస్థానాలు

- మాల్టా, పోలాండ్, లాత్వియా, సైప్రస్ వంటి చిన్న యూరోపియన్ దేశాలు వివిధ ప్రోగ్రామ్స్‌లో భారతీయులు సహా విదేశీయులకు సులభంగా ప్రవేశం కల్పిస్తున్నాయి. అలా అక్కడ చదివిన గ్రాడ్యుయేట్లు ఉద్యోగాలు, అధునాతన డిగ్రీల కోసం ఫ్రాన్స్, జర్మనీ, యూకే, మధ్యప్రాచ్యాలకు వెళ్తున్నారు.
- రొమేనియా, బల్గేరియా, హంగేరీలలోని భారతీయ ఇంజనీరింగ్ విద్యార్థులు చౌకైన స్థానిక ప్రోగ్రామ్స్‌లో చేరుతున్నారు. కానీ చాలామంది అధిక జీతాలు, అంతర్జాతీయ ఎక్స్‌పోజర్ కోసం జర్మనీ, నెదర్లాండ్స్, స్కాం డినేవియాకు మారుతున్నారు.
- అలాగే బంగ్లాదేశ్, ఉజ్బెకిస్తాన్‌లలో ఎంబీ బీఎస్ చేసినవాళ్లు.. ఎక్కువ జీతాల కోసం మధ్య ప్రాచ్యదేశాలకు మరలుతున్నారు.

## ట్రెండింగ్ కోర్సులు ఎక్కడంటే..

### లైటింగ్, లైట్ డిజైన్
ఆర్కిటెక్చరల్, వేడుకల కోసం వేదికలు, నగరాల్లోని భవంతుల్లో లైటింగ్ కోసం కళాత్మకతను సాంకేతికతతో జోడించేలా శిక్షణ పొందడం.
**కేంద్రాలు:** మిలాన్ (ఇటలీ), బిల్‌బావ్ (స్పెయిన్), స్టాక్‌హోం (స్వీడన్).

### మ్యూజిక్ థెరపీ
భావోద్వేగ, ఆలోచన, శారీరక స్వస్థత కోసం సంగీతాన్ని వైద్య సాధనంగా ఉపయోగించడం.
**కేంద్రాలు:** లిమెరిక్ (ఐర్లాండ్), నెదర్లాండ్స్.

### క్రూజ్ లైన్ నిర్వహణ
ప్రపంచ క్రూజ్ పరిశ్రమ కోసం రూపొందించిన ప్రత్యేక ఆతిథ్య, కార్య కలాపాలకు సంబంధించిన విద్యా కార్యక్రమాలు.
**కేంద్రాలు:** స్పెయిన్, స్విట్జర్లాండ్

### మాలిక్యులర్ గ్యాస్ట్రోనమీ
నురగ (ఫోమ్), జెల్స్ తదితరాలతో రుచులు, భోజన అనుభవాలను మార్చడానికి శాస్త్రాన్ని ఉపయోగించడం.
**కేంద్రాలు:** స్పెయిన్, జపాన్, నెదర్లాండ్స్

### గేమ్ డిజైనింగ్
వీడియో గేమ్స్‌ను సృష్టించడం, అభివృద్ధి, తయారీ; **కేంద్రాలు:** ఫిన్లాండ్

### గ్రీన్ సప్లై చైన్
పర్యావరణ అనుకూల, సమర్థవంతమైన, తక్కువ కర్బన ఉద్గారాలున్న రవాణా వ్యవస్థల రూపకల్పన
**కేంద్రాలు:** స్వీడన్, డెన్మార్క్, నెదర్లాండ్స్

### హ్యుమానిటేరియన్ లాజిస్టిక్స్
విపత్తుల నుంచి ఉపశమనం, సహాయం, పంపిణీ, సంక్షోభ సమయంలో ప్రతిస్పందన కోసం సరఫరా వ్యవస్థల నిర్వహణ
**కేంద్రాలు:** ఫిన్లాండ్, బెల్జియం, స్విట్జర్లాండ్, దక్షిణాఫ్రికా



సాక్షి, స్పెషల్ డెస్క్

### సరఫరాను మించిన డిమాండ్

ఈ ఏడాది 22 లక్షలకు పైగా నీట్ అభ్యర్థులు.. భారత్‌లో కేవలం 1.18 లక్షల ఎంబీబీఎస్ సీట్ల కోసం పోటీ పడ్డారు. అంటే అంతరం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. అందుకే విద్యార్థులు సంప్రదాయేతర దేశాలవైపు చూస్తున్నారు.

### చౌకైన ఎంపిక

భారత్‌లోని ప్రైవేట్ కళాశాలలతో పోలిస్తే 'చాలా తక్కువ ఖర్చు'తో.. ఎంబీబీఎస్ విద్యార్థులను తూర్పు యూరప్, మధ్య ఆసియా దేశాలు ఆకర్షిస్తున్నాయి. ఉజ్బెకిస్తాన్ ఒక్కటే 6వేలకుపైగా విద్యార్థులకు ఆతిథ్యం ఇస్తోంది. విజయవాడ, వరంగల్, తిరుపతి వంటి ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల నుంచి ఇప్పుడు విదేశాలకు వెళ్లే విద్యార్థుల సంఖ్య పెరుగుతోందని ఏజెన్సీలు చెబుతున్నాయి.

### ఖర్చు ఎంతంటే?

**భారత్ (ప్రైవేట్‌లో ఎంబీబీఎస్):** పూర్తి డిగ్రీకి రూ.1 కోటికిపైగా

**ఉజ్బెకిస్తాన్/రష్యా/ఫిలిప్పీన్స్:** పూర్తి ఎంబీబీఎస్‌కు రూ.15-35 లక్షలు

**పోలండ్/చెక్ రిపబ్లిక్:** ఏడాదికి రూ.9.5-17.5 లక్షలు (ట్యూషన్+జీవన వ్యయం)

**జర్మనీ (ప్రభుత్వ విశ్వవిద్యాలయం):** సంవత్సరానికి రూ.30.000

### సంప్రదాయ దేశాలకు భారత్ నుంచి ఎంత మంది విద్యార్థులు వెళ్లారంటే..

| దేశం | 2023 | 2024 |
|---|---|---|
| యూఎస్ఏ | 2,34,473 | 2,04,058 |
| కెనడా | 2,33,532 | 1,37,608 |
| యూకే | 1,36,921 | 98,890 |
| ఆస్ట్రేలియా | 78,093 | 68,572 |



### 2024లో విదేశాలకు వెళ్లిన భారతీయ విద్యార్థుల

| | | | |
|---|---|---|---|
| బంగ్లాదేశ్ | 29,232 | మలేసియా | 4,390 |
| కిర్గిస్తాన్ | 11,875 | ఇటలీ | 3,965 |
| కజకిస్తాన్ | 11,638 | సైప్రస్ | 3,162 |
| ఐర్లాండ్ | 10,438 | మారిషస్ | 2,146 |
| ఉజ్బెకిస్తాన్ | 9,915 | వియత్నాం | 811 |
| జార్జియా | 9,720 | ఆస్ట్రియా | 719 |
| ఫిలిప్పీన్స్ | 8,101 | హంగేరీ | 465 |

(ఆధారం: కేంద్ర విద్యాశాఖ)

ఆంధ్రజ్యోతి

హైదరాబాద్ • బుధవారం 17 సెప్టెంబరు 2025

# విద్యాభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్!

- సమీకృత గురుకులాలకు రూ.21 వేల కోట్లు
- ఉన్నత స్థాయి, టెక్నికల్, డిజిటల్ విద్య కోసం మరో రూ.9 వేల కోట్లు అవసరం
- మొత్తం రూ.30 వేల కోట్ల రుణాలకు సర్కారు ప్లాన్
- దీనికోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు నిర్ణయం
- ఈ రుణాలు ఎఫ్ఆర్‌బీఎం పరిధిలోకి రాకుండా ఏర్పాట్లు
- కార్పొరేషన్‌కు కేంద్రం ఆమోదిస్తే అసెంబ్లీలో బిల్లు



హైదరాబాద్, సెప్టెంబరు 16 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో విద్యావ్యవస్థ బలోపేతంపై దృష్టిపెట్టిన ప్రభుత్వం.. అందుకు అవసరమైన నిధుల సమీకరణ కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రాథమికంగా నిర్ణయం తీసుకుంది. ఆ నిధులతో అంగన్‌వాడీల (ప్రీ-ప్రైమరీ) నుంచి ఉన్నత, సాంకేతిక విద్య వరకు ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యను అందించే దిశగా చర్యలు చేపడుతోంది. రాష్ట్రంలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా సమీకృత గురుకులాల కోసం రూ.21 వేల కోట్లు, ఉన్నత, సాంకేతిక, డిజిటల్ విద్య కోసం రూ.9 వేల కోట్లు కలిపి రూ.30వేల కోట్ల వరకు నిధులు అవసరమని తేల్చింది. ఈ నిధుల సేకరణ కోసం, ఆ రుణాలు ఎఫ్ఆర్‌బీఎం పరిధిలోకి రాకుండా ఉండటం కోసం 'ప్రత్యేక కార్పొరేషన్' ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. దీనిపై అధికారులు ఇప్పటికే కసరత్తు మొదలుపెట్టారు. కార్పొరేషన్ ఏర్పాటుకు ఉన్న నియమ, నిబంధనలు, రాబడి, ఖర్చు, తిరిగి చెల్లింపులు ఎలా ఉంటాయనే వివరాలతో కేంద్రానికి ప్రతిపాదనలు సమర్పించి.. ఆమోదం రాగానే కార్పొరేషన్ ఏర్పాటు చేయనున్నట్టు తెలిసింది. కార్పొరేషన్‌కు చట్టబద్ధత కల్పించేందుకు అసెంబ్లీలో బిల్లు పెట్టి, ఆమోదించాలని భావిస్తున్నట్టు సమాచారం.

## ఆ భూములన్నీ కొత్త కార్పొరేషన్‌కు బదిలీ..

కొత్తగా కార్పొరేషన్ ఏర్పాటుచేసి, రుణాలు సేకరించాలంటే.. దాని కింద ఉన్న భూములు, ఆదాయ మార్గాలను కూడా చూపించాల్సి ఉంటుంది. ఇందుకోసం ప్రస్తుతం సమీకృత గురుకులాల కోసం సేకరిస్తున్న భూములన్నింటినీ కార్పొరేషన్ భూములుగా చూపించనున్నారు. ఒక్కో గురుకులం కోసం 20-25 ఎకరాలను సేకరిస్తున్నారు. ఆ భూములను ప్రత్యేక కార్పొరేషన్ ఆస్తిగా మార్చి, రుణాల కోసం తనఖా పెడతారు. ఈ రుణాలను తిరిగి చెల్లించే అంశంలో పక్కాగా వ్యవహరించాలని, నిపుణుల సలహాలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. సమీకృత గురుకులాలు, ప్రభుత్వ కాలేజీల ఉన్నతీకరణతో పేద పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుందని భావిస్తోంది. ఇటీవల ఢిల్లీ పర్యటన సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. ఈ అంశాలన్నీ వివరించారని, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు అనుమతించాలని కోరినట్టు తెలిసింది.

## గత ప్రభుత్వంలో ఆస్పత్రుల కోసం కార్పొరేషన్..

భారీ నిర్మాణాలు, ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలకు రుణాల కోసం ప్రభుత్వాలు ప్రత్యేక కార్పొరేషన్లను ఏర్పాటు చేయడం సాధారణమే. గత బీఆర్ఎస్ ప్రభుత్వం టిమ్స్ ఆస్పత్రులు, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం, నిమ్స్ విస్తరణ కోసం 'సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ కార్పొరేషన్'ను ఏర్పాటు చేసింది. అదే తరహాలో రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి కార్పొరేషన్ ఏర్పాటు చేయనుంది. సమీకృత గురుకులాల నిర్మాణం, టీచర్లకు శిక్షణ, పాఠశాల, ఉన్నత విద్యలో మౌలిక సదుపాయాల కోసం ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు (ఏడీబీ), ఆసియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు (ఏఐఐబీ)ల నుంచి రూ.15,396 కోట్లను రుణంగా తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. వీటితో పాటు ఇతర బ్యాంకుల నుంచి కూడా కొంతమొత్తంలో రుణాల సేకరణకు ఆలోచన చేస్తున్నట్టు తెలిసింది.

బుధవారం । 17 । సెప్టెంబర్ । 2025
హైదరాబాద్ । www.sakshi.com

# స్థానికత వర్తింపజేయడం లేదు

## సుప్రీంకోర్టులో పిటిషన్

సాక్షి, న్యూఢిల్లీ: తెలంగాణ స్థానికతకు సంబంధించిన కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. వైద్య విద్య ప్రవేశాల్లో స్థానిక కోటాకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పు ప్రయోజనాన్ని తెలంగాణ ప్రభుత్వం కేవలం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకే వర్తింపజేస్తూ, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు అన్యాయం చేస్తోందని పేర్కొంటూ సుప్రీంకోర్టులో ఒక పిటిషన్ దాఖలైంది. మంగళవారం సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ కె.వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ముందు పిటిషనర్ తరపు న్యాయవాది ఈ విషయం ప్రస్తావించారు. కేసును శుక్రవారం విచారణ జాబితాలో చేర్చాలని అభ్యర్థించారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది హాజరయ్యేలా చూడాలని సీజేఐ ఆదేశించారు.

**అసలేంటీ వివాదం?:** ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో 'స్థానిక అభ్యర్థి' కోటాకు అర్హత సాధించాలంటే ఒక అభ్యర్థి తప్పనిసరిగా తెలంగాణలో వరుసగా 4 సంవత్సరాలు చదివి ఉండాలన్న 2017 నిబంధనలను సుప్రీంకోర్టు సెప్టెంబర్ 1న సమర్థించింది. అయితే రాష్ట్రం వెలుపల పనిచేసే అఖిల భారత సర్వీసులు లేదా ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగుల పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం సూచించిన సవరణను సుప్రీంకోర్టు అంగీకరించింది. దీని ప్రకారం బదిలీపై రాష్ట్రం వెలుపల పనిచేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు, తెలంగాణ కేడర్‌కు చెందిన అఖిల భారత సర్వీసుల అధికారులు రాష్ట్రం వెలుపల పనిచేస్తున్నప్పుడు వా[illegible] పిల్లలకు మినహాయింపు లభించింది. అయితే కేంద్ర ప్రభుత్వ ఉద[illegible]ల పిల్లలకు వర్తింపచేయడం లేదని పిటిషనర్ పేర్కొన్నారు.

# 'స్థానికత'పై వివరణ ఇవ్వండి

## కాళోజీ వర్సిటీకి హైకోర్టు ఆదేశం



సాక్షి, హైదరాబాద్: ఎంబీబీఎస్, బీడీఎస్ అడ్మిషన్లలో 'స్థానికత' నిబంధనలపై వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయాన్ని హైకోర్టు ఆదేశించింది. 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని సూచించింది. తదుపరి విచారణను బుధవారానికి వాయిదా వేసింది. తెలంగాణకు చెందిన తనకు స్థానిక కోటాలో సీటు నిరాకరించడాన్ని సవాల్ చేస్తూ నీట్ ర్యాంకర్ శశికిరణ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ మొహియుద్దీన్ ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. 'శశికిరణ్ తల్లిదండ్రులు తెలంగాణలోనే ఉద్యోగం చేస్తున్నారు. ఒకటో తరగతి నుంచి 8 వరకు ఇక్కడే చదివిన అతను.. 9, 10, ఇంటర్ ఏపీలోని కోరుకొండ (ఆంధ్రప్రదేశ్) సైనిక్ స్కూల్‌లో చదివాడు. అయినా శశికిరణ్‌కు స్థానిక కోటాలో సీటు ఇచ్చేందుకు వర్సిటీ నిరాకరించింది. ఇది ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం–2014లోని సెక్షన్ 95కు విరుద్ధం' అని నివేదించారు. వర్సిటీ నుంచి వివరాలు తెలుసుకుని చెప్పేందుకు సమయం కావాలని స్టాండింగ్ కౌన్సిల్ కోరడంతో ధర్మాసనం విచారణ వాయిదా వేసింది. తెలంగాణ వారు అయి ఉండి, కేంద్ర సర్వీస్‌లో భాగంగా మరోచోట ఉద్యోగం చేస్తున్న వారి పిల్లలకు స్థానిక కోటా సీటు నిరాకరించడాన్ని సవాల్ చేస్తూ మరో విద్యార్థి ఎం.సిద్ధార్థ పిటిషన్ దాఖలు చేశారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలు, పిటిషనర్ వద్ద ఉన్న డాక్యుమెంట్లను పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని వర్సిటీని ధర్మాసనం ఆదేశించింది.

# 22 నుంచి బీ ఫార్మసీ కౌన్సెలింగ్

సాక్షి, హైదరాబాద్: బీ ఫార్మసీ, ఫార్మా డీ కోర్సుల్లో ప్రవేశానికి ఈనెల 22 నుంచి కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్టు సాంకేతిక విద్య కమిషనర్ ఎ.దేవసేన ఒక ప్రకటనలో తెలిపారు. 22, 23 తేదీల్లో ఆప్షన్లు ఇవ్వొచ్చని, 25వ తేదీన సీట్ల కేటాయింపు ఉంటుందని తెలిపారు. సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 26లోగా రిపోర్టు చేయాలని సూచించారు.




# ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్లానింగ్ ఎలా?

- కమిటీ ముందుంచాల్సిన మార్గదర్శకాలేంటి.. ఎవరికి ఏ బాధ్యత అప్పగించాలి?
- కాలేజీల వారీగా డేటా సేకరణ.. విద్యార్థుల ఖాతాల్లోకి వేయడంపై తర్జనభర్జన
- ప్రత్యేక బ్యాంక్ ఖాతా సాధ్యమేనా.. ఫీజు రీయింబర్స్‌మెంట్ హేతుబద్ధీకరణపై కసరత్తు

సాక్షి, హైదరాబాద్: ఫీజు రీయింబర్స్‌మెంట్ హేతుబద్ధీకరణపై ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. ఈ దిశగా ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. సంక్షేమ, విద్యాశాఖ అధికారులతోపాటు కాలేజీ యాజమాన్య ప్రతినిధులను ఇందులో చేర్చాలని నిర్ణయించింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హేతుబద్ధీకరణపై దృష్టి పెట్టారు. విద్యాశాఖ అధికారులతో ఆయన సంప్రదింపులు చేపట్టారు. రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.8 వేల కోట్ల మేర పేరుకుపోయాయి. ఇక నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు కొత్త మార్గదర్శకాలు ఉండాలని ప్రభుత్వం భావిస్తోంది.

**డేటా సేకరణ**

ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై సమగ్ర సమాచారం సేకరించాలని ముఖ్యమంత్రి కార్యాలయం విద్య, సంక్షేమ శాఖలను ఆదేశించింది. దీంతో పాటే కాలేజీల నాణ్యత ప్రమాణాలపైనా నివేదిక కోరుతోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ పొందే కాలేజీల్లో హాజరు శాతం ఎలా ఉంది? కొన్నేళ్లుగా ఆయా కాలేజీల్లో ఫలితాలు ఎలా ఉన్నాయి? ఎంతమంది ఉద్యోగాలు పొందారు? ఆ కాలేజీలు ఎన్నిసార్లు జాతీయ, అంతర్జాతీయ ర్యాంకులు పొందాయి? ఇలాంటి అనేక వివరాలను ప్రభుత్వం కోరినట్టు తెలిసింది. నాణ్యత లేని కాలేజీలను దృష్టిలో ఉంచుకొని మార్గదర్శకాలు రూపొందించే అవకాశం ఉందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. కాలేజీలో కనీస స్థాయి ప్రమాణాలు, విద్యార్థుల హాజరు, ఉద్యోగ అవకాశాలను కొలమానంగా తీసుకునే వీలుంది. దీంతో పాటు యూజీసీ, ఏఐసీటీఈ నిబంధనల ప్రకారం ఫ్యాకల్టీ, లేబొరేటరీలు ఉన్న కాలేజీలకు మాత్రమే ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తిస్తుందనే నిబంధన తీసుకొచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్టు సమాచారం.

## నేరుగా ఇస్తే సమస్యలేంటి?

విద్యార్థికి వారి బ్యాంకు ఖాతాలోనే ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తే వచ్చే సమస్యలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధికారుల ద్వారా వాకబు చేసినట్టు తెలిసింది. దీనిపై విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రుల నుంచి వ్యతిరేకత వస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతుంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ రావడం ఆలస్యమైతే, కాలేజీల నుంచి విద్యార్థులకు ఒత్తిడి పెరుగుతుందనే భావన విద్యార్థి వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి. ఖాతాల్లో డబ్బులు వేసినా, అవి వాడుకుంటే సమస్యలు వస్తాయనే ఆలోచన కొంతమంది అధికారులు వ్యక్తం చేస్తున్నారు. కాలేజీ యాజమాన్యాలు మాత్రం ప్రత్యేక బ్యాంకు ఖాతా పెట్టాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని, కాలేజీ నిర్వహణ వ్యయాన్ని ఈ ఖాతాలో ఉంచాలన్న ప్రతిపాదన తీసుకొచ్చాయి. దీనికి బ్యాంకులు ఏమేర ముందుకొస్తాయనేది ఉన్నతాధికారులు పరిశీలించే పనిలో ఉన్నారు.

నమస్తే తెలంగాణ హైదరాబాద్, బుధవారం 17 సెప్టెంబర్ 2025

# రీయింబర్స్‌మెంట్ 50% ఎగ్గొట్టుడే!

## కాలేజీలో ఒక కోర్సులో ఎన్ని సీట్లున్నా 240 సీట్లకే ఫీజు రీయింబర్స్

- ఆర్థిక భారాన్ని తగ్గించుకునే ఎత్తుగడ
- మిగతా వారు ఫీజులు చెల్లించాల్సిందే
- త్వరలోనే కమిటీని వేయనున్న సర్కార్
- వచ్చే విద్యాసంవత్సరం నుంచే అమలు

హైదరాబాద్, సెప్టెంబర్ 16 (నమస్తే తెలంగాణ): ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి కాంగ్రెస్ సర్కార్ తూట్లు పొడిచేందుకు సిద్ధమైంది. ఈ పథకంలో కోత పెట్టేందుకు నిర్ణయించినట్టు తెలిసింది. ఒక కోర్సులో ఎన్ని సీట్లున్నా 240 సీట్లకే ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వాలన్న నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. మిగతా సీట్లలో చేరిన వారు సొంతంగా ఫీజులను చెల్లించాల్సి ఉంటుంది. దీంతో ఒక కాలేజీలో ఏ క్యాటగిరీ, బీ క్యాటగిరీ సీట్లుండగా, తాజాగా మరో కొత్త క్యాటగిరీ పుట్టుకు రానున్నది. వచ్చే విద్యాసంవత్సరం నుంచే ఈ విధానం అమల్లోకి తేవాలని భావించింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలులో రేషనలైజేషన్ అమలు చేస్తామని సోమవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. ఆ రేషనలైజేషన్ అంతరార్థం ఇదేనని కాలేజీల యాజమాన్యాలూ పేర్కొంటున్నాయి. ఈ విధానంతో సర్కారుపై పడే ఫీజు రీయింబర్స్‌మెంట్ భారం 50% తగ్గుతుందని అంచనా. ఇప్పటివరకు ఏటా రూ.2,400 కోట్ల 10వ పేజీలో

# రీయింబర్స్‌మెంట్ 50% ఎగ్గొట్టుడే!

మొదటిపేజీ తరువాయి...

భారం సర్కారుపై పడుతుండగా, ఈ విధానంతో భారం రూ.1,200 కోట్లకు తగ్గనుందని తెలిసింది. మొత్తం ఫీజు రీయింబర్స్‌మెంట్ భారం నుంచి బయట పడేందుకే ఈ విధానాన్ని సర్కారు ముందుకు తెచ్చిందని కాలేజీల యజమాన్యాలు చెప్తున్నాయి.

### నూతన విధానం అమలు ఇలా?

- హైదరాబాద్ నడిబొడ్డున ఓ ఇంజినీరింగ్ కాలేజీలో సీఎస్ఈ కోర్సులో 1,350 సీట్లున్నాయి. ప్రస్తుతం మొత్తం సీట్లకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సర్కారే చెల్లిస్తున్నది. నూతన విధానం అమల్లోకి వస్తే సీఎస్ఈలో 240 సీట్లకే ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తుంది. మిగతా 1,110 సీట్లకు వర్తించదు. ఈ కోర్సుల్లో చేరిన వారే మొత్తం ఫీజులను ఆ కళాశాలకు చెల్లించాలి.
- ఔటర్‌రింగ్‌రోడ్డు సమీపంలోని మరో కాలేజీలో కన్వీనర్ కోటాలో 1,100 సీట్లున్నాయి. ఈ కాలేజీలోనూ 240 సీట్లకే ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తారు. మిగతా 860 సీట్లల్లో చేరిన విద్యార్థులే ఫీజులు సొంతంగా చెల్లించాలి.

### సీఎస్ చైర్మన్‌గా కమిటీ

ఫీజు రీయింబర్స్‌మెంట్ రేషనలైజేషన్ కోసం సర్కారు ఈ వారంలోనే ఓ కమిటీని వేయనున్నది. ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, విద్యాశాఖ సెక్రటరీ, సాంకేతిక విద్య కమిషనర్, ఆరుగురు కళాశాలల ప్రతినిధులతో ఈ కమిటీ వేయనున్నట్టు సమాచారం. ఈ కమిటీ సమగ్రంగా అధ్యయనం చేసి విద్యాసంస్కరణల క్యాబినెట్ సబ్ కమిటీకి, ప్రభుత్వానికి నివేదికను అందజేస్తుంది. దీనిని సర్కారు ఆమోదిస్తే కొత్త ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలులోకి వస్తుంది. అంతా అనుకున్నట్టు జరిగితే వచ్చే విద్యాసంవత్సరం నుంచే ఈ నూతన పద్ధతిని అమలు చేయాలన్న యోచనలో సర్కారు వర్గాలున్నాయి.

### రూ.600 కోట్లు పంచేదెట్ల?

రాష్ట్రంలోని ప్రొఫెషనల్ కాలేజీలకు సర్కారు ఇస్తామన్న రూ.600 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ఎలా పంపిణీ చేయాలన్న ప్రశ్న తలెత్తింది. ఇది అంతిమంగా పంపకాల పంచాయితీకి దారితీసింది. రూ.200 కోట్లు తమకే ఇవ్వాలని ప్రైవేట్ డిగ్రీ కాలేజీల యాజమాన్యాలు అంటున్నాయి. ప్రధాన వాటా తమకే కేటాయించాలని ఇంజినీరింగ్, ఫార్మసీ కాలేజీల యాజమాన్యాలు కోరుతున్నాయి. తమ సంగతేమిటని బీఈడీ, నర్సింగ్ కాలేజీల యాజమాన్యాలు ప్రశ్నిస్తున్నాయి. రాష్ట్రంలోని అన్ని కాలేజీలకు సమానంగా పంచితే ఒక్కో కాలేజీకి రూ.5-7 లక్షలు మాత్రమే వచ్చే అవకాశం ఉన్నది. ఇదిలా ఉంటే కొన్ని కాలేజీలు ఎక్కువ మొత్తం కైవసం చేసుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్టుగా ప్రచారం జరుగుతున్నది. ఈ విషయం తెలిసిన మరికొన్ని కాలేజీల యాజమాన్యాలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నాయి. ఇంత మాత్రం దానికేనా? ఇందుకోసమేనా? బంద్‌కు పిలుపునిచ్చింది అంటూ ఓ ప్రైవేట్ కాలేజీ కరస్పాండెంట్ తన అసంతృప్తిని వ్యక్తంచేశారు. నిరవధిక బంద్ విరమించకుండా ఉండాల్సిందని ఆయనఅభిప్రాయపడ్డారు.

ప్రభాత
వెలుగు
బుధవారం | హైదరాబాద్
17.09.2025
www.v6velugu.com

## ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తున్నా..

# అదనంగా వసూలు!

**విద్యార్థుల నుంచే పైసలు గుంజుతున్న కాలేజీలు**

**ఫీజు రీయింబర్స్ విధానం మార్చాలని భావిస్తున్న సర్కారు**

**ఇకపై స్టూడెంట్లు, పేరెంట్స్ అకౌంట్లలోనే జమ చేయాలని యోచన**

**ఇప్పటికే కేంద్రం నుంచి వచ్చే నిధులు ఎస్సీ విద్యార్థుల ఖాతాల్లో జమ**



**హైదరాబాద్, వెలుగు:**

ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపుల విధానంలో మార్పులు తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నది. కాలేజీ యాజమాన్యాలకు ప్రతి ఏటా రీయింబర్స్‌మెంట్ కింద వేల కోట్ల రూపాయలు చెల్లిస్తున్నా.. విద్యార్థుల నుంచి అదనంగా ఫీజులు వసూలు చేస్తున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. పైగా సర్టిఫికెట్లు ఇచ్చే విషయంలో విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి.

మిగతా 5లో

## ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తున్నా..

# అదనంగా వసూలు!

(మొదటి పేజీ తరువాయి)

అందుకే ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకున్న సర్కారు.. ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపుల విధానంలో మార్పులు తీసుకురావాలని భావిస్తున్నది. ఇకపై ఫీజు రీయింబర్స్ మెంట్ కింద కాలేజీ యజమాన్యాలకు చెల్లిస్తున్న మొత్తం వారికి కాకుండా విద్యార్థులు, పేరెంట్స్ ఖాతాలకు జమ చేసే విధానంపై ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది. గతంలో ఏపీ ప్రభుత్వం ఈ విధానాన్ని అమలు చేసింది. కేంద్ర ప్రభుత్వం కూడా ఇప్పటికే ఎస్సీ విద్యార్థులకు స్కాలర్ షిప్, రీయింబర్స్‌మెంట్ నిధులను నేరుగా వారి అకౌంట్లలోనే జమ చేస్తోంది. దీంతో రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులనుకూడా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖల నుంచి స్టూడెంట్లు, వారి పేరెంట్స్ ఖాతాల్లోకి జమ చేయడంలో సాధ్యసాధ్యాలను సర్కారు స్టడీ చేస్తోంది. అయితే ఈ విధానంలో లోటుపాట్లు ఏముంటాయి? విద్యార్థులకు మేలు జరుగుతుందా? అనే అంశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించింది.

**అదనపు వసూళ్లతో సర్కారుకు చెడ్డపేరు**

ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్నత విద్య చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను నేరుగా కాలేజీల యాజమాన్యాలకు చెల్లిస్తోంది. ప్రతి ఏడాది దాదాపు రూ.4 వేల కోట్ల దాకా అవుతోంది. అయితే ఈ విధానం వల్ల అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ప్రభుత్వం నుంచి రీయింబర్స్‌మెంట్ వచ్చినా, కాలేజీలు అదనపు ఫీజుల పేరిట విద్యార్థుల నుంచి కొంత మొత్తం వసూలు చేస్తున్నాయనే ఆరోపణలు ఎక్కువయ్యాయి. కొన్నిసార్లు ముందే విద్యార్థుల నుంచి వసూలు చేసి, ప్రభుత్వం నుంచి వచ్చిన తరువాత తిరిగి ఇస్తామని చెబుతున్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాల ద్వారా ప్రభుత్వం దృష్టికి వచ్చింది. సర్టిఫికెట్ల సమయంలో, పరీక్షల టైంలో విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తూ ఫీజులు గుంజుతున్నరని తేలింది. దీంతో ఒకవైపు ప్రభుత్వం రీయింబర్స్ మెంట్ ఇస్తున్నా.. మరోవైపు విద్యార్థుల నుంచి అదనంగా వసూలు చేస్తూ చెడ్డపేరు తెస్తున్నారని ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేయాలని సర్కార్ నిర్ణయించింది. ఈ సమస్యకు పరిష్కారంగా, ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని నేరుగా విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసే విషయాన్ని పరిశీలిస్తోంది.



**ఇన్‌స్టాల్‌మెంట్స్‌లా ఇవ్వడంపైనా ఫోకస్..**

**కేంద్ర ప్రభుత్వం పోస్ట్-మెట్రిక్ స్కాలర్‌షిప్ పథకం కింద ఎస్సీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ అందిస్తోంది. ఈ పథకం కింద, కేంద్ర ప్రభుత్వం తన వాటా 60% నిధులను నేరుగా విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లోకి జమ చేస్తోంది. మిగిలిన వాటా 40% నిధులను రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తున్నాయి. గతంలో కేంద్రం తన వాటాను రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా పంపించేది. ఇదే మాదిరిగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇచ్చే బీసీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని కూడా నేరుగా వారి అకౌంట్లలోనే జమ చేయాలని యోచిస్తోంది. దీంతో కాలేజీల అదనపు ఫీజు వసూళ్లకు అవకాశం ఉండదు. ఒకవేళ కాలేజీలు అదనపు ఫీజులు వసూలు చేయాలని చూస్తే, విద్యార్థులు నిలదీసే అవకాశం ఉంటుందని భావిస్తోంది. అయితే, ఒకేసారి కాకుండా, మూడు లేదా నాలుగు విడతల్లో (క్వార్టర్ల వారీగా) రీయింబర్స్ మెంట్ ను చెల్లించే విషయాన్ని కూడా ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది.**

వార్త, హైదరాబాద్, గురువారం 18, సెప్టెంబరు 2025

## దేశానికి దిక్సూచిలా

# కొత్త విద్యావిధానం

### భాష, జ్ఞానం, నైపుణ్యం, క్రీడల మేళవింపు

### విజన్ డాక్యుమెంట్ 2047లో కొత్త విధానానికి ప్రత్యేక అధ్యాయం: సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు17:** క్షేత్ర స్థాయి పరిస్థితులు, అధ్యయనం, భవిష్యత్ అవసరాలకు తగినట్లు రూపొందించే తెలంగాణ విద్యా విధానం (టిఇపి) భారతదేశ విద్యా విధానానికి దిక్సూచిలా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుత విద్యా విధానంలో భాష ఉన్న వారి దగ్గర జ్ఞానం లేదని... జ్ఞానం ఉన్న చోట భాష లేదని.. రెండు ఉన్న చోట నైపుణ్యాలు లేవని.. కానీ ఈ మూడింటి కలబోతగా విద్య ఉండాలని సిఎం పేర్కొన్నారు. తెలంగాణ విద్యా విధానం నివేదిక రూపకల్పనపై తెలంగాణ సెక్రటేరియట్‌లో బుధవారం నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణలో విద్యా రంగాన్ని సమూల ప్రక్షాళన చేయాలని తాము నిర్ణయించుకున్నట్లు సిఎం తెలిపారు. గతంలో పేదరిక నిర్మూలనకు ప్రభుత్వాలు భూముల పంపకం... నిధుల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టేవని... ఇప్పుడు పంపకానికి భూములు, తగినన్ని నిధులు లేవన్నారు. ఇప్పుడు పేదరిక నిర్మూలనకు విద్య తప్ప మరో ఆయుధం లేదని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యా రంగం ప్రాధాన్యతను గుర్తించినందునే ప్రథమ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ దేశంలో విశ్వ విద్యాలయాలు, ఐఐటీలు వంటి ఉన్నత విద్యా సంస్థలను స్థాపించారని గుర్తు చేశారు. కాలానుగుణంగా ఇంజినీరింగ్ కళాశాలలు వచ్చినందునే పెద్ద సంఖ్యలో సాఫ్ట్ వేర్ రంగంలో మన యువత రాణిస్తున్నారని సిఎం తెలిపారు. అయినప్పటికీ మన రాష్ట్రం నుంచి ఏటా బయటకు వస్తున్న లక్షలాది మంది ఇంజినీరింగ్ విద్యార్థుల్లో పది శాతం మందికి కూడా ఉద్యోగాలు దక్కడం లేదన్నారు. తగినంత నైపుణ్యం లేకపోవడమే అందుకు కారణమన్నారు.

ఆ రంగంలో నైపుణ్యాలు పెంచడంతో పాటు ఇంకా పలు రంగాల్లో అవకాశాలు విస్తృతమైనందున ఆ అవకాశాలు అందిపుచ్చుకునేలా విద్యా రంగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని సిఎం తెలిపారు. ఉస్మానియా, కాకతీయ విశ్వ విద్యాలయాలు గతంలో సైద్ధాంతిక భావజాలలకు నిలయంగా నిలిచి ప్రజా సమస్యలపై ఆందోళనలు, ఉద్యమాలు చేపట్టేవని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. పాఠశాల స్థాయి నుంచి విశ్వ విద్యాలయాల స్థాయి వరకు విద్యా ప్రమాణాలు పడిపోవడం.. నైపుణ్యాల లేమితో ఉద్యోగాలు లభించకపోవడంతో విద్యార్థులు డ్రగ్స్ బారినపడి జీవితాలను కోల్పోతున్నారని సిఎం అన్నారు. దేశంలో ఐటిఐలు ప్రారంభించినప్పుడు ఉన్న

>>2

## కొత్త విద్యావిధానం

>> డీజిల్ ఇంజిన్ మెకానిక్, ఫిట్టర్ వంటి సంప్రదాయ కోర్సులే నేటికీ ఐటిఐల్లో ఉన్నాయని సీఎం తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక ఆధునిక పారిశ్రామిక అవసరాలకు అవసరమైన నైపుణ్యాలు అందించే కోర్సులను అందించేందుకు ఐటీఐల్లో కోర్సులను మార్చామని, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రానున్న 25 ఏళ్ల వరకు విద్యా వ్యవస్థకు దిశానిర్దేశం చేసేలా తెలంగాణ విద్యా విధానం ఉండాలని సిఎం అన్నారు. ఆశించిన స్థాయిలో తెలంగాణ విద్యా విధానం అమలయ్యేందుకు వివిధ ఫౌండేషన్లు, ఎన్జీవోల సహకారం తీసుకోవాలని సిఎం సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమగ్రంగా వినియోగించుకునేలా విద్యా విధానం ఉండాలన్నారు. విద్యాభివృద్ధికి తీసుకునే రుణాలను ఎఫ్ఆర్‌బీఎం పరిమితి నుంచి తొలగించాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కోరామని సీఎం తెలిపారు. తెలంగాణ విద్యా విధానం ఛైర్మన్ కేశవరావు మాట్లాడుతూ విద్యా కమిషన్, ఇతర భాగస్వాములతో తాము విస్తృత సంప్రదింపులు చేశామన్నారు. గణాంకాల కన్నా నాణ్యత ప్రధానమని, విద్యార్థి కేంద్రంగా బోధన ఉండాలనేది తమ అభిప్రాయమన్నారు. ఎఐ వంటివి ఎన్ని వచ్చినా అవి గురువుకు ప్రత్యామ్నాయం కావన్నారు. విశ్రాంత ఐఎఎస్ అధికారి ఐ.వి.సుబ్బారావు దేశ యువతలో మూడో వంతు నీట్‌గాఉన్నారని...దాని అర్థం నాట్ ఇన్ ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ అని

మన తెలంగాణ
గురువారం 18, సెప్టెంబర్ 2025

# దేశానికి దిక్సూచి మన విద్యావిధానం



- భాష, విధానం, నైపుణ్యాలు, క్రీడల మేళవింపుతో నూతన విధానం ఉండాలి
- విజన్ డాక్యుమెంట్–2047లో విద్యావిధానానికి ప్రత్యేక అధ్యాయం
- విద్యావిధానంలో సమూల మార్పులు
- 73లక్షల మంది యువతకు మంచి భవిష్యత్ కల్పించడమే లక్ష్యం
- పేదరిక నిర్మూలనకు విద్య తప్ప మరో ఆయుధం లేదు
- నూతన విధానంపై సచివాలయంలో సిఎం సమీక్ష
- అభిప్రాయాలు, అనుభవాలు వెల్లడించిన విద్యావేత్తలు

**మనతెలంగాణ/హైదరాబాద్:** విద్యా విధానంలో సమూల మార్పులు, ప్రక్షాళన చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, దేశ విద్య విధానాన్ని మార్చేలా తెలంగాణ కొత్త విద్యా విధానం ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. 73లక్షల మంది యువతకు మంచి భవిష్యత్ ఇవ్వాలన్న లక్ష్యంతో పిల్లల భవిష్యత్ కోసం ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. పేదరిక నిర్మూలన జరగాలంటే విద్య ఒక్కటే మార్గమని, 1 నుంచి 12 తరగతుల వరకు సమూల మార్పులు కావాలని సిఎం రేవంత్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ నూతన విద్యా విధానంపై బుధవారం సచివాలయంలో సిఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో మన విద్యావిధానం సరితూగడం లేదని, ప్రతి యేటా 1.10 లక్షల మంది ఇంజనీరింగ్ విద్యార్థులు ఉత్తీర్ణులవుతుంటే వారిలో 15 శాతం మంది మాత్రమే ఉద్యోగాలు పొందుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖకు రూ.21 వేల కోట్లు కేటాయిస్తే అందులో 98 శాతం జీతాలకే ఖర్చు అవుతుందని సిఎం రేవంత్ చెప్పారు. ప్రస్తుత విద్యా విధానంలో భాష ఉన్న వారి దగ్గర జ్ఞానం లేదని, జ్ఞానం ఉన్న చోట భాష లేదని, రెండు ఉన్న చోట నైపుణ్యాలు లేవని, కానీ, ఈ మూడింటి కలబోతగా విద్య ఉండాలని సిఎం పేర్కొన్నారు.

## 11 వేల ప్రైవేటు స్కూళ్లలో 34 లక్షల మంది విద్యార్థులు

స్కూల్ ఎడ్యుకేషన్‌లో లోపాలు ఉన్నాయని సిఎం రేవంత్ తెలిపారు. 11 వేల ప్రైవేటు స్కూళ్లలో 34 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని, 27 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 18లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారని ఆయన చెప్పారు. విద్య కోసం తీసుకునే రుణాలను ఎఫ్ఆర్‌బిఎం పరిధి నుంచి మినహాయింపు ఇవ్వాలని కేంద్ర ఆర్థిక మంత్రిని కోరినట్లు చెప్పారు. గతంలో పేదరిక నిర్మూలనకు ప్రభుత్వాలు భూముల పంపకం, నిధుల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టేవని, ఇప్పుడు పంపకానికి భూములు, తగినన్ని నిధులు లేవని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం పేదరిక నిర్మూలనకు విద్య తప్ప మరో ఆయుధం లేదని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యా రంగం ప్రాధాన్యతను గుర్తించినందునే తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ దేశంలో విశ్వ విద్యాలయాలు, ఐఐటీలు వంటి ఉన్నత విద్యా సంస్థలను స్థాపించారని సిఎం రేవంత్ గుర్తు చేశారు.

ప్రైవేటు పాఠశాలలు నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీతో తరగతులను ప్రారంభిస్తుంటే ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి ప్రారంభమవుతున్నాయని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నర్సరీ కోసం ప్రైవేటు పాఠశాలలో చేరిన వారు తిరిగి ప్రభుత్వ పాఠశాలల వైపు చూడడం లేదన్నారు. విద్యార్థుల రాకపోకలు, తగిన శ్రద్ధ చూపుతారన్న కారణంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పిస్తున్నారని సిఎం తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు ఆ రకమైన ధీమా కల్పించగల్గితే తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్చుతారని తెలంగాణ విద్యా విధానం రూపకల్పనలో ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకోవాలని సిఎం సూచించారు.

విద్యార్థుల సంఖ్యకు తగినట్లుగా ఉపాధ్యాయులు ఉండాలన్న ఉద్దేశంతోనే తాము అధికారంలోకి రాగానే ఉపాధ్యాయ నియామకాలు చేపట్టామని సిఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ల నియామకం చేపట్టామని సిఎం తెలిపారు. పాఠశాల స్థాయి నుంచి విశ్వ విద్యాలయాల స్థాయి వరకు విద్యా ప్రమాణాలు పడిపోవడం నైపుణ్యాల లేమితో ఉద్యోగాలు లభించకపోవడంతో విద్యార్థులు డ్రగ్స్ బారినపడి జీవితాలను కోల్పోతున్నారని సిఎం అన్నారు. దేశంలో ఐటీఐలు ప్రారంభించినప్పుడు ఉన్న డీజిల్ ఇంజన్ మెకానిక్, ఫిట్టర్ వంటి సంప్రదాయ కోర్సులే నేటికీ ఐటీఐల్లో కొనసాగుతున్నాయని సిఎం తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక ఆధునిక పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా అవసరమైన నైపుణ్యాలు అందించే కోర్సులను అందించేందుకు ఐటీఐల్లో కోర్సులను మార్చామని, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఆశించిన స్థాయిలో తెలంగాణ విద్యా విధానం అమలయ్యేందుకు వివిధ ఫౌండేషన్లు, ఎన్జీఓల సహకారం తీసుకోవాలని సిఎం సూచించారు.

## ప్రాథమిక దశ నుంచి యూనివర్సిటీల వరకు సమూల ప్రక్షాళన

ఇప్పటి వరకు విద్యా రంగంపై తాము చేసిన కృషితోనే తాము సంతృప్తి చెందడం లేదని ప్రాథమిక దశ నుంచి యూనివర్సిటీల వరకు సమూల ప్రక్షాళన చేయాల్సి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. రానున్న 25 ఏళ్ల వరకు విద్యా వ్యవస్థకు దిశానిర్దేశం చేసేలా తెలంగాణ విద్యా విధానం ఉండాలని సిఎం అన్నారు. డిసెంబర్ 9వ తేదీన ఆవిష్కరించనున్న తెలంగాణ విజన్ డాక్యుమెంట్2047లో తెలంగాణ విద్యా విధానానికి చోటు కల్పిస్తామని సిఎం వెల్లడించారు. ప్రాథమిక, ఉన్నత, సాంకేతిక, నైపుణ్య విద్యలుగా విభజించుకొని ఇందులో ఉన్న విద్యావేత్తలు తమ అభిరుచులకు అనుగుణంగా సబ్ కమిటీలుగా ఏర్పడి అత్యుత్తమ డాక్యుమెంట్ రూపొందించాలని సిఎం కోరారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ కోదండరాం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, ఎమ్మెల్సీలు ఏ.వి.ఎన్.రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, విద్యావేత్తలు మోహన్ గురుస్వామి, ప్రొఫెసర్ సుబ్బారావు, సీఐఐ శేఖర్ రెడ్డి, ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి, అక్షరవనం మాధవరెడ్డి, విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, ప్రొఫెసర్ గంగాధర్ మాట్లాడారు.

నవతెలంగాణ గురువారం 18 సెప్టెంబర్ 2025

# తెలంగాణ విద్యావిధానం దేశానికి దిక్సూచి

- పేదరిక నిర్మూలనకు చదువొక్కటే మార్గం
- విజన్ డాక్యుమెంట్-2047లో విద్యకు ప్రత్యేక అధ్యాయం
- భాష, జ్ఞానం, నైపుణ్యాలు, క్రీడలు మేళవింపుతో ఉండాలి
- 1 నుంచి 12వ తరగతి వరకు సమూల ప్రక్షాళనే ప్రభుత్వ ధ్యేయం
- సిలబస్, వనరుల సమీకరణ, విధానం అమలుపై స్పష్టత అవసరం : సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి



**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

క్షేత్రస్థాయి పరిస్థితులు, అధ్యయనం, భవిష్యత్ అవసరాలకు తగినట్టు రూపొందించే తెలంగాణ విద్యావిధానం దేశానికి దిక్సూచిలా మారాలని ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. పేదరిక నిర్మూలన జరగాలంటే విద్య ఒక్కటే మార్గమని అన్నారు. తెలంగాణ విజన్ డాక్యుమెంట్-2047లో విద్యారంగానికి ప్రత్యేక అధ్యాయం ఉంటుందని చెప్పారు. విద్యారంగాన్ని సమూల ప్రక్షాళన చేయడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఒకటి నుంచి 12వ తరగతి వరకు సమూల మార్పులు రావాల్సిన అవసరముందని చెప్పారు. అందుకోసం సలహాలు, సూచనలు ఇవ్వాలని విద్యావేత్తలను కోరారు. తెలంగాణ విద్యావిధానం రూపకల్పనపై బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. కమిటీ చైర్మెన్, ప్రభుత్వ సలహాదారు కె కేశవరావు, విద్యాకమిషన్ చైర్మెన్ ఆకునూరి మురళి, ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె రామకృష్ణారావు, విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, ఎమ్మెల్సీలు ఎం కోదండరామ్, పింగిలి శ్రీపాల్‌రెడ్డి, ఏవీఎన్ రెడ్డి, మల్క కొమరయ్య, విద్యావేత్తలు, వీసీలు, సీఎం ముఖ్యకార్యదర్శి వి శేషాద్రితోపాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత విద్యావిధానంలో భాష ఉన్న వారి దగ్గర జ్ఞానం లేదనీ, జ్ఞానం ఉన్న చోట భాష లేదనీ, రెండూ ఉన్న చోట నైపుణ్యాలు లేవని చెప్పారు. ఈ మూడింటి కలబోతగా విద్య ఉండాలని అన్నారు. గతంలో పేదరిక నిర్మూలనకు ప్రభుత్వాలు భూముల పంపకం నిధుల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టేవని గుర్తు చేశారు. ఇప్పుడు పంపకానికి భూములు, తగినన్ని నిధులు లేవన్నారు. ఇప్పుడు పేదరిక నిర్మూలనకు విద్య తప్ప మరో ఆయుధం లేదని ఆయన స్పష్టం చేశారు. విద్యారంగం ప్రాధాన్యతను గుర్తించినందునే భారత తొలి ప్రధాని నెహ్రూ దేశంలో విశ్వవిద్యాలయాలు, ఐఐటీలు వంటి ఉన్నత విద్యా సంస్థలను స్థాపించారని గుర్తు చేశారు.

### సరళీకృత విధానం అమలైనా విద్యాప్రమాణాలు పెరగలేదు

మిశ్రమ ఆర్థిక వ్యవస్థగా ఉన్న కాలంలో ఉద్యోగావకాశాలకు అనేక పరిమితులున్నాయని రేవంత్‌రెడ్డి అన్నారు. సరళీకృత ఆర్థిక వ్యవస్థ అమల్లోకి వచ్చిన తర్వాత దేశ, విదేశాల్లో ఉపాధి అవకాశాలు భారీగా పెరిగినప్పటికీ విద్యాప్రమాణాలు ఆస్థాయిలో పెరగకపోవడంతో వాటిని అందిపుచ్చుకోవడంలో విఫలమవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కాలానుగుణంగా ఇంజినీరింగ్ కాలేజీలు వచ్చినందునే పెద్దసంఖ్యలో సాఫ్ట్‌వేర్ రంగంలో యువత రాణిస్తున్నదని వివరించారు. రాష్ట్రంలో ఏటా బయటకు వస్తున్న లక్షలాది మంది ఇంజినీరింగ్ విద్యార్థుల్లో పది శాతం మందికి కూడా ఉద్యోగాలు దక్కడం లేదన్నారు. తగినంత నైపుణ్యం లేకపోవడమే అందుకు కారణమన్నారు. ఆ రంగంలో నైపుణ్యాలు పెంచడంతోపాటు పలు రంగాల్లో అవకాశాలు విస్తృతమైనందున ఆ అవకాశాలు అందిపుచ్చుకునేలా విద్యారంగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాల్సిన అవసరముందన్నారు.

### నిధులు కేటాయిస్తున్నా సర్కారు బడుల్లో తగ్గుతున్న విద్యార్థులు

విద్యారంగానికి భారీఎత్తున నిధులు కేటాయిస్తున్నా ఏటా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుముఖం పడుతోందని రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రయివేటు పాఠశాలలు నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీతో ప్రారంభిస్తుంటే ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి ప్రారంభమవుతున్నాయని వివరించారు. నర్సరీకి ప్రయివేటు పాఠశాలలో చేరిన వారు తిరిగి ప్రభుత్వ పాఠశాలల వైపు చూడడం లేదన్నారు. విద్యార్థుల రాకపోకలు, తగిన శ్రద్ధ చూపుతారనే కారణంతో తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రయివేటు పాఠశాలల్లో చేర్పిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ బడులు ఆ రకమైన ధీమా కల్పించగలిగితే తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్చుతారనీ, తెలంగాణ విద్యా విధానం రూపకల్పనలో ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకోవాలని సీఎం సూచించారు.

### డిసెంబర్ 9న విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ

పాఠశాల స్థాయి నుంచి విశ్వవిద్యాలయాల స్థాయి వరకు విద్యా ప్రమాణాలు పడిపోవడం, నైపుణ్యాల లేమితో ఉద్యోగాలు లభించకపోవడంతో విద్యార్థులు డ్రగ్స్ బారినపడి జీవితాలను కోల్పోతున్నారని సీఎం అన్నారు. చదువులు భాష, జ్ఞానం, నైపుణ్యాలు, క్రీడల మేళవింపుతో ఉండాలని చెప్పారు. విద్యారంగంపై చేసిన కృషితోనే తాము సంతృప్తి చెందడం లేదనీ, ప్రాథమిక దశ నుంచి వర్సిటీల వరకు సమూల ప్రక్షాళన చేయాల్సి ఉందన్నారు. రానున్న 25 ఏండ్ల వరకు విద్యా వ్యవస్థకు దిశానిర్దేశం చేసేలా తెలంగాణ విద్యా విధానం ఉండాలని కోరారు. తెలంగాణ విజన్ డాక్యుమెంట్-2047ను డిసెంబరు తొమ్మిదో తేదీన ఆవిష్కరిస్తామనీ, అందులో తెలంగాణ విద్యా విధానానికి చోటు కల్పిస్తామని వెల్లడించారు. ప్రాథమిక, ఉన్నత, సాంకేతిక, నైపుణ్య విద్యలుగా విభజించుకుని ఇందులో ఉన్న విద్యావేత్తలు తమ అభిరుచులకు అనుగుణంగా సబ్ కమిటీలుగా ఏర్పడి అత్యుత్తమ డాక్యుమెంట్‌ను రూపొందించాలని సీఎం కోరారు.

### సమాన విద్యావకాశాలుండాలి

విద్యా వ్యవస్థ వ్యక్తులు, ప్రభుత్వ ఉద్యోగాల కోసం కాకుండా నిరుపేదలకు లబ్ధికలిగేలా ఉండాలని రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకులాల పేరిట విద్యార్థులను చిన్నతనం నుంచే వేరు చేస్తున్నామనీ, దాన్ని రూపుమాపి అంతా ఒకటే అనే భావన కలిగించేలా విద్యాలయాల్లో అందరికీ సమాన అవకాశాలుండాలని అన్నారు. తెలంగాణ విద్యా విధానం దేశానికి దిక్సూచిలా రూపొందించాలని చెప్పారు. ఆశించిన స్థాయిలో తెలంగాణ విద్యా విధానం అమలయ్యేందుకు వివిధ ఫౌండేషన్లు, ఎన్జీవోల సహకారం తీసుకోవాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమగ్రంగా వినియోగించుకునేలా విద్యా విధానం ఉండాలన్నారు.

### ప్రత్యేకంగా విద్యా కార్పొరేషన్

విద్య కోసం ఎంత వ్యయానికైనా తాము వెనుకాడమని రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రత్యేక విద్యా కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి మౌలిక వసతులు, ప్రమాణాల మెరుగుకు ఖర్చు చేయాలని నిర్ణయించామని అన్నారు. విద్యపై చేసే వ్యయాన్ని వ్యయంగా కాక పెట్టుబడిగా చూడాలని కేంద్ర ప్రభుత్వానికి విన్నవించామన్నారు. విద్యాభివృద్ధికి తీసుకునే రుణాలను ఎఫ్ఆర్‌బీఎం పరిమితి నుంచి తొలగించాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరామని వివరించారు. తెలంగాణ విద్యా విధానంలో సిలబస్ రూపకల్పన, వనరుల సమీకరణ, విధానం అమలుపై స్పష్టత అవసరమని అన్నారు.

### ఏఐ వచ్చినా గురువుకు ప్రత్యామ్నాయం కాదు : కేశవరావు

విద్యాకమిషన్, ఇతర భాగస్వాములతో విస్తృత సంప్రదింపులు చేశామని తెలంగాణ విద్యా విధానం కమిటీ చైర్మెన్ కేశవరావు అన్నారు. గణాంకాల కన్నా నాణ్యత ప్రధానమనీ, విద్యార్థి కేంద్రంగా బోధన ఉండాలన్నారు. ఏఐ వంటి టెక్నాలజీలు ఎన్ని వచ్చినా అవి గురువుకు ప్రత్యామ్నాయం కావన్నారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి ఐవి సుబ్బారావు, ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ బిఎస్ మూర్తి, ప్రొఫెసర్ హరగోపాల్, విద్యావేత్తలు మోహన్ గురుస్వామి, ప్రొఫెసర్ సుబ్బారావు, సీఐఐ శేఖర్ రెడ్డి, అక్షరవనం మాధవరెడ్డి, ప్రొఫెసర్ గంగాధర్, విశ్రాంత ఐఏఎస్‌లు మిన్నీ మాథ్యూ, రంజీవ్ ఆర్ ఆచార్య, శాంతా సిన్హా తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి అజిత్‌రెడ్డి, అధికారులు జయేశ్ రంజన్, శ్రీదేవసేన, కృష్ణ ఆదిత్య, ఈ నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

# భాష, జ్ఞానం, నైపుణ్యాల కలబోతగా విద్య

**• ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశం**

ఈనాడు హైదరాబాద్: క్షేత్రస్థాయి పరిస్థితులకు, భవిష్యత్తు అవసరాలకు తగినట్లుగా రూపొందించనున్న తెలంగాణ విద్యా విధానం(టెప్) దేశానికి దిక్సూచిలా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులు, విద్యావేత్తలకు సూచించారు. ప్రస్తుత విద్యా విధానంలో భాష ఉన్న వారి వద్ద జ్ఞానం లేదని, జ్ఞానమున్న చోట భాష లేదని, ఆ రెండూ ఉన్న వారి వద్ద నైపుణ్యాలు లేవని... ఈ మూడింటి మేళవింపుగా విద్యను అందించే లక్ష్యంతో రాష్ట్ర విద్యా విధానాన్ని రూపొందించాలని దిశానిర్దేశం చేశారు. టెప్(తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ) నివేదిక రూపకల్పనపై సచివాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో సీఎం మాట్లాడారు. రాష్ట్రంలో విద్యారంగంపై ఇప్పటివరకు చేసిన దాంతో తాము సంతృప్తి చెందడం లేదని, ప్రాథమిక స్థాయి నుంచి వర్సిటీ విద్య వరకు సమూల ప్రక్షాళన చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఆయన మాటల్లో ముఖ్యాంశాలివీ...



సమావేశంలో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి, చిత్రంలో కోదండరాం, రామకృష్ణారావు, కేశవరావు, బాలకిష్టారెడ్డి

## గతంలో భూములు, నిధులు... ఇప్పుడు చదువు

పేదరిక నిర్మూలనకు ప్రభుత్వాలు గతంలో భూములను, నిధులను పంచేవి. ఇప్పుడు పంపకానికి భూములు, తగినన్ని నిధులూ లేవు. ప్రస్తుత కాలంలో పేదరిక నిర్మూలనకు విద్య తప్ప మరో ఆయుధం లేదు.

■ సరళీకృత ఆర్థిక వ్యవస్థ అమల్లోకి వచ్చాక దేశ, విదేశాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు భారీగా అందుబాటులోకి వచ్చాయి. విద్యా ప్రమాణాలు మాత్రం ఆ స్థాయిలో పెరగలేదు. ఫలితంగా అవకాశాలను అందిపుచ్చుకోవడంలో విఫలమవుతున్నాం. రాష్ట్రం నుంచి ఏటా లక్ష మంది ఇంజినీరింగ్ విద్యార్థులు బయటకు వస్తుంటే... వారిలో 10% మందికి కూడా ఉద్యోగాలు దక్కడం లేదు.

■ ప్రభుత్వ పాఠశాలల్లో ఏటికేడు విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది. ప్రైవేట్ బడుల్లో నర్సరీ నుంచి తరగతులుంటే... ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి మొదలవుతున్నాయి. నర్సరీలో చేరిన వారు తిరిగి ప్రభుత్వ పాఠశాలల వైపు చూడటంలేదు. ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకొని విద్యా విధానం రూపొందించాలి.

■ ప్రాథమిక, ఉన్నత, సాంకేతిక, నైపుణ్య విద్యలపై సబ్ కమిటీలుగా ఏర్పడి ఉత్తమ డాక్యుమెంట్‌ను రూపొందించాలి. సిలబస్, వనరుల సమీకరణ, విధానం అమలుపై స్పష్టత అవసరం. రాష్ట్ర విద్యా వ్యవస్థకు 2047 వరకు దిశానిర్దేశం చేసేలా తెలంగాణ విద్యా విధానం ఉండాలి. డిసెంబరు 9న ఆవిష్కరించనున్న తెలంగాణ దార్శనికత పత్రం-2047లో దీనికి ఒక అధ్యాయం కేటాయిస్తాం.

■ విద్యా కార్పొరేషన్ ఏర్పాటు చేసి మౌలిక వసతుల మెరుగునకు నిధులను కేటాయించాలని నిర్ణయించాం. విద్యాభివృద్ధికి తీసుకునే రుణాలను ఎఫ్ఆర్‌బీఎం పరిమితి నుంచి తొలగించాలని కేంద్రాన్ని కోరాం.

సమావేశంలో సీఎస్ రామకృష్ణారావు, విద్యా విధానం కమిటీ ఛైర్మన్ కె.కేశవరావు, కమిటీ సభ్యుడు బాలకిష్టారెడ్డి, ఐఐటీ-హెచ్ సంచాలకుడు ఆచార్య బీఎస్ మూర్తి, ఎమ్మెల్సీలు కోదండరాం, ఏవీఎన్ రెడ్డి, మల్క కొమరయ్య, పింగిలి శ్రీపాల్‌రెడ్డి, విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి, ఐఏఎస్ అధికారులు జయేష్‌రంజన్, శ్రీదేవసేన, కృష్ణ ఆదిత్య, నవీన్ నికోలస్, విశ్రాంత ఐఏఎస్ అధికారులు మినీ మాథ్యూ, రంజీవ్ ఆచార్య, విద్యావేత్తలు మోహన్ గురుస్వామి, ఆచార్య సుబ్బారావు, అక్షరవనం మాధవరెడ్డి, శాంతాసిన్హా, వీసీలు టీకేకే రెడ్డి, జీఎస్ శ్రీనివాస్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌ను హాలీవుడ్ స్థాయికి తీసుకెళ్తాం: సీఎం

ఈనాడు, హైదరాబాద్: 'ఈ ప్రభుత్వం మీది.. మీ సమస్యలను పరిష్కరించే బాధ్యత నాది. నేను కార్మికుల వైపు ఉంటా. అదే సమయంలో రాష్ట్ర ప్రయోజనాలు కూడా ముఖ్యం. సమ్మె జరుగుతుంటే చూస్తూ ఊరుకోలేం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌ను హాలీవుడ్ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రితో తెలుగు సినీ పరిశ్రమ ఉద్యోగుల సమాఖ్య ప్రతినిధులు బుధవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... "ప్రభుత్వం నుంచి సినిమా కార్మికులకు ఏంకావాలో చెప్పండి. స్కిల్స్ వర్సిటీలో సినీ కార్మికులకు శిక్షణ ఇస్తాం. చిన్న సినిమా నిర్మాతలకు సహకారం అందించాలి. సమ్మెలకు పోతే రెండువైపులా నష్టం జరుగుతుంది. సినిమా కార్మికుల తరపున నిర్మాతలతో ప్రభుత్వం చర్చలు జరుపుతుంది. కార్మికులకు హెల్త్ ఇన్సూరెన్స్ అందజేసే ప్రయత్నం చేస్తాం" అని సీఎం పేర్కొన్నారు. ఈ సందర్భంగా సమాఖ్య ప్రతినిధులు సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో వేం నరేందర్‌రెడ్డి, దిల్ రాజు, అనిల్‌కుమార్ వల్లభనేని, అమ్మిరాజు కానుమిల్లి, వివిధ సినీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రభాత
వెలుగు
గురువారం | హైదరాబాద్
18.09.2025
www.v6velugu.com

# విద్యా రంగాన్ని మార్చేద్దాం

**దేశానికే దిక్సూచిలా తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ: సీఎం రేవంత్ రెడ్డి**



తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ రూపకల్పనపై సమీక్షిస్తున్న సీఎం రేవంత్, కేకే, కోదండరాం

- శ్రద్ధ తీసుకుంటరనే పేరెంట్స్ తమ పిల్లలను ప్రైవేట్‌కు పంపుతున్నరు
- స్కిల్స్ లేకనే యువతకు జాబ్స్ దక్కట్లే.. విద్యారంగంలో సర్కార్ పాత్ర తగ్గిపోతున్నది
- దీనికి 21 వేల కోట్ల బడ్జెట్ కేటాయిస్తే, అందులో 98% జీతాలకే ఖర్చవుతున్నది
- కొత్త విద్యావిధానం అమలుకు ఎంత ఖర్చు చేసేందుకైనా సిద్ధం
- ప్రత్యేకంగా విద్యా కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని వెల్లడి
- ఎడ్యుకేషన్ పాలసీపై విద్యావేత్తలు, నిపుణులతో సమావేశం

**హైదరాబాద్, వెలుగు:**

రాష్ట్రంలో విద్యారంగాన్ని సమూలంగా మార్చాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. "గతంలో పేదరిక నిర్మూలనకు ప్రభుత్వాలు భూములు, నిధుల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టేవి. కానీ ఇప్పుడు ఆ వనరులు లేవు. దీంతో పేదరిక నిర్మూలనకు విద్య తప్ప.. మరో ఆయుధం లేదు. అందుకే విద్యా రంగానికి మేం అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. అయితే ఇప్పటి వరకు విద్యారంగాభివృద్ధికి చేపట్టిన చర్యలతో సంతృప్తి చెందడం లేదు. ప్రైమరీ లెవెల్ నుంచి యూనివర్సిటీ స్థాయి వరకు సమూలంగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది" అని పేర్కొన్నారు. తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ రూపకల్పనపై బుధవారం సెక్రటేరియెట్‌లో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ కమిటీ సభ్యులు, విద్యావేత్తలు, నిపుణులతో చర్చించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ దేశానికే దిక్సూచిలా ఉండాలన్నారు.

మిగతా 2లో

# విద్యారంగాన్ని మార్చేద్దాం

(మొదటి పేజీ తరువాయి)



భాష, జ్ఞానం, నైపుణ్యాలు, క్రీడల మేళవింపుతో మన విద్యావిధానం ఉండాలని సూచించారు. "వచ్చే 25 ఏండ్ల అవసరాలకు అనుగుణంగా తెలంగాణ విద్యా విధానం ఉండాలి. డిసెంబర్ 9న ఆవిష్కరించనున్న తెలంగాణ విజన్ డాక్యుమెంట్ 2047లో దీనికి చోటు కల్పిస్తాం. ఈ డాక్యుమెంట్ రూపొందించడానికి విద్యావేత్తలు.. ప్రైమరీ, హయ్యర్, టెక్నికల్, స్కిల్ ఎడ్యుకేషన్ తదితర సబ్ కమిటీలుగా ఏర్పడి అత్యుత్తమ నివేదికను తయారు చేయాలి. ఈ విద్యా విధానం కేవలం వ్యక్తులు లేదా ప్రభుత్వ ఉద్యోగుల కోసం కాకుండా నిరుపేదలకు లబ్ధి చేకూర్చేలా ఉండాలి" అని దిశానిర్దేశం చేశారు.

**అందరికీ ఒకేచోట విద్య..**

దేశ విదేశాల్లో ఉపాధి అవకాశాలు భారీగా పెరిగినా, విద్యా ప్రమాణాలు ఆ స్థాయిలో పెరగకపోవడంతో.. వాటిని అందిపుచ్చుకోవడంలో మన యువత విఫలమవుతున్నదని సీఎం రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. "ఇంజనీరింగ్ కాలేజీలు ఎక్కువగా రావడంతో పెద్ద సంఖ్యలో యువత సాఫ్ట్ వేర్ రంగం వైపు అడుగులు వేస్తున్నారు. మన రాష్ట్రం నుంచి ఏటా లక్షలాది మంది ఇంజనీరింగ్ విద్యార్థులు బయటకు వస్తున్నారు. కానీ వారిలో 10 శాతం మందికి కూడా ఉద్యోగాలు దక్కడం లేదు. దీనికి నైపుణ్యాల లోపమే ప్రధాన కారణం. ఈ సమస్యను అధిగమించడానికి విద్యా రంగంలో సమూల ప్రక్షాళన అవసరం" అని అన్నారు. విద్యారంగంలో సర్కార్ పాత్ర తగ్గిపోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యాశాఖకు రూ.21 వేల కోట్లు కేటాయిస్తే, అందులో 98 శాతం జీతాలకే ఖర్చవుతున్నదని చెప్పారు. "బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గురుకులాల పేరుతో విద్యార్థులను వేరు చేయకుండా.. అందరినీ ఒకేచోట చదివించి, అందరికీ సమాన అవకాశాలు కల్పించేలా విద్యావిధానం రూపొందించాలి. దీని అమలుకు స్వచ్ఛంద సంస్థలు, ఫౌండేషన్ల సహకారం తీసుకోవాలి. కొత్త విద్యావిధానం కోసం ఎంత ఖర్చు చేసేందుకైనా సర్కార్ సిద్ధంగా ఉంది. ప్రత్యేక విద్యా కార్పొరేషన్ ఏర్పాటు చేసి మౌలిక వసతులు, ప్రమాణాల మెరుగుకు ఖర్చు చేయాలని నిర్ణయించాం. విద్యపై చేసే ఖర్చును వ్యయంగా కాకుండా పెట్టుబడిగా చూడాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరాం" అని చెప్పారు. సిలబస్ రూపకల్పన, వనరుల సమీకరణ, విధానం అమలుపై స్పష్టత అవసరమని పేర్కొన్నారు.

**సర్కార్ బడుల్లో స్టూడెంట్లు తగ్గుతున్నరు..**

విద్యారంగానికి భారీగా నిధులు కేటాయిస్తున్నా, సర్కార్ బడుల్లో స్టూడెంట్లు తగ్గుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. "ప్రైవేట్ స్కూళ్లు నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ నుంచి క్లాసులు ప్రారంభిస్తుంటే.. సర్కార్ బడుల్లో ఒకటో తరగతి నుంచి మాత్రమే ప్రారంభిస్తున్నాం. నర్సరీకి ప్రైవేటు బడుల్లో చేరినవాళ్లు.. మళ్లీ సర్కార్ స్కూళ్ల వైపు చూడటం లేదు. విద్యార్థుల రాకపోకలు, తగిన శ్రద్ధ చూపుతారనే కారణంతో పేరెంట్స్ తమ పిల్లలను ప్రైవేటు బడుల్లో చేర్పిస్తున్నారు. సర్కార్ స్కూళ్లు కూడా ఆ రకమైన ధీమా కల్పించగలిగితే.. పేరెంట్స్ తమ పిల్లలను గవర్నమెంట్ బడుల్లోనే చేర్పిస్తారు. ఎడ్యుకేషన్ పాలసీ రూపకల్పనలో ఈ అంశాలను దృష్టిలో పెట్టుకోవాలి" అని సూచించారు. విద్యార్థుల సంఖ్యకు తగ్గట్టుగా టీచర్లు ఉండాలనే ఉద్దేశంతో అధికారంలోకి రాగానే ఖాళీ పోస్టులను భర్తీ చేసినట్టు గుర్తు చేశారు. టీచర్లు బోధనపై దృష్టిపెట్టేలా బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ కూడా పూర్తి చేశామని వెల్లడించారు. వర్సిటీలకు వీసీలను నియమించామన్నారు. ఉస్మానియా, కాకతీయ వర్సిటీలు గతంలో సైద్ధాంతిక భావజాలాలకు నిలయంగా నిలిచి, ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేపట్టేవని గుర్తుచేశారు. స్కూల్ లెవెల్ నుంచి యూనివర్సిటీ వరకూ విద్యా ప్రమాణాలు పడిపోయాయని, నైపుణ్యాల లేమితో ఉద్యోగాలు లభించక విద్యార్థులు డ్రగ్స్ బారినపడి జీవితాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. "దేశంలో ఐటీఐలు ప్రారంభించినప్పుడు ఉన్న డీజిల్ ఇంజిన్ మెకానిక్, ఫిట్టర్ వంటి సంప్రదాయ కోర్సులే ఇప్పటికీ ఉన్నాయి. మేం అధికారంలోకి వచ్చాక పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా కొత్త కోర్సులను ప్రారంభించాం. యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని ఏర్పాటు చేశాం" అని తెలిపారు. సమావేశంలో రిటైర్డ్ ఐఏఎస్ ఐవీ సుబ్బారావు, రంజీవ్ ఆచార్య, ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బీఎస్ మూర్తి, ప్రొఫెసర్ హరగోపాల్, శాంతాసిన్హా, సీఎస్ కె.రామకృష్ణారావు, ఎమ్మెల్సీలు శ్రీపాల్ రెడ్డి, మల్క కొమరయ్య, ఏవీఎన్‌రెడ్డి, టీజీసీహెచ్ఈ చైర్మన్ బాలకిష్టారెడ్డి, విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థి కేంద్రంగా బోధన ఉండాలి: కేకే**

విద్యార్థి కేంద్రంగా బోధన ఉండాలని, నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ కమిటీ చైర్మన్ కె.కేశవరావు అన్నారు. ఏఐ వంటివి ఎన్ని వచ్చినా అవి గురువుకు ప్రత్యామ్నాయం కాలేవన్నారు.

నమస్తే తెలంగాణ

హైదరాబాద్, శుక్రవారం 19 సెప్టెంబర్ 2025

# ఎడ్యుకేషన్ పాలసీ రూపకల్పనకు ఐదు సబ్ కమిటీలు

హైదరాబాద్, సెప్టెంబర్ 18 (నమస్తే తెలంగాణ) : స్టేట్ ఎడ్యుకేషన్ పాలసీ రూపకల్పనకు ఐదు సబ్ కమిటీలు వేయాలని సర్కారు నిర్ణయించింది. ప్రాథమిక విద్య, ఉన్నత విద్య, సాంకేతిక విద్య, వొకేషనల్ విద్య, అన్నింటిని అనుసంధానం చేయడం- ఆర్థిక వనరుల సమీకరణ.. ఇలా ఐదు సబ్ కమిటీలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మళ్లీ ఒక్కో సబ్ కమిటీతో ప్రత్యేకంగా సమావేశమై.. పాలసీ రూపొందించాలన్న ఆలోచనలో ప్రభుత్వ వర్గాలున్నాయి. సిలబస్, కరిక్యులం మార్పు లు, భాషానైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా ఈ సబ్ కమిటీలు అధ్యయనం చేయనున్నాయి. అక్టోబర్ 30 కల్లా పూర్తి నివేదికను సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పిస్తే, డిసెంబర్‌లో ఈ పాలసీలను విడుదల చేయాలన్న ఆలోచనలో సర్కారు వర్గాలున్నాయి.

ఈనాడు శుక్రవారం సెప్టెంబరు 19, 2025

# నెలాఖరుకు ఇంజినీరింగ్ ఫీజులపై స్పష్టత!

## ఈసారి కొత్త రుసుములే అంటున్న టీఏఎఫ్ఆర్సీ వర్గాలు

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలకు ఫీజులు ఎంతన్నది ఈనెలాఖరులోగా స్పష్టత రానుంది. ఈనెల 3వ తేదీకి 160 కళాశాలల ప్రతినిధులతో తెలంగాణ ప్రవేశాలు, రుసుముల నియంత్రణ కమిటీ(టీఏఎఫ్ఆర్సీ) పునర్విచారణ(రీ హియరింగ్) సమావేశాలు పూర్తి చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో టీఏఎఫ్ఆర్సీ కార్యాలయంలో జస్టిస్ గోపాల్‌రెడ్డి, రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన తదితరులు సమావేశమై ఫీజులపై చర్చించారు. పునర్విచారణకు ముందు ఆయా కళాశాలల నుంచి అఫిడవిట్‌లను స్వీకరించిన కమిటీ.. మరోసారి క్షుణ్ణంగా పరిశీలించింది. వచ్చేవారం మరోసారి సమావేశం కానున్నారు. మొత్తానికి ఈనెలాఖరుకు కళాశాలలకు కొత్త ఫీజులపై స్పష్టత రానుంది. గతంలో కమిటీ నిర్ణయించిన ఫీజుల్లో భారీగా కోత పడుతుందని సమాచారం. 60-70 శాతం పెంపు ఉండవని, నాసిరకం కళాశాలలకు మరింత కోత పడుతుందని తెలుస్తోంది. ఎప్‌సెట్ కౌన్సెలింగ్ సందర్భంగా పాత ఫీజులను వసూలు చేస్తామని ప్రకటించడంతో ఆయా కళాశాలలు హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలోనే ఫీజుల ఖరారుకు కొత్త కొలమానాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని ప్రభుత్వం న్యాయస్థానానికి చెప్పడం, ఆరువారాల్లో నిర్ణయించాలని ఆదేశించడంతో పునర్విచారణ జరిపారు. ఈనెలాఖరుకు ప్రభుత్వం ఫీజులపై తుది నిర్ణయానికి రానుంది. తర్వాత హైకోర్టుకు నివేదిక సమర్పించనున్నారు. న్యాయస్థానంలో ప్రభుత్వం ఈ విద్యాసంవత్సరానికి పాత ఫీజులే ఉంటాయని చెప్పలేదని, కొత్త కొలమానాలను చేర్చాలని మాత్రమే అడిగిందని, అందువల్ల ఈ ఏడాది నుంచే కొత్త ఫీజులు అమలవుతాయని టీఏఎఫ్ఆర్సీ వర్గాలు స్పష్టం చేశాయి.

# TGCHE celebrates Praja Palana Day with enthusiasm, reverence

HYDERABAD



THE Telangana Council of Higher Education (TGCHE) on Wednesday commemorated Praja Palana Dinotsavam–2025 with great enthusiasm and reverence, honoring the spirit of self-governance and the historic journey of Telangana's statehood.

The event began with the ceremonial hoisting of the national flag by Prof. V. Balakista Reddy, Chairman of TGCHE.

Addressing the occasion, Prof. Reddy reflected on the significance of Praja Palana Day as a tribute to the people's movement for Telangana's formation. He emphasized the importance of self-rule and the vision for an empowered future, especially for youth, women, and marginalized communities. He also introduced the developmental roadmap titled "Telangana Rising–2047", focusing on inclusive growth and technological advancement.

Prof. Itikala Purushottam, Vice Chairman of TGCHE, highlighted the socio-political backdrop of Telangana's struggle, detailing its separation from Nizam's rule and later from Andhra Pradesh. He highlighted the unique cultural and historical legacy shaped by these movements and urged students and scholars to preserve and study Telangana's identity.

మన తెలంగాణ
సోమవారం 29, సెప్టెంబర్ 2025

# పిజి ప్రవేశాల్లో అమ్మాయిలే అధికం

## తొలి విడతలో 20,467 పిజి సీట్లు భర్తీ

## అందులో 14,688 సీట్లు అమ్మాయిలకే

**మనతెలంగాణ/హైదరాబాద్** : రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల్లో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సుల సీట్ల భర్తీకి నిర్వహించిన ఉమ్మడి పిజి ప్రవేశ పరీక్ష(సిపిగెట్ 2025)లో 20,467 మంది విద్యార్థులకు తొలి విడతలో సీట్లు కేటాయించారు. సీట్లు పొందిన వారిలో అత్యధికంగా అమ్మాయిలే ఉన్నారు. సిపిగెట్ కౌన్సెలింగ్‌లో భాగంగా 20,467 పోస్టు గ్రాడ్యుయేషన్ సీట్లు కేటాయించగా, అందులో 14,688 మంది అమ్మాయిలు ఉండగా, 5,779 మంది మాత్రమే అబ్బాయిలు ఉన్నారు. ఈ మేరకు సిపిగెట్ కన్వీనర్ ఐ. పాండురంగారెడ్డి ఆదివారం మొదటి విడత సీట్ల కేటాయింపు వివరాలను విడుదల చేశారు. ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, మహాత్మాగాంధీ, పాలమూరు, శాతవాహన, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం,జెఎన్‌టియుహెచ్, మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీల్లో పిజి కోర్సుల్లో ప్రవేశాలకు సీట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు.

మొదటి విడతలో మొత్తం 28,145 మంది వెబ్‌ఆప్షన్లు నమోదు చేసుకోగా, వారిలో 30,467 మందికి సీట్లు కేటాయించారు. సీట్లు సాధించిన విద్యార్థులు అక్టోబర్ 8వ తేదీలోపు ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించి, సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడంతోపాటు కాలేజీల్లో రిపోర్టింగ్ చేసి ఒరిజినల్ టిసితోపాటు మిగతా సర్టిఫికెట్ల జిరాక్స్ సెట్ ఇవ్వాలని కన్వీనర్ పాండురంగారెడ్డి తెలిపారు. కాలేజీ ప్రిన్సిపాళ్లు విద్యార్థుల సర్టిఫికెట్లు పరిశీలించాలని అర్హతలను పరిశీలించాలని పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ హైదరాబాద్, సోమవారం 29 సెప్టెంబర్ 2025

# సీపీగెట్‌లో 71% సీట్లు మహిళలకే

హైదరాబాద్, సెప్టెంబర్ 28 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో పీజీ కోర్సుల్లోని సీట్ల భర్తీకి నిర్వహించిన సీపీగెట్ మొదటి విడత వెబ్ కౌన్సెలింగ్‌లో 20,467 సీట్లు భర్తీ అయ్యాయి. 20వేలపైగా సీట్లు భర్తీ అయితే అందులో 14,688 సీట్లను మహిళలే కైవసం చేసుకోగా, పురుషులు 5,779 సీట్లను మాత్రమే దక్కించుకున్నారు. ఈసారి 28,145 మంది వెబ్ ఆప్షన్లు ఎంచుకోగా, 20,467 మంది సీట్లు సొంతం చేసుకున్నారు. సీట్లు పొందిన వారు అక్టోబర్ 8లోగా రిపోర్ట్ చేయాలని ప్రవేశాల కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారెడ్డి సూచించారు.